Remove Watermark Now

# క్రీస్తు ప్రేమకు సాక్షులు



iSkysoft

## శ్రీ డాక్టర్  సుందర  రావు,  గ్రేస్ విజయ గారు 2017 ఆంధ్ర ప్రదేశ్‌లో

## కొన్ని సంఘాలలో  దేవుని మహిమార్థం జరిగించిన సే

Remove Watermark Now















In USA. On 72nd birthday of Grace Vijaya Garu

Remove Watermark Now

# క్రీస్తు ప్రేమకు సాక్షులు

iSkysoft

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టియస్**

Remove Watermark Now

# ముందుమాట



"... దిక్కు దెసయు లేని నన్ను దేవుడేంతో కనికరించి, మక్కువతో నాకు ఎట్లు మన:శాంతి ఇచ్చినాడో..... సాక్ష్యమిచ్చెద మన స్వామి యేసు దేవుడనుచు సాక్ష్యమిచ్చెద"...

గ్రేస్ ఆంటీ నన్ను యీ పుస్తకానికి ముందుమాట వ్రాయమన్నప్పుడు పై ప్రసిద్ధ పాటలోని చరణం గుర్తుకు వచ్చింది. క్రైస్తవ జీవితానికి ఊపిరి వంటిది సాక్ష్యం. ఎంతటి కరుడు గట్టిన వారినైనా సరే క్రీస్తు వద్దకు చేర్చేది సాక్ష్యం.

"మా ఇంట్లో అలారం లేదు అది కొనే స్తోమతా మాకు లేదు. పోతే నా కన్న తల్లి చేసే ప్రాతఃకాల ప్రార్థనే నన్ను నిద్ర నుండి మేల్కొలిపేది" పాపిగా ఈ లోకంలో బ్రతికి అన్ని చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఐతే అంతటి పాపిని సహితం తన తల్లి సాక్ష్యం కదిలించింది. మార్పు చెందిన పాపిగా క్రీస్తు చెంతకు చేరాడు. ఇది భక్తుడైన అగస్టీన్ జీవిత సాక్ష్యం. ఆ మహానుభావుడు తన జీవిత చరిత్రలో పై విధంగా తనను క్రీస్తునొద్దకు నడిపించింది తన తల్లి సాక్ష్యమేనని నొక్కి వక్కాణించాడు. ఇదండీ సాక్ష్యానికి ఉండే శక్తి.

iSkysoft

గ్రేస్ ఆంటీ ఈ పుస్తకం గురించి చెప్పినపుడు నేను చాలా సంతోషించాను. ఈనాటి యువతకు కావలసినవి ఇలాంటి స్ఫూర్తిదాయక పుస్తకాలే. గ్రేస్ ఆంటీ పరిచయమయ్యాక వారి కుటుంబం గురించి అడిగి తెలుసుకున్నాను. ఉన్నత స్థానంలో స్థిరపడ్డ కుటుంబం వారిది. ఎంత ఎత్తుకు ఎదిగినా హెచ్చించిన క్రీస్తును మరచిపోకుండా యేసుకోసం ఇంకా ఏమైనా చేయాలనే తీవ్ర వాంఛతో 70 సం॥ల వయసులో సైతం మాలాంటి యువతను క్రీస్తులో బలపరిచే విధంగా ఇలాంటి రచనలను చేస్తున్న గ్రేస్ ఆంటీగారికి అభినందనలు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరెన్నో పుస్తకాలు ఆంటీగారి ద్వారా వెలుగులోకి రావాలని ఆశిస్తూ.............

**– జాన్ శేఖర్...**

Remove Watermark Now

## మన(సు)లో మాట



ప్రియ పాఠక లోకానికి, రక్షకుడైన యేసయ్య దివ్య నామమున శుభాకాంక్షలు. "యేసు ప్రేమకు సాక్షులు" అనే అద్భుత గ్రంథం మీ చేతుల్లో వుంది. ఇందులో అనేక మంది అనుభవ సాక్ష్యాలు పొందుపరచబడ్డాయి.

మన దేశంలో యేసు ప్రభువంటే, ఓ అపోహ వుండేది. బైబిలు సెలవిస్తుంది. "యేసు క్రీస్తు అందరికీ ప్రభువు". అద్భుతమైన ఈ దేవుని వాక్యానికి ఈ సాక్ష్యాల గ్రంథమే ఓ నిదర్శనం.

నేను విజయవాడ సిద్ధార్థ కళాశాలలో ఉదయాన్నే వాకింగ్‌కు వెడతాను. అక్కడ ఆర్‌యస్సెస్ సభ్యుడు ఓ స్నేహితుడు నాతో పాటు వాకింగ్ చేస్తూ 'మీరు టివిలో మత ప్రచారం చేస్తారు కదూ?' అన్నాడు.

'టివిలో నేను మాట్లాడేటప్పుడు మీరు విన్నారా? నేనెప్పుడైనా మతాన్ని గురించి బోధిస్తున్నానని చెప్పానా?' అనడిగాను. 'మీరు టివిల్లో సందేశాలందించేది అందుకేగా? మా వాళ్లందర్నీ మీరు మతం మార్చేస్తున్నారు. మీ యేసు ప్రభువు అందుకేగా అవతరించాడు, క్రైస్తవ మత స్థాపకుడు' అన్నాడు అసహనంగా..కొంచెం కోపంగా..

'నేను మీకో బైబిలు ఇస్తాను. చదవండి, ఎక్కడైన యేసయ్య మతాన్ని స్థాపించటానికి వచ్చినట్టుగా మీరు బైబిల్లో రుజువు చేస్తే... నేను బైబిలు బోధలు మానేసి, మీ శిష్యుణ్ణవుతాను' అన్నాను.

ఆయన బిత్తరపోయాడు. 'అదేంటండీ, బైబిల్లో యేసు ప్రభువు క్రైస్తవ మతాన్నిస్థాపించటానికి వచ్చినట్టు లేదా? మరి అందరూ అంటారుగా!!' అన్నాడు.

'అవునండీ, మీలాగే మనవాళ్లు చాలా మంది యేసయ్యంటే అపార్థం చేసుకుంటున్నారు. వాస్తవానికి యేసయ్య మత స్థాపకుడు కాదు. ఆయన ఓ సన్మార్గాన్ని చూపటానికి మానవుడుగా అవతరించిన పవిత్రుడైన ఏకైక దేవుడు. యేసు క్రీస్తు అందరికీ ప్రభువు' అన్నాను.

'నేను తరువాత మీతో మాట్లాడతానండి' అన్నాడు చాలా కాలం క్రితం... ఆ స్నేహితుడి రక్షణ కోసం నేనెల్లప్పుడూ ప్రార్థిస్తున్నాను. యేసయ్య అందరికీ దేవుడు. ఆయన సర్వశక్తి గల దేవుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదని, ఇందులోని సాక్ష్యాలు నిరూపిస్తాయి.

అద్భుత సాక్ష్యాలను సేకరించే మహత్తర సేవను సోదరి గ్రేస్ విజయ గారికిచ్చిన దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాను. ఒక్కొరికి ఒక్కో విధమైన సేవా భారాన్ని దేవుడు తన బిడ్డలకిస్తాడు. దేవుడప్పగించిన పని చేస్తేనే మనకు తృప్తి, ఆనందము, జీవితానికి సార్థకము. ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణకు తమ సమయాన్ని, ధనాన్ని, తలాంతులను వినియోగిస్తున్న శ్రీ సుందరరావు గారు, గ్రేస్ విజయ గార్లు – ఈ దంపతులు ధన్య జీవులు. ఈ ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణలను దేవుడు తెలుగు ప్రజలకు ఆశీర్వాదంగా, సార్వత్రిక సంఘక్షేమం కోసం వినియోగించి వాడుకోవాలని ప్రభువు కృపాసనం వద్ద విజ్ఞాపన చేస్తున్నాను. దేవుడు సోదరి గ్రేస్ విజయగారికి ఈ ప్రింటింగ్ పనిలో సహకరించే జత పనివారిని ప్రత్యేకించి ప్రూఫ్‌రీడింగ్‌లో సాయపడగల పనివారిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. సోదరి గ్రేస్ విజయ గారి సేకరణలో ఆధ్యాత్మిక గ్రంథాల పఠనాలోకానికి మరిన్ని ప్రచురణలు వెలువడాలని కోరుతూ... సోదరిని ప్రభువు నామంలో ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. దేవునికే సమస్తమైన మహిమ, ఘనత, ప్రభావాలు కలుగును గాక!

క్రీస్తునందు మీ ప్రియ సోదరుడు **(దేవ దండల)**

Remove Watermark Now

# మంచిమాట

" క్రీస్తు ప్రేమకు నేను సాక్షి" బాసురంబగు నీ సిలువనే కంటిని యేసు వాడను నేనంటినీ...

దేవా! వెంబడించితి నీ నామమూ జీవితేశ్వార నాజీవితాశ నీవే
రావెనా భాగ్యమౌ నా యేసువా
దేవా! వెంబడించితి నీ నామమున్

బాల్యంలో మా అమ్మ పాడుచు నేర్పించిన యీ పాట నాకు ఆదర్శమై క్రీస్తును వెంబడించే ధన్యతను ఇచ్చినందున ఆ దేవుని ప్రేమకు సాక్షులలో ఒక వ్యక్తిగా నన్నుంచిన రీతిని బట్టి ప్రభువును ఘనపరుస్తూ స్తుతిస్తున్నాను. నా 70వ జన్మదిన సందర్భములో (ది.11.03.1945 నుండి ది.11.03.2015) రెండు పుస్తకాలను ముద్రించుకొనే కృపనిచ్చారు. భూ దిగంత విశ్వాస వనితల పుస్తకాన్ని పునర్ముద్రీకరించు ధన్యతనిచ్చారు. క్రీస్తు అనుచరుల అనుభవాలు నా ప్రీతి పాత్రమైన 34వ పుస్తకము కాగా యీ పుస్తకము 35వదిగా మీకు అందిస్తున్నాము.

"Where There is Visions -There will be Provision"

iSkysoft

నా ప్రభువు 60వ ఏట నాకు దర్శనాన్నిచ్చి ప్రవచనాత్మకంగా ప్రేరణనిచ్చి ఆరంబించిన ఈ సేకరణ రచనా ప్రపంచంలో అంచెలంచెలుగా నన్ను ఆదరించి నడిపించునని నా రక్షకుని స్తుతించుటకు నాకు మాటలు చాలవు. పదాలు లేవు. మూగదానిగా ఆయన ప్రేమను నాలో అనుభవిస్తూ ఆ ప్రేమ యిచ్చిన ప్రోత్సాహంలో మౌనంగా వ్రాసిన నా హృదయ భాష గ్రహించిన సహృదయులందించిన సాక్ష్యానుభావాలతో పుస్తకాలను నింపేస్తూనాను. వారి జీవితాలను అనేక వేలమందికి నా పుస్తకాలు వేదికగా వారి అనుభవ సాక్ష్యాలు బహిరంగముగా తెలిపి దేవుని ఘన పరచు మహిమ పరచు ధన్యత నిస్తున్నాయి. ఈ పుస్తకంలో పొందు పరచిన పార్టు – బిలో జాన్‌శేఖర్‌గారి రచనలు గల పుస్తకాలను చదివే గొప్ప భాగ్యం కలిగినది. వీరు సేకరించిన ప్రముఖుల సాక్ష్యాలు నా హృదయాన్ని తాకాయి. వెంటనే ఫోనుద్వారా పరిచయాలు ప్రశంసల తదనంతరము నాతో పాటు మీరు కూడా ఆ గొప్ప రచనలను చదివి విజ్ఞానాన్ని పొందగలరనే ఆశతోవారి అనుమతి కోరగా సమ్మతించారు. వారి విశాల హృదయానికి నా కృతజ్ఞతలు తెలియపరుస్తూ ముందుమాట వ్రాయాలని అర్థిస్తూ వారి సాక్ష్యాన్ని వారి నాన్నగారు డాక్టరుగారి సాక్ష్యాన్ని మీ కందిస్తున్నాను.

Remove Watermark Now

Conversions India ద్వారా కంప్యూటర్ నుండి కొన్ని సాక్ష్యాలు అందుకోగలిగాను, ఫోన్‌ద్వారా, స్నేహితుల పరిచయాల ద్వారా ప్రేయర్ సెల్‌లో చెప్పబడిన సాక్ష్యాలు నాకందాయి, యు ట్యూబ్‌లో కొన్ని సాక్ష్యాలు నన్ను ఆకర్షించగా వారిచ్చిన ఫోనుద్వారా పరిచయాలు అనుమతి పొందగా విలువైన సాక్ష్యాలు సేకరించే కృప నా ప్రభువే నాకిచ్చారు. దర్శనమిచ్చిన దేవుడే దయతో నాకీ ధన్యతనిచ్చారు. వెబ్‌సైట్ www.uecf.net ద్వారా నా పుస్తకాలను అనేకులు చూసు ప్రాధాన్యత నందించిన uecf ప్రెసిడెంటు గారైన జాషువా ఫణిగారికి అభిమానిస్తున్న వారి బృందానికి నా కృతజ్ఞతలు. ముద్రించుట, ప్రోత్సాహించుటలో ముందుమాట ప్రశంసలనందించిన శుభవార్త సువార్తికులు స్పందన డైరక్టరు దేవ సహాయం దండల గారికి కృతజ్ఞతలు.

గతం నుండి నేటి వరకు నా కుడి భుజంగా కరక్షను చేస్తూ తోడుగా నిలిచిన ఇవాంజలిన్ (మస్తాన్‌బీ) గారికి వందనాలు.

ఆర్థికంగా అధిక సహాయము చేసిన, చేస్తున్న నా ప్రియమైన కుమార్తె డా॥ బ్యూలాహేమంత్‌గారి కుటుంబమునకు ప్రత్యేక కృతజ్ఞతా దీవెనలు. చిన్నబాబు శ్యామ్ ప్రేమ, పేదల యెడల దయ గొప్పది. వారి ఆర్థిక సహాయంతో కొందరు పేదలను ప్రేమించే ధన్యతనిచ్చారు.

చదువరులైన మీరంతా యిస్తున్న నిరంతర ప్రోత్సాహానికై నిండు కృతజ్ఞతలు.

అందరినీ ప్రభువు దీవించుగాక ఆమెన్.....

సదా మీ సేవలో.............

**– గ్రేస్ విజయ**

Remove Watermark Now

# సాక్షుల పరిచయం

**జాన్ శేఖర్** – ఫోన్ నెం. 99632 41903

జాన్ శేఖర్ వంటి అవార్డు విజేతగా ప్రముఖ రచయితగా మంచి పేరున్న వ్యక్తి గూర్చి పరిచయము చేయు ధన్యత ప్రభువు నాకిచ్చిన రీతిని బట్టి ధన్యురాలనయ్యాను. అనుకోని రీతిగా మే నెలలో పుస్తక ప్రచురణ చేసే అవకాశం లేని సమయంలో వారి రచనలు రెండు చదివాను. వారి విజ్ఞానానికి అవాక్కయ్యాను. వెంటనే ఫోను ద్వారా పరిచయం చేసుకోగలగాను. వారి అమూల్యమైన సాక్ష్యముతో పాటు వారి నాన్న గారి సాక్ష్యాన్ని, మంచి మాటలున్న ముందు మాటను యీ పుస్తకంలో ఉంచు భాగ్యంకై దేవుని స్తుతిస్తాను.

వీరి అనుమతితో పార్టు బిలో కొన్ని రచనలను మీకు పరిచయం చేయుట ద్వారా నా వలె మీరు ఆనందిస్తారని నా ఆకాంక్ష. ఇనుమును అయస్కాంతం ఆకర్షించు రీతిగా భక్తుల సహవాసం అపురూపం. వీరు అందించిన రచనలు ముందుమాట సాక్ష్యానికై నా నిండు కృతజ్ఞతలు ఈ పుస్తకానికి విలువ తెచ్చిన రీతిని బట్టి ప్రభువును బట్టి ఆనందిస్తున్నాను.

iSkysoft

**జాషువా షేక్**

ముస్లిం వంశంలో జన్మించి స్టేట్ ర్యాంకు పొందు అత్యున్నత స్థాయికి చేరిన ఒక సామాన్య విద్యార్ధి జీవితము, అతని ఆదర్శాలు అందరికీ స్ఫూర్తినిచ్చాయి. క్లాస్‌మేటు కవితలో పరిచయ దైవికం కాగా ప్రభువును చూపించి కవిత భర్తను రక్షించుకొని ఎన్నో పాటల రచయితగా నిలిచాడు. ఒకపాటలో 85సార్లు క్రీస్తు ప్రేమ గూర్చి వివరించుట వింతైనది. వీరి దాంపత్యం అనేక విశ్వాసులకు ఆదర్శం.

**కవితాషేక్, జాషువా షేక్ వివరాలు** – ఫోన్ నెం. యు.యస్.ఎ. 908-528-3646

క్రైస్తవ కుటుంబంలో పుట్టి సాంప్రదాయాలతో భక్తితో పెరిగిన విద్యార్ధి స్టేటు ర్యాంకులు తెచ్చుకున్నది, తోటి ముస్లిం విద్యార్ధి మహమ్మద్ షేక్ ఆదర్శాలను గౌరవించి ప్రేమలో పడినను తల్లిదండ్రుల అనుమతితో పెండ్లాడి, భర్తను జాషువగా మార్చి, గొప్ప ప్రేమగల విశ్వాసిగా నిలిచిన ధీర వనిత. శ్రావ్యంగా పాడే తలాంతుతో బాగా పాటలు వ్రాసే భర్త సాహచర్యంలో బవషెట కుఆదర్శ దంపతులు నూజెర్సీ అమెరికా నివాసులు

Remove Watermark Now

**శ్రీమతి శ్రీకుమారి** – ఫోన్ నెం. 98669 06690, 208-329-7182 ఇండియా

సాంప్రదాయ అన్య కుటుంబంలో యిద్దరి పిల్లల తల్లిగా 30వ ఏట వైధవ్యాన్ని ఎదర్కొన్నది. ప్రక్కింటి మామ్మగారు యేసే వెలుగు అని తెలిపింది.ఏ  ఆధారం లేక ఏ దేవుడు రక్షిస్తాడు? అని బిడ్డలతో మరణానికి సిద్ధపడింది నేనే వెలుగును వెలుగు చూపించి గొప్ప సాక్షిగా మార్చి ఉన్నత విద్యనిచ్చి బిడ్డలిద్దరూ అమెరిరాలో స్థిరపర్చిన తోటివారికి స్వకీయులలో 35 మందికి పైగా ఆత్మల జాలారిగా నున్నారు. నేడు అమెరికాలో ప్రేయర్ సెల్ సమావేశాలలో మొదటి సాక్షిగనున్నారు.

**ఆనంద్‌గారు (శివకుమార్)** – ఫోన్ నెం. 86888 93555, 97000 07756

ఎన్నో దురాలవాట్లతో ఆర్థిక లేమితో కాలు ఆపరేషన్‌లో కాలు కోల్పోగా దిక్కులేని స్థితిలో క్రీస్తు ప్రేమను రుచి చూసి సాక్షిగా నిలిచారు. క్రైస్తవులను సవాలు చేస్తు ప్రతి వ్యక్తి మంచి సాక్షిగా ఉండాలని చాటిచెప్పి ప్రార్ధనా గోపురాన్ని నడిపించే గొప్ప విశ్వాసి. వీరి స్ఫూర్తి ఆదర్శనీయం.

**జానీ సైదా** – ఫోన్ నెం.94415 44489

ప్రమాదంలో కాలు కోల్పోయిన స్థితిరాగా అద్భుత స్వస్థత పొందుటకు యిరుగు పొరుగువారి క్రీస్తుప్రేమ సాక్షిగా నిలచింది. వీరు స్వంతంగా ప్రార్థనలన్నియు అంచెలంచెలుగా ఆర్థికంగా ఎదిగి దేవుని సేవిస్తూ సాక్షిగా నిలిచారు.

యుట్యూబ్ ద్వారా, ఫోన్ ద్వారా వీరిని పరిచయం చేసుకొను ధన్యత ప్రభువిచ్చిరు. ప్రేమతోనే విజయం జాన్‌శేఖర్‌గారి కలంలో నుండి వచ్చిన అమృత అనుభవం అనిత క్షమ నేర్చుకొన్న రీతి ఆదర్శము. క్రీస్తు వీరేమి చేస్తున్నారో ఎరుగరు అన్న మటపై దేవుని మాట అనుకరించింది.

**డాక్టరు సుదర్శి** – ఫోన్ నెం. 98664 85127

హైదరాబాద్ ఉస్మానియాలో ఉద్యోగం చేస్తున్నారు. రక్త స్రావం ఆమెను మరణపు అంచుల్ని చేర్చింది ఆమె మేనత్త ప్రార్థన, ఆమె కుమారుని ప్రార్థన వలన క్రీస్తు శక్తిని తెలుసుకొని మంచి విశ్వాసిగా మారింది. అన్యుల విశ్వాసంలో నుండి క్రీస్తు ప్రేమకు సాక్షిగా నిలచింది.

**శబ్న (నెల్లూరు)**

తండ్రి ముస్లిమ్ కాగా తల్లి చౌదరి కుటుంబంలో అసహనంలో బాల్యం గడిపింది తండ్రి అమ్మను తనను వదలి 20 సం॥లు విదేశాలలో జీవిస్తే ప్రార్థన ద్వారా స్నేహితుల సహవాసంలో క్రీస్తును కనుగొని తండ్రిని కలిసింది అద్భుతానుభవం.

iSkysoft

**నిఖిల్** – ఫోన్ నెం. యు.యస్.ఎ. 281-540-6737

Remove Watermark Now

మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాడు. ఉద్యోగము, విద్యా మధ్యలో ఎన్నో ఒడుదుడుకులతో అంకుల్ క్రీస్తును పరిచయం చేయగా విశ్వాసం ద్వారా క్రీస్తుపై ఆధార పడిన విశ్వాస జీవితం ఈ తరంలో యువతకు కనువిప్పు కాగలదు.

శంకర్ మంచి ఉద్యోగి భార్య తన స్నేహితురాలి ద్వారా క్రీస్తును నమ్మింది, శంకర్ తల్లి కాకానీలో ప్రార్ధనలో స్వస్థత పొంది నమ్మింది. క్రీస్తును నమ్మి లేక అద్భుతం కావాలని వాదించగా గుండెజబ్బు వలన పరలోక దర్శనంలో క్రీస్తును కనుగొని విశ్వాసిగా మారిన అద్భుతానుభవాలు మరువలేము యుట్యూబ్ ద్వారా జాన్ అందించారు. వందనాలు.

**అనంతలక్ష్మిగారు** – ఫోన్ నెం.99514 36667

అనంతలక్ష్మిగారు, కాకినాడ వాస్తవ్యులు కుమార్తె సునీత బన్నీ బర్త మేనల్లుడు కూడా ప్రభువును నమ్మిన తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. భక్తిలో బిడ్డలను పెంచుకున్న ఆదర్శ మహిళ క్యాన్సర్ రోగాన్ని ధైర్యంగా ఎదుర్కొని వాగ్దానాలు నమ్మిన క్రీస్తు అనుచరురాలు అనుక్షణం ఆసక్తి కలిగించే ఘట్టాలు విశ్వాసాన్ని పెంచగలవు హన్నాగా పేరు మార్చుకొన్నారు. కుమార్తె బనీ (సునీత, యు.యస్.ఎ.) నెం: 732-444-2694

iSkysoft

**హేమలతగారు**

అనంతలక్ష్మి లేదా హన్నాగారి వదినగారు బన్నీ అత్తగారి సాక్ష్యం నాకు కనువిప్పు కలిగించింది. ప్రతికూల పరిస్థితులలో బిడ్డను కోల్పోయి చినబాబును సినిమా ప్రభావం పడనీయక మెట్టింటిలో అనేక శోధన ఎదుర్కొని క్రీస్తు వైపు చూస్తు జీవించిన గొప్ప విశ్వాసి.

**తిమోతి గోపగాని**

ఎన్నో ఆర్ధిక ఇబ్బందులు, అవమానాలు వెంటాడాయి క్రీస్తును దర్శించి, కనపర్చుకొనగా నమ్మి విశ్వసించి అచంచల భక్తితో భార్య కొరకు ప్రార్ధించు ప్రతి విషయంపై దేవునిపై ఆధారపడి జీవించిన అనుభవ సాక్ష్యము విలువైనది.

**తాజుద్దీన్‌గారు**

ఎంతో శ్రద్ధతో నమాజు పాటిస్తూ మంచి ధనికునిగా జీవించి వ్యాపారంలో అనుకోని రీతిలో కష్టాలు వాటిల్లి వలలో చిక్కుకొని, దొంగల మోసాలకు గురై జైలు పాలయ్యాడు. ఆదరించిన దర్శనం తన జీవితాన్ని మార్చింది. యుట్యూబ్ ద్వారా స్నేహితులు అందించిన సాక్ష్యానికి వందనాలు....

Remove Watermark Now

**దివ్యవాణి**

యుట్యూబ్ ద్వారా సినిమాలో గుర్తింపు పొందిన పెండ్లి పుస్తకంలో అద్భుతమైన ముచ్చటైన తలాంతులను నేను చేసాను. ఆమె తన బిడ్డకు చేతబడి ప్రభావం వలన శ్రమ చేరింది. ఆమె ఆకృతి వికృతమైంది. క్రీస్తే సమస్యలకు జవాబని నిర్మల సిస్టర్‌గారు క్రీస్తును పరిచయం చేయగా సత్యాన్వేషణలో క్రీస్తులో పూర్తిగా కలిసిపోయి మంచి సేవకురాలై సాక్ష్యములో కరచాలనంలో ఆమె వాక్కులు ముత్యాలసరాలై నా హృదయాన్ని మైమరపించింది. ప్రత్యేక తలాంపులు గల వ్యక్తులను దేవుడు ఎన్నుకొని వాడుకున్న దైవం మనస్సుకు గొప్ప స్ఫూర్తినిస్తూ విశ్వాసంలో సాగిపోవు ధన్యతనిస్తుంది. యేసు అందరికీ ప్రభువని చాటి చెప్పుటకు కల్వరి ప్రేమధార జయపాల్‌గారు చక్కగా క్రీస్తులో నడిపించారు.

**జంపాల సాలమన్‌గారు**

వీరిని వ్యక్తిగతంగా కలిసివారి సాక్ష్యము కోరగా ఇ-మెయిల్ ద్వారా పంపిన అద్భుత అనుభవాలు, ఆర్థిక యిబ్బందులను దేవుడు కాపాడుట. సాక్షిగా బిడ్డలను నడిపిస్తు అనేకులకు క్రీస్తును ప్రకటించుటలో ఆసక్తిగల భక్తుడు.

**క్రీస్తు రాజుగారు**

iSkysoft

క్రీస్తు రాజుగారు యుట్యూబ్ ద్వారా నాకు పరిచయం అయ్యారు. వీరి ఫోను ద్వారా మాట్లాడగా వారి విన్నపము భక్తి, ఆప్యాయత నన్ను చాలా ఆశ్చర్య పరిచింది. ఎన్నిక లేని స్థితిలో మరణం కోరిన వ్యక్తిని దేవుడు కోరుట వీరందించిన వివరాలు నేడు గొప్పగా అనుకూల ఆశీర్వాద కరంగా దేవుని సేవ చేయుటను బట్టి, దేవుడు చేపలు పట్టువారిని లోకం తల్లక్రిందులు చేయు వారినిగా మార్చినట్లు వీరిని మార్చిన దేవుడు స్తుతి పాత్రుడు.

**చార్లీ**

చార్లీ జీవితం కూడా పుస్తకములో చదివి సేకరించిన జీవితమే క్రీస్తు కొరకు నిర్భయంగా జీవించి చూపిన సాహసము క్రీస్తు విశ్వాసికి మార్గ దర్శకం కాగలదు.

**సుజాన్**

యుట్యూబ్‌లో సేకరించిన సాక్ష్యము ద్వారా ఆసహాయులకు అండ క్రీస్తేనని ఆమె జీవితం చాటి చెప్పగలదు. దురభ్యాసాలలో ఆదరణ కరువైనా జీవితంలో క్రీస్తు చాలిన దేవుడని గ్రహించగలము.

Remove Watermark Now

**ప్రియ**

యూ ట్యూబ్ ద్వారా సేకరించిన సాక్ష్యంతో స్నేహితుల పరిచయంతో క్రీస్తును కనుక్కొని ఆయన ప్రేమలో సాగిపోయిన యువతి జీవితం విలువైనదిగా మార్చుకొన్నది.

**గొల్ల పల్లినతానియేలుగారు**

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలో గుర్తించుకోగల పాటలును రచించి అనేకులు హృదయాన్ని దోచారు. ఆయన ప్రేమకు గొప్ప సాక్షిగా చూపించిన జీవితంలో అన్యుల జీవితంలో క్రీస్తును ప్రేమించుట. చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది.

**సుశీల**

www. Conversions India వెబ్‌సైట్ ద్వారా సేకరించిన సాక్ష్యములు చాలా విలువైన అనుభవాలనిస్తుంది. ఆమె ఆదర్శంగా తన జాతివారి సంక్షేమము కొరకు క్రీస్తు సాక్ష్యులుగా నిలుపుతుంది.

ముత్తా సామ్రాట్ సాదప్పన్, కపిల్ వేది సాక్షులు, సుశీలగారి సాక్ష్యలతో పాటు వెబ్‌సైట్ ద్వారా పొంద్యాను తమిళ రాష్ట్రంలో క్రీస్తు ప్రేమకు సాక్షులు జీవితాలను తరచి చూస్తే క్రీస్తు అందరికీ ప్రభువని నమ్మగలము.

**వేదాల ఎలిషా:**

నా స్నేహితుల ద్వారా యు ట్యూబ్‌లో అందుకున్న గొప్ప సాక్ష్యము నేను ధైర్యంగా ప్రచురించుటకు సాహసించినందుకు క్షమించమనవి తల్లి బోధాకాలు అద్భుతంగా స్నేహితులు క్రీస్తు ప్రేమను పరిచయం చేయగా ఆమె సాక్ష్యం జీవితం కుటుంబాన్ని రక్షించి, ఎలిషాగారు ఎలిషావలె క్రీస్తు కొరకు రోషంలో సేవ చేసికున్న గొప్ప అనుభవం అనేకులకు మేల్కొల్పును కలిగిస్తాయి.

**జాలిలిక్కి**

పుస్తకము పఠనములు నాకిష్టమైన ప్రక్రియ. ఏ గొప్ప సాక్ష్యన్ని చూసినను అందరూ చదవాలి తెలిసికోవాలన్న తపన నాకీ సాక్ష్యము పొందుపరిచే ధన్యత నిచ్చింది. మీరు కూడా నాతో ఆనందించి దేవుని స్తుతించగలరని నా ఆకాంక్ష.

**పద్మముగారు**

యుట్యూబ్ ద్వారా స్నేహితులందించిన అద్భుత సాక్ష్యము నాకు చాలా నచ్చింది హాస్య ప్రధానంగా క్రీస్తు ప్రేమను చాటి చెప్పారు. మీకు తప్పక నచ్చే రీతిగా వ్రాసాను.

శ్రీ సత్యనారాయణగారు

iSkysoft

Remove Watermark Now

నా ప్రియ స్నేహితురాలైన సిస్టరు జోయ్ పీటరుగారు విశ్వాసి పాస్టరు కోర్సు చదివారు నా పుస్తకాల ద్వారా మా సుధాకర్ అన్నయ్య దగ్గర పరిచయమైనప్పటి నుండి 3 సం॥గా విలువైన సాక్ష్యాలనందించి నా పుస్తక ప్రచురణలో తప్పులు దిద్దుచు, విలువైన సలహాలను అందించే జోయిగారికి నా నిండు కృతజ్ఞతలు.

వారిచ్చిన గొప్ప సాక్ష్యము అన్యుల నుండి ప్రభువు నమ్మిన వారికి మా వలె గొప్ప సాక్షి సమూహం ఆవరించిందనే ఆనందాన్నిస్తుంది.

**శ్రీ జాలా నెల్సన్‌గారు**

శ్రీ జాలా నెల్సన్‌గారు మా కుటుంబానికి సుపరిచితులు, నేను వారి భార్య విజయ బాల్య స్నేహితులం. నా భర్త సుందరరావుగారి ఎ.సి. కాలేజీలో చదివిన స్నేహాన్ని బట్టి అన్ని అనుభవాలు పంచుకొనేవారం వారి అనుబంధాలన్నీ మాకు చాలా సన్నిహితంగా గ్రహించిన వారమై భయంకరమైన వ్యాధి నివారణలో క్రీస్తును సన్నిహితంగా అంగీకరించి ఆయన బాల్యం నుండి తన అనుభవాలన్నీ జ్ఞాపకాంగా వ్రాసిన వైనం నన్ను ముగ్ధురాల్ని చేసి స్తుతించే కృపనిస్తుంది. వీరిని దేవుడు గొప్ప సాక్షులుగా నిలపాలని నా దీన ప్రార్ధన.

iSkysoft

**పార్ట్ – బి**

శ్రీ జాన్‌శేఖర్ గారి కలము నుండి జాలువారిన అద్భుత సాక్షుల సేకరణ నన్ను ఆశ్చర్య పరచగా సేకరించిన అమూల్య సంపదను మీకు పరిచయం చేస్తున్నాను.

**హెలెన్ కిల్లర్**

హెలెన్ కిల్లర్ తెలియని వారుండరు ఆమె చీకటి గ్రుడ్డి జీవితానుభవాలు ఆశ్చర్య పరచి కళ్ళలో నీళ్లు కదిలేలా హృదయాన్ని తాకగలదు. క్రీస్తు అపార ప్రేమను సృష్టిని వర్ణించిన తీరు ఆమెకు నేర్పిన టీచరు నిలబెట్టి ప్రశంసించుట తప్పదు. మనకు అన్నీ ఉన్నాయి. ప్రభువు కొరకు ఎన్నో చేయాలనే తపన నిస్తుంది.

**డేల్‌కార్ష్**

వీరి జీవితం, రాక్ ఫెలల్లన్ రవి జకర్యాస్ ఆమ్యే జీవిత విశేషాలు గతంలో తెలియని విషయాలను తెలుసుకొనే దన్యతనిస్తాయి. ఈ పుస్తకాన్ని అతి జాగ్రత్తగా దాచుకొని పదేపదే పఠించాలనే ఆశ కలిగిస్తుంది. మీరు చదివి అనేకులకు వీరి సాక్ష్యానుభవాలను తెలుపుట సమోచితము.

నమ్మకము విలువ చరిత్ర పాఠాలు, వాషింగ్‌టన్, కాట్[illegible] Remove Watermark Now
వీరి అనుభవాలు మీకు నాకు గొప్ప మేల్కొల్పునిస్తాయి.

ఎంత పాపినైనా యేసు చేర్చు కొనుననే సత్యము బైబిలు సిద్ధాంతాలన్నిటిలో అతి ప్రాముఖ్యమైనది ఎంతో పొందికగా మంచి మాటలతో చెప్ప దలచిన మంచి ఆదర్శాలు కథల రూపంలో అనుభవాల ద్వారా సూటిగా తెలియజేయు ప్రత్యేకత గల జాన్‌శేఖర్ హృదయాన్ని అద్దంలో చూచినట్లు నేను చూడగలను, నా కళ్లతో మీరు చూసి ఆనందించగలరు.

ప్రభువు అపార కృప మనతో ఉండునుగాక...........ఆమెన్.............

Remove Watermark Now

# విషయసూచిక

1. నా సాక్ష్యం మీ కోసం -క్రీస్తునందు సి. హెచ్. జాన్‌శేఖర్. 17
2. జాషువా షేక్..... 20
3. యేసు అందరికి ప్రభువు ప్రేమ గల ప్రభువు నా రక్షకుడు -కవితాషేక్ 22
4. ప్రేమతోనే విజయం సాధించాలి 28
5. ప్రేమ నమ్మకముగల దేవుడు -ఆనంద్ శివకుమార్ 31
6. అడిగినవన్నీ యిచ్చే నిజదేవుని తెలుసుకొన్నాను -శ్రీమతి శ్రీకుమారి 37
7. క్రీస్తు వాగ్దానముల ఆధారంగా జీవితాన్ని ఉన్నతంగా మార్చుకోగల్గాను -నిఖిల్ 41
8. ఎందుకనో ప్రభువు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించారు- షబ్నా 50
9. ఒంటరి పోరాటంలో తోడుగా నుండి నన్ను రక్షించిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు
- హేమలత మంగెన, అమెరికా. 54
10. క్రీస్తు నా సర్వాధికారి, స్వస్థత నిచ్చి రక్షించిన ప్రభువు -శ్రీమతి హన్నా 65
11. ప్రేమించినన్ను వెదకి రక్షించి స్వస్థతనిచ్చి కాపాడిన క్రీస్తు నా ప్రభువు
- సుదర్శి కుంచె 75
12. సత్యాన్వేషణలో క్రీస్తు నాకు దర్శనమిచ్చి రక్షకుడను నేనేనన్నారు - శంకర్ 81
13. ఎన్నికలేని నన్ను గొప్ప స్థితికి చేర్చిన క్రీస్తు స్తుతిపాత్రుడు -తిమోతి గోపగాని 87
14. వెదకి నన్ను రక్షించి నడిపించిన క్రీస్తు నా ప్రభువు.- సాలమన్ శ్రీనివాస్. 97
15. క్రీస్తురాజు 99
16. యేసుతో నా జీవితం - దివ్యవాణి 104
17. సిలువ శ్రమల ద్వారా కనపరచుకొని నన్ను రక్షించారు
-చిలువూరి రమేష్ -**A P S(D.I.G)** 109
18. సజీవుడైన క్రీస్తును నమ్మి సాక్షిగా జీవించు నా సజీవ సాక్ష్యము - జానీసైదా 114
19. క్రీస్తే నా సర్వాధికారి నిజరక్షకుడని నమ్మాను -తాజుద్దీన్ మసిహ 122
20. అంగవిహీనుల ఔన్నత్యము - కేప్టెన్ స్కాటీస్మైలీ 125
21. మరణమైన, హింస అయినా క్రీస్తు ప్రేమ నుండి నన్ను ఎడబాపదని నమ్మాను
- చార్లీ 129
22. ఎంత పాపినైనను యేసు ప్రేమించగలరని తెలుసుకున్నాను. -సూసన్ 133
23. యేసు అందరికీ ప్రభువని నమ్మాను -ప్రియా 136
24. గొల్లపల్లి నతానియేలు (1839-1914) 138

iSkysoft

Remove Watermark Now

25. కోత విస్తారమేగాని పనివారు కొద్దిగానున్నారు. -సుశీలా రఘు నాతన్ 142
26. యేసే మార్గము సత్యము జీవమని నమ్మాను -ఎస్. ముత్తు సామ్రాజ్ 148
27. దేవుని వాక్యము నన్ను రక్షించి మంచి క్రైస్తవునిగా మార్చింది -సౌదప్పన్ 149
28. నిజదేవుడు క్రీస్తు స్వస్థపర్చువాడని తెలిసికున్నాను. - కపిల్ వేది 151
29. వ్యాధిగ్రస్తులను బాగుచేసి రక్షించు క్రీస్తు నా తల్లి ద్వారా శిక్షానుభవం పొందాను - ఏలిషా సామ వేదం 153
30. నా తండ్రి ప్రార్థన నన్ను రక్షించింది. -జోయ్ లిక్కీ, యెరుషలేము 157
31. సత్యాన్వేషణలో క్రీస్తును తెలిసికొని సాక్షినయ్యాను - శ్రీ తిమోతి, (కృష్ణారెడ్డి) 161
32. "నిత్య జీవమునకు మార్గము" (దారి) -సూదిరెడ్డి వంశవర్ధనరావు. 165
33. చావుగోతినుండి నన్ను లేవనెత్తి దయను కృపను ప్రభువు చూపించారు -జాలా దాస్ నెల్సన్ 176

## పార్టు - బి

1. అంధత్వానికి అందమైన నిర్వచనాన్ని ప్రపంచానికి అందించిన-హెలెన్ కెల్లెర్ 183
2. ప్రపంచ ప్రఖ్యాత మాస్టారి అణిముత్యాలు అనుభవాలు - డేల్‌కార్న్ 187
3. విలియం-కాల్గేటు వాస్తవగాథ - నిజమైన ద్రాక్షావల్లి 194
4. ప్రపంచ కుబేరుడు రాక్ ఫెల్లర్ క్లుప్త జీవిత గాథ -రాక్‌ఫెల్లర్ 201
5. మితిమీరిన మారణహోమం- చెక్కు చెదరని విశ్వాసం 204
6. ప్రసిద్ధ ప్రపంచ బహుళ జాతి సంస్థ ***(Multi National Company)*** **208**
7. నమ్మకం విలువ 211
8. వణుకు పుట్టించిన వృద్ధుడు... 215
9. చరిత్ర పాఠాలు 216
10. కరువును రూపుమాపిన జార్జి వాషింగ్‌టన్ కార్వర్ కథ 229
11. కాడ్‌బరీస్ కథ! ....... 232
12. రైట్ సోదరులు... 234
13. యూదుడునైన నన్ను క్రీస్తు దర్శనము క్రైస్తవునిగా మార్చింది.-రాన్ కౌంటర్ 237

Remove Watermark Now

Remove Watermark Now

# 1. నా సాక్ష్యం మీ కోసం

**క్రీస్తునందు సి. హెచ్. జాన్‌శేఖర్.**



క్రీస్తునందు ప్రియులకు నా శుభములు. ఒక రచయితగా నేను ఎన్నో కథలు యిప్పటి వరకు వ్రాసి ఉంటాను. వాటిలో కొన్ని వాస్తవాలు, కొన్ని కల్పితాలు. గ్రేస్ ఆంటీగారి విజ్ఞప్తి మేరకు నా కుటుంబ జీవిత కధను ఒక సాక్ష్యంగా మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను.

జన్మతః మాది క్రైస్తవ కుటుంబము కాదు. యిప్పటికీ మా వంశీయులు నిష్టగల విగ్రహారాధికులే. వారికి మడీ-తడీ ఆచారాలు మెండు. క్రీస్తులోకి మార్పు చెంది రక్షణ అనుభవం పొందింది మా నాన్నగారి కుటుంబం మాత్రమే. కమ్మకులానికి చెందినవారము మేము. మా అమ్మమ్మ నిష్టగల విగ్రహారాధికురాలు. ఉదయాన్నే గాయత్రీ మంత్రం చదవనిదే పచ్చి గంగ కూడా ముట్టదు. తాతగారి పేరు కె. వెంకటేశ్వరరావు, ప్రఖ్యాత ఆంధ్ర షుగర్స్ (పేరేచెర్ల) పరిశ్రమలో (ఫౌండర్, డైరక్టర్‌గా) ఎన్నో ఏళ్లు భాగస్వామ్యం వహించారు. మా నాన్నగారి పేరు సి. హెచ్. నారాయణరావు. క్రీస్తును నమ్మాక అమూల్యరావుగా మరారు.

iSkysoft

గుంటూరు జనరల్ హాస్పటల్‌లో వైద్యుడుగా పని చేసారు. ఒకరోజు గుంటూరు జనరల్ హాస్పటల్‌లో తన వైద్య వృత్తిని కొనసాగిస్తుండగా ఆయనకు జరగకూడనిది జరిగినది. తన స్కూటర్‌పై ఇంటికి వస్తుండగా యాక్సిడెంట్ అయినది. ఆ ప్రమాదం యొక్క తీవ్రత మరీ తీవ్ర స్థాయిలో ఉండటంతో నాన్నను అప్పటికప్పుడు ఆఘమేఘాల మీద మద్రాసులోని విజయా హాస్పిటల్‌కు తరలించారు. నాన్నకు జరిగిన హెడ్ ఇంజూరీ వలన పరిస్థితి విషమించింది. పేషెంట్ బ్రతుకుతాడు అనేగ్యారంటీ ఇవ్వలేమన్నారు హాస్పటల్‌లోని వైద్యులు. ఆ హాస్పటల్‌లో పని చేస్తున్న డా॥ చెరియన్ నాన్నకు మొదటిసారిగా క్రీస్తు సువార్తను చెప్పాడు.

నారాయణరావు, ఒక డాక్టరుగా కాక ఒక స్నేహితుడుగా యీ మాట చెబుతున్నాను. నీవు పూర్తిగా కోలుకుంటావని నీ రిపోర్టు చూసిన ఏ వైద్యుడు చెప్పలేదు. అది నీకూ తెలుసనుకుంటున్నాను. యీ విషమ పరిస్థితిలో నా సలహా ఒక్కటే. యిప్పటిదాకా నువ్వు బ్రతకటానికి నీ కుటుంబసభ్యులు ఎంతో ప్రయాసపడ్డారు, పడుతున్నారు.

నీ మట్టుకు నువ్వు యేసుక్రీస్తును విశ్వసించి ప్రార్థనా శక్తిని ఎందుకు [illegible] Remove Watermark Now అలా నువ్వు చేస్తే ఖచ్చితంగా బాగుపడ్తావని నాకనిపిస్తుంది. ఈ సలహా పాటిస్తావా?"

నాన్న సరే అని తలూపడంతో తన దిండు క్రింద ఒక గిడియన్స్ బైబిలు పెట్టారు. కాసేపు ప్రార్థించి వెళ్లిపోయారు. కొన్ని రోజులు జరిగాక అప్పుడు జరిగింది అద్భుతం. శరీరం స్పందించటం ప్రారంభించింది. కొద్ది నెలలలో నిదానంగా కోలుకున్నారు.

ఆ పిదప బంధువులందరూ వ్యతిరేకించినా అమ్మ, నాన్న క్రీస్తులో బాప్తిస్మము తీసుకొని క్రైస్తవులుగా మారారు. నాన్న ఆ పిదప డాక్టరుగా రాజీనామా చేసి దైవ సేవకుడిగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. యిప్పటికీ నాన్న పల్నాడు ప్రాంతమైన సత్తెనపల్లి పరిసర ప్రాంతాలలో నాలుగు మందిరాలను నిర్మించి వందలాది సంఘ విశ్వాసులతో ముందుకు సాగుతున్నారు.

**యిక యిప్పుడు నా సాక్ష్యము చెబుతాను...**

నా తల్లిదండ్రులకు నేను, అక్క, అన్నయ్య. అక్కయ్య, అన్నయ్య ఆత్మీయ జీవితంలోను మంచి ప్రవర్తన కలవారు. ఎటొచ్చి నేను బ్యాడ్‌బోయ్‌ని. గుంటూరులోని హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకులో పనిచేశాను. చెడు స్నేహాలతో అన్ని చెడువ్యసనాలకు బానిసయ్యాను. నా జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన యిప్పటికి సరిగా 9 సం॥ల క్రితం జరిగింది.

జూన్ 10, 2006వ సం॥ మధ్య రాత్రి నేను, నా యిద్దరు స్నేహితులు ఒక పార్టీనుండి ఇంటికి తిరిగి వస్తుండగా భయంకరమైన యాక్సిడెంట్ జరిగింది. మితిమీరిన వేగంతో బండిని నడుపుతున్న నా స్నేహితుడు త్రాగిన మైకంలో ఆగివున్న లారీని ఢీ కొట్టాడు. ముగ్గురము రక్తపు మడుగులో అక్కడికక్కడే పడిపోయాము. ఎంతో సేపటికి పోలీసు జీప్‌లో మమ్ములను హాస్పటల్‌కు తరలించారు. నా యిద్దరు స్నేహితులలో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరియొకరు హాస్పటల్‌లో కొన్ని గంటల వ్యవధిలో కన్ను మూసాడు. గుంటూరులోని పీపుల్స్ ట్రామా హాస్పిటల్‌లో 20 రోజులు ఐ.సి.యు.లో 2 నెలలు హాస్పటల్ రూములో మృత్యువుతో పోరాడి క్రీస్తు కృపతో యీ లోక భాషలో పునర్జన్మ కిరీటాన్ని పొందితిని. కృప చూపబడ్డ పాపిని నేనే. ఆరోజుల్లో పీపుల్స్ ట్రామా హాస్పటల్‌లో న్యూరోసర్జన్‌గా పని చేస్తున్న డా॥ వరప్రసాద్‌గారు డిస్చార్జ్ సమయంలో నాన్నకు చెప్పిన మాటలు నాకు బాగా గుర్తు.

Remove Watermark Now

"మీకు తెలుసు కదండీ మీ కొడుకును చూసాక, అన్ని పరీక్షలు చేసాక అతడు బ్రతికే అవకాశమే లేదు అని అనుకున్నాము. ఒకవేళ అదృష్టవశాత్తు బ్రతికినా తన కుడి వైపు అంతా చచ్చు బడిపోతుంది, తన పనులు తను చేసుకోవడం కూడా కష్టమే. ఐతే అది ఆశ్చర్యమో, అద్భుతమో--- యిప్పుడు నీ కొడుకును చూసాక నాకు అర్ధమైన విషయం ఏంటంటే వైద్యశాస్త్రం కూడా చేయలేనిది కేవలం దేవుడు మాత్రమే చేయగలిగిన పనులు కొన్ని ఉంటాయి, అవే అద్భుతాలుగా చరిత్రలో నిలిచిపోతాయి. వాటిలోనికి వచ్చేదే మీ కొడుకు యీ మహా భయంకరమైన యాక్సిడెంట్‌లో బ్రతకగలగడం.

ఏది ఏమైనా ఒక న్యూరో సర్జన్‌గా నా యిన్ని సంవత్సరాలు అనుభవంలో యిలాంటి వింతలు అప్పుడప్పుడు చూసాను గానీ యీ మహా భయంకరమైన యాక్సిడెంట్‌లో యిద్దరు చనిపోయినా నీ కొడుకు బ్రతకడం అతి గొప్ప వింతగా నా మదిలో మిగిలిపోతుంది".

యిక ఆ రోజు నుండి నా జీవిత పంథాను పూర్తిగా మార్చుకొన్నాను. నన్ను బ్రతికించుకున్న నా యేసయ్యకే నా యీ జీవితాన్ని అంకితం చేసి ఆయన సేవలో ముందుకు సాగుతున్నాను. హుస్సేన్ నగర్ గ్రామంలో సంఘాన్ని స్థాపించి సంఘ సేవలో ముందుకు సాగుతున్నాను. 2008లో నాకు వివాహం జరిగింది. యిప్పుడు నాకు ఒక పాప, ఒక బాబు. నేను క్రీస్తులోకి పూర్తిగా మారాక దేవుడు నన్ను గొప్ప మేళ్ళతో ఆశీర్వదించాడు. ఒక క్రైస్తవ రచయితగా యిప్పటికి 22 పుస్తకాలు వ్రాసాను. వేదాంత విశ్వ విద్యాలయమైన ఎ.సి.టి.సి. వారి గౌరవ సాహిత్య డాక్టరేట్‌ను అందుకున్నాను. ఇండియాటుడే వారి ది బెస్ట్ రైటర్ ఆఫ్ 2012 అవార్డు అందుకున్నాను.

చివరిగా ఒక మాట చెప్పి ముగిస్తాను ఏ కొరతా కొదువా లేని ఆగర్భ శ్రీమంతుల కుటుంబంలో నేను జన్మించాను ఆ పాత రోజులను ఒక్కసారి జ్ఞాపకం చేసుకుంటే ఆ రోజుల్లో మాకు సమాజంలో గౌరవం - మర్యాద - డాబు - దర్పం. అన్నీ ఉండేవి. కాని మనస్సులో ఏదో తెలియనిలోటు బాధించేది. మా కుటుంబం ప్రభువులోకి వచ్చాక ఆ కొరత తీరింది. చెప్పశక్యముగాని మహిమ యుక్తమైన ఆనందంతో ఎన్నో కడు ఘోర శ్రమలలో సైతం ప్రభువు మా కుటుంబాన్ని ఆదరించాడు - ఆశీర్వదించాడు. బంధువులు చేయి వదలి వేసినా కన్నతండ్రిలా క్రీస్తు ప్రభువు మా కుటుంబ అవసరాలను తీర్చాడు.

తాతల ఆస్తితో మురిసిపోయే వాడికి క్రీస్తుమీద ఆనుకొని ముందుకు సాగిపోయే వారికి ఒక పోలిక చెబుతాను. వారి దగ్గర కొన్ని వేల రకాల ఒకే రకమైన చాక్లెట్లు ఉండొచ్చు, కానీ మనకు ప్రార్ధన తప్ప మరేదీ లేదు. ఆ ప్రార్ధనతోనే ప్రభువును బ్రతిమలాడి

ప్రతిరోజు రకరకాల చాక్లెట్లు ఆశ్చర్యంగా మనం పొందుకోవచ్చు. Remove Watermark Now నిలువ రాబడిలేదు కానీ వీటన్నిటికి మించిన అద్భుతాలు చేసే ఆశ్చర్యకరమైన దేవుడు మనకున్నాడు. అది చాలు మనకు ఔను కదా---

70 సం॥ల వృద్ధాప్యంలో సైతం క్రీస్తు కోసం యింకా ఏదో చేయాలనే వాంఛతో యువతను స్ఫూర్తిదాయకంగా వుండే యిలాంటి పుస్తకాలను ప్రచురిస్తున్న గ్రేస్ ఆంటీ గారికి నా అభినందనలు. అందుకే ఆంటీ నా సాక్ష్యం అడిగిన వెంటనే సంతోషంగా అంగీకరించాను. యీ కష్టమైన పనిని క్రీస్తు కొరకు యిష్టమైన పనిగా మార్చుకొన్న గ్రేస్ ఆంటీ గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

## 2. జాషువా షేక్.....



iSkysoft

నా పేరు జాషువా షేక్, నేను ఒక ముస్లిమ్ కుటుంబంలో జన్మించినాను, దేవుడు నా వెన్నంటే ఉండి ఎన్నో అద్భుతాలు చేస్తూ నన్ను దీవిస్తున్నాడని నేను నమ్మేవాడిని. కానీ ఆ దేవుడు నజరేయుడైన యేసుక్రీస్తు అని క్రైస్తవ కుటుంబములో జన్మించిన నా భార్య కవిత ద్వారా నేను తెలుసుకోగలిగినా, నేను నడుస్తున్న మార్గం సరియైనదా కాదా అనే సందేహం నన్ను ఎల్లప్పుడూ వెంటాడుతూనే ఉండేది. ఆ సందేహంలో నేను నమ్మిన దేవుడిని ఏ పేరుతో పిలిస్తే ఏముంది అనే ఆలోచనతో ఒక సాధారణ క్రైస్తవునిగా జీవించేవాడిని. కానీ సత్యం బయలు పరిచే విధంగా దేవుడు నాతో మాట్లాడాలని నేను ఎప్పుడూ ప్రార్ధన చేసుకొనేవాడిని. అలాంటి పరిస్థితిలో, ఒక రోజు ఆ నజరేయుడైన యేసు తానే నిజమైన దేవుడని, నా వెన్నంటి ఉండి, నా జీవితంలో అన్ని గొప్ప కార్యాలను చేసింది ఆయనే అని స్పష్టంగా ఒక సంఘటన ద్వారా ఋజువు చేసాడు. అమెరికా దేశంలో ఒక భయంకరమైన ప్రమాదంలో చనిపోవాల్సిన నాకు మరుజన్మ యిచ్చి రక్షించారు. నేను నడుపుచున్న కారును ఒక పెద్ద ట్రక్ ట్రైలర్ వెనుక నుండి అతి వేగముగా వచ్చి ఢీ కొట్టి ధ్వంసం చేసింది.

Remove Watermark Now

నేను ఒక సూట్‌కేసులో తీసుకెళ్తున్న చిన్న బైబీలు ఆ ప్రమాదంలో [illegible] ఎగిరిపడి చావుకు, బ్రతుకుకు మధ్య గీసిన ఒక రేఖ వలె నిలబడింది. బైబీలుకు ఇవతల ఉన్న నాకు ఒక్క చిన్న గాయమైనా కాలేదు. బైబీలుకు అవతలవైపు ఉన్నకారు భాగం పూర్తిగా ధ్వంసం అయిపోయింది. ఆ క్షణాన నాకున్న సందేహం పటాపంచలు అయ్యే విధంగా అర్థం అయ్యింది. నా గాయాలన్నీ ఆ యేసుక్రీస్తు స్వీకరించి, నా మరణాన్ని ఆయన జయించి నాకు భౌతికంగా, ఆత్మీయంగా మరు జన్మనిచ్చాడని.

ఆ విధంగా అద్భుత రీతిగా దేవుడు నాతో మాట్లాడినప్పుడు నేను నా శేష జీవితమంతా యేసుక్రీస్తునే స్తుతించాలని, తన అద్భుత ప్రేమను చాటాలని, తననే సేవించాలని నిర్ణయించుకున్నాను. ఆ ప్రయత్నంలో భాగంగా నా సాక్ష్యము, ఆత్మీయంగా యేసులో నేను రుచి చూసిన ప్రేమ, నా జీవిత అనుభవాలనుండి ఈ పాటలు వ్రాసుకొన్నాను. ఎన్నో ఒడిదుడుకులు, ఆటంకాలు వచ్చినా అద్భుత రీతిగా తనకే సమస్త మహిమ, ఘనత కలిగే విధంగా నాకు, విన్న ప్రతి ఒక్కరికీ ఆదరణగా గొప్ప పాటలతో “అద్వితీయ ప్రేమ” అనే ఈ ఆల్బమ్ మీ ముందుకు తీసుకొచ్చేలా యేసుదేవుడు నన్ను ఆశీర్వదించాడు. ఈ ఆల్బమ్ రూప కల్పనలో ఆ పరిశుద్ధాత్మ దేవుడు, నాకు ఆత్మీయ స్నేహితుడైన కె.వై. రత్నంగారిని కూడా గొప్ప సంగీతాన్ని అందించేలా నడిపించాడు.

iskysoft

అద్వితీయమైనదీ..... ఎంతో గొప్పది.
అద్భుతమైనదీ..... సాటి లేనిది.
యేసు ప్రేమ..... యేసు ప్రేమ....
అమూల్యమైనదీ..... మరువ లేనిది.....
యేసు ప్రేమ..... యేసు ప్రేమ.....
పవిత్రమైనదీ..... అంతమే లేనిది.....

1. తల్లిదండ్రులూ నన్ను విడిచిననూ.................. విడువని ప్రేమ
లోక భోగాలలో నే మునిగిననూ.................. క్షమించిన ప్రేమ (2)
నశించే నా ఆత్మను నీ ఆత్మతో.................... నింపిన ప్రేమ (2)
//యేసు ప్రేమ.//

2. చీకటి బ్రతుకులో వెలుగు నింపిన................. యేసుని ప్రేమ
శత్రువులను మిత్రులుగా మార్చగలిగిన............ సహియించే ప్రేమ

Remove Watermark Now

తల్లి ప్రేమ కంటే తీయనిది ............... నాన్న ప్రేమ కంటే

//యేసు ప్రేమ.//

3. మరణపు ఛాయల్లో నే నడిచినను................ నను రక్షించిన ప్రేమ

స్వస్థతనిచ్చి నూతన దేహముగా ................ నను మార్చిన ప్రేమ (2)

అపవాదిని గద్దించి పాపాల ఊబిలో పడనీయక ............... నను పట్టుకున్న ప్రేమ (2)

//యేసు ప్రేమ//

4. తప్పి పోయిన నాకు గమ్యము చూపి .............. మార్గమైన ప్రేమ

ఆశీర్వాదాలతో నన్ను నింపి ...................... అభిషేకించిన ప్రేమ (2)

నిస్సారమైన నా జీవితంలో ...................... సారము పోసిన ప్రేమ (2)

//యేసు ప్రేమ//.

## 3. యేసు అందరికి ప్రభువు ప్రేమ గల ప్రభువు నా రక్షకుడు

**కవితా షేక్ అమెరికా:**

iSkysoft



జ్ఞాన హృదయుడు వివేకి అనబడును రుచిగల మాటలు పలుకుట వలన విద్య ఎక్కువగును.

**పరిచయము:-**

ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు కవిత సి.ఎస్. సంఘమునకు చెందిన క్రైస్తవ కుటుంబములో జన్మించాను. తల్లిదండ్రులిద్దరు రైల్వేలో ఉద్యోగము చేసేవారు. మేము ముగ్గురము ఆడ పిల్లలే కలిగిననూ చాలా ప్రేమతో పెంచి ఉన్నత విద్యనందించిన ఉత్తములు. పెద్దల ఆశయాలను గౌరవించే పెద్ద మనస్సున్నవారు.

మా ఒక అక్క ఆస్ట్రేలియాలో స్థిరపడింది. 10వ తరగతి వరకు మేము నివసించిన కాజీపేట, వరంగల్‌లోనే పూర్తి చేసుకొని మంచి కోచింగ్ కొరకు ఇంటర్ నెల్లూరులో చదివాను. బాల్యం నుండి విద్య పట్ల మక్కువ ఎక్కువగా ఉండేది. దేవుడు నాకిచ్చిన ప్రత్యేక వరమేమనగా శ్రావ్యంగా పాటలు పాడగలను. బాల్యం నుండి నన్ను అంతా

Remove Watermark Now

ప్రేమించేవారు. నా పాటలు, చాలా యిష్టపడేవారు అందరూ ఆటలు [illegible] కాలం గడిపే సమయంలో కూడా నేను మంచి పాటలు పాడుకొనేదాన్ని. చర్చికి వెళ్లుటలో చాలక్రమము పాటించేదాన్ని, ప్రసంగములు చేయు సమయంలో చాలా శ్రద్ధగా నిలచి వాక్య బోధను పుస్తకంలో వ్రాసుకొని ధ్యానించే అలవాటు ఉండేది. నా క్రమమైన జీవితాన్ని దీవించి ప్రభువు నాకు మంచి మార్కులు అందించిన ఫలితముగా ఇండియాలోని మంచి పేరున్న పిలాని ఇంజనీరింగు కాలేజీ, బిర్లా ఇనిసిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదివే తరుణము లభించింది, అది చాలా దూరంలో రాజస్థాన్‌లో ఉంది.

తెలుగువారు కొందరు అక్కడ పరిచయమయ్యారు. అక్కడ హిందీ ప్రధాన భాషగా ఉండేది. బాల్యంలో 7వ లేదా 8వ తరగతి చదివే రోజుల్లో మూడు ప్రసంగాలు చేసే ప్రసంగీకుల వాక్య బోధ నన్ను తాకింది. నమ్ముట ద్వారా అసాధ్యాన్ని సుసాధ్యాం చేసికోగలమనియు, మంచి భవిష్యత్ కొరకు దైవవాక్యంలో వాగ్దానాలు పాటించాలనియు, ప్రతి చిన్న విషయమునకు దేవునిపై సంపూర్ణంగా ఆధార పడాలని నాకు తపనగా ఉండేది. క్రీస్తు ప్రేమను లోతుగా తెలిసికొని రక్షణానుభవంలో ఆనాడే స్థిరపడిపోయి భక్తి జీవితంలో లోతుగా నిలచి ప్రార్ధన చేసికొని, వాక్య ధ్యానం చేస్తూ దావీదు వలె పాటలు పాడి పరమానందపడేదాన్ని. అద్భుతంగా బాలికల క్రైస్తవ బృందం మా పిలాని విద్యా సంస్థ నాకు అండగా నిలచింది. వారు పాడే పాటలు వారి ఆశయాలు దేశ వ్యాప్తంగా యువతను మంచి మార్గంలోకి తెచ్చే గొప్ప సాధనాలుగా నిలుస్తున్నాయి. ఆ పాటలు నాకు ఆత్మీయంగా ఉజ్జీవాన్ని కలిగించేవి. “నీ జీవితంలో గమ్యంబు ఏదో ఒకసారి యోచింపవా ఈనాడే నీవు ప్రభు యేసు కొరకు నీ హృదయమర్పింపవా?”

“ నా యేసుని ప్రేమకన్న మిన్నయేమున్నదీ!..... ఆ ప్రేమ కల్వరిగిరిలో సార్ధకమైనది. అర్పింతును నేనా సమస్తముల నాదు జీవితము, నీదు ప్రేమే నన్ను త్వొందర చేయుచున్నది” నిజంగా మా కాలేజిలో ఇ.యు. గ్రూపువారందరు బైబిలు స్టడీలో. పాటలు స్తుతించుటలో, ఆదర్శ జీవితాలు జీవించుటలో సహవాసం చాలా సహకరించింది. వర్ణించగలనా ఆ యేసు ప్రేమ అని సాక్ష్యమిస్తూ పాడేదాన్ని. ఇంటరులోనే నీటి బాప్తీస్మం తీసికోగలిగాను. క్రీస్తును వెంబడించుటలో విడవక కొనసాగము.

iSkysoft

Remove Watermark Now

**వివాహము – నూతనానుభవం**

నా జీవితంలో నా భాగస్వామిని జగత్తు పునాది వేయబడక ముందే నిర్ణయించారని నా విశ్వాసము. సరిగ్గా పిలానీ ఇంజనీరింగు కాలేజీలో చదివే తెలుగు వారిలో మహమ్మద్ షేక్ అనే మంచి వ్యక్తితో నాకు పరిచయం కలిగింది. అతను చాలా తెలివైన వ్యక్తి. మృదువుగా మాట్లాడేవాడు మంచి ఆదర్శాలు గలవాడు, 10వ తరగతిలో 18వ ర్యాంక్ స్టేట్‌లో తెచ్చుకోగలిగాడు అట్లే ఇంటరులో స్టేట్ ర్యాంకు, కాలేజిలో కొద్దిమంది ప్రథములలో ఒకడు విద్యలో రాణించేవాడు.

అతనిని ముచ్చటగా గమనిస్తూ మెల్లగా ఆకర్షణలో యిష్టపడ్డాను. ఏనాడూ అసభ్యప్రవర్తన నాలోగానీ అతనిలోగాని కనిపించలేదు. నేను అతనితో చనువుగా వుండుట వల్ల నాతోటి క్రైస్తవులు నన్ను విమర్శించేవారు. ఆప్యాయంగా ఉండేవారు కారు నేను కాని పని చేస్తున్నట్లు నిందించేవారు. మనస్సులో పవిత్రత ఉంటే భయపడరాదని తలంచేవారము బలవంతంగా ఎవరినీ ఎవరూ మార్చలేదు. దేవుని దృష్టిలో అందరూ సమానమే కుల మత తేడాలు లేక, జాతులు వేరైనా, భాషలు ప్రాంతాలు వేరైనా వివాహానుభవంలో యిద్దరి జీవితాలను కలిపేది పవిత్ర ప్రేమ అని పూర్తిగా నమ్మాము.

నా పరిచయములో మీరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించగలరా అని అడుగగా నేను మారను అన్నారు. నేను ఆ తరువాత మారాలి అని ఏనాడూ ఒత్తిడి చేయలేదు. నేను కూడా మౌనంగా ప్రార్థించి కనిపెట్టాను. నేను చాలా శ్రావ్యమైన పాటలు పాడేదాన్ని. నేను నలుగురిలో పాడుట అతనికేమాత్రమూ వుండేది కాదు. నేను నా భర్త మార్పు కోసం కలవర పడలేదు. దేవుని చిత్తమైతే శత్రువులను మిత్రులుగా చేయు సమర్థుడు అతను మహమ్మదీయ మతమునకు చెంది, పెద్ద కుమారునిగా సామాన్య కుటుంబములో జన్మించాడు అతడ అధిక తెలివితేటలు గలవాడు, పెద్దవాడు గనుక కష్టపడి చదివి మంచి ఉద్యోగము సంపాదించి తల్లిదండ్రులకు అండగా వుండాలన్నదే అతని ప్రథమ కర్తవ్యముగా ఉండి సత్ప్రవర్తనతో ఒక మంచి గమ్యం చేరాలని శ్రమపడే మంచి ఆలోచన గలవాడు నేను మా యింట్లో నా ప్రేమ వ్యవహారం చెప్పుటకు భయపడలేదు.

“ఒక తెలివిగల విద్యార్థి, బాధ్యతలు తెలిసినవాడు మంచి ఆశయాలు గలవాడని యిష్టపడ్డాను మీకు ఇష్టమైతే ఒకసారి అతనితో మాట్లాడి నాకు యోగ్యుడని తోచినచో నేను పెండ్లి చేసికోవాలని ఆశిస్తున్నానని చెప్పాను. బాల్యం నుండి నా ప్రవర్తన నా ఆశయాలు ఎరిగిన నా తల్లిదండ్రులు విశాల హృదయముతో నేను పరిచయం చేసిన

Remove Watermark Now

నా తోటి విద్యార్థి అయిన మహమ్మద్ షేక్‌తో మాట్లాడి, అతని మంచి రూపము, మాటతీరు నచ్చినందున మా వివాహము క్రైస్తవ వివాహం చేసికోవాలన్న విధముగా అంగీకరించగా మా వివాహము జరిగినది. నా భర్తకు చాలా మంది బందువర్గం ఉండేవారు. వారందరికీ యిష్టమైనవాడగుటచే ఒక క్రైస్తవ విశ్వాసములోనున్న యువతిని స్వీకరించుటకు యిబ్బంది పడ్డారు. కాని వారి సామాన్య జీవితంలో తన కుమారుని పట్లగల అపార ప్రేమ బలవంతం చేయును, వాడి సుఖమే మేము కోరుకొనగలమని తలంచారు యిరుపక్షాల తల్లిదండ్రులు చేసేది ఏమిలేక వివాహమునకు సమ్మతించగా ఘనమైన వివాహము చేసుకొనుట ప్రభువు ప్రత్యేక చిత్తమని నమ్మాము.

మా ప్రాంతము వరంగల్. ఆయనది దూర ప్రాంతములో చిత్తూరు దగ్గర సీలేరు అనే చిన్న ప్రాంతం. హిందువులు, క్రైస్తవులకు భిన్నంగా మహమ్మదీయ కుటుంబంలో నేను జీవించుటకు ప్రభువు చిత్తమయింది ఎందుకనీ? అనే ప్రశ్నకు త్వరగానే జవాబు పొందాను. నా భర్తతో జీవితం ఆరంభించక ముందే నా కోర్కు పూర్తి చేసిన తరువాత యిద్దరము తెలియని స్థితిలో ఆయనకు ఉద్యోగము ద్వారా హైదరాబాదు చేరారు. నేను రెండు డిగ్రీలు తీసుకొని ప్రాజెక్టు పనిమీద అదే ప్రాంతము చేరాను. మా అమ్మనాన్నల దృష్టిలో నేను మంచి బిడ్డగానే వున్నందున వారి అనుమతితోనే షేక్‌గారితో కలుసుకొనుట, ముచ్చటించుకొనుట కొంత కాలము గడిపాక ఆ తరువాత యిరువురి కుటుంబాల సమ్మతితోనే వివాహము జరుగుట నా భాగ్యము.

### నా భర్తతో విశ్వాసమునకు అంకురార్పణ జరిగింది

హైదరాబాదులో ఉన్న కాలములో నన్ను కలుసుకోవాలని వచ్చినప్పుడు ఆదివారం ఆరాధన క్రమము నేను తప్పనందున నాతో వచ్చి పాల్గొని ఆరాధనలో పాటలు, బైబిలు సందేశాలు వినేవారు. వినుట వలన విశ్వాసము కలుగుతుంది గనుక మంచి భక్తిలోనికి మారి నమ్మి బాప్తిస్మము పొందుట వలన నిజ రక్షణ నిత్య జీవమును గ్రహించి 2004లో బాప్తిస్మము తీసుకొని క్రైస్తవుడయ్యాడు. నేనేమీ బలవంత పెట్టలేదు కాని నా దీన ప్రార్థనల ఫలితంగా నా భర్తలో గణనీయమైన భక్తితో చైతన్యం గల విశ్వాసము అంకురించి దినదినాభివృద్ధి చెందుట ఆ దేవుని ఉచిత కృపయే. అత్తమామలు వారి బంధు వర్గము నన్ను చాలా ప్రేమతో అంగీకరించి ఆదరించేవారు, వారి ప్రేమ వర్ణనాతీతం ప్రభువు వారికి నా పై దయగల ఆహ్వానము నందించునటుల ఆజ్ఞాపించారని నమ్మి ఎల్లప్పుడు నా భర్తను బట్టి వారి జనాంగాలను బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తాను.

Remove Watermark Now

నేనెప్పుడూ దేవుడిని విమర్శించలేదు చెడ్డ పనులు చేయించలేదు మా తల్లిదండ్రులు అల్లుడుని కుమారుని కంటే ఎక్కువ ప్రేమిస్తారు. కొడుకులు లేనందున మరింత ప్రేమ పొందగల్గాడు. నా తల్లి ఉత్తమభావాలు గల భక్తి గలది గనుక నాకు విలువైన సలహాలనందించింది.

“అమ్మా, మెట్టినింటిలో జాగ్రత్తగా మెలగాలి, నీ ప్రేమతో వారిని ఆకర్షించాలి, నీ భక్తితో వారికి బలవంత పెట్టవద్దు, నిన్ను నీలో దేవుని చూసేవారే నీ నమ్మకంలోనికి వచ్చే రీతిన ఆత్మ జాలరిగా జీవించు, వారందరినీ ప్రేమించు. సరిగ్గా అమ్మ చెప్పినట్లే నాటినుండి నేటివరకు ఆ సందేశాన్ని అమలు చేయగలిగాను.

“ఓ స్త్రీ, నీ భర్తను రక్షించుకొందువేమో” ఈ వాక్యం నా పట్ల సరిగ్గా నెరవేరింది, నా భర్తతోపాటు తల్లిదండ్రులు ఒక తమ్ముడు, ఒక చెల్లి ఉండేవారు. పండుగల సమయంలో నేను  ఉపవాసాలు రంజాన్, వంటి రోజులలో చేయలేదుగానీ, వారి ఆనందం కోసం క్రొత్త బట్టలు ధరించి, భోజనాలు చేసి కలసి ఆనందంగా ప్రేమ, ఆప్యాయతలతో కలసి ఉండేదానిని. వారు కూడా కుమారుని కన్నా నాతోనే విషయాలేమైనా సంప్రదించి గౌరవించేవారు నా విశ్వాసాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకోగలగాను. మా వివాహం జరిగింది. ఆ తరువాత 2007వ సంవత్సరంలో అమెరికాలో ప్రవేశించి కాపురం ఆరంభించాము. మొదటిగా ఒహాయి అమెరికాలో ఉద్యోగం ఆరంబించగా 2008లో మొదట పాప జన్మించింది.  మా పాపకు మలహా షేక్ అని పేరు పెట్టాము. మలహా అంటే సుందరమైనది అని అర్ధము. సరిగ్గా నేను గర్భవతిగా ఉండగా నా భర్తకు అనారోగ్యం వాటిల్లింది.

iSkysoft

**వ్యాధి ద్వారా విశ్వాసం బలపడింది.**

నా భర్త షేక్ గారికి అకస్మాత్తుగా కడుపులో బాధ ఎక్కువైనందున ఆస్పత్రికి వెళ్ళగా అపెండిసైటిస్ 24 గంటల నొప్పివలన అర్జంటుగా ఆపరేషన్ చేయవలసి వచ్చింది ఆ తరువాత ఇన్‌ఫెక్షన్ వలన తీవ్రంగా జ్వరం వచ్చింది రెండు వారాలు ఆసుపత్రిలో ఒంటరిగా ఉండవలసి వచ్చి చాలా ఇబ్బందులపాలయ్యాను ఉద్యోగం పోయింది నేను గర్భవతిని సహాయకులు లేరు. ఆ అసహాయ స్థితిలో ప్రభువు ఆదరించారు. ఆ రోజుల్లో పలు విధముల ఫలితమేమీ కానరాక సిలువ యెదుట నిలచి పడకలో పైకి మాత్రమే చూడగలము. దివా రాత్రులు దైవ సహాయము కోరుచూ ప్రార్ధించుటకు అభ్యాసము చేసికొని మరింత దృఢ విశ్వాసంతో నా భర్త నిలచారు. డాక్టర్లు కడుపులో ట్యూబ్ పెట్టి

చాలా జాగ్రత్తగా వ్యాధి నివారణకై కృషి చేసినారు. ఆ తరువాత 2 సంవత్సరాలు ఉద్యోగం లేని సమయంలో కూడా వాక్యం ప్రార్ధనకు అధిక సమయాన్ని వినియోగించే అవకాశాన్ని ప్రభువే కల్గించారని నా నమ్మిక.

Remove Watermark Now

ఆ రోజుల్లో ప్రతి అవసరాన్ని తననుబట్టి ప్రతి వారి కోర్కె తీర్చే ఆయన వాగ్దానాలు నమ్మి దేవునిలో యిద్దరము అతి సున్నితంగా జీవించగలిగాము.

కీర్తన:119:70

" నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమ నొందుటకు ప్రభువే మరలా ఉద్యోగంలో స్థిర పరచి నూ జెర్సీలో స్థిరపడ్డాము. మా ఆశలకు అనుగుణంగా ప్రభుని ఘనపర్చే మంచి వ్యక్తుల సహవాసం గల యు.ఇ.సి.ఒ. యునైటెడ్ ఎవాంజలికల్ ఫెలోషిప్ ఆరాధనా స్థలము చేరి క్రమంగా ఆరాధనలలో, కార్యక్రమాల్లో చురుగ్గా లీనమయ్యాము. నా భర్త యీ సహవాసంలో చాలా ఆనందిస్తు క్రీస్తు ప్రేమలో చాలా అభివృద్ధిని పొందగలుగట చూచిన తోటి విశ్వాసులు ఆశ్చర్య పడేవారు. ఈ సహవాసంలో ఆదరణలేని వృద్ధుల ఆశ్రమాలకు వెళ్ళుట, ఆస్పత్రిలో ఆసహాయులైన రోగులను దర్శించుటలో చాలా ఆసక్తి కనబరచి వారి దగ్గర సందేశం అందించే స్థాయికి నా భర్తను నడిపించుట కేవలము ఆ ప్రభుని కృప అని యేసుకి కృతజ్ఞతలు తెల్పుతాను.

iSkysoft

యిటీవల 2 సంవత్సరముల క్రితము ఒక రాత్రివేళ మెళకువళ వచ్చి గమనించగా సమయము 3 గంటలు ఉదయ కాలములో బైబిలు, పుస్తకము, పెన్నుతో నా భర్త ఏదో వ్రాయుట గమనించాను. ఆ ఉదయాన్నే చూడగా అద్వితీయ అద్భుత ప్రేమ అనే పాటను చాలా అద్భుతంగా రచించారు. చాలా చరణాలుగల ఆ పాటలో 85సార్లు ప్రేమ అనే మాట యిమిడి యుండుట ఆశ్చర్యం కలిగించింది. ఆ తరువాత వరుసగా 7 పాటలు వ్రాసారు. అన్ని పాటలకు కీలక భావం క్రీస్తు ప్రేమ వర్ణించలేనంత అద్వితీయమైనదనే భావం తేటపర్చేవారు. 45 ఆల్బమ్‌లు చేసి బహిరంగంగా యు ట్యూబ్‌లో ఉంచుట దేవుని చిత్తము. రెండవది సి.డి. ఆల్బమ్ ఆరంభించి కొనసాగిస్తునే ఉన్నారు. ప్రతిచోట సాక్ష్యము చెప్పుటలో ఆసక్తి కనబర్చుట విశేషము. మా వివాహ జీవితాన్ని దేవుడు బహుగా దీవించి మనుష్యుల దయలో, దేవుని దయలో వర్ధిల్ల చేస్తున్న ఆయన ప్రేమకు మేము సాక్షులము. ఎక్కడోనున్న అడవిలో ఉసిరి, సముద్రంలో ఉప్పును కలిపిన దేవుడు.

Remove Watermark Now

అందరికీ ప్రభువు జాతి, మత, కుల విభేదాలు లేక అందరిని [illegible] ఆరాధించుటకు పాత్రుడైన ప్రభువు అసాధ్యమైనవి సుసాధ్యం చేసి నాకు మంచి కుటుంబ జీవితాన్ని, మంచి ఉన్నత విద్యను ప్రసాదించి యిద్దరి బిడ్డల తల్లిదండ్రులుగా బాధ్యతలు పెంచి, ఆదర్శ కుటుంబంగా నిలచే ధన్యతని ఇచ్చెను. నా భర్త బాప్తిస్మము తరువాత పొందిన పేరు జాషువా, ఆయన చెప్పిన మాట నెరవేర్చుటకు సిద్ధంగా ఉన్నాను. నేను, నా కుటుంబము నిత్యము యెహోవానే సేవిస్తాము. ప్రభువు మనందరిలో ఉండుగాక.

ఆమెన్........ హల్లెలూయ

"శాశ్వమైనది ప్రేమ యెహోవా తండ్రి ప్రేమ"

## 4. ప్రేమతోనే విజయం సాధించాలి

**అనిత**



"...కాగా విశ్వాసము, ప్రేమ, నిరీక్షణ ఈ మూడు నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే..." (1కొరింథి 13:13).

iSkysoft

కొన్ని నెలల క్రితం ఓ లైఫ్ స్టయిల్ పత్రికలో ఒక సంఘటన ప్రచురితమైంది. అనిత అనే అమ్మాయి ఆమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. ఉద్యోగం కోసం భారత్ నుండి అమెరికా వెళ్ళి నాలుగైదేళ్ళవుతుంది. తల్లిదండ్రులు ఇండియాలోనే ఉన్నారు. అనిత బాగోగుల్ని యు.ఎస్.లో ఉంటున్న ఆమె అంకుల్ చూస్తుంటారు.

ఉద్యోగంలో చేరి కొన్నాళ్ళయ్యాక అనిత తన సహోద్యోగి ప్రేమలో పడింది. అతన్ని తన అంకుల్ ఇంటికి వీకెండ్స్‌లో డిన్నర్‌లకు కూడా ఆహ్వానించింది. ఎం.ఎస్. చేస్తున్న అంకుల్ కుమార్తె శ్వేత కూడా అనిత బాయ్ ఫ్రెండ్ కమ్ లవర్‌తో చనువుగా ఉండేది. వారిద్దరి మధ్య చనువు అనుకోకుండా శారీరక సంబంధానికి దారితీసింది.

ఇది తెలిసిన అనిత తట్టుకోలేకపోయింది. తన కజిన్ తనను దారుణంగా మోసం చేసిందని ఆమెలో ఆగ్రహం పెల్లుబికింది. ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలను

Remove Watermark Now

కుంది. ఉద్యోగాన్ని పట్టించుకోవడం మానేసి అదే ధ్యాసలోకి వెళ్ళిపోయింది. కారు డ్రైవర్ చెప్పిన టైంకి రాకపోయినా, బాస్ తనను వెంటనే లోనికి రమ్మనకుండా బయట వెయిట్ చేయించినా ఆమె తీవ్ర అసహనానికి లోనయ్యేది. క్రమంగా ఆరోగ్యం దెబ్బతింది. ఎసిడిటీ, నరాల బలహీనతతో అనారోగ్యం పాలైంది. ఈ లోగా ఇండియా నుంచి వచ్చిన ఆమె సిస్టర్ పరిస్థితి చూసి అనితను ఓ మంచి సైకియాట్రిస్ట్ దగ్గరకు తీసుకెళ్లింది.

మొత్తం కేసు విన్నాక భారత్‌కే చెందిన సైకియాట్రిస్ట్ మందులేవీ లేకుండా ఒకే ఒక్క సలహా ఇచ్చాడు. శత్రువులను క్షమించు, నీ ఆరోగ్యం బాగుపడుతుంది.

'నా వల్లకాదు నా కజిన్ చేసిన ద్రోహానికి నా మనసు రగిలిపోతుంది' అని అనిత మళ్ళీ ఆవేశపడింది. 'ఈ ద్వేషమే నీలో రోగంలా మారి నిన్ను తినేస్తుంది. క్షమా గుణం ఉన్నచోటే మనశ్శాంతి, ఆరోగ్యం ఉంటాయి' అని డాక్టర్ నచ్చచెప్పాడు.

'బట్ ఎలా?'

'అందరిని ప్రేమించటం నేర్చుకో'

'ప్రేమిస్తే క్షమించగలవు. ప్రేమ ఉన్నచోట అన్ని సమస్యలూ పరిష్కారమౌతాయి'.

అనిత డాక్టర్ సలహానే మందుగా భావించింది. ఇప్పుడామె ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ దక్షిణాసియా వ్యవహారాల సి.ఈ.ఓ.

ఈ ప్రపంచంలో ఎన్నిసార్లు ఓడిపోయినా గెలవగలిగిన వ్యక్తి ఒక్క ప్రేమించే హృదయం ఉన్నవాడు మాత్రమే. ప్రేమించలేని వ్యక్తి ఎన్నిసార్లు గెలిచినా చివరికి ఓడిపోవాల్సిందే. ప్రేమకు అంత పవరుంది. సంకుచితత్వంలేని ప్రేమను పెంపొందించుకోగలిగితే ప్రపంచంలో ఏ మూలకెళ్ళినా రాణించవచ్చు. ఎందుకంటే సృష్టిలోని ఏ శక్తయినా దీని ముందు మోకరిల్లుతుంది.

మానవ సంబంధాలలో మ్యాజికల్ మార్పుల్ని తీసుకురాగల ప్రేమను మీలో పెంచుకోండి. అందరికీ పంచండి. పంచినకొద్దీ పెరిగే ఈ ప్రేమను వ్యాప్తి చేసే పనిలో ఇవాళంతా మీరు బిజీగా గడపబోతున్నారు.

ఒక్కరోజు నేను ప్రేమను వ్యాపింపచేస్తాను

ప్రపంచానికి మూలాధారం ప్రేమ! ఆ ప్రేమే లేకపోతే సృష్టిలేదు, జీవరాశులు లేవు. అంతా నిర్వీర్యంగా ఉంటుంది. మనిషికున్న భావోద్వేగాలన్నిటిలో అత్యుత్తమమైనది ప్రేమ. ప్రేమ కలిగిన మనిషి చాలా ఆత్మవిశ్వాసంతో ఉంటాడు. ఏ పని చేసినా తన

పూర్తి శక్తి సామర్థ్యాలతో చేస్తాడు. అలాగే ఇతరులకు ప్రేమను పంచి చూడండి. వారు మీ పట్ల ఊహించిన దానికన్నా ఎక్కువ సానుకూలంగా స్పందిస్తారు.

Remove Watermark Now

శాసిస్తూ మీరు అప్పచెప్పే పనులకన్నా ప్రేమతో మీరు అప్పగించే బాధ్యతలను ఎదుటివారు చాలా సమర్ధవంతంగా నెరవేరుస్తారు. ప్రేమ విశ్వజనీయమైనది. చెట్లు చేమలతో సహా ఈ సృష్టిలోని జీవరాశులన్నిటికీ అర్థమయ్యేది.

ప్రేమ నుంచి పుట్టాను
ప్రేమతోనే పెరిగాను
ప్రేమతోనే బతుకుతున్నాను
నన్ను నేను ప్రేమించుకుంటాను
ఇతరులను ప్రేమిస్తాను
చుట్టూ ఉన్న పచ్చదనాన్ని, నీటిని
సమస్త ప్రకృతినీ ప్రేమిస్తాను
ప్రేమే గమ్యం, ప్రేమే గమనం
అందుకే ప్రేమిస్తూనే ఉంటాను
ఇతరులకూ ప్రేమించమనే చెబుతాను.

iskysoft

ఈ పదిలైన్ల యూనివర్సల్ ఫిలాసఫీని పాటించే వ్యక్తికి జీవితంలో ఏ సమస్యా ఉండదు, ఏ టెన్షనూ అతన్ని పీడించలేదు. ఎందుకంటే అవతలి వ్యక్తిని అతను ప్రేమించటం వల్ల తనతో సమానంగా భావిస్తాడు. సాయం అందించటానికి, వారి నుంచి సాయం తీసుకోవటానికి ఏ మాత్రం సంకోచించడు.

"ఒకని భారములనొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి... మనము మేలు చేయుటయందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని, తగిన కాలమందు పంట కోతుము" (గలతీ 6:2,9).

## 'ఎక్సలెన్స్ ఫార్ములా'

తు.చ తప్పకుండా పాటించే ఓర్పు, మీపై మీకు గెలవాలనే నమ్మకం, పట్టుదల గల ప్రార్థనాపరుడు, మరియు ప్రముఖ చిత్రకారుడు పికాసో ఓ రోజు మార్కెట్‌లో ఏదో కొనుక్కోవడానికి వచ్చాడు. ఓ మహిళ పికాసోను గుర్తించి ఆనందంతో ఉబ్బితబ్బిబై దగ్గరకు వెళ్ళి 'మిష్టర్ పికాసో... మిమ్మల్ని చూడటం ఆనందంగా ఉంది. నేను మీకు

Remove Watermark Now

గొప్ప అభిమానిని, మీరు నాకోసం చిన్న డ్రాయింగ్ వేసిస్తారా?’ అంటూ పేపర్ చేతిలో పెట్టింది. పికాసో ఆనందంగా ఓ అందమైన స్కెచ్ ఫటాఫట్‌మని గీసి ఆమె చేతిలో పెడుతూ ఇలా అన్నాడు. ‘దీని ఖరీదు మిలియన్ డాలర్లు’ అందుకు ఆ మహిళ ఆశ్చర్యంగా ‘కానీ మిస్టర్ పికాసో ఈ మాస్టర్‌పీస్ కోసం మీరు వెచ్చించింది కేవటం 30 సెకన్లు మాత్రమే’ అంది. అప్పుడు పికాసో నవ్వుతూ సమాధానం ఇచ్చాడు. ‘మేడమ్... 30 సెకన్లలో ఈ మాస్టర్ పీస్ గీయడానికి నేను 30 ఏళ్ళు కృషి చేశాను”. ఎక్సలెన్సీ సాధించడానికి చేస్తున్న పనిలో పట్టు అందుకోవడానికి, జీనియస్‌గా గుర్తింపబడడానికి ప్రాక్టీస్, ఫోకస్‌ల ప్రాముఖ్యత తెలుపుతుంది. ఈ చిన్న సంఘటన.

**ఫోకస్ + డైలీ ఇంప్రూవ్‌మెంట్స్ + టైమ్ = ఎక్సలెన్స్**

జీవిత కాలంలో 1093 వస్తువులు కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్‌ను చిన్నప్పటి టీచర్ ‘స్లో లెర్నర్’ గా ముద్రవేసింది. ఆయన వ్యాపారాన్నో, సంగీతాన్నో, నటుడిగానో, కాకుండా సృష్టించడంపై, కొత్తదనంపై ప్రపంచం ఇప్పటి వరకు కనివినీ ఎరుగని ఉన్నత ఆవిష్కరణ మీద ఫోకస్ పెట్టాడు. ప్రతిరోజు ఉన్నతంగా తన ప్రయోగాలను మలుచుకున్నాడు. కొన్నాళ్ళకు గొప్ప సైంటిస్టుగా ప్రపంచఖ్యాతి పొందాడు.

iSkysoft

## 5. ప్రేమ నమ్మకముగల దేవుడు

**ఆనంద్ శివకుమార్**



“ఎవడైనను క్రీస్తునందు యున్న యెడల వాడు నూతన సృష్టి ఇదిగో పాతవి గతించినవి సమస్తము క్రొత్తవాయెను”

**పరిచయము:-**

ప్రభుని దివ్య నామములో మీకు శుభములు. నా పేరు శివకుమార్. పూజారులు వంశంలో జన్మించాను. తాత, నాన్నగార్లు, మా బంధువర్గమంతా హిందూ దేవతలను భక్తితో పూజిస్తూ, పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ గడిపేవారు. నాన్న అకాల మరణం తరువాత వ్యాపారాన్ని నేను ఆరంభించాను. డబ్బులు బాగా సంపాదించేవాడిని, భార్య పిల్లలతో సుఖంగా కాలం గడిపేవాడిని.

సుఖజీవితం సుఖ భోగాలకు దారి తీసింది. చాలా పాపాలకు బానిసనయ్యాను, నా భార్య నాతో విసిగిపోయింది, నన్ను వదలి వెళ్ళిపోయింది. నా పాపాలు మరింత పెరిగిపోయాయి ప్రమాదంలో నా కాళ్ళు విరిగాయి, డాక్టరు సలహా పాటించలేదు, అయ్యప్ప భక్తుడనయ్యాను. నా కాళ్ళు బాగా పాడయిపోయాయి. నెల్లూరు ఆసుపత్రిలో మోకాళ్ళ పై భాగం వరకు తీసివేయాలని ఆదేశించారు. డాక్టర్లు నా పరిస్థితి చూసి తిరుపతిగాని, మద్రాసుగానీ వెళ్లాలని సలహా యిచ్చినారు. ఎలాగైనా కాళ్ళు తీసివేస్తారు కదా! ఆ తీసేపని మీరే చెయ్యండని అడిగినాను నేను ఒక ఫారంపై ఆపరేషన్ సమ్మతిని తెలుపుతూ సంతకము చేయవలసి వచ్చినది. భార్య లేనందున మా అమ్మగారిని అనుమతించారు.

Remove Watermark Now

## క్రైస్తవ వ్యక్తులతో పరిచయము

నేను అసుపత్రి గదిలో నుండగా ఒక సాయంకాలము 5 గంటల సమయములో ఒక వృద్ధ స్త్రీ తెల్ల చీరను ధరించి లోనికి వచ్చి " అయ్యా నీ పరిస్థితి తెలుసుకున్నాను నీ కొరకు నా రక్షకుడైన యేసయ్యను ప్రార్ధన చేయనా? అని అడిగింది. నన్ను నీ మతంలోనికి మార్చుదలచావా అని అన్నాను.

iSkysoft

నా కాళ్ళు గాయాలతో దుర్వాసన వస్తుండగా డాక్టర్లు అనుమతించేవరకు ఆస్పత్రి వదల కూడదని తెల్పారు. నా ఆర్ధిక స్థితి చాలా దిగజారింది. యింట్లో బియ్యం లేవు తల్లి ప్రేమతో అమ్మ నేనే నిన్ను బ్రతికించుకోగలనని తేల్చింది నాకు ఆత్మన్యూనతా భావంతో కోపం వచ్చి తల్లిని కొట్టబోయాను. నా భార్య నా కొరకు ఫోనుచేసి ఏదో రీతిగా డబ్బులు పంపగలను. నీ బ్రతుకు నీవు బ్రతికెయ్యి అని తెల్పింది.

నాకు చాలా దు:ఖం, ఆవేశము కలిగి మరణించాలని తలిచాను. యింత హీనమైన దీనస్థితికి చేరానా అని తలంచి పురుగుల మందు తెచ్చుకున్నాను. నా పిల్లలతో సంతోషంగా ఆడుకొని నిద్ర పోయాను. ఆ రాత్రి కలలో ఒక బంగారు రంగులో ఉన్న నదివైపు నడుస్తూ ఒక వ్యక్తి కనిపించాడు, నాబిడ్డలు చాలా అందంగా చాలా ప్రకాశవంతమైన ముఖాలతో కనిపించారు. యింత మంచి అందమైన బిడ్డలను చంపి నేను చచ్చిపోవాలనే దుష్ట తలంపుతో నేనున్నానా అని బాధ పడ్డాను.

నేను నా వ్యాపారమును తిరిగి ఆరంభించగా నా షాపు దర్శించే వారంతా క్రైస్తవులుండుట విశేషము. ఎందుకు చాలా విచారముగా వున్నావని పరామర్శించేవారు

Remove Watermark Now

నేను నాకు వచ్చిన కలను వివరించాను. మరణించవలసిన రాత్రి నాకు వచ్చిన కలను వివరించగా నీకు ఖచ్చితంగా యేసే కనిపించారు. మీ దేవుళ్ళలో ఎవరైనా ఆ రూపములో ఉన్నారా? అని ప్రశ్నించారు ఆ రోజుల్లో నెల్లూరులో ఒక పాస్టరుగారు పరిచయమయ్యారు. నిజమైన దేవుడెవరో, ప్రాణము పెట్టిందెవరో తెలిపారు. క్రీస్తును గూర్చిన సువార్తను వినే అవకాశము కలిగింది. ఆ రోజే మరొక దర్శనాన్ని చూశాను. అతి తెల్లని వస్త్రాలు ధరించిన వ్యక్తి తెల్లని గొర్రెపిల్లను ఎత్తుకొని కనిపించగా ఆ చిన్న గొర్రెపిల్ల అతని చేతిని నాకుట గమనించాను యేసు గొర్రెపిల్లను ప్రేమతో నా కుటుంబమును బట్టి నన్ను క్రీస్తు ప్రేమతో చూస్తారన్న నమ్మకము కలిగినది. అనుకోనిరీతిగా నా వ్యాపారము మెరుగు పడింది ఆ రోజుల్లో విశ్వాసుల మీటింగు జరుగుటను బట్టి నేను వెళ్లాను చాటుగా ఎవరూ గమనించి వీలు లేని స్థితిలో చర్చికి వెళ్లాను.

ఆ దైవ జనుని ప్రసంగము నన్ను ఆకర్షించింది. "నీవు నమ్మగలిగితే, విశ్వాసముతో ప్రార్థిస్తే అన్నీ సాధ్యము కాగలవన్న స్వరమును నేను విన్నాను. మొదటి సారిగా నేను క్రీస్తును ప్రార్థించాను. నీవు నిజమైన దేవుడవైనే కర్రతో నడిచే నేను అందరి వలెనడిచే శక్తిని దయచేయమన్నాను. 45 బలమైన హస్తములు నా మోకాళ్ళను తాకుటను అనుభవించాను గ్రౌండు మొత్తము నడచి కర్రతో రాగలిగాను. ఆ క్షణంనుండి నేను యేసును మాత్రమే నమ్మాలని దృఢనిశ్చయము చేసికోగలిగాను. బైబిలు క్రమముగా చదువుట ప్రార్థించుట అభ్యాసము చేసికొనగలిగాను వ్యాపారము సవ్యముగా చేసుకొనే ఒత్తిడితో ప్రార్థనా మందిరానికి వెళ్లుటలో నిర్లక్ష్యము చూపాను.

సంఘములో సహవాసానికి రావాలని హెచ్చరించిన విశ్వాసుల మాటలను త్రోసిపుచ్చాను "యేసు ఎక్కడైనా మన ప్రార్థనలు వినలేడా? నన్ను నా ఆత్మీయతలో వెనుక బడిన స్థితిని గుర్తించి హెచ్చరించుట మానివేసారు.

సరిగ్గా మూడు నెలలు గడిచేనాటిని నా వ్యాపారము క్షీణించింది. మరలా మరణించాలనే కోరిక చెలరేగింది. ఈ పర్యాయము రైలుక్రింద పడి చనిపోవాలని తలంచాను ఆ క్షణంలో పాస్టరు థామస్‌గారి ఫోను వినిపించింది.

ప్రార్థించుకోవాలి శివా అన్నారు అదే సమయంలో ప్రభుని స్వరం కూడా విన్నాను "కుమారుడా నీవు నన్ను మరచిపోయావు" ఆ క్షణం తీవ్రమైన పశ్చాత్తాపంతో నేను తిరిగి ప్రభువును చేరాను. క్షమించమని చాలా ఏడ్చాను, రెండుసార్లు నన్ను మరణం

నుండి తప్పించారు, ఆ విధేయుడైన దేవుని సన్నిధిని నిర్లక్ష్యము చేశానని గ్రహించాను.

Remove Watermark Now

ఇక మరెన్నటికినీ తప్పు త్రోవలో పోరాదని నిర్ణయించుకున్నాను. నిజ దేవుని నమ్మకంగా ఆరాధించాలని ఆశించాను

నిజానికి కృష్ణారెడ్డి అనే స్నేహితుడు 9 సం॥ల క్రితం క్రీస్తు సువార్తను బోధించగా యేసుప్రభువు మాటలు నా కేమాత్రము యిష్టం లేదన్నాను. అప్పటికే అయ్యప్ప దీక్షలో తీవ్రంగా మునిగి ఉన్నాను. చేతులారా వారి మాటలు లక్ష్యముంచక చాలా నష్టపడ్డాను. 7 సం॥ల క్రితం వ్యాధిగ్రస్తుడనయ్యాను. తక్కువ ఖరీదు గల మందులు యిప్పిస్తారు రాగలవా అని నా స్నేహితుడు హెచ్చరించాడు.

విగ్రహారాధన పాపమనియు డబ్బు ఖర్చులేని వైద్యం చేయిస్తానని అభయమిచ్చాడు ప్రార్థన విలువ తెల్పుచూ విగ్రహారాధన పాపమని స్పష్టంగా తెల్పాడు. ఆ రోజుల్లో విగ్రహారాధనను మానుకోలేక ఆ స్నేహితుని వదిలి పెట్టాను. రెండు పర్యాయాలు విలువైన సువార్త తన బిడ్డల ద్వారా నాకు అందించిననూ పెడ చెవిన పెట్టిన దౌర్భాగ్యుడను.

నా కుటుంబమును చేతులారా నాశనము చేసుకున్నాను, మందు త్రాగుట, తప్పులు చేయుట, చాల అపరాధము అని తెలియక శ్రీను ద్వారా దైవ జనుల బోధల ద్వారా తెలిసికొని మంచివాడనై బాప్తీస్మము తీసుకొని క్రీస్తు వద్ద జీవిస్తున్నాను. సువార్త బోధించుచు సాక్షిగానున్నాను.

iSkysoft

నేటికి 92 సంఘాలలో సాక్షములు చెప్పగలిగాను మనము ఎందుకు సువార్త బోధించాలి అవిశ్వాసముతోనున్నాము. ప్రగతి ప్రాప్తిస్తుందని గ్రహించండి. ప్రేమ పంచిన క్రీస్తుగూర్చి ప్రేమలేని మీ జీవితాలను పరీక్షించుకో, ఆలోచించి సమర్థవంతమైన జీవితాన్ని జీవిస్తూ సాక్షిగా నుండాలని నా ప్రార్ధన.

దేవుని ప్రేమించే వ్యక్తి ఎన్నడూ మౌనంగా యుండలేదు. నీ ప్రేమ ఎరిగి తర్వాత నిన్ను విడిచి దూరంగా జీవించలేను ప్రభూ అని ప్రార్థిస్తూ గతంలో నా బలహీనత గూర్చి మరొక్కసారి వివరణలో తెలపాలని ఆశిస్తున్నాను. నేనొక పెద్ద కార్యాలయంలో మీటింగు జరిపే సమయములో బోర్లా పడ్డాను, కుడి కాలు ఎముక విరిగిపోయింది. ఇన్‌ఫెక్షన్ బాగా పెరిగి బాధించింది.

ఎందరో ప్రార్థించిన రీతిని బట్టి బయట పడ్డాను నేను రక్షించబడిన నాటి నుండి 324 సంఘాలలో పరిచర్యల సదస్సులు నిర్వహించాను.

Remove Watermark Now

ప్రభువు నన్ను వాడుకుంటున్న రీతిని బట్టి చాలా ఆనందిస్తున్నాను.

జూన్ 14వ తేదీ సంకీర్తన ఆరాధనా కార్యక్రమము నెల్లూరులో జరిగింది. 2 వేలమంది భోజనం చేసారు. ఎంతో గొప్పగా దేవుని ఘనపర్చాను నెల్లూరులో ప్రార్థనా గోపురాన్ని నిర్మించి ప్రార్థనలు జరుపుచున్నాము. దేవుని సేవలో ఉండినప్పుడే మరలా నాలో తీవ్రమైన అనారోగ్యం వాటిల్లింది నా శరీరంలో ఉప్పు లోటుగా ఉందన్నారు. రక్త పరీక్షలో మూత్రపిండాలు, లివరు పాడయ్యాయని డాక్టర్లు తేల్చారు.

నారాయణ ఆసుపత్రిలో చేరాను రక్తము 4% కన్నా తక్కువగా వున్నందున మరణించుట తప్పదన్నారు. కాలు చాలా పాడైనందున అది తీసి వేయాలని డాక్టర్లు నిర్ణయించారు. 15 ని॥లు చాలా దు:ఖ సాగరంలో మునిగిపోయాను డాక్టర్లు చాలా ధైర్యం చెప్పారు.

"ప్రభువా కాళ్ళు, చేతులు పూర్తిగా తీసివేసిననూ, ప్రాణమిస్తే చాలు నీ సేవను నమ్మకంగా చేస్తానని దేవునికి మొర పెట్టుకున్నాను. మరొకసారి ప్రభువు నన్ను దర్శించారు. అప్పటికి రాత్రి 11:30 రాత్రి సమయంలో ప్రభువు ప్రభుకిరణ్ పేరుగల డాక్టరును పరిచయం చేసి నా ముందు నిలబెట్టి అంతర్ధాన మయ్యారు.

iSkysoft

ఆయన ప్రేమగల చూపు వర్ణనాతీతము చాలా ఖరీదయిన శక్తిగల యాంటీబయటిక్స్ వాడారు ప్రభువు చిత్తానికి లోబడి ఏదైనా చేయదలించినను లోబడుట నేర్చుకొన్నాను. ప్రభువు సంపూర్ణ చిత్తంలో డాక్టరు నిర్ణయానికి సమర్పించుకున్నాను.

మంచి విశ్వాసి అన్నమ్మగారు ఆపరేషన్ ముందుగా ప్రార్థించారు. ఆపరేషన్ పూర్తయింది ఆస్పత్రిలో నర్సులు, డాక్టరు చాలా ప్రేమతో నాకు పరిచర్య చేసారు. నరకం నుండి స్వర్గం చేరిన అనుభూతి కలిగినది. ఆయన గొప్ప అనుభవాలకై దేవుని మనసారా స్తుతించి కృతజ్ఞత చెల్లించినాను. నాలో రక్తహీనత వలన ఏ నరమూ అందేది కాదు. ఎన్నో సంఘాలవారు నాకోసం ప్రార్థనలు చేసారు నెల్లూరు సంఘస్తులు నా బిడ్డలను సంరక్షించగలరని నమ్మాను. వారు కాస్త నిర్లక్ష్యంగా నున్న ఊరుపేరు తెలియని వారు నా కోసం ప్రార్థించారు.

నేను తెలియజేయు నా సాక్ష్యానుభవం కట్టుకథ కానేరదు. నా కాలు తీసివేస్తారని తెలుసుకొన్న వారందరు నా కోసం కన్నీరు కార్చారు, ఎందరో ఆర్థిక సహాయములు చేశారు. ఏలియాను కాకులు పోషించిన రీతిలో అ సహాయ స్థితిలోనున్న నన్ను పోషించారు.

Remove Watermark Now

85వ సం॥ వయసున్న వృద్ధులు పాస్టరు, సభ్యులెందరో ప్రార్థించారు, క్రీస్తు ప్రేమ వారిలో సమృద్ధిగా నింపి నాకు కావలసిన గొప్ప ఆప్యాయత ఆదరణ అందించారు. క్రీస్తు ఉత్తముడని రుచి చూసి తెలుసుకోగలిగాను.

నాకు సహాయము చేసినవారు ఏ మతశాఖకు చెందినవారో నాకు తెలియదు. విచక్షణ లేకుండా అన్ని సంఘాలవారు సమిష్టిగా సహకరించారు. వ్యాధులకు వారు నా అద్దెను కట్టారు కొందరు ఆహారము అందించారు వారి సంఘాలనెన్నడూ నేను దర్శించలేదు.

ఎవరైనా వ్యాధిగ్రస్తులైతే దర్శించాలి, విశ్వాససహిత ప్రార్థనలు చేయాలనే వాక్యాలు తెలియజేస్తారు.

నా స్వకీయులెవరూ నాకష్ట సమయంలో చేయూత నివ్వలేదు. హిందువుగా నుండు నా కెవ్వరూ సన్నిహితులు లేరుగానీ, నేను నన్ను ఎందరో విశ్వాసులు అవధులు లేని ఆప్యాయతనందించుట కేవలము క్రీస్తు అందించిన ప్రేమ నమ్మలేను ఎందరో ఆఫీసర్లు నన్ను మీ స్నేహితునిగా పై చేతినుంచి ఆదరించుట ఆశ్చర్యం కల్గించినది.

అందరూ ప్రార్థనలో బలపడాలని నా ఆశయము నా రక్తలోపం 4% నుండి 14 యూనిట్ల వరకు పెరిగింది. నా కొక క్రొత్త జీవితాన్ని ప్రభువిచ్చారు, బ్రతికించి నిలబెట్టారు నన్ను కాపాడువాడు నిద్రపోనివాడు నా ప్రభువేనని అనుభవం ద్వారా గ్రహించాను.

నా జీవితంలో కొందరు నన్ను ప్రేమించినను దూరమయ్యారు క్రొత్తవారు నా జీవితంలో చేరారు అందరినీ బలపర్చే ప్రార్దన గోపురంలో అనేకుల కొరకు ప్రార్థనలు చేస్తున్నాము. ఉపవాస ప్రార్థనలు కొనసాగిస్తున్నాము. నా కెన్నో మేళ్లు చేసిన క్రీస్తుకి ఏమిచ్చి ఋణము తీర్చుకొనగలను? రక్షణ పాత్రను చేబూని సాగిపోతూ గొప్ప సాక్షిగా దేవుని గూర్చి అందరికీ తెలపాలనుకునే ఆకాంక్ష, నా తపన, నన్ను ప్రేమించినవారికి ప్రతిగా కేవలం వారికై ప్రార్థించి కృతజ్ఞత చూపగలుగుచున్నాను.

మా సంస్థ పేరు
జీసస్ నాట్ ఫెయిల్స్ మినిస్ట్రీస్
మా కోసం ప్రార్థించమనవి
ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు నీ ఆత్మాభిషేకమునిమ్ము

ఆమెన్....

# 6. అడిగినవన్నీ యిచ్చే నిజదేవుని తెలుసుకొన్నాను

Remove Watermark Now

**–శ్రీమతి శ్రీకుమారి**



కీర్తనలు – 4:4,5 ఆయుస్సు నిమ్మని నిన్ను వరమడుగగా నీవు దానిని అతని కనుగ్రహించి యున్నావు.

నా పేరు శ్రీకుమారి, నేను హిందూ కుటుంబములో జన్మించాను. దేవుడంటే బాల్యం నుంచి చాలా యిష్టం. చాలా సన్నిహితంగా జీవించాలని చాలా ఆశ ఉండేది. అందరూ యిష్టపడే "బ్రహ్మంగారి కాలజ్ఞానము" చదువుతూ ఉండేదాన్ని. మా బంధువులు, ముఖ్యంగా మా పెదనాన్నగారు నన్ను చూసి భగవంతుని ఆరాధించే భక్తురాలవి కాగలవు తల్లీ అని దీవించేవారు.

నా పెండ్లి జరిగినపుడు నా వయసు 17 సం౹౹లు. కేవలము యస్.యస్.యల్.సి. మాత్రమే చదివాను. మా కాపురము హైదరాబాదులో కాలనీలో నుండగా ఆ కాలనీలో నివసించే ఒక ఆంటీగారు క్రీస్తు ప్రభువును నమ్మారు. ఆమె పూజలు చేసి వ్యర్థమైన విగ్రహారాధన నుండి విడుదల పొంది సాక్షిగా నుండేది. నా పూజలు, గుళ్ళు చుట్టూ అవిరామంగా ప్రదక్షిణలు చేయుట గమనించి మా యింటికి వచ్చి ప్రభువు సువార్త చెప్పేది. క్రీస్తు ప్రేమ తొందర చేస్తే విశ్వాసులు నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా ఉండగలరా? ప్రతిచోట నీ సాక్షిగా సాగుతానయ్యా, నీ నామస్మరణ మాకు శాంతిని ప్రసాదిస్తుందని నమ్మి యింటింటిని సువార్త బోదించేవారి పాదాలు నిజంగా అతి సుందరమైనవి కావా? ఆ రోజుల్లో నాకు ఆమె పద్ధతి నచ్చేది కాదు. లోన స్నానాల గదిలో దాక్కొని వుండేదాన్ని.

iSkysoft

ఆమె ఊరుకోకుండా నా భర్తకు సువార్త చెప్పి ప్రార్థించి వెళ్లేది. ఒకరోజు వినాయక చవితి పండుగ వేడుకల్లో నేను దీపారాధన చేస్తూ వుండగా విశ్వాసిగా నున్న ఆంటీ మా యింటిలోనికి ప్రవేశించింది. అంతగా కాంతిగా దీపాలు వెలుగుట లోపంగా నున్న పరిస్థితిని చూచింది. అమ్మా, కుమారీ, ఈ దీపం వెలుగు ఎంత సేపు ఉంటుంది? క్రీస్తే వెలుగు అని అన్నారు. మీరు ఉప్పులాగా వెలుగులాగా ఉండాలని కూడా చెప్పారు. ఆయనను నమ్మితే మీ సత్రియలనే వెలుగుగా ప్రకాశిస్తారని అన్నారు. నీవును నమ్ముకో తల్లీ అని చెప్పింది. నాకు చిన్న వయస్సులోనే నా భర్త ఆకస్మిక మరణము నన్ను వేదనకు

Remove Watermark Now

గురి చేసింది. ఒకరోజు ఉద్యోగానికి బయటకు వెళ్ళిన భర్త తిరిగి శవముగా వచ్చాడు. గుండె బ్రద్ధలై పోయిన సమయంలో నా బిడ్డల వయస్సు 12 సం॥లు, 8 సం॥లు, నా భర్త నన్ను చాలా అపురూపముగా చూసేవారు.

ప్రేమతో నన్ను పని చేసి కష్టపడనీయక మాసిన బట్టలు ఉతికితే అలసిపోతానని బయట డ్రై క్లీనింగ్‌కు ఇచ్చేవారు. నేను కూడా చిన్న ఉద్యోగంలో చేరినందున. ఆ పని లేనప్పుడు వేరే పనులకు పని వారు ఉండేవారు. అప్పట్లో విధవరాలిగా 30 సం॥ల వయస్సులో దిక్కుతోచని స్థితిలో కారుచీకటి నిండిన ఒంటరి జీవితము అనుభవించాను. బయట ప్రపంచం పనేముంది? ఉద్యోగం చేయలేను అని నిర్ణయించుకున్నాను. ఇక నేను మరణిస్తే నా పిల్లలు అనాధలవుతారని పిల్లలను బావిలో పడవేసి నేను బావిలో దూకి చనిపోవాలని కోరుకున్నాను.

నా అయోమయ పరిస్థితిల్లో మనస్సులో ఒక్కరి ఆలోచన పని చేసింది. నా యీ దీనస్థితిని కటాక్షించేందుకు ఏ దేవుడైనా నా పట్ల దయ చూపి తప్పించగలరా? అని ప్రార్ధించాను. ఒక్కసారిగా గదంతా గొప్ప వెలుగుతో నిండింది. ఆ వెలుగు చూడగానే గతంలో వెలుగు గూర్చి విశ్వాసి అంటీ చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చాయి. వెలుగు అనగా నేనే వెలుగును అన్న క్రీస్తును ఆమె నమ్మింది కదా! అని గ్రహించాను. నా గతంలో 10 సం॥లు వుంటుంది. యింటింటి సువార్త బోధించేవారు మాకు బైబిళ్ళు పంచారు. నేను ఎన్నడూ బైబిలు చదవలేదు. అది పాత పుస్తకాల కట్టలో ఉంది. అది ఆసక్తితో తెరచి చూడగానే ఎర్రదారము మధ్య పేజీలో నిలచి ఉంది. మీ హృదయము కలవర పడనీయవద్దు. నేనుండే స్థలములోకి మిమ్ములను తీసుకొని వెళ్ళగలను. నేనే మార్గము, సత్యము, జీవము అని వ్రాసి ఉంది. యీ అనుభవాలన్నీ క్రీస్తును వెంబడించాలనే జిజ్ఞాసను పెంచగా చర్చికి వెళ్ళి క్రీస్తు గూర్చి తెలుసుకోదలచాను.

iskysoft

నా భర్త అకాల మరణం ఎదుర్కొన్న అనుభవంలో నాకు నా బిడ్డలకన్నా చాలా కాలము బ్రతకాలనే ఆశ మిగిలింది. నీవు దీర్ఘాయుష్మంతుడుగా మిగలాలంటే తల్లిదండ్రులను సన్మానించాలి. నా బిడ్డలు దుష్టుల ఆలోచన చొప్పున నడువరాదు. దుష్టసాంగత్యము మంచి నడవడిని చెడుపుతుందని వాక్యము చర్చి బోధల ద్వారా గ్రహించి మౌనంగా ప్రార్ధించాను. ఆ రోజు పాస్టరుగారి బోధల్లో యెహాను 14 అధ్యాయము 27 వచనము వివరించారు. సరిగా మొదటిసారి బైబిలులో చదివిన వాక్య భాగము అదే అయినందున ఆశ్చర్యపడ్డాను. వెంటనే ప్రార్ధన తరువాత ఎవరెవరు క్రీస్తును

Remove Watermark Now

వెంబడించుటకిష్టపడుచున్నారో, చేతులెత్తి చూపండి అన్నారు. నేను నా పిల్లలు [illegible] చేతులెత్తి సమ్మతిని తెలియజేశాను. యింటికి వచ్చాము. దీర్ఘాయువు కావాలని ప్రార్థించలేదేనని బాధపడ్డాను. మరలా చర్చికి వెళ్ళగలమో లేదోనని కాస్త బాధ పడ్డాను. మేము చర్చికి వెళ్ళిన తరువాత సోమవారం మా బాబు టీచరు యింటికి వచ్చి పెద్ద బైబిలు బహుమతిగా యిచ్చి దేవునిపై నమ్మకము మంచిదని బోధించి, ప్రార్థించి వెళ్ళింది. ఆ తరువాత ఆ బైబిలులో ఏముందో చూడాలని ఒడిలో పెట్టుకొని ఉండగా కీర్తనలు 21 అధ్యాయము ప్రభువు స్పష్టంగా చూపారు.

"సదాకాలము నిలుచు దీర్ఘాయువు నీవు దయచేసి యున్నావు. నీ పిల్లలు ఎక్కువ కాలము బ్రతుకుతారని దేవుని వాగ్దానము కానిచ్చారని నమ్మాను." మరొకసారి నా ఒంటరి జీవితం. విధవగా వున్న దౌర్భగ్యస్థితికై దుఃఖపడగా యెషయా 54 అధ్యాయము 4 నుండి 14 వచనాల వరకు దేవుడే ఆదరించి ఓదార్చినారు. ఇక చర్చి మానక వెళ్ళుచు బైబిలు క్రమముగా చదవాలని నిశ్చయించుకున్నాను. ఒక దినము పాస్టరుగారు సందేశములో పరిసయ్యుడు సుంకరి ప్రార్థనలను గూర్చి తెలిపారు. దేవా పాపినైన నన్ను కరుణించు అని దీనంగా ఒప్పుకోలులో ప్రాధేయపడి ప్రార్థించాలని నేర్పించారు. మన పాపాలు ఒప్పుకుంటే క్రీస్తు నమ్మదగిన దేవుడు క్షమించి రక్షిస్తాడని తెలిపారు.

iSkysoft

లెక్కించలేని అద్భుతాలు నా జీవితంలో జరిగాయి. నా చిన్న ఉద్యోగంలో నుంటూ ఉన్నత చదువు చదివితే పెద్ద జీతంతో బిడ్డలను పోషించాలని ఆశించి బి.యస్.సి. తరువాత యమ్.యస్.సి. చదివి నేను అదే డిపార్టుమెంటులో సైంటిస్టునకు సంబంధించిన ఆఫీసరుగా నిలిచి గొప్ప జీతం పొందుట దేవుని దీవెనయే. బిడ్డలను ఉన్నత విద్య ఇంజనీరింగు ద్వారా ఆమెరికా ప్రవేశము కలిగింది. వారిని దర్శించుటకై నన్ను అమెరికా చూచా దన్యురాలిగా నిలిపిన ప్రభునకెట్లు కృతజ్ఞత తెలుపగలను? వర్ణించతరమా? ప్రభు ప్రేమ నాశనకరమైన గుంటలోనుండి లేపి క్రీస్తునే బండపై నా అడుగులు స్థిరపరిచారు. క్రొత్త గీతము నా నోటనుంచారు.

యొసేబు పోతిఫరు యింటిలో నమ్మకంగా పని చేసినట్లు అధికారుల వద్ద గణనీయ సేవలు విధేయతలతో చేయగా మా బ్రాహ్మణ జాతికి చెందిన అధికారి భార్యకు ఆస్పత్రిలో తోడుగా నుండి సహకరించి ప్రమాదంలో ప్రార్థించగా ఆమె ప్రభును నమ్మి ప్రభువును ఆ తరువాత తలస్తూ ప్రభుని చెంతకు చేరింది. మా నాన్నగారి కోర్టు కేసులలో ప్రార్థించగా దేవుని అద్భుత క్రియలు చూచి నాన్నగారితో పాటు లాయరుగారు

Remove Watermark Now

నా సాక్ష్యము ధైర్యం చూచి, ప్రభువుని నమ్మి నేడు నాతో సహవాసిగా నుండుట నా భాగ్యం. గతంలో హెబ్రోను సంఘంలో వాక్యంలో బలపడి కొందరి విశ్వాసులలో యింటింటి ప్రార్థనలలో చిన్నగా స్వంత సహవాసమారంభించగా ప్రభువు నూతనాత్మలతో ఆనందపరుచుట ఆయన కృపయే.

సాక్షిగా నుండటను బట్టి సి.బి.యస్. సంస్థవారు సాక్ష్యము వీడియో తీసి టిటి ప్రసారాల్లో అందించగా అమెరికాలో నా బిడ్డలు చూచి దేవుని స్తుతించారు. వారమంతా క్రీస్తు పరిచర్యలో గడుపుట ఆనందంగా భావిస్తాను. సోమవారం నా యింటిలో 10 లేక 20 మందితో ప్రార్దన సహవాసం, మంగళవారం నుండి ఆదివారం వరకు యవనస్తుల పరిచర్య. యింటికి వెళ్లి సమస్యలలో కౌన్సిలింగ్, గుంపుగా ఆరాధనలు ఉపవాసాలు నిత్యకృత్యాలు ఉద్యోగం 6 గం॥లు చేసి వచ్చిన తరువాత కొన్ని గంటలు ప్రభు సేవలో తరించుట దినచర్య. సాక్ష్యాలు సేకరింపజేసే విజయగారి చెల్లి కృపాసుందరరావు గారు సికింద్రబాద్ సఫిల్గూడా గృహకూడికలలో నా సాక్ష్యం విని ప్రభావితమై అమెరికాలో అక్కగారిని. నన్ను పరిచయం చేయగా, వారితో ఈ-మెయిల్ ఫోనుల ద్వారా క్రీస్తు ప్రేమను పంచుకొని ఈ సాక్ష్యాన్ని మీతో పంచుకొనే భాగ్యం ప్రభువిచ్చినందుకు క్రీస్తుకే మహిమ యేసుని కొరకై ఇల జీవించెద భాసురముగా నేననుదినము.

ఆమెన్.....

iSkysoft

Remove Watermark Now

# 7. క్రీస్తు వాగ్దానములాధారంగా జీవితాన్ని ఉన్నతంగా మార్చుకోగల్గాను

**నిఖిల్, అమెరికా**

కీర్తనలు 145:6 'ని భీకర కార్యములు మనుష్యులు వివరించెదరు.

నీ మహాత్మ్యమును వర్ణించెదను.



**బాల్యము పరిచయము:**

నా తల్లిదండ్రులు, తమ్ముడు మంచి క్రైస్తవ కుటుంబంలో వారమైనను క్రీస్తును వెంబడించలేదు.

నామకార్ధంగా జీవించాము. నాన్నగారు ఎపి.ఎస్.ఆర్.టి.సి.లో ఎగ్జినరీ. అమ్మ యింటిలో ఉంటుంది. నాపేరు నిఖిల్ కుమ్మరగుంట. నామకార్ధ కుటుంబములోనే జన్మించాను. ఉద్యోగరీత్యా విజయవాడలో కొన్ని సంవత్సరాలు గడిపాము. మా అమ్మ క్రీస్తును గూర్చి ఆయనబోధలు బైబిలు కథలు చెప్పేవారుగాని పట్టించుకోలేదు. ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నాను. క్రీస్తుతో నాకు సన్నిహిత పరిచయాలేమీ లేవు. నా ఉన్నత విద్యాభ్యాసంలోనే ఎన్నో సమస్యలు. ఆందోళనలు, పరీక్షల ద్వారా నా జీవితంలో దేవుని ఉనికి, ఆయన అపార శక్తిని, ఆయన అద్భుత ప్రేమను గూర్చి రుచిచూచి ఆయనను తెలిసుకోగల్గాను. నాకు కల్గిన పరిశోధనల ద్వారా క్రీస్తును అతిసన్నిహితంగా తెలిసికోగల అవకాశాల నిచ్చినందుకై నేను సదా దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను. నా విద్యాభ్యాసకాలములో చాలా మంచి ప్రగతి సాధిస్తూ మార్కులు ఎక్కువగా సంపాదించే వాడినిగానీ, లోకజ్ఞానము ఉండేది కాదు. నా మాటలు గానీ నా క్రియలుగానీ, తప్పులు ఏవోఒప్పులు ఏవో అర్ధము అయ్యేదికాదు. నా ప్రవర్తనను బట్టి మా ఇంట్లో వారు నాతోటివారు. బంధువులు అవమానపర్చేవారు. స్కూల్లో కూడా ఎదుర్కొన్న పరిస్థితులనుబట్టి చాలా బాధపడేవాడిని.

1 కోరంచి:29: 'జ్ఞానులను సిగ్గుపరుచుటకు లోకములో నుండి వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైన వారిని దేవుడు ఏర్పరచుకొని యున్నాడు. ప్రప్రథమంగా 2002 సంవత్సరములో 8 లేదా 9 తరగతి చదివే రోజుల్లో మా అంకుల్‌గారు మా ఇంటికి వచ్చినప్పుడు క్రీస్తు

Remove Watermark Now

ప్రేమను వివరించారు. ఆయన మాటలు నాకు చాలా యిష్టము కల్గినది. క్రీస్తును ప్రేమించే విశ్వాసి ఎవరైనా సరే క్రీస్తును గూర్చిన సువార్తను ప్రకటించక మౌనంగా వుండుట సాధ్యము కాదు.

నా బాల్యదినాల్లోనే మా బాబాయిగారు చెప్పిన క్రీస్తు సువార్త నా హృదయములో పని చేయగా నాకు క్రీస్తు అవసరము వున్నదని గుర్తించాను. పశ్చాత్తాపంతో ప్రార్థించి క్రీస్తును రక్షకునిగా వెంటనే అంగీకరించేసాను. మా ఇంట్లోనున్న చిన్న బైబిలులో క్రొత్త నిబంధన, కీర్తనలు, సామెతలు మాత్రమే వున్న గిడియన్ బైబిలు దొరికింది. కీర్తనల గ్రంథములో నా బైబిలు పఠనము ఆరంభించాను. రోజూ వాక్యము ద్వారా సూటిగా నాతో మాట్లాడే క్రీస్తుపట్ల ఆరాధన అధికమయింది. ఆ దేవుని నడిపింపులో నేనిలా ప్రవర్తించాలో, మాట్లాడాలో విశ్వాస జీవితంలో ఎలా సాగిపోవాలో ప్రతి విషయాన్ని ఆశ్చర్య రీతిన నాకు ప్రభువే నేర్పించారు. నాకా వాయస్సులో ఎన్నోసందేహాలుండేవి. సరిగ్గా ఆదివారం చర్చికి వెళ్ళినపుడు సండే స్కూలు పాఠల్లో చర్చి ఆరాధనలో వాటికి సరియైన జవాబు దొరికేది. ప్రతి ఆదివారం క్రమము తప్పకుండా చర్చికి వెళ్ళుట కారంభించి అనేక ఆత్మీయపాఠాలు నేర్చుకొనుట కారంభించాను.

iSkysoft

నా మనస్సులోగొప్పశాంతి, ఆనందము కల్గుట వల్ల నా ప్రవర్తనలో గొప్ప మార్పు ఆరంభమయింది. నాకు లోటుగా నుండి నన్ను బాధించిన రీతిగా నన్ను ఎవరైతే అవమానకరంగా బాధించారో నాకేనాలో 'నిఖిల్, నీలోగణనీయమైన మార్పు చూస్తున్నాము. నీ మాటలు వింటుంటూ చాల క్రొత్త విషయాలు తెలిసి కోగల్గుచున్నాము. దేవుని గురించి మంచి జ్ఞానము మాట్లాడుట గమనించామని సాక్షమిచ్చారు. నా పాత జీవితాన్ని పూర్తిగా మార్చి నాకు నూతన జీవితంలో సమర్థునిగా మార్చి చూపించాను. నేను క్రీస్తును అంగీకరించినప్పటిఅండి ఆయన స్వరాన్ని వినగల్గిన ధన్యతనిచ్చారు. ప్రతి చిన్న విషయంలో కూడా క్రీస్తు జోక్యం కల్గించుకొని నాకు ఆలోచనలోనే కల్పించి గొప్ప వివేకంతో జీవించే ధన్యత నిచ్చారు. నాకు అవగాహన కల్గాక క్రీస్తు ప్రేమను ఆయన నడిపించునూ క్రమంగా గ్రహించాను.

క్రీస్తును గూర్చి తెలిసికొన్న తర్వాత నా మార్గలన్నీ క్రీస్తులకే సమర్పించి ప్రతి నిర్ణయాలు అప్పగించి ఆయన అధికారానికి లోబడి విశ్వాసాన్ని అభివృద్ధి చేసికొని ప్రశాంతంగా నానిపోతున్నాను. ఆ తర్వాత 10వ తరగతిలో మంచి మార్కులలో పూర్తి చేసికొని ఇంటరులో ప్రవేశించే రోజుల్లో ఏ గ్రూపు తీసుకోవాలో చాలా ఆలోచించవలసి

Remove Watermark Now

వచ్చింది. నేను డాక్టరు కోర్సు పూర్తిచేసి కేన్సరు రోగులకు చికిత్స చేయాలని మా తల్లిదండ్రులు బైపిసి గ్రూపుకోరారు. నాకయితే లెక్కలుగ్రూపు ఇష్టమయ్యింది. ఈ సందిగ్ధ పరిస్థితులో మోకరించి దేవుని చిత్తము స్పష్టంగా గ్రహించాలని ఆశించాను. చాలా ఓపికలో కనిపిట్టెగా దేవుని వాక్యంలో

కర్త 91:7: నీ ప్రక్కన వేయిమంది పడినను, నీకుడి ప్రక్క పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకురాదు. ఆ వాగ్దానాన్ని ధ్యానించి చాలా ప్రార్థన చేసినకొనగా బై.పి.గ్రూపు తీసికొన్నాను. డాక్టరు కోర్సుకు అర్హుడను కానందున, డెంటల్ డాక్టర్ చేయుటకు నాకు ఇష్టత లేనందున బయో టెక్నాలజీ ఇంజనీరింగులో 2005లో ప్రవేశించాను.

## దేవుని వాగ్దానాలు నమ్ముట

**అపజయాల నెదుర్కొనుట:-** నా కోర్సును జయకరంగా పూర్తి చేసి కొన్న తర్వాత నా స్నేహితులంతా అమెరికాలో ఉన్నత విద్య నభ్యసించుట గమనించినేను కూడా అమెరికాలో ఎమ్ఎస్ చదవాలని ఆశించాను. ప్రార్థన చేసి కనిపెట్టినపుడు దేవుడిచ్చిన వాగ్దానము పూర్తిగా నమ్మాను.

iSkysoft

ద్వితి: 28:8 నీ కోట్లలోనునీవు చేయు ప్రయత్నములన్నిటిలోను నీకు దీవెన కలుగునట్లు యెహోవా నీకు ఆజ్ఞాపించును. నీ దేవుడైన యెహోవానీకుచ్చుచున్న దేశములో ఆయన నిన్ను ఆశీర్వదించును.” 2009లో అమెరికా వెళ్ళే ప్రయత్నాల సమయంలో మా నాన్నగారి ఆర్థిక పరిస్తితి సరిగా లేన ందున నేను ఆగిపోయాను. నా స్నేహితులంతా ఏదో ఒక దేశానికి వెళ్ళిపోగా నేను ఒంటరినయ్యాను.

ఏ మాత్రము నిరుత్సాహపడక విదేశాలలో చదవలానే ప్రయత్నాలు చేయసాగాను. ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్ళుటకు చాలా ప్రయత్నాలు చేసినానూ, మధ్యలో ఎన్నో ఆటంకాలు ఎదురయ్యేవి. ఏపనీ లేకుండా యింట్లో ఖాళీగా నుండలేక విప్రోకాల్ సెంటర్‌లో చిన్న ఉద్యోగాన్ని ఆరంభించాను. చాలా స్వల్ప జీతానికి వెళ్లింది ఎందువలననగా యింట్లో ఒంటరిగా ఖాళీగా ఉండలేకపోయాను. 2010లో ఉద్యోగం మానివేసాను. ఎమ్‌టెక్ చదవాలనే ఆశతో గేట్ పరీక్షకై సిద్ధపడసాగాను. పరీక్షల్లో పాస్ షయ్యాను. అయిననూ మా తల్లిదండ్రుల ఆశయము మేరకు బ్యాంకు ఉద్యోగాలు కోసం ప్రయత్నం చేయమని సలహా ఇచ్చారు. కోచింగు లేకుండా పరీక్ష వ్రాసాను. ఆ తర్వాత హెూటల్ మేనేజ్‌మెంట్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు పలువిధ పథముల రసి ఏ ఫలితము

Remove Watermark Now

లేక నిరాశతో నిలిచిపోయాను. నేనుఏ ఉద్యోగం లేని వాడిగా ఖాళీగానున్నావని తలచి ఏనూ ఒక పని చేసి పెట్టమని నన్ను బలవంతంపెట్టి విసిగించేవారు. నోరెత్తతని అసహాయతలో నా బధనంతా దేవునికి ప్రార్ధన ద్వారా తెలియజేసి ఊరట పొందేవాడని చిన్న నిరీక్షణానుభవం ఎందుట నా ప్రార్ధనలు ఆలకించిన దేవుడు నాకొరకై విలువైన భవిష్యత్తు నివ్వాలనే ఆశయంలో అనుకూల పరిస్థితులు అందుబాటులో నుండు ధన్యతకై సిద్ధపర్చారు. నాకు అమెరికాలో వుండే స్నేహితులు నాతో పరిచయంగా వుండేవారు. వారిలో ఒక మంచి స్నేహితుడు నాకొక మంచి సలహా నిచ్చాడు.'నిఖిల్ నీవు కూడా అమెరికా రావాలి నీవు మూడులేదా 4 లక్షలు సొమ్ము కూడా బెయిబెట్టుకోగల్గితే అమెరికా వచ్చాక చిన్న పనులు చేస్తూ పార్ట్‌టయిము ఉద్యోగాల ద్వారా అవసరాలు తీర్చుకోవచ్చునని తేల్చాడు. యీ పరిస్థితి తెల్పి నా యిష్టాన్ని మానాన్నతో చెప్పాను.

' నీవు ఈ ప్రయత్నాలు చేయనవసరము లేదు.మన ఆర్థిక స్తోమతకు తగదని తేల్చేసారు. నాకు అవిరామంగా కన్నీరు వచ్చాయి. మోకాళ్ళమీద ప్రార్ధన చేసి ప్రభువా, నీవునాకు వాగ్దానము చేసావు కదా నా ప్రతి అవకాశము కల్గించే ద్వారాలు మూసుకొని పోతుంటే నాకు దు:ఖము ఆగేది కాదు. ఒక పూర్తి సంవత్సరము అపజయంలో మిగిలి పోయానన్న బాధచాలా బాధచాలా బాధించేది. ఆశతో నాకున్న ఒక్క ఆశయము ప్రార్ధనలో దేవుని సన్నిధిలో ప్రతి విషయము చెప్పుకొనుటవలన దయగల దేవుడు చిన్న ఆశ కల్గించారా, బ్యాంకు వారు ఎడ్యుకేషనల్ లోన్ యిస్తామని అభయమిచ్చారు. ఇక కొన్ని ప్రయత్నాలు కొత్తగా ఆరంభించాను. నాకు అమెరికాలో విద్యకోసం వెళ్ళిన నా స్నేహితులు ఇమెయిల్స్, ఫోనులద్వారా నన్ను సంప్రదించి నా పరిస్తితులన్నీ తెలిసికొనేవారు. 'నీకు, నీవు బ్యాంకు నుండి స్టూడెంటులోను ప్రయత్నించారు. 3లేదా 4 లక్షల రూపాయలు లభిస్తే నీవు అమెరికా వచ్చే ప్రయత్నం చేసేయి. ఇక్కడికి వచ్చిన తర్వాత చిన్న ఉద్యోగము చేస్తూ నీ అవసరాలు చూచుకొని బ్రతుకుగలవు.నీకు అండగా మేముంటామని సలహానిచ్చారు.

iSkysoft

నాకు అమెరికాలో విద్యకోసం వెళ్ళిన నా స్నేహితులు ఇమెయిల్స్, ఫోనుల ద్వారా నన్ను సంప్రదించి నా పరిస్థితులన్నీ తెలిసి కొనేవారు. 'నిక్, నీవు బ్యాంకు నుండి స్టూడెంటులోను ప్రయత్నించు. 3లేదా 4 లక్షల రూపాయలు లభిస్తే నీవు అమెరికా వచ్చే ప్రయత్నం చేసేయి. ఇక్కడికి వచ్చిన తర్వాత చిన్న ఉద్యోగము చేస్తూ నీ అవసరాలు చూచుకొని బ్రతుకగలవు. నీకు అండగా మేముంటాంమని సలహా నిచ్చారు. వెంటనే

నేను మా ఇంట్లోనాన్నగారికి ఈ విషయం తెలిపాను. బాబూ, మ[illegible] Remove Watermark Now ఈ అమెరికా ప్రయత్నాలన్నీ మానేసియి అన్నారు. ఇక్కడ ఉద్యోగం చేస్తూ సరిపెట్టుకోమన్నారు. ఆ మాటలన్నీ నా ఆశలు భగ్నము చేయగా చాలా బధ పెట్టాయి. చాలదు:ఖభారములు చాలా ఏడ్చి ప్రార్ధనలు చేసాను. 'ప్రభువా, మీరే నాకు వాగ్దానము చేసారు కదా!! నా జీవితము ఎటుకాకుండా గమ్యం తెలియని స్థితిలో నిలిచాను. ఒక సంవత్సరమంతా ఖాళీగానే ద్ఖుఖంతో గడిపాను. ప్రభువా' అని చాలా ఏడ్చాను. అన్ని అపజయాలే ఎదుర్కొంటున్నాను. విజయమెప్పుడు నాకిస్తారయ్యా అని ప్రార్ధన పట్టుదలతో చేసాను. ఆతర్వాత బ్యాంకునుండి ఆశ కల్గించే రీతిగా నాకు లోను యిస్తామన్న వార్త చాలా నెమ్మది కల్గించింది. అప్పటికే జూన్ 2010లో విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు పెట్టు సమయం దాటి పోతుంది. కేవలము ఒక చిన్న యూనివర్సిటీకయినా వెళ్ళి చేరాలని ప్రయత్నం చేయసాగాను. మరొక ఆరునెలలు కనిపెట్టు ఒర్పునాలో లేదు. ఇంజనీరింగు చదివే రోజుల్లో వెంటనే ఉద్యోగంలో లేదా చదువులో చేరాలని ప్రార్ధించాను గానీ ఒకటిన్నర సంవత్సరములు ఖాళీగా నున్నా నేమిటి అని దిగులు పడ్డాను. చివరకు 210 జూలై 28వ తేదీ ఒకే ఒక యూనివర్సిటీకి ప్రయత్నం చేశాను. ఒకవేళ జర్మనీ, స్వీడన్ వంటి ప్రాంతాలలో చదివాలని గేట్ పరీక్షలకు సిద్ధపడటం నారంభించాను. ఒకనెల ఒక సంవత్సరం గడిచినంత భారంగా రోజులు గడుస్తున్నాయి. కానీ ఆబాధలో శ్రమలో ప్రభువు సన్నిధి అతి సన్నిహితంగా నుండి ఆయన ప్రేమను రుచిచూడగల్గాను. ఆయనను గూర్చిన జ్ఞానము పొందగల్గాను. క్రీస్తు వైపు నడిపించుటకు ఆయన చర్చిలో స,డేస్కూలులో, బైబిలు స్టడీలో చెప్పిన అమూల్య సందేశాల ద్వారా నాలోనున్న సందేహాలన్నీ తీర్చేవారు. నాలోనున్న చెడు భావాలన్నీ సమసిపోయాయి. పరిశుద్ధ పర్చి ఆయన తన కిష్టమైన పాత్రగా నన్ను మలచారు. నా శ్రమకై నేను స్తుతించాను. నేను నీ నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయేను.

iSkysoft

**అమెరికా వీసా ప్రయత్నము**

2010వ సంవత్సరంలో నవంబరు నాల్గవ తేదీ నాకు ప్రభువు మహాకృప వల్ల అమెరికా వీసాకై వెళ్ళాను. సరిగ్గా 3వ తేదీ గేట్ పరీక్షా ఫలితాల వల్ల కౌన్సిలింగ్ వచ్చినను అదిమానుకున్నాను. ఎంతో నిరీక్షణలో అమెరికా వీసా వస్తుందని ఆశించాను. నన్ను పరీక్షించుటకై నాకు వీసా బదులుగా 221జి అనే బ్లూ స్లిప్ యిచ్చారు. నాకు వింతగా తోచి అర్ధంకాలేదు. అడ్మినిస్ట్రేటివ్ పెండింగ్ అని తెల్చిఆపారు. నా సబ్జక్టు

బయో టెక్నాలజీ అని పెట్టాను గనుక అలా వున్నవారికి యిదే స్లిప్ ఇచ్చినట్లు తెలిసింది. నాపాస్ పోర్టు నాకివ్వలేదు. తిరిగి అది పొందుటకు మరొక ఆరు నెలలు కనిపెట్ట వలసి వస్తుందని భయపడ్డాను. సాధారణంగా వీసా ఆఫీసులో తెల్లస్లిప్ ఇచ్చి 3,4 వారాలలో అసలు వీసా వస్తుందని తెల్పారు. కానీ బ్లూస్లిప్ వల్ల టెర్రిరస్టులలిస్టులో ఉన్నారేమోనని ఎంక్వయిరీ చేయుటకు, నిలిపివేస్తారని తెలిసికూడా భయభ్రాంతుడినయ్యాను. మరొక విదేశం వెళ్ళుటకు పాస్‌పోర్టులేదు. అయోమయ స్థితిలో చాలా కృంగిపోయాను. అన్నీ చేదు అనుభవలాను ఎదుర్కొనుట వల్ల చాలా దు:ఖపడేవాడిని. దావీదు నాలోనీ వేల కృంగియున్నావు? యింకనూ నీరీక్షణ కల్గియుండాలని ప్రభువు జ్ఞాపకం చేసి, ఆయన నాకిచ్చిన వాగ్దానాలను మరువక తలపోసి కోవాలని నేర్పించారు. చాలా ఓర్పుతో కనిపెట్టి ప్రార్థించాను. చివరకు వాగ్దానము చేసిన దేవుడు నమ్మదగిన వాడు గనుక 2010, నవంబరు 19వ తేదీ అమెరికా వీసా వచ్చేసింది. కేవలము 15 రోజులలో రావడం ప్రభునిదయవల్ల ననిస్తుతించాను;. దేవుని నమ్మిన వారికి అసాధ్యమైన దేదీ ఉండదని దేవుడే నిరూపించారు. ఆమెను వెంటనే అందరైరి ఆశ్చరపడి దేవుని అద్భుతాల్ని గుర్తించే రీతిగే బ్యాంకులలోనూ కూడా అంగీకరించి 4 లక్షలు అడిగినపుడు 9 లక్షల యిస్తామని హామీ ఇచ్చారు. 4 1/2 లక్షలు ఖర్చు చేసికొని అమెరికా ప్రయాణానికి అవసరమైన టిక్కెట్లు వస్తువులు తీసుకొనగల్గాను.

**అమెరికాలో నా జీవితము**

సరిగ్గా 2010 డిసెంబరు 27వ తేదీన నేను దేవునుని నాకు వాగ్దామిచ్చిన దేశ,లో హౌస్టన్ టెక్సాస్‌లో అడుగు పెట్టాను. మొదటి సంవత్సరంలో మాత్రమే తాను తీసుకొని వెళ్ళిన లోను సొమ్ము వాడాను. ఆ తర్వాత సొమ్ము నా ప్రయత్నాలలో చిన్న చిన్నఉద్యోగాల ద్వారా దేవుడే సమకూర్చి అద్భుంతగా పోషించినడిపించారు. నేను ఖంగారుగా కనిపెట్టకపోతే యీ అనుభవాలుండేవికాదు. దేవుని సమయాన్ని ఆయన చిత్రాన్ని ప్రార్థనలో కనిపెట్టి ప్రతి అడుగు వేసిన ఘనంగా నాకు కారు, వసతులు, అపార్టుమెంటులు చర్చి సహవాసము, మంచి పార్ట్‌టైమ్ ఉద్యోగము ప్రతి చిన్న అవసరాలన్నీ సమకూర్చి నన్ను ఆనందింప చేసిన దేవునికి కృతజ్ఞతలతో స్తుతించాను. కొన్ని చిన్న చిన్న ఒడుదుడుకులను ఎదుర్కున్నాను గానీ ఆశ్చర్యం నన్ను చేయిపట్టి నడిపించి గమ్యం చేర్చారు. అనుకోని రీతిగా చదువులో ఒక సెమిస్టరులో ఒక సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చాయి. తగిన కాలములో గ్రాడ్యుయేషను పూర్తి చేయలేకపోయానని ప్రొఫిసరు తెల్పారు. మరొక అదనపు సెమిస్టరు కొనసాగించుటకు తగిన సొమ్ము నావద్దలేదు. వీసా కూడా 2 సంవత్సరాలలో

Remove Watermark Now

iSkysoft

పూర్తి కాగలదు. తిరిగి ఇండియా వెళ్ళాలంటే చాలా అవమానము [illegible] Remove Watermark Now బాధపడ్డాను. ఎంతో శ్రమ ఎదుర్కొని అమెరికా చేరాను కదా అని దిగులుతో మరలా నిరాశలోకిలోనయ్యాను. కన్నీటితో ప్రార్థించాను.

ద్వితియో 28.8: దేవుడిచ్చిన వాగ్దానము నిలబెట్టుకున్నారు. నాకు ధైర్యమొచ్చి ప్రశాంతతో ఓర్పులో నిరీక్షణతో దేవుని చిత్తము కనిపెట్టి ఎదురుచూచాను. గతంలో చేసిన అద్భుతాలను మరువక జ్ఞాపకం చేసికోగల్గాను. ఇంత వరకు కాపాడి నడిపించిన దేవుడు మార్గ మధ్యంలోవదిలిపెట్టు వాడుకాడు అని నమ్మాను. అసాధ్యమైన రీతిగా మా ప్రొఫెసర్‌గారు నా సెమిస్టరు నష్టపడకుండా డబ్బు అవసరత రానీయని స్థితిలో రెండవసారి పరీక్ష పెట్టారు. మంచి మార్కులలో ఉత్తీర్ణుడనయ్యాను. చివరకు బయోటెక్నాలజీ కోర్సు ఎమ్.ఎస్. పూర్తి చేసి మాస్టరు డిగ్రీ అమెరికాలో పొందుకోగల్గాను. ఆయన అద్భుత దయ చూపిన ఫలితంగా నేను కోరిన గమ్యం చేరుటకు దేవుని హస్తం తోడుగా నుంచారు. ప్రతి క్షణము నన్ను అవమానించిన నా స్వకీయులందరి సమక్షంలో స్నేహితుల మధ్య నాకు ఘన విజయాన్ని అందించిన క్రీస్తు నిండు కృతజ్ఞతలు ఎన్నిక తనిని చెట్టినక్రీస్తు మహిమ ఆమెన్.

**నారక్షణానుభవం దేవుని స్వరము వినుట**

iSkysoft

2013వ సంవత్సరము జనవరిలో ఉద్యోగుల కోసం ప్రయత్నాలు కొనసాగించాను. బయో టెక్నాలజీ నుండి కంప్యూటరు సైన్సు నేర్చుకొనుటకు కొంచెం తీసుకోవాలని వాషింగ్‌టన్ చేరాను. నా సీనియర్ స్నేహితులు సహాయంతో చేరాను. ఒకటిన్నర నెల రోజులు నేర్చుకున్ననూ సరిగ్గా తెలిసికోలేక పోయారు. దేవుని చిత్తం ఆ ప్రాంతంలో స్థిర పడుటకు నిర్ణయించ లేదని గ్రహించాను. నా స్నేహితులలోను చర్చి సన్నిహితులలో సంప్రదించాను. ఈపరిస్తితులలో ఎక్కడికీ కదలవద్దని చెప్పారు. నా దేవుని ప్రేరేపణ నాకు స్పష్టంగా తెలిపిన మార్గాన్ని గూర్చి నేనవిరితో సంప్రదించలేదు. మౌనంగా నేను ఆ స్థలము మారిపోయి కాలిఫోర్నియా ప్రాంతానికి తరలివెళ్ళి పోయాను. వెంటనే కోచింగ్ ఆరంభించాను. దేవుడందించిన పరిశుద్ధాత్మ నడిపింపులో వింతైన జ్ఞానంలో క్రొత్త అంశాలన్నీ నేర్చుకోగల్గాను. నా తోటివారంతా ఉద్యోగల్లో స్థిరపడినప్పుడు నేనింకా కూర్చుకుంటానని చెప్పేవారు. అవమానాలు నిరుత్సాహ పర్చు అనుభవాలు నాకేమీ క్రొత్తకాదు గనుక మౌనంగా ఓర్పుతో భరించాను. క్రొత్త మార్గం దేవుడి చూపించగలడని ఆశతో ప్రార్థించి ఎదురుచూచాను. ప్రభువు దయచూపి ప్రస్తుతముఫ్లోరిడాలో మంచి ఉద్యోగంలో స్థిరపరిచి ఆయన వాగ్ధానాన్ని నాపట్లనెరవేర్చారు. ఆత్మీయులుగా ఎదుగుదల

తర్వాత బాప్తీస్మ అనుభవం:–

Remove Watermark Now

నా తల్లిదండ్రులు నామకార్థం క్రైస్తవులగుట వలన దేవుని గూర్చి ఎక్కువగా తెలిసికోలేక పోయాను. చర్చికి క్రమంగా వెళ్ళలేదు. సండేస్కూలులో వాక్యాను భావాలు లేవు. అయిననూ దేవుని నాపట్ల ప్రత్యేక ప్రణాళిక వుండుట చేత దేవుడేనాకు స్వయంగా కనపర్చుకొని నాతో సన్నిహితంగా వుంటూ నన్ను నడిపించారు. నా బాల్యంలో 9వ తరగతిలో మా బాబాయి నాకు క్రీస్తు గూర్చి తెలిపారు. అప్పుడు నుండి నా స్వంత రక్షకునిగా నన్ను నేనుఅప్పగించుకొని విశ్వాసంతో జీవితాన్ని ఆరంభించాను. ఆ ప్రభువు నాటినుండి నేటి వరకునా చేతిని వదిలిపెట్టనని భావం గూర్చి సరియైన అవగాహనలేదు.

ఆ అనుశం కావాలంటేనేను ప్రప్రథముగా పరిశుద్ధ జీవితం జీవించాలని పరిపూర్ణుడిగా నుండాలి. సమస్త చెడ్డ అలవాట్లు నుండి విడుదల పొందాలి తప్పులుగాని పొరపాట్లు చేయుట పూర్తిగాదూరం చేసికోవాలి అని మంచి స్థిరమైన ప్రవర్తన జీవించ గల్గినప్పుడే బాప్తీస్తము తీసుకోవాలి అని అనుకొనేవాడిని. బాప్తీస్తము తీసుకున్నా కలి పాపము చేయను. లేకపోతే పరలోకము చసితరికి తప్పిచేవాడిని.

iSkysoft

ఆ సంపూర్ణంగామారిపోయాక బాప్తీస్తము తీసుకోదలచాను. యేసయ్యను రక్షకునిగా అంగీకరించినపుడు బాప్తీస్తం అవసరమని గ్రహించలేకపోయాను. నేను అమెరికాలో ఉద్యోగంలో స్థిరపడక ముందు యవ్వనస్తుల ప్రార్థనలలో పాల్గొనేవాడిని. ఆ రోజుల్లో హిందూమతం నుండి రక్షింపబడిన కొల్ల వరప్రసాద్ బాబీ అంటాము. వారి అమ్మగారు లక్ష్మి గారి సాక్షము కూడా గ్రేస్ విజయాంటి పుస్తక రచించిన పుస్తకములో ముద్రించబడింది. భక్తి జీతంలో స్థిరపడిన విశ్వాసి స్నేహం ద్వారా మంచి విషయాలు సంప్రదించేవాడిని. నేను ఆయన రక్తంద్వారా పాపాలను శుద్ధీకరణ పొందానని నమ్మాను. పసిపిల్ల వానికి నడక నేర్చుకొనే సమయంలోఎవరో ఒకరు సహాయపడాలి. ఆ తర్వాత పెద్దాయ్యాక అతనే చక్కగా నడువగలడు.

నేను కాలిఫోర్నియాలో ముందుగా ఒక చిన్న చర్చికి వెళ్ళేవాడిని. క్రీస్తు స్వరూపంలోకి రావాలని భారంతో ప్రార్థించాను. ఎవరైనా స్వంత శక్తితో పరిశుద్ధునిగా మారుతడుగని చిరకృపద్వారా రక్షణ పరిశుద్ధత సంప్రాప్తిస్తుందని గ్రహించి ఆ చర్చి వారి సహకారంతో నేను దేవుని మాట వినిలోబడి దేవుని చిత్తంలో నీటి బాప్తీస్తము తీసికుంటున్నానని నా తల్లిదండ్రులలో సంప్రదించాను. మరొక సంవత్సరం కనిపెట్టు, ఇండియాకు వచ్చి మా సమక్షంలో తీసుకో అన్నారు. నన్ను రక్షణలోనికి బాల్యంలో

Remove Watermark Now

నడిపించిన బాబాయి గారిని సంప్రదించి 2, 3 నెలలు వేచి బాప్తీస్మం తీసుకోమని హెచ్చరించారు. నేను కనిపెట్టి దలచలేదు. నేడే రక్షణ దినముఅనుకూల సమయమని నమ్మి త్వరపడి బాప్తీస్యము తీసికొనాను. అప్పటికే 11 సంవత్సరాలు ఆలస్యము చేసానని గ్రహించుకున్నాను. ఎట్టకేలకు మే 12 2013 యేసే నా స్వంత రక్షకునిగా సంఘమందరి ఎదుట ఒప్పుకొని బాప్తీస్యము తీసుకొన్నాను. నాపాత జీవితాన్ని పూర్తిగా మార్చుకున్నాను. అయితే క్రొత్త జీవిములో నన్ను ప్రతిదినం క్షణం నడిపిస్తున్నారు. నాలో నున్న కోపము అసూయ, అనేకమైన మాలిన్యాలన్నీ తీసివేసి నాలో చాలా మార్పుని తీసుకొని వచ్చారు. నన్ను నా జీవితాన్ని గమనించిన వారంతా నాలో కోపం పోయి ఎంతో ప్రశాంతంగా నుండి, తెలివిగా మాట్లాడు రీతిని బట్టి ఆశ్చర్యపడు చున్నారు. నీకెల ఈమార్పు సాధ్యమయిందని కొందరు ప్రశ్నించారు. నన్ను మరింత పవిత్రంగా మార్చుచున్నదేవుని ప్రేమను బట్టి కృతజ్ఞత కల్గియున్నాను. నిర్మలమైన ప్రశాంతంలో ఆనందంగా నా విశ్వాసయాత్ర కొనసాగిస్తున్నాను. నా జీవితం ద్వారా దేవునికి సదా మహిమ కల్గాలని నా ప్రగాక్ష వాంఛయై యున్నది. నావతి ఆచించి దేవుని తెలిసికున్నా చెడు అలవాట్లు, చెడుపనులు చేయుట మానివేసి పరిశుద్ధముగా మారిన తర్వాత బాప్తీస్తం తీసుకుంటారని తెలిసికోలేని యవ్వనస్తుల కోసము ప్రార్థిస్తున్నాను. పవిత్ర జీవితము జీవించే అవసరత కొరకు దేవుని సహాయం అవసరమని త్వరగా తెలిసికోవాలని ఆయనలో సన్నిహితంగా జీవించాలని నేను చాలా వివరంగా నా సాక్ష్యాన్ని మీ అందరికీ వ్రాస్తున్నాను. ప్రభువు గొప్ప ప్రేమ బలవంతం చేయగా నా జీవిత సాక్ష్యంద్వారా అనేకులు ఆత్మీయంగా మేలు పొందాలని నా దీన ప్రార్ధన. నా భవిష్యత్తులో వివాశాహానుభవం ఉద్యోగంలో ప్రభువునన్ను నడిపించునట్లు చదువరుంతా ప్రార్థించండి. దేవుడే సదా స్తుతిమహిమ కలుగు గాక ఆమెన్. నా తల్లిదండ్రులు తమ్ముడు లోతైన భక్తి జీవితంలో నిలబడాలని సదా ప్రార్థిస్తూనే ఉన్నాను. క్రైస్తవ జీవితం పూలపాన్పు కాదు. ప్రతిదినము సిలువ నెత్తుకుని గురి చూస్తూ యేసును వెంబడించాలి ఓపికతో దేవుని చిత్తంకొరకు నిరంతము కనిపెట్టి ముందడుగు వేయాలి. చిన్న బిడ్డను నడిపించు రీతిగా ప్రతి విషయంలో సంప్రదించుట దేవునిపై పూర్తిగా వినయంలో విశ్వాసంతో ఆధారపడి జీవించాలని నేను నేర్చుకొన్నాను. మీకు అట్టి ధన్యత కల్గుగాక ఆమెను. హల్లెలూయ.

'యింత ప్రేమకు కరాణము తెలియ నైతిని ఓ ప్రభువా ఎంచ తరమా నీ ప్రేమా సన్నితించుచు సాగెదను ప్రాణప్రియుడా, నాకై ప్రాణమిచ్చితిని నేను నీ వడనుందునయ్యా.

Remove Watermark Now

# 8. ఎందుకనో ప్రభువు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించారు



**శబ్నా, నెల్లూరు**

కీర్తనలు : 23:2 “ శాంతికరమైన జలములు యొద్దకు నన్ను నడిపించుచున్నాడు.”

**ఆరంభ జీవితము:-**

శాంతికరమైన జలముల వద్ద నన్ను నడిపించుచున్నాడు, నా బాల్యం చాలా విషాదంలో గడిచింది, మా నాన్న ఉన్నత విద్యను అభ్యసించి మంచి డాక్టరుగా ఉండేవారు, అమ్మ హిందూ మతానికి చెందిన స్త్రీ ఇంటిపనిలో ఉండేది. నాన్న మా చిన్నతనంలో మమ్ములను విడిచిపెట్టి అమెరికా వచ్చేసారు అడ్రసు తెలియని స్థితిలో ఒంటరిగా మా అమ్మమ్మ, ఆంటీల సహకారంతో నేను, మా అమ్మ జీవితం కొనసాగించాము.

iSkysoft

నాకు అప్పటికి రెండు సంవత్సరముల వయస్సులో మా నాన్న ఎట్లుంటారో జ్ఞాపకం లేని స్థితిలో మా అమ్మ నన్ను పెంచుటకు చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నది, ఆమె ఎదుర్కొన్న అవమానాలు, సూటి పోటి మాటల పోరు, ఒంటరి తనము భరించరానిదైనట్లు నేను క్రమముగా పెద్దగా పెరిగిన రోజుల్లో గుర్తించగలిగాను. అమ్మతో పాటు నేను కూడా అన్ని బాధాయుతమైన చేదు అనుభవాల్ని చవిచుసాను. ఒంటరితనము, నిరాదారణ మాకు మిగిలాయి మా జీవితాలలో సైతాను శక్తుల ప్రభావము, భయాలు వెన్నంటి ఉండేవి. పిత్రు పారంపర్య పరంగా చేతబడి శక్తుల ప్రభావంతో పాటు గత జీవితాల శాపముల ప్రభావం వెంటాడిందనే భ్రమలో దిగాలుగా మా జీవితాలను గడిపేవారము. సర్వము సృష్టించిన సృష్టికర్త మమ్ములను మరువలేదు, మమ్ములను గర్భంలో నుండి ఆయన కన్నులు చూచుచున్నవి గనుక సంవత్సరాది మొదలు అంతము వరకు ఆయన కనుదృష్టితో గమనిస్తూ ప్రతిజీవి జీవితాలను నిర్దేశించగలరు గనుక నాలో వింతైన అనుభందాల పరంపర ఆరంభం కాసాగాయి.

క్రీస్తు గూర్చి గతంలో నాకు పరిచయం లేదు క్రీస్తే మార్గం సత్యము, జీవమనియు, ఆయనే నిజమైన దేవుడని గుర్తించలేదు. నా విద్యాభ్యాసము సమయములో నా స్నేహితులు

Remove Watermark Now

మంచి క్రీస్తు విశ్వాసుల కుటుంబానికి చెందినందున నా పరిస్థితులు గమనించి నాకు క్రీస్తు సహవాసం అవసరమని గ్రహించింది ఎవరైనా క్రీస్తుతో సన్నిహిత సంబంధాలు కలిగినవారు ఎల్లప్పుడూ ఆనందించువారు గా ఉంటారు. వారు పొందిన ఆనందాన్ని ఇతరులకు సాక్ష్యమివ్వకుండా వుండలేరు గనుక ఆమె నాకు సువార్తను గూర్చి వివరించింది. అప్పటికి నేను జ్ఞానము కల్గి గ్రాడ్యుయేషన్ చేయు వయస్సులోనే ఉన్నాను.

ఆమె చెప్పుచున్న క్రీస్తు ప్రేమను నేను ఉపేక్షిస్తూనే మాస్టర్స్ చదువు సమయంలో నేను ఎదుర్కొన్న క్లిష్ట సమయాల్లో, అకారణతో నాలో రేగిన అలజడి ఆందోళన వల్ల నేను నా స్నేహితురాలి మాటల్ని శ్రద్ధగా వినుట ఆరంభించాను, వినుట వలన విశ్వాసం కలుగుతున్నది గనుక క్రీస్తు తప్పిపోయిన కుమారుడిని కాపాడటంలో కుమారుడికి స్వేచ్ఛనిచ్చి పరీక్షించగా, అతనికి బుద్ధివచ్చి నప్పుడు, తెలిసి వచ్చేవరకు ప్రేమతో చేతులు చాచి వేచియున్నట్లుగా నా కొరకు యేసు కనిపెట్టుకొని యున్నందున, ఆయన ప్రేమను కనుగొన్నాను. నాకు చాలిన దేవుడు ఆదరించి, సంరక్షించే తండ్రి నాకున్నడనే నిశ్చయత కలిగింది. ఆయన కొరకు కనిపెట్టి నిజమైన దేవుడు కావాలని తపించిన సమయంలో సరిగ్గా 2011 జూలై 2వ తేదీన నా జీవితంలో మరపురాని రోజు ఆయన సూటిగా నా పేరు పెట్టి పిలిచి నన్ను తన బిడ్డగా మార్చుకొన్నారు.

iSkysoft

ఆయనతో బలమైన సత్సంబంధాలు కలిగిన రోజు ఆయన సజీవుడు గనుక మెల్లని స్వరంతో నాతో మాట్లాడారు. ఎంతోగొప్ప ప్రేమతో దయతో దేవుడు నాతో మాట్లాడారు. "కుమారీ శబ్నా, నీ శ్రమలో ఎందుకు మనుష్యుల సహాయము, ఆదరణ లభించాలని ప్రజలందరినీ ఆశ్రయిస్తున్నావు నేను నీకున్నాను నేను నీవు తిరిగి రావాలని ఎంతో శ్రద్ధతో కనిపెట్టుచున్నాను. నా దగ్గరకురా, నీకేమి కావాలో నాతో స్పష్టముగా చెప్పు. నీకవసరమైనది నేను నీకివ్వాలని సంసిద్ధంగా నున్నానమ్మా" ఈ దయ గల మాటలు నన్ను వింతగా ఆదరించాయి. సూటిగా నా హృదయానికి హత్తుకున్నాయి. ఎట్టి సంశయము రానీయక పూర్తిగా క్రీస్తు నన్ను రక్షించి సంరక్షించి ఆదరించి, నా పట్ల శ్రద్ద కలిగి నా అవసరాన్ని తీర్చగలరని దృఢంగా విశ్వసించాను. నా హృదయం వింతగా పూర్తిగా మారిపోయింది.

ఆయనలో అంతులేని అపారమైన ప్రేమను కనుగొన్నాను నా హృదయం పగిలిపోయింది నేనెంతో కాలంగా క్రీస్తు గురించి విన్నాను గానీ ఆయనను నమ్మలేదు, వెంబడించలేదు, కానీ, నిర్లక్ష్యము చేసి ఎంతో గొప్ప రక్షణను, ప్రేమను, అభయాన్ని

Remove Watermark Now

దూర పర్చుకొన్నానని దు:ఖించాను ఎప్పటినుండో నా కొరకు కనిపెట్టుకొని [illegible], నా అవసరాలన్ని తీర్చి, నిజమైన ఆనందం శాంతిని ప్రసాదించాలని ఓర్పుతో కనిపెట్టుచున్నారని స్పష్టంగా గ్రహించాను. ఆ తరువాత పశ్చాత్తపంతో ఆయన పాదాలు చేరాను. నా జీవితాన్ని క్రీస్తుకై సంపూర్ణముగా సమర్పించాను. నిజమైన రక్షణానుభవాన్ని పొంది క్రీస్తు అనుచరునిగా మారిపోయాను.

నా స్నేహితురాలి సహకారంతో మంచి ఆరాధన, ప్రార్థన, వాక్య పరిచర్య, సహవాసము, రొట్టె విరుచుటలో ఎడతెగక సేవించే సంఘమును ఆశ్రయించాను. పాస్టరుగారి వాక్య పరిచర్యద్వారా ఆత్మీయుల మేలును పొందాను. నమ్మి బాప్తీస్మము పొందినపుడే రక్షింపబడగలమనే వాక్యాధారంగా 2011 ఆగస్టు 1వ తేదీన నీటి బాప్తిస్మము ద్వారా క్రీస్తును పూర్తిగా స్వీకరించి ఆ స్థానిక సంఘ సభ్యురాలినై క్రీస్తు ప్రేమలో ఎదుగుదల ఆరంభించాను.

దేవుని ఆశీర్వాదమునకు యోగ్యురాలనయ్యాక సైతాన్ నన్ను క్రీస్తునుండి దూర పర్చుటకై తీవ్ర ప్రయత్నాలు చేస్తు నన్ను క్రీస్తు విశ్వాస జీవితం నుండి తొలగించాలని, శ్రమలపాలు చేయుటకు ఆరంభించింది.

## క్రీస్తుయేసు నందు శ్రమానుభవం, ఆశీర్వాదాల ఆరంభం

నా స్వకీయులంతా నా నూతన విశ్వాసాన్ని గుర్తించి, నా స్నేహితులు కూడా నా పై భయంకరమైన మాటలు ప్రయోగించి నోటిమాటలచే బాధను కల్గించుట కారంభించారు. అదే సమయంలో దేవుని అపారప్రేమ, కృప, ఆయన యిచ్చే శక్తి సమర్ధత వల్ల ప్రతి విధమైన చిక్కులనుండి తప్పించుకొనే భాగ్యమును, సమయస్ఫూర్తిని ప్రసాదించారు. ఆ రోజుల్లో నా సాక్ష్యాన్ని ధైర్యంగా ప్రకటిస్తు క్రీస్తుతో నాకు సంబంధ బాంధవ్యాలు, ఆయన సంరక్షణ గూర్చి వివరించుట వారిని ఆశ్చర్యపరిచేవి. క్రీస్తు నాలో బహిరంగముగా పని చేయుట కారంభించారు. నా ప్రవర్తనను క్రమముగా మార్చి ఉన్నతాశయాలుగల మంచి వ్యక్తిగా తీర్చి దిద్దుట కారంభించారు. బాల్యంనుండి పలు విధములైన భయములలో అభయాన్నిచ్చారు. చీకటి శక్తుల ప్రభావము నాలో నుండి నన్ను కృంగ దీస్తున్నదని భావించే భ్రమలన్నీ ఆయన రక్తము శక్తిని, ఆయన నామాన్ని ఉచ్చరించుట ద్వారా దూరపర్చుకోవచ్చునని వాటికన్నింటికీ దూరమయ్యానని ధృడంగా నమ్మి స్థిరమైన శాంతిగల మనస్సుతో జీవించుట కారంభించాను. ఆ తరువాత నా హృదయమంతా శాంతి సంతోషాలతో నింపారు. అదే అనుభవం స్వతంత్రించుకోవాలని

Remove Watermark Now

చాలా కాలంగా కనిపెట్టుకొని ఉన్నాను. నా వ్యక్తిత్వము గణనీయముగా మారి [illegible] అతి సామర్ధ్యముతో ధైర్యాలతో బలమైన విశ్వాసిగా రూపొందాను.

నేను ఎల్లపుడూ నా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలనే ఆశతో వుండేదాన్ని. దాని ఫలితంగా గొప్ప అద్భుత కార్యాలు నా పట్ల చేయుటకు క్రీస్తు యిష్టపడ్డారు. గతంలో నేను అనుభవించని గొప్ప అద్భుత అనుభవాలు నా కోసం కనిపెట్టాయి. బాల్యంలో నేను కోల్పోయిన అనుభవాలన్నీ రెట్టింపుగా దీవెనలన్నీ సంప్రాప్తమగుట నాకే ఆశ్చర్యం కల్గించింది. వాటిలో ప్రాముఖ్యమైన దీవెన ఏదనగా నేను రక్షింపబడిన తరువాత నా స్నేహితులు బంధువులు మా నాన్నగారు దూరమగుటకు బట్టి నీవు ప్రార్థించి మీ నాన్న తిరిగి రప్పించగలిగితే నిజముగా నీవు నమ్మిన క్రీస్తు నిజ రక్షకుడని మేము కూడా నమ్మగలమని సవాలు చేసారు. నేనది ఆదర్శంగా మార్చుకొని తీవ్రంగా ప్రార్థించాను. నాకు గుర్తు తెలియని నాన్న నన్ను అమ్మను గుర్తించుకొని తెలిసి రావాలని ఆశతో ప్రార్థించుట ప్రారంభాంచాను. అద్భుత రీతిన విదేశాలనుండి 22 సంవత్సరముల తరువాత మా ఉనికిని గూర్చి వివరాలను సేకరించి మమ్ములను దర్శించుటకు మా దగ్గరకు రావడం విశేషమైన అద్భుతంగా పరిగణించాము.

iSkysoft

ఈ అనుభవము వలన నా విశ్వాస జీవితంలో గొప్ప స్థిరత కలిగంది. నా జీవితాన్ని చూసిన అందరూ ఆ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపడి ఆనందించారు.

నా ప్రార్ధన ఫలితంగా నేను పొందిన దీవెనలాదారంగా నా స్వ కీయులందరూ నన్ను గౌరవించుట ఆరంభించారు. ఎవరైతే నన్ను కించ పరిచి నాపై చెడ్డ మాటలు పల్కినప్పుడు నేను దన్యురాలనని నమ్మినందున వారంతా నేను నమ్మిన క్రీస్తును గూర్చి తెలిసి కొనుటకు ఆసక్తి కనబర్చారు నమ్ముటకు సులభమైనది.

యేషయ: 43:10

మీరు తెలిసికొని, నన్ను నమ్మి నేనే ఆయననని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడను నాకు సాక్షులు.

ఈ వాక్యం ద్వారా గొప్ప ఆశయం కలిగిన దేవుడు నన్ను దీవించి ఆయన సేవలో గొప్ప సాక్షిగా నన్ను వాడుకొనుచున్నారు. క్రీస్తు గొప్ప రక్షకుడు, సజీవుడు, సర్వశక్తి మంతుడు దేవుని కసాధ్యమైనది ఏమిలేదు ప్రేమించి, సంరక్షించిన ప్రభువునకు స్తుతి మహిమ కలుగును.... ఆమెన్......

Remove Watermark Now

నేడు నాకు తెలిసిన యువ్వనస్తుల నివాసంలో ఆత్మీయతలో [illegible] నిలిచాను. మా అమ్మ ఎన్నో శ్రమలగుండా జీవించిన గతం నుండి విడుదల పొంది నేను నమ్మిన క్రీస్తుద్వారా గొప్ప శాంతిని నెమ్మదిని పొందింది.

యేషయు: 2:25

పురుగులు తిని వేసిన పంటని నీకిస్తానన్న ఒంటరితనంలో, నిరాదరణలో కృంగి కుమిలిన మా జీవితాల్లో ఆశాకిరణాన్ని వెలిగించి, నన్ను నా క్రీస్తు అవిశ్వాసులను ఎందరినో మార్చుటకు ఆత్మల జాలారిగా నన్ను మార్చారు. హల్లెలూయ.

"ఆత్మ దీపమును వెలిగించు యేసుప్రభు చింతయు మార్గం చూపుము స్వర్గ నగరికి మార్గం చూపుము సదా నీవే నన్ను పట్టుకొని సరిగా నడుపుము ప్రేమ విధమున.

## 9. ఒంటరి పోరాటంలో తోడుగా నుండి నన్ను రక్షించిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు

iSkysoft

హేమలత మంగెన, అమెరికా



యోబు: 23:10

"నేను నడుచు మార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణము వలె కనబడుదును"

ప్రభువు నామములో మీకందరకు నా వందనములు మా ఊరు ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా, మగతపల్లి గ్రామము. ప్రభువు నన్ను దీవించి, ఆశీర్వదించి నా కుమారుని అమెరికా ప్రవేశము ద్వారా నేను కూడా అమెరికాను దర్శించే భాగ్యము ఇచ్చారు. అమెరికాలో స్నేహితులు, విశ్వాసుల పరిచయము భాగ్యం వలన నాకు ప్రభువు చేసిన అద్భుతాలను సాక్ష్యము ద్వారా తెలియజేయు ధన్యతనిచ్చిన నా ప్రియతమైన ప్రభునకు కృతజ్ఞతాస్తుతులు సమర్పిస్తున్నాను. ఈ సాక్ష్యము అనేకులకు ఆదర్శంగా నిలవాలని నా దీన ప్రార్థన.

Remove Watermark Now

**బాల్యము, పరిచయము:–** మా తల్లిదండ్రులు ఆస్తిగల వ్యవసాయదారులు [illegible] ఆడపిల్లలమైననూ అతి ప్రేమతో, హిందూ ఆచరణతో, పూజలు, ఉపవాసాలతో నా బాల్యాన్ని గడిపాను. క్రీస్తు ప్రభువు కూడా ఒక దేవుడేనని నమ్మి మా విగ్రహాలతో పాటు యేసు పటానికి పూజలు చేసే వారము. క్రీస్తు గురించి మా కెన్నడూ ఎవరూ బోధించలేదు. వివరాలేమీ తెలియకుండానే నా బాల్యం గడిచింది. నాకు చాలా పూజలు చేసే అలవాటుతో వారానికి మూడుసార్లు ఉపవాసముతో గడుపుట, నాగేంద్రుడు యిష్ట దైవముగా భావించి వెండి విగ్రహాన్ని చేయించుకొని, పూజించి ఆరాధించేదాన్ని, నా పట్ల మా నాన్న చాలా ప్రేమను చూపి దూరంగా విద్యకోసం పంపకుండా మా పల్లెటూరిలో పుస్తకములు చదువుట, తెలుగు వ్రాయుట, చదువుట నేర్పించారు. వివాహానికి సిద్ధమయినప్పుడు దగ్గర ఊర్లోనే వివాహం నిర్ణయించారు.

మా వలె ఉమ్మడి కుటుంబములో పెద్ద వ్యవసాయము, ఆస్తిగల లక్కవరంలోని వ్యక్తితో నాకు పెండ్లి చేసారు నా భర్త పొలము పని చేసే వ్యవసాయదారుడు. పని వారుండేవారు, వంట కూడా పని వారే చేసేవారు నాకు వివాహము అయిన వెంటనే నా భర్తకు వివరీతంగా త్రాగుడు వ్యసనము ఉందని తెలిసుకొని చాలా బెంగతో, దిగులుతో కృంగిపోయాను. నా కిక ప్రపంచంలో అందరి వలె సుఖ జీవనం లేదనే బాధతో ఒంటరి జీవితానికి అలవాటయ్యాను. మా నాన్నకు నా పరిస్థితి తెలియకుండా నా బాధను నాలోనే దాచుకొని సర్దుకు పోయేదానిని. ప్రతి రాత్రి త్రాగి వచ్చి ఏదో వాగుతూ ఉండేవారు. అధికంగా త్రాగినప్పుడు రోడ్డుమీద పడి ఉంటే తెచ్చి జాగ్రత్తగా పరిచర్య చేయవలసి వచ్చేది.

iSkysoft

యీ అలవాటు అనేక సంవత్సరాలుగా కొనసాగింది, యింటిలో నేను నాకు కల్గిన యిద్దరు కుమారులతో నా జీవితం కొనసాగించేదాన్ని. నన్ను ప్రేమగానే చూసేవారు, నేను పుట్టింటికి వెళితే బాధ పడేవారు.

**ప్రభువు దర్శనముతో సందేశాలందించుట:**

ఒక రాత్రి నిద్రించే సమయంలో అరణ్యములో అరుస్తూ ఉన్నట్లుగా చూశాను. తెల్లని పావురాలు ఆకాశంలో ఎగురుట చూశాను. వాటిలో ఒక పావురము నన్ను సమీపించి చేతిలో చుట్టబడిన కాగితముతో "యేసు ప్రభువు నిన్ను రక్షించును" అని వ్రాయబడిన చీటీ నాకు అందించింది. ఆశ్చర్యంతో లేచి ఆనందించాను. అది చదువుతూ, నడుస్తూ ఉండగానే రెండవ దర్శనము సైతాను ద్వారా కలవరం కలిగించింది. ఒక

Remove Watermark Now

డ్రైనేజీ మురికి నుండి ఒక పాము కనిపించింది. ఆ పాము వెంటనే సాయిబాబా రూపము లోనికి మారింది. అది యేసును నేనే నీకు చెప్పే దేమనగా నీకు రక్షణ లేదు, నీ భర్త మారడు, నీ బ్రతుకు యీ రీతిగా దిగులుతోనే ఉంటుంది" అని చెప్పగానే చాలా ఖంగారుతో, దు:ఖములో మునిగిపోయాను. నా విచారము, దు:ఖమును గమనించిన నా భర్త సోదరి అనంతలక్ష్మి మా యిల్లు దర్శించింది ఆమె క్రీస్తు విశ్వాసి ఆమె అత్తగారు, తోటి కోడళ్ళు అందరూ క్రీస్తును నమ్మిన విశ్వాసులు ఆమె నా కోసం ప్రార్థించేది. నాతో చెప్పలేదుగాని ఒకసారి మా యింటికి వచ్చినప్పుడు నా రెండు దర్శనాలు వివరించగానే వెంటనే నాకు అర్థము తెలియజేసింది. అనంతలక్ష్మి హన్నాగా పేరు మార్చుకొన్నది. ఆమె తోటి కోడలి ద్వారా ప్రభువును నమ్మినందున విజయమ్మగారు నాకు దర్శనములో యేసును గూర్చి వివరించారు.

"అమ్మా, యేసు ముందుగా నీకు పావురము ద్వారా చెప్పిన మాట సత్యము, రెండవ దర్శనములో అపవాది నీ విశ్వాసమును పోగొట్టుటకై సర్ప రూపములో, సాయిబాబా రూపములో యేసు పేరు చెబితే నీవు నమ్మే విశ్వాసమునకు దూరం చేయాలని నీకు నిరాశ కల్గించింది. యేసు ఎన్నడూ దిగులు చెందనీయడు ఆ రోజు ఆమె నా కొరకు ఉపవాసము ఉండి ప్రార్థించుచుండగా నేను కూడా ఆమెతో ఏకీ భవించి ప్రార్థించుటను అనుకరించాను. ఎప్పుడైతే నేను ఆమెతో మోకరించి ప్రార్థించుట ఆరంభించానో మంచి దవళ వస్త్రాలతో యేసు పునరుద్ధానము చెందిన దృశ్యాన్ని దర్శనములో చూశాను.

iSkysoft

విజయమ్మగారు క్రీస్తును గూర్చిన సువార్త, ఆయన జీవితము, మరణము, పునరుద్దానముల గూర్చి వివరించగా నాలో ఆ క్షణం విశ్వాసము కలిగినది. నాలో వింతైన నెమ్మది ప్రశాంతత ఆవరించినది, విగ్రహారాధనపై అసహ్యత కలిగినది. నేను క్రొత్తగా నమ్మిన క్రీస్తు సజీవుడు గనుక నాకు అత్యవసరమైన సూచనలు సందేశాలు, దర్శనాలు కొన్నిసార్లు స్వరంతో నన్ను దర్శించి పరిశుద్ధపరచి తాను కోరిన పాత్రగా తనకు ఇష్టమైన పవిత్రమైన అంకితమైన స్వచ్ఛంద విశ్వాసిగా నన్ను మలిచారు.

మొదటిగా నేను చేయు తులసి పూజ తులసి మొక్క ద్వారా నాకు పాఠాలు ఆరంభించారు. మొదటిగా నాకు తులసి మొక్కను చూపించి నీళ్ళు పోయుట ఆపేయాలని చెప్పారు. కొంత కాలానికి అది ఎండిపోయింది. దానిని మరలా చూపించారు. నీవు రోజు ఉదయాన్నే దాని చుట్టూ తిరిగి పూజ చేస్తావు అది అసలైన దేవుడని నమ్మావు కదా! నేనే సజీవుడనన్నారు.

Remove Watermark Now

మాది ఉమ్మడి కుటుంబము యిద్దరు ఆడవారు, ఐదు మంది మగవారు మా అత్తమామల సంతానము. ఐదుమంది మగవారి ఉమ్మడి కుటుంబాలకు ఒకే వ్యవసాయము, ఒకే వంట ఉండేది పనివారు చాలా మంది ఉండేవారు మా కుటుంబాల వారంతా కలిసి గుడిని కట్టించి సదా పూజలు నిర్వహించేవారము.

నేను క్రొత్తగా ప్రార్థన చేసికొని, బైబిలు చదువుట గమనించి నా బైబిలు బయటకు విసిరి వేసిన నా భర్తను సహించుకొని, మరలా తెచ్చి దాచుకొని చాటుగా చదువుకొనే దాన్ని. పూజలు మానివేసాననే బాధ, కోపం పట్టలేక నన్ను వెలివేసి వంటగదిలో ఏమీ ముట్టుకోనిచ్చేవారు కారు. నన్ను తాకకుండా ప్రక్కగా వెళ్ళిపోయి నన్ను బాధించగా చాలా బాధ పడేదాన్ని. కాని ప్రార్థన ద్వారా నాకు బాగా ధైర్యము కల్గి సంతోషంగా దేవుని సన్నిధి అనుభవిస్తూ ప్రశంతత కాపాడుకొనే దాన్ని. నా భర్త ఉన్నప్పుడు నేను బైబిలు చదువుకొని ప్రార్థించుట ఏమాత్రమూ కుదిరేది కాదు. నేను క్రీస్తును వెంబడించుటలో చాలా ఆనందించేదాన్ని.

బాప్తిస్మము అనుభవం లేకపోయిననూ, బొట్టు పెట్టుకోకుండా నుండగా నా భర్త పెద్ద బొట్టు పెట్టుకోవాలి, విగ్రహారాధన చేయాలని బలవంత పెట్టేవారు. ఒక రోజు నా భర్త నీవు బొట్టుతో ఉంటే నా యింట్లో ఉండే అవకాశము ఉంటుంది లేనిచో నీవు ఈ యింట్లో నుండి వెళ్ళిపోవాలని చాలా తొందర పెట్టారు. నేను చాలా ధైర్యంగా చెప్ప గలిగాను నేనైతే యేసును వదిలి పెట్టేది లేదు మీరు కుడా కావాలి మిమ్ములను కూడా వదులుకోవాలని లేదన్నాను. చేసేది లేక బైబిలు తీసుకొని యింటి గడప దాటి వచ్చేశాను. నా ప్రభువే నా సమస్యకు పరిష్కారమని నమ్మాను. యింట్లోనుండి బయటకు వస్తుంటే మా బందువులు నన్ను రమ్మని పిలిచారు. నేను వాళ్ళ దగ్గర ఉండిపోయాను. పుట్టింటి వారింటికి వెళ్ళలేదు. వారంతా తరలి వచ్చారు. నా భర్తలో తాత్కాలికంగా మార్పు కలిగి బొట్టు పెట్టుకోనవసరం లేదనియు యింటికి రమ్మని పిలిచారు.

ఈ సమస్య తరువాత నాకు కొంత స్వేచ్ఛగా ప్రభుని ప్రార్థించే అవకాశం లభించింది ఎట్టి పోరాటాలు ఎదురైనా జయము చివరకు క్రీస్తును నమ్మిన వారికే దక్కుతుందని దృఢంగా నమ్మాను, ప్రభువు నాతో వాక్యము ద్వారా మాట్లాడేవారు. చాలాసార్లు ఒంటరి తనంలో నిందల్లో నిరాదరణలో "ప్రభువా ఎందుకీ పరిస్థితి కల్గించావు?" అని ప్రశ్నించి ఏడ్చేదాన్ని ఆ పరిస్థితిలో యెబులో వాక్యాన్నిచ్చారు.

Remove Watermark Now

యోబు: 4:6 “ నీ భక్తి నీకు ధైర్యము పుట్టించదా నీ యదార్థవైన ప్రవర్తన నిరీక్షణకు ఆధారము కదా! అనే మాట చాలా నిబ్బరాన్ని కల్గించింది. ఆ తరువాత ప్రసంగిలో చెప్పిన మాట అభయాన్నిచ్చింది.

**ప్రసంగి:8:5 “ధర్మము ఆచరించువారికి కీడేమీ సంభవించదు.**

సమయము వచ్చుననియు, న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సులో తెలిసి కొందురు. ఈ బైబిలు సత్యాలు చాలా ఊరాట కలిగించేవి నా భర్తలో ఏ మాత్రము మార్పు లేదు. త్రాగుడు అ విరామముగా త్రాగేవాడు. నా యిద్దరి బిడ్డలను తీసుకొని చాలా దురంగానున్న దేవుని మందిరానికి వెళ్ళి వాళ్ళను చాలా భక్తితో పెంచుకొనే దాన్ని. పాటలు పాడుతూ, వాక్యము కంఠత నేర్పిస్తూ వారే నాకు సహవాసంగా ఉ ండేవారు నా భర్త కొంత కాలం త్రాగిననూ, కొంత కాలము మాని వేసేవారు అయిననూ బిడ్డల పట్ల చాలా ప్రేమ కనబర్చేవారు. అత్త మామలకు మా కుటుంబము గూర్చి శ్రద్ధ కలిగి పిలిచేవారు. నా భర్త అలవాట్లును బట్టి మిగిలినవారు చిన్న చూపు చూస్తు నిర్లక్ష్య భావంతో ఉండేవారు. నా భర్త తన బిడ్డల చదువులను గూర్చిన శ్రద్ధ లేనందున నేను దేవుని పాదాలు పట్టుకొని ప్రతి మంగళ వారము ఉపవాసంతో ప్రార్ధించి బిడ్డల విధ్యలో, ప్రవర్తనలో రాణించాలని, బధ్రత కొరకు క్రమంగా ప్రార్ధించేదాన్ని.

iSkysoft

పిల్లలను మంచి కాన్వెంటు స్కూల్‌లో చేర్పించాను. ఫీజులు కట్టు సమయంలో ఉపవాసం ఉండి అత్తమామల దగ్గర ఉమ్మడిగానున్న డబ్బులు అందుకొని నేనే బాధ్యతతో కట్టేదాన్ని. నా భర్త వ్యసనాల వలన పట్టించుకోకపోవడం వలన చాలా బాధ కల్గించిననూ ప్రార్ధన ద్వారా ఆదరణ పొంది వాక్య ధ్యానంలో నా ఏకాంతం గడుపుట చాలా కాలముగా పరిపాటి.

**పెద్దబాబు అకస్మిక మరణము**

నా యిద్దరి బిడ్డలను రెండు కళ్ళుగా భావించి అతి శ్రద్ధతో కనిపెట్టి చూచుకొంటూ స్కూలుకు సకాలనికి పంపేదాన్ని ఒకరోజు స్కూలుకు మా సొంత ట్రాక్టరు ఎక్కి స్కూల్‌కు వెళ్ళే సమయంలో చిన్నబాబు వెంటనే దిగిపోయాడు, పెద్దబాబు డ్రైవర్ ప్రక్క చాటుగా నిల్చున్న చెక్కపై కూర్చున్నాడు. అకస్మాత్తుగా ట్రాక్టరు ఒక చెట్టు మోడుకు ఢీకొని ట్రాక్టరు క్రింద పడిపోయినది, బాబు మీదుగా ట్రాక్టర్ రెండు చక్రాలు దొర్లిపోగా ఆకస్మీక మరణం ఎదుర్కొన్నాను. ఆ క్షణములో నా గుండె పగిలి పోయింది నా ప్రాణం పోయినంతగా

Remove Watermark Now

కృంగిపోయి నేలకు ఒరిగిపోయాను. నా భర్త, నా స్వకీయులంతో 7 సం॥ల బాబు అకాల మరణము అందరినీ దు:ఖ సముద్రములో ముంచేసింది. నాకు దిక్కు కేవలం క్రీస్తే గనుక ఒంటరిగా నా గదిలో చేరి "ప్రభువా" నీవే నాకిచ్చావు, నీవే తీసుకున్నావు నా బాబు ఎక్కడ ఉన్నాడో నాకు స్పష్టముగా చూపించు ఆధరించండని భారముతో ప్రార్థించాను. వేదనతో ప్రార్థించిన రోజులో నేను బాగున్నానమ్మా, నేను జీవించే వున్నానని చెప్పేవాడు. ఆశ్చర్య పడేదాన్ని. నా చిన్న బాబుకు 6 సం॥లు ఉంటాయి,నా పెంపకంలో చాలా భక్తితో ప్రార్థించేవాడు. ఒకరోజు వాడికి క్రీస్తు తెల్లని వస్త్రాలతో పెద్దబాబు చేతిని పట్టుకొని ఉన్నప్పుడు అతి తెల్లని దవళ వస్త్రాలతో క్రీస్తు చిన్న బాబుతో " నీ అన్న నాతో ఆడుకుంటూ ఆనందంగా ఉన్నాడు. చూసావా? మీ అమ్మకు తెలియజేయి " అని తెల్పారు.

బాబుకు చూపిన ధైర్యమును బట్టి నాతో వింతైన ధైర్యము కలిగింది ఇక ధైర్యముతో నిలిచి దు:ఖ పడకూడదని దృఢంగా నిర్ణయించుకున్నాను. "ప్రభువా నేను నీవు తెలియని వారి ముందు కన్నీరు కార్చకుండా ధైర్యంగా ఉండిపోయే కృప నాకు ఇవ్వండి అని ప్రార్థించి ఆనాటి నుండి యీ నాటి వరకు నా బాబు క్రీస్తు వలె సజీవంగా ఆయన సన్నిధిలోనే ఉన్నాడనే నిరీక్షణతోనే ఉన్నాను. ప్రభువు నా కిచ్చే దర్శనాలలో పెదబాబు, చినబాబు మధ్యలో నేనున్నట్లుగా చూచేదాన్ని. నా భర్త మాత్రము నేను చిన్నబాబుతో ప్రార్థించు సమయంలో కనిపెట్టి చూసేవారు.

"నీవు ప్రార్థించుకోగానీ బాబును కంగారు పెట్టకు పెద్దయిన తరువాత వాడికి ఇష్టమైతే నమ్ముతాడు కదా! అనేవారు ప్రభువు నాటి నుండి నేటి వరకు సినిమా ప్రభావము, చెడు అలవాట్లు, స్నేహాలు తాకనీయక పవిత్రంగా పెంచుకోగలిగాను. సరిగ్గా ఏకైన సంతానమైన బాబు పేరు శ్రీనివాస్ అయినను సామియేలు వలె పెరగాలని సేమ్ అని పిలిచేదాన్ని సరిగ్గా బాబు కాకినాడలో చదువుకొనుటకు పంపగా ప్రభువు దర్శనంతో అతని భవిష్యత్తులో ఎవరిని వివాహము చేసుకోవాలో తెల్పుచూ నిన్ను ఆనందింప జేసారా శ్రీనివాస్ పేరు సామియేలు, సేమా మార్చి మా ఆడపడుచు కూతురు సునీతతో పెండ్లి చేయాలని నేనిష్ట పడ్డాను. ఇంగీషు మీడియంలో చదివి, ఎమ్.సి.ఎ. పూర్తి చేసి తనంతట తానే కృషి చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో మంచి ఉద్యోగిగా పని చేసాడు. అదే కంపెనీ ద్వారా అమెరికా చేరాడు. అమెరికాలో స్థిర పడగానే అతనికి భాగస్వామి కావాలని చూపించావు ప్రభువా అని విడవక ప్రార్థించాను ప్రార్థన పరురాలినై క్రైస్తవ వివాహం చేయుటకు తగిన కోడలు కావాలని కోరి ప్రార్థించాను.

Remove Watermark Now

గతంలో ప్రభువు నాకు దర్శనము ద్వారా మా భర్త సోదరి మా ఆడపడుచు హన్నా (అనంతలక్ష్మి) బిడ్డలిద్దరి కొరకు ప్రార్థన చేయగా యిద్దరు అల్లుళ్లను స్పష్టంగా ఊరితో సహా చూపించి వివాహాలు జరిగించారు. యదార్థ హృదయంతో ప్రార్థించిన వారికి తప్పక దేవుడు జరగబోవు సంఘటనలను బయటపర్చునని నేను బైబిలు నుండి తెలిసికోగలిగాను స్వీయానుభవంతో ప్రతి విషయాన్ని ప్రార్థంచి పొందుచున్నాను.

మా ఆడపడుచు కుమార్తె సునీత పెండ్లి చేయాలనియు, దేవుని చిత్తంలో ఎవరనేది ప్రభువు చెప్పినట్లయినా ఆ వివాహము చేయగలనని నన్ను అర్థించింది. బాల్య దినాలలోనే సునీత (బన్నీ) కొరకు భర్తను సిద్ధపర్చానని ప్రభువు తెల్చారు. మేనరికము గనుక నేను కొంచేము సంశయించి ప్రార్థించగా ప్రభువు మరలా చెప్పారు. నీవు, మీ ఆడపడుచు వేర్వేరు కుటుంబీకులే గనుక మీ బిడ్డలకు క్రైస్తవ వివాహము చేయవచ్చునని ప్రభువే తెల్పారు. ఆ తర్వాత నేను ప్రార్థించి అమ్మాయి తల్లిదండ్రులే మాతో సంప్రదించాలని కనిపెట్టాను. వారు కొందరు దైవ జనులలో ప్రార్థనలు జరిగించి మరింత స్పష్టమైన నడిపింపు కోసం ప్రార్థించగా ప్రభువు అతి స్పష్టంగా మా కుటుంబము సునీతకు తగినదేనని చూపారు. గుర్తులు కూడా కొన్ని తెలిపారు.

1. నాకు యిద్దరు మగ పిల్లలు పుట్టారనియు పెద్దబాబు ప్రమాదంలో మరణించాడని చూపించారు.

2. చిన్న బాబు ఖరీదైన కారుప్రక్క ఆనుకొని నిలిచినట్లు చూపారు.

3. నా యజమానికి నడుము నొప్పిగా నున్నదని తెలియజేసారు. ఈ రకముగా ఆసంబంధము స్థిరపడింది.

నా కుమార్తెకు మీ అబ్బాయి సేమ్‌తో వివాహము చేయుట సమ్మతమేనా అని అడిగినప్పుడు ఆ ఫోను నా భర్తకు యిచ్చాను. చదివే సమయం కదా! వెంటనే పెండ్లి చేయుట కుదరదు అని చెప్పారు. మీరు 10 సంవత్సరాలు కనిపెట్టవలసి వచ్చినను పర్వాలేదన్నారు వారు ఓర్పుగా 6 సంవత్సరాలు కనిపెట్టారు ఆ రోజుల్లో ఉద్యోగం కోసం కనిపెట్టవలసి వచ్చింది. సైతాను మాపై దాడి చేసి నీ బిడ్డకు ఉద్యోగం లేదు, ఉద్యోగం లేకుండా పెండ్లి ఎలా చేస్తావు? నీకేమీ శుభం జరగదన్నాడు. నేనేమీ నిరుత్సాహ పడలేదు. ఆ రోజుల్లో నేను బాబు కూడా శ్రద్ధగా ప్రార్థించేవారం. బాబుకు చాలా స్పష్టంగా ఒక దర్శనాన్ని చూపారు. తలపై తెల్లటి వెయిల్ లాంటి వస్త్రము కప్పబడుట వెనల వెంటనే

iSkysoft

మరలా ఉద్యోగము వచ్చిందని హైదరాబాదులో ఉద్యోగం నిర్ణయం అయినదని వారు ఆనందంతో తెలిపారు. ప్రభువు ఆశగల వాని ప్రాణం తృప్తిపర్చును తన గుప్పిట విప్పి ప్రతి జీవి కోర్కెను తీర్చును.

బాబును దేవుని దయతో మనుష్యుల దయతో వర్ధిల్లే కాలములో మంచిస్థాయిలో బాబును  ఉంచాలని దేవుని చిత్తంలో చాలా మంచి ప్రణాళిక నిర్ణయించుట అందరినీ ఆశ్చర్య పరిచింది.

**అమెరికా ప్రవేశము:**

ఒక స్నేహితుడు అమెరికాలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కొరకు వెళ్ళదలచి స్కూటర్‌పై దింపాలని కోరాడు. మా బాబు ఉన్న పాటున నైట్ డ్రెస్‌లో ఉండి బాబును దింపి క్రింద గార్డెన్‌లో కనిపెట్టసాగాడు. అనుకోని రీతిగా ఆఫీసరు బయటకు వచ్చినప్పుడు మా బాబు అతనిని సరదాగా సంప్రదించి వివరాలు అడిగాడు. నాకు కూడా ఇంటర్వ్యూ చేయుటకు యిష్టపడగలరా అని వినయంగా అడిగినప్పుడు వెంటనే లోపలికి రమ్మని ఆహ్వానించాడు.

ప్రభువు నా బాబుతో సూటిగా మాట్లాడిన మాట జ్ఞాపకం వచ్చినది“సేమ్” నీకు ఉత్తమమైన బహుమానం నా వద్ద ఉంది తగిన సమయంలో నేను నీకు ఇస్తాను” అన్నారు. ఇంటర్వ్యూ కొరకు సహాయమునకై వచ్చిన స్నేహితునికి అపజయం కలిగినది. నా కుమారుడు 9 రౌండుల పరీక్షలలో ఘన విజయాన్ని సాధించి విజేతగా నిలచి అందరినీ ఆశ్చర్య పరిచాడు. మనలోనున్న క్రీస్తు విజయాన్ని ఇచ్చే జయశీలుడు వాగ్దానమిచ్చి నెరవేర్చే ప్రేమా మయుడు. ఆ క్రొత్త ఉద్యోగానికి 2 సం॥ల అనుభవం కోరారు గానీ 18 నెలల అనుభవంతోనే మంచి ఉద్యోగాన్ని అమెరికాలో ప్రవేశానికి అర్హుడని చేసారు.

**వివాహ ప్రయత్నాల్లో దేవుని కృప చూపుట:**

ఉద్యోగములో బాబు నిలిచిన తరువాత వివాహము చేయాలని ఆశించాను ముందుగా ప్రధానము చేయు కార్యక్రమము మా భర్త చెల్లెలి కుమార్తె సునీతతో నిర్ణయించగా వారు 6 సం॥లుగా కనిపెట్టుచున్నారు వెంటనే చేయుటకు తారీఖు నిర్ణయించాము. దేవుడు ఇచ్చిన ఆశీర్వాదాలను అందుకొననీయక సైతాను ఆటంక పరుచుట పరిపాటి. నా భర్త త్రాగుడు వ్యసనములో మార్పులేదు ఏనాటికైనా మారగలడని విశ్వసించాను.

Remove Watermark Now

నాలో అన్యుల ఆచారాలలో నుండి విడుదల నిచ్చారు. వారితో ప్రత్యేకించుకోవాలని దేవుని కోరిక గనుక మట్టిగాజులు, కాళ్ళకు మెట్లు, నల్లపూసలు, తలలోపూలు, యివన్నీ వదులుకోమని ప్రభువే స్పష్టంగా సూచించారు ఇంకా ఏమి చేయాలి అని అడిగాను. మా బాబు ఉద్యోగములో అమెరికాలో చక్కగా స్థిరపడుట ఒక అద్భుతమే మాకిచ్చిన వాగ్ధానము నెరవేరింది. సైన్యములకు కాపరి వలె యెహోవా యెరుషలేమును కాపాడుచు విడిపించుచు దానిని హని చేయక తప్పించుచుండును బాబును ఒంటరిగా అన్య ప్రాంతాంలో కంటికి రెప్పగా కాపుడుచున్నారు. ఆయన నాకు ఆలోచన బోధించి నడిపించేవారు ఆయనను నిజముగా మొఱ పెట్టువారికి సమీపంగా నుండు దేవుడు ఎపుడు మోకరించి ఒంటరిగా ప్రార్థించిననూ, ఆయన స్పర్శ అనుభవించినట్లే భావించేదానను. నేను అవమాన పడి తలవంచి జీవించే పరిస్థితి ఏనాడు ఎదుర్కొన లేదు. బాబు వివాహానికి సంసిద్ధమై ఉన్న రోజులో నాకు చాలా అనారోగ్యం కలిగినది. యిది సైతాను నన్ను నిరుత్సాహ పర్చుచున్నారని గ్రహించాను. ఆయన నా ముఖాన్ని ఆప్యాయంగా తడుముచూ ఆదరించారు.

నా అనారోగ్య సమయములో వాక్యములు స్పష్టంగా తెలిపారు. అది ఎక్కడ వ్రాసి ఉన్నదో వెదికి కనుగొన్నాను. ఆ వాక్యానుభవం తరువాత నా కెట్టి అనారోగ్యము దరి చేరలేదు. బాబు ఎంగేజ్‌మెంట్ సునీతతో కాకినాడో జరిపించాలని నిర్ణయించాము. అదే సమయంలో సైతాను ప్రణాళికలో అది చెదర గొట్టాలని నా భర్త ఊపిరి తిత్తులలో భయంకరమైన బాధ ప్రమాదము వాటిల్లే సరికి పెద్ద ఆసుపత్రిలో చేర్పించాము. తెల్లారితే శుభకార్యాలు జరిగే సమయంలో బంధువులంతా ఆ కార్యక్రమమును ఆపివేయాలని సలహా యిచ్చారు "ఎంగేజ్‌మెంటు ఆగదు, యిది దేవుని చిత్తము నేను ఆసుపత్రిలో ఐ.సి.యు. నుండి సరాసరి వేదిక చేరగలను కొనసాగించమని" ధైర్యంగా తెలిపాను. 3 రోజులు చిన్న కుర్చీలో కూర్చొని ఆసుపత్రి పడక దగ్గర గడిపాను. కొన్ని గంటలు ఆయనను బంధువులకు అప్పగించి కాకినాడో కార్యక్రమము ఘనంగా పూర్తి చేసుకొని, బాబును, కాబోయే కోడలను ఆసుపత్రికి తెచ్చి, భర్త ఆశీర్వదము యిప్పించాను. నేను ఒంటరిగా దేవుని ధ్యానిస్తూ కుర్చీలో కూర్చుని ఉండగా సైతాను నన్ను సమీపించి "నీవు ధైర్యంగా ఎంగేజ్‌మెంటు చేసికోగలిగావుగానీ పెండ్లి ఎలా చేస్తావో నేను చూస్తాను" అని బెదిరించింది. అదే సమయంలో నా భర్త పరిస్థితి తీవ్రమైంది. 24 గంటలలో మరణించవచ్చని తెలిపారు. నేను నిబ్బరంతో ప్రార్థనలో కనిపెట్టుచుండగా

Remove Watermark Now

"నీ కుమారుని వివాహము ఘనంగా చేస్తాను నీ భర్తను నీకు దానముగా యిస్తాను" అని ప్రభువు అభయమిచ్చారు. దానము అంటే లేనిది యివ్వడం లేని ఆరోగ్యమిచ్చి బ్రతికిస్తారని పూర్తి విశ్వాసంతో నిలిచాను. నేను ప్రభువును అడిగినదేమనగా "ప్రభూ, నీవేమి చేయమన్ననూ విధేయతతో పాటించాను విధవరాలిగా నన్ను నిలుపవద్దు నా భర్త నాకు కావాలి" యీ ప్రార్ధనకు స్పష్టంగా జవాబిచ్చి ఆదరించారు. నేను నా భర్తను మరణము నుండి తప్పించమని కోరిన ప్రార్ధనా ఫలితంగా ఒక దర్శనమిచ్చారు మంగళసూత్రపు బొందును నా మెడలో తిరిగి ఉంచినట్లు చూపించారు. మరొక దర్శనంలో నా భర్త ఆరోగ్యంతో నిలచి తిరిగి మంచి వస్త్రాలు ధరించుట చూచాను. నేను దర్శనంలో చూచినట్లే ఆరోగ్యం లభించిన వెంటనే అదే రంగు చొక్క ధరించుట చూసి దేవుడు చూసిన దర్శనాన్ని బట్టి చాలా స్తుతించాను. నేను చేసిన ప్రార్ధనల ఫలితంగా నా భర్తలో గణనీయమైన మార్పు లభించింది త్రాగుడు మెల్లగా మానివేశారు. ప్రార్ధించుటను ఆరంభించారు నేను నా స్నేహితులతో ప్రార్ధించినప్పుడు ఆటంక పర్చుట మానివేసారు. ప్రభువు నా కుటుంబాన్ని దీవించి ఉన్నత స్థానాన్ని ఇస్తానన్నారు. అదే రీతిగా దీవించారు నా బాబు వివాహము నా భర్త ఆరోగ్యము తరువాత ఘనంగా జరిపించారు, కొడుకు దగ్గరకు భార్యను పంపారు.

iSkysoft

డాక్టరు నా భర్త ఊపిరి తిత్తులు త్రాగుడు వలన ఎండిపోయి రాలిపోయి మరణిస్తారని బెదిరించిననూ అద్భుత స్వస్థతనిచ్చి నా భర్తను కాపాడినందుకు ప్రభువును చాలా స్తుతించాను. నా కుమారుని వివాహము ఘనంగా నా భర్తతో జరిగించగలిగాను. వివాహము రోజు భార్య భర్తల మధ్యన ఒక పాపను దర్శనంలో చూచాను వెను వెంటనే నా కొడలు గర్భవతియై నేను దర్శనములో చూసిన పాప ముఖంతో బిడ్డను పొందగా చాలా ఆశ్చర్యం కలిగించింది. పాపతో నా కోడలు అమెరికాలో నా కుమారుని చేరి ఆనందించిన తరువాత మరొక పాపను దానంగా యిచ్చారు. ఆ పాప పుట్టినప్పుడు నా భర్తను బంధువుల సంరక్షణలో ఉంచి అమెరికా మొదటిసారిగా దర్శించాను. దేవుని గొప్ప దీవెనను బట్టి చాలా స్తుతించాను. ఎన్నిక లేని నన్ను పుట్టింటిలో మెట్టింటిలో గుర్తింపు లేకుండా క్రైస్తవ విశ్వాసం బట్టి ద్వేషింప బడిన స్థితిలో నన్ను నిలబెట్టి ఉన్నత స్థితినిచ్చి నిలిపారు.

**ఒకసారి నేను సూటిగా ప్రభువు ప్రేమ చూడాలని ఆశించాను.**

Remove Watermark Now

"ప్రభువా మరియను అమ్మా అని పిలిచావు నన్ను కూడా పిలిచి సంతోష పెట్టలేవా" అని అడిగాను. వాక్యం ద్వారా మాట్లాడి దర్శనం ఇచ్చారు

ప్రక: 3:20

ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవరైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము.

నాకొక బల్లను చూపించారు ఆ బల్లపై అనేక మంచి ఆహార పదార్థాలనుంచారు. "అమ్మా, రా, మనిద్దరమూ భోజనము చేద్దాము నీకు నా సహవాసాన్నిస్తానన్నారు. మాట యిచ్చి నెరవేర్చు ప్రభువున్నారని స్తుతించి కృతజ్ఞత తెలిపాను.

అమెరికాలో నా కోడలు కన్న కూతురుకన్నా మించిన ప్రేమ చూపుటను చాలా ఆనందిస్తున్నాను. నేను గడిపిన కష్టాలు ఒంటరి పోరాటంలో క్రీస్తును వెంబడించిన ఫలితంగా నేను అనుభవించిన అద్భుతాలను బట్టి క్రీస్తే నిజమైన దేవుడని మా స్వకీయులంతా నమ్ముచున్నారు. నీతిమంతులు నిత్యమూ నిలిచే కట్టడము వలె వుంటారని వాగ్దానము స్థిరమైనది, నమ్మదగినది.

iSkysoft

యెషయా::

నా శ్రమలో చెక్కు చెదరని చెకుముకి రాయిగా నన్ను చేసారు. మారు మనస్సు పొందిన వెంటనే బాప్తిస్మము తీసుకున్నాను. బాబుకు 5 సంవత్సరముల వయస్సులో ఉన్నాడు. బాబు కూడా విశ్వాసిగా బాప్తిస్మము పొందాడు. పెద్ద కుటుంబములో జీవిస్తూ అన్యుల ఆచారాలకు దూరంగా ప్రత్యేకంగా బ్రతికాను. ఎవరి ప్రేమా లేని నన్ను దేవుడే ఆదరించి ప్రేమించారు, పట్టుదలతో ప్రార్థించి, దేవుడే మంచి స్నేహితుడు, తండ్రి, కాపరి, రక్షకుడై నన్ను ప్రతి దినం, ప్రతి క్షణం నడిపించారు.

లోకాశలతో నేను బాబు రాజీపడేవారం కాదు కనీసం టీ.వి. కూడా చూడకూడదని నిర్ణయించుకున్నాను. ఒకసారి పొరపాటుగా నాటికలు చూచుట సంభవించింది వెంటనే ప్రభువు నన్న గద్దించారు.

యేయెజ్కే: 36:17

Remove Watermark Now

వారి ప్రవర్తన బహిష్టు అయిన స్త్రీ అపవిత్రత వలె నా ద[illegible]
ఆ వాక్యము ఎక్కడున్నది ప్రభువా అని ప్రశ్నించగా యహెజేలు చదువు అని స్పష్టంగా చెప్పారు. దేవుడు సజీవుడు స్పష్టంగా మాట్లాడి, నడిపించి, ఆదరించి ప్రేమించే దేవుడు.

ప్రియ చదువరీ, మీరు నా సాక్ష్యము ద్వారా ఏ పరిస్థితిలోనున్నను ఎన్ని సమస్యలు కష్టాలు ఎదురైనా నీతిని, యదార్ధతను విడిచిపెట్టరాదు. నీ భక్తి నీకు ధైర్యం పుట్టించదా అని యోబులో చదువుతాము. నీ యదార్ధత నీకు నిరీక్షణకు ఆధారం కాదా! అని నాతో మాట్లాడారు. మీతో కూడా మాట్లాడుటకు శక్తిమంతుడు దేవుని కసాధ్యమేమీ లేదు. ఆయన చేయలేని కార్యాలు లేవు. మనకు క్షేమ స్థితిని ఇస్తారు. మన బిడ్డలను దీవించి ఆశ్చర్యంగా నడిపిస్తారు.

నీతిమంతుల పిల్లలు తరతరాలుగా ఆశీర్వదము నొంది ధన్యులగుదురు. అట్లు దీవెన మీకందరకు కలుగును గాక యీ సాక్ష్యము అనేకులుకు దీవెన కరంగా నుండాలని నా దీన ప్రార్ధన ఆమెన్

"నరు లెల్లరూ నను విడచినను, శరీరము కృళ్ళి కృషించిననూ యేసు చాలును చాలును ఆమెన్.........

iSkysoft

## 10. క్రీస్తు నా సర్వాధికారి, స్వస్థత నిచ్చి రక్షించిన ప్రభువు

**-శ్రీమతి హన్నా (అనంతలక్ష్మి)**

కీర్తనలు: 59:9, కాకినాడ.



"నా బలమా, నీ కొరకు నేను కనిపెట్టుకొనుచున్నాను. నా ఉన్నతమైన మార్గము దేవుడే.

**పరిచయము:-**

యేసుక్రీస్తు అత్యంత ఘన నామమునకే సదా మహిమ కలుగునుగాక. నా పేరు అనంతలక్ష్మి రక్షణ పొందిన తరువాత నా పేరు హన్నాగా మారింది. మా అమ్మ, నాన్నగార్లకు 7 మంది సంతానములో యిద్దరు అన్నలు, యిద్దరు చెల్లెళ్ళు, యిద్దరు తమ్ముళ్ళతో చాలా ప్రేమగల బాల్యమును అనుభవించాను. మా స్వగ్రామము తూర్పు

Remove Watermark Now

గోదావరి జిల్లా రాజోలు తాలూకాలో లక్కవరము. మా కుటుంబము మాత్రమే కాదు మా బంధువర్గము భయంకరమైన నిష్ఠతో పూజలు చేయు విగ్రహారాధికలము. నేనెన్నడూ క్రీస్తును తెలిసికోవాలనే ఆశ కలిగిన దానను కాను, ప్రభువును వెదకలేదు, ఆయనే నన్ను వెదికి రక్షించి ప్రేమించారు. నా విద్యాభ్యాసము ఇంటరు వరకు గడిచింది. మేమే స్వయముగా గుడులను కట్టించుకొని పూజారులను పోషించి ఆరాధించేవారము. ఎవరు ఇంటికి వచ్చిననూ వారిని మా గుడులను దర్శించేవరకు వదిలేవారము కాదు. నానమ్మకూడా చాలా పూజలు చేసేది. ఆమెను అనుకరించి పూజకు సహకరించేదాన్ని. నా తోబుట్టవులంతా చాలా ఆప్యాయంగా నన్ను ప్రేమించేవారు. వారందరికీ లోబడి నెమ్మదిగా ఉండేదాన్ని. దాన ధర్మాలుచేయుట మాకు పరిపాటి.

ప్రతి వ్యక్తితో క్రీస్తును గూర్చి చెప్పేదాన్ని స్త్రీల సమావేశాల్లో కూడా క్రీస్తును గూర్చి సాక్షమిచ్చుటకు సిగ్గు పడేదాన్ని కాదు. నేను ప్రతి ఆదివారము చర్చికి వెళ్ళుటకు ఏమాత్రమూ యిష్టపడేవారు కారు. నేనే సాహసము చేసి చర్చికి వెళ్ళుటకు ఆరంభించాను. మా నాన్న బండి కట్టించి చర్చికి పంపేవారు. ప్రార్ధన ద్వారానే నేను సహవాసాన్ని అందుకోగలిగాను. నమ్మి బాప్తీస్మము పొందినచో రక్షింపబడుదురనే మాటను బట్టి బాప్తీస్మము తీసికోవాలని చాలా ఆశించాను. నా భర్త బాప్తీస్మము తీసుకొనుటకు చాలా అభ్యంతరాలు తెలిపారు. కేవలం ప్రార్ధన ద్వారా నా భర్త కూడా నమ్మిన తరువాత యిద్దరము కలసి హవుస్ ఆఫ్ ప్రేయర్ సంఘములో బాప్తీస్మము తీసుకొన్నాము.

iSkysoft

నేను నమ్మిన క్రీస్తును గూర్చి నా తోటికోడలు వలె అందరికీ చెప్పాలనే ఆశ పడేదాన్ని. వాక్యము ద్వారా నాతో కూడా స్పష్టంగా మాట్లాడేవారు. " నా మహిమను విగ్రహాలను చెందనీయను నీవు అడుగు పెట్టే ప్రతి స్థలము నీకు ఇస్తాను" నన్ను ప్రభువీ మాటలు ద్వారా ధైర్యము చెప్పుటను బట్టి ప్రతి సమస్యను యేసుతో చెప్పుకొనేదాన్ని. సింహపు పిల్లలు ఆకలి గొనివచ్చుగానీ, నన్ను నమ్మినవారు సింహము వలె ధైర్యంగా ఉంటారు. లోటు రానీయనని తెల్పిన వాగ్ధానాలన్నీ నమ్మాను. నా యందు మీరు, మీ యందు నా మాటలు నిలిచియున్నచో ఏది యిష్టమో అడగండి అన్న మాటలును బట్టి ప్రభువుతోనే నా సమస్యలన్నీ చెప్పుకొనేదాన్ని. ఆయనే నా ప్రతి అవసరాన్ని సమస్యలను తీర్చేవారు. ఆ పాటలు, మాటలు నాకు ఎంతో ఆనందం కలిగించేవి. నాకు చాలా పెండ్లి సంబంధాలు చూసేవారు. మా చిన్న మామయ్యగారు రాజోలులో రిజిస్ట్రారుగా పని చేసేవారు. ఆయన ద్వారా నాకొక పెండ్లి సంబంధము వచ్చినది. మా అత్తగారు పెండ్లి చూపులుకు వచ్చినప్పుడు ఆమె ముఖంలో బొట్టు లేదు. ఆమె క్రీస్తును నమ్ముకొని

బాప్తీస్మము తీసుకొన్నారు. ఆమె భర్త మాత్రము క్రీస్తును నమ్మలేదు. నా భర్త వారు క్రీస్తు నమ్మకంలో లేనందున, మాకు అన్యుల వివాహాన్ని జరిపించారు. గుడికి రమ్మని ఆహ్వానించినా ఆమె రాలేదు. ఎవరూ ప్రశ్నించలేదు. ఈ విషయాన్ని ఎవరూ అంతగా పట్టించుకోలేదు. నా భర్త స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేసేవారు.నా వివాహము సవ్యంగా ముగిసింది.

నా యుక్త వయస్సులో వివాహ ప్రయత్నాలు చేయసాగారు. దూరమైన సంబంధము యిస్తే నన్ను చూసుకోలేమనే బెంగతో దగ్గరగా ఉన్న సంబంధము ఖాయము చేశారు. మా నానమ్మ పగటి వేషగాళ్ళను తరుచుగా పిలిపించి వారికి దానాలిచ్చి వారంతా కలసి పాడే పాటలను శ్రద్ధగా వినుటకు ఇష్టపడేది. వారంతా క్రీస్తును నమ్మినవారైనందున వారు మంచి పాటలు గొంతెత్తి శ్రావ్యంగా మేళతాళాలతో పాడుతూ వుంటే నేను కూడా నాన్నమ్మతో చేరి ఆసక్తిగా విని ఆ పాటలు నేర్చుకొని పాడుకొనేదాన్ని. నాకింకా బాగా జ్ఞాపకము ఉంది. యేసన్న స్వరమన్నా, నీ వెపుడైనా విన్నావా? రెండవ పాట నడిపించు నా నావా! నడిసంద్రమున దేవా! ఆ రెండు పాటలను నేను పేపరుపై వ్రాసుకొని చాలా యిష్టంగా పాడుకొనేదాన్ని.

ఆమె మాటలను బట్టి క్రీస్తు పట్ల నాకు చాలా యిష్టత ఏర్పడి నేను కూడా క్రీస్తును ప్రేమించటం ఆరంభించాను. నా భర్తకు ప్రార్ధన చేయుట వారి అమ్మ నేర్పినందున మంచము మీదనే ప్రార్ధన చేసుకొనేవారు. నాకయితే ప్రార్ధించుట చేత కాలేదు. నా బాల్యంలో అన్య దేవతలపై విశ్వాసము, పూజక్రమాలు యిటు అత్తగారింట్లో క్రీస్తును ప్రేమించి, ప్రార్ధించే విధానాల మధ్య ఊగిసలో ఉండేదాన్ని ద్వంద్వ విశ్వాసాల మధ్య నాకు కలవరం, అశాంతి ఏర్పడినది. నవలలు చదువుకొనేదాన్ని. నాలో ఆశాంతి చెలరేగి సమాధానాన్ని కోల్పోయాను. నా తల్లిదండ్రులు నన్ను చాలా ప్రేమించేవారు నా భర్త నా కేమి చెప్పిననూ చాలా అసహనం కలిగేది, కోపం వచ్చేది. దేవుడొక్కడే నీతిమంతుడు అయితే అందరూ పాపము చేసి దేవుని మహిమను పొందలేక పోతున్నారని తరువాత గ్రహించుకోగలిగాను. నా తల్లిదండ్రుల దృష్టిలో నేను చాలా మంచి దానను. నాలో చాలా బలహీనతలు ఉన్నాయని మెల్లగా గ్రహించుకోగలిగాను. మా అత్తగారు పెద్దాపురంలో ఉండేవారు. నేను, నా భర్త ఉద్యోగమును బట్టి విశాఖలో కాపరం ఉండేవారము.

నాకు నెలకు ఒకసారి విపరీతమైన కడుపు నెప్పి వచ్చేది. చాలా మందులు వాడాను. మా అత్తగారింటికి దర్శించుటకు వెళ్ళినప్పుడు మా అత్తగారు తన తోటి విశ్వాసులతో

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

నా కడుపుపై చేతిని ఉంచి ప్రార్థించుట నాకు వింతగా ఉండేది. కాని మా ప్రార్థన ఫలితంగా ప్రభువు నా గర్భము తెరిచారు అయిననూ పూర్తిగా నేను క్రీస్తును రక్షకునిగా స్వీకరించలేదు.

కొరింథీలో ఎవరైనా క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి అన్న రీతిగా నాకు క్రొత్త అనుభవము రాలేదు. నాకు గతంలో చాలా తలనొప్పి వుండుట ఎండ చూడలేక పోయేదాన్ని ఎన్నో మందులు వాడినను తగ్గలేదు. ఆ బాధ తట్టుకోలేకపోయేదాన్ని. ఎన్నో మందులు వాడిననూ తగ్గలేదు. నా బాధ చూసి మా నాన్న చాలా బాధ పడేవారు. నా భర్త పని నుండి వచ్చేసరికి నేను బాధతో మంచంపైన ఉండేదాన్ని. ఇక నేను మరణించినా మేలు అనే భావన కలిగేది. నా భర్తకు దయగా, ప్రేమగా మాట్లాడుట తెలియదు. ఎలా ఉన్నావు అని అడిగేవారు కారు. నేను మొదటిసారి గర్భము ధరించి పెద్దపాపను కనుటకు ముందుగా పెద్దాపురము వెళ్ళుట సంభవించినది. నాతోటి కోడలు విజయమ్మ క్రీస్తు విశ్వాసిగా ఉండేది. ఆమె జీవితం నాకు మార్గదర్శిగా నిలచి చాలా స్ఫూర్తినిచ్చేది. ఆమెను అనుకరించాలని ఆశ కలిగినది. ఆమెతో కలసి ఉన్న సమయములో దైవ జనుడు విజయకుమార్‌గారు క్రీస్తు బోధ చేసారు. మొదటిసారిగా బైబిల్ సారాంశాన్ని గ్రహించుట ఆరంభించాను. ఆయన చెప్పిన వాక్యాలన్నీ పేపరుపై వ్రాసుకున్నాను. దేవుడంటే ఎవరు? ఆయనను నమ్మినపుడు మన జీవితాలు ఎలా ఉండాలి? ఆయనను వెంబడించుటకు ఇష్టపడుచున్నావా? అని మా తోటికోడలు విజయమ్మ నాతో సూటిగా మాట్లాడింది. అప్పట్లో నాకున్న తీవ్రమైన తలనొప్పి బాధను బట్టి ఆమె కొబ్బరి నూనెను క్రీస్తు నామముతో ప్రార్ధన చేసి నాకు ఇచ్చింది. ఆ నూనెతో నా తలను తాకి ప్రార్థించగానే, నాకు తలనొప్పి తగ్గిపోయింది. నిన్ను స్వస్తపర్చు యెహోవాను నేనేనని యెహోవా యిచ్చిన వాగ్దానాన్ని నేను నమ్మినందున నాలో గొప్ప మార్పు కలిగినది.. నాలో ఉన్న పాత అలవాట్లన్నీ క్రమంగా మారిపోయాయి. నవలలు చదువుట మానివేసాను.

iSkysoft

సినిమాలు చూచుట పట్ల అసహ్యత కలిగినది. నా గతంలో నేను చేసిన పాపాలన్నీ నాకు జ్ఞాపకము వచ్చాయి. మొదటగా విగ్రహాలపై భక్తులు వేసిన డబ్బులు తీసి పని వాళ్ళకిచ్చేదాన్ని లేదా, కొనుక్కొని తినేఏదాన్ని, 10వ తరగతి పరీక్షలలో చూచి కాపీ కొట్టాను. ఈ పాపాలన్నీ ప్రభువు చూపించి జ్ఞాపకం చేయగా పశ్చాత్తాప పడి క్షమాపణ కోరాను. అంతేకాదు క్షమింమని కోరుచూ  మా పాష్టరుగారికి తెలిపి డబ్బులు పంపి పేదలకిమ్మని చెప్పాను. గంతలో మా పుట్టింటి వారి కాళ్ళకు వందనాలు చెప్పు ఆచారాన్ని,

Remove Watermark Now

తప్పుడు శకునాలు చూసి ఆచరించిన రీతిని బట్టి పశ్చాత్తాప పడుచున్నాననియు ఇక ఎన్నటికీ అట్టి ఆచారాలను పాటించనని తెలిపి వారికి నాలో కలిగిన మార్పును వివరించి క్రీస్తు సువార్త తెల్పుచూ ఉత్తరము వ్రాసాను. అంతేకాదు బైబిలు బోధ ఆధారంలో ఒకడు లోకమంతా సంపాదించుకొని తన ప్రాణము పోగొట్టుకొనినచో ఏమీ ప్రయోజనము ఉండదని హెచ్చరించి, క్రీస్తే గొప్ప దేవుడు, సజీవుడు, స్వస్థపర్చువాడు, జీవితాలను మార్చు దేవుడని స్పష్టంగా తెలిపాను. మా వివాహ జీవితంలో మొదటిగా పుట్టిన పాప పేరు సుజాతా రాణి, తరువాత పాప ప్రభు కిరణ్, ఆ చివరిపాప పేరు సునీత రాణిని బన్నీ అని పిలుస్తాము. నా పేరు హన్నాగా మారింది. నా తల్లికి మేము ముగ్గురము పుట్టినట్లే నాకు కూడా ఆడ పిల్లలు కలిగిరి. నేను ఆపరేషన్ చేయించుకోవాలని నిర్ణయించుకొన్నాను. కానీ ప్రభువు నాతో చెప్పలేదుగానీ, నా తమ్ముడు భార్య అన్యురాలయిననూ ఆమె ద్వారా నాతో మాట్లాడారు. అమ్మా హన్నాకు నేను బాబునిస్తాను. ఆమె పిల్లలను చక్కగా సంరక్షిస్తాను అని చెప్పి అభయమిచ్చారట. బాబునిస్తారని ప్రభువే చెప్పారు గనుక నీవు దేవుని మాటలను నమ్మి నిర్భయముగా కనిపెట్టమని ఆమె తెలిపింది. నేను మాత్రము అనేక స్థలాలలో సాక్షిగా నిల్చుంటూ ఎన్నో విచ్ఛిన్న కుటుంబాలను కలుసుకొనే రీతిగా విజ్ఞాపన చేసి ప్రార్థించి విజయాలు పొందాను. నా బిడ్డలు ముగ్గురినీ ప్రభువు ప్రేమలో పెంచేదాన్ని నా పిల్లలకు సినిమా లోకం తెలియదు ప్రతి మంగళవారం ఉపవాసము ఉండి ప్రార్థించేదాన్ని.

iSkysoft

**రెండవ ప్రమాదము ఎదుర్కొనుట:**

అది 1991వ సంవత్సరము దేవుని ప్రేమలో ఎంతో ఉజ్జీవంతో సాగిపోతున్న రోజుల్లో రోజూ ఎవరో ఒకరికి క్రీస్తు గురించి సాక్షమిచ్చేదానను. నా యింట్లోనే గొప్ప ప్రమాదము సంభవించునని ఎరుగలేదు. ఒకసారి పాప రోడ్డుమీద సైకిల్పై వస్తుంటే యాక్సిడెంట్ జరిగినపుడు ఎవరో చేయి పట్టుకొని రక్షించారు. ఆస్పత్రిలో చూపించాము. రక్తము చాలా పోయినది. అమ్మాయి బ్రతకదని చెప్పారు. కాలు చాలా చితికి పోయింది గనుక నడవలేదన్నారు. నా బిడ్డ ఆస్పత్రి పడకపై ప్రార్థన చేసుకోగా దర్శనాన్ని చూసింది "నీవు బ్రతుకుతావు, నడుస్తావు, చదువుకుంటావు" అని తెలిపారు. దర్శనములో ఆమె తిరిగి సైకిలు తొక్కుచున్నట్లుగా, గదులు తుడుస్తున్న ఆరోగ్యవంతురాలిగా చూచింది. ఆమెను చూచిన డాక్టర్లు ఒక వారము పరిక్షించాలని తెలిపారు. నేను నా కుమార్తె ఆస్పత్రిలో దేవునికి మొఱ పెట్టేవారము. ఆస్పత్రిలో రోగులకు పరిచర్య చేయుటకు

Remove Watermark Now

వచ్చిన వారికి సువార్త ప్రకటించేదాన్ని. ఆదివారము ఆరాధన ఏనాడ[illegible] పాపను ఆస్పత్రిలో నర్సుల సంరక్షణలో విడిచి ఆరాధనకు వెళ్ళి సమీనస్తులకు సేవ చేసేదాన్ని. నా కన్నీటి ప్రార్థనలో "ప్రభువా స్వస్థపర్చువాడవు నీవేనయ్యా, నీ చేతిలో నా పాపను పెట్టుచున్నాను. పూర్తి స్వస్థతనిచ్చి సంతోషాన్నివ్వండి" అని ప్రార్థన చేయగా మూడు చోట్ల ఎముకలు విరిగాయి, చర్మము తీసి మరొక చోట పూడ్చి స్కిన్ గ్రాఫ్టింగ్ చేసారు. కుంటి పిల్లగా నేను చూడలేనని చేసిన ప్రార్థన ఫలితంగా రెండు నెలలలో యిల్లు చేరాము.

ఆ తరువాత డిగ్రీ మొదటి స్థానములో ఉత్తీర్ణురాలయింది నేడు మంచి భర్తను పొంది మంచి విద్యావంతురాలిగా స్విర్జల్యాండ్‌లో స్థిర పడింది. అసధ్యాలను సుసాధ్యం చేయు దేవుడు వారి వివాహములు క్రైస్తవ పద్ధతిలో చేయగలిగినాము. పెద్ద పాపకు కూడా కాబోయే భర్త ఆకారముతో సహా దర్శనంలో చూపించి వివాహాన్ని జరిపించారు.

**క్యాన్సర్ వ్యాధిని ఎదుర్కొనుట:**

సరిగ్గా 2013 సం॥లో శరీరంలో అనేక మార్పులు రాసాగాయి నాకంటి చూపులో గొప్ప సమస్య తటస్థించింది. అనుకోని రీతిగా స్నేహితురాలితో ఆస్పత్రికి వెళ్ళిన నన్ను కూడా కళ్ళు కాస్త తేడాగా ఉన్నాయి. నీవు కూడా పరీక్ష చేయించుకోవాలని సలహానిచ్చారు. వెంటనే కాకినాడలో పరీక్షించుకోగానే తిరిగి విజయవాడలో ప్రత్యేక నిపుణుల వద్దకు వెళ్ళి ప్రత్యేక పరీక్షలు చేయించుకోమన్నారు. వారికి కూడా నా సమస్య సరిగ్గా అర్థం కాలేదు. స్టెరాయిడ్స్ వాడమన్నారు. ఎల్.వి.ప్రసాద్‌గారి ఆస్పత్రిలో 6 నెలలు పరీక్షలు జరిపించాలని సలహాయిచ్చారు. గతంలో బాబును యిస్తానన్న ప్రభువు నాకు నాల్గవ కాన్పులో బాబును యిచ్చారు. ఆ బాబు మంచి ఇంజనీర్‌గా చదువుకొని నా అనారోగ్య సమయములో సహాయ పడుటతోపాటు కన్నీటితో నా గురించి ప్రార్థించేవాడు. ప్రభువు అతనికి కలలో కనిపించి నేను మరణించానని చూపించగానే నిజంగా చాలా దు:ఖ పడుట నాకు ఆశ్చర్యము కలిగినది.

iSkysoft

చాలా ప్రార్థనలు చేసేవాడు గతంలో నా ముగ్గురు పిల్లలను ప్రార్థనలో, వాక్యంలో పెంచుట రైలు ప్రయాణం సమయంలో కూడా ప్రక్కకు చేరి అందరమూ కుటుంబ ప్రార్థన చేసుకొనుట పరిపాటి. నా భర్త నన్ను గదినుల యొద్ద ప్రశంసించే భర్తగా మార్చుతానని ప్రభువు వాగ్దానము చేసారు. బాబుకు కారుణ్యలో ఇంజనీరింగ్ సీటు ప్రభువు యిప్పించారు. హైదరాబాదులో రెండు ఉద్యోగాలు చేస్తున్నాడు. నా భర్త

Remove Watermark Now

ఉద్యోగంలో రాణించి ప్రశాంతంగా రిటైర్డ్ అయ్యారు. నేను క్రీస్తును నమ్మిన యువకుడు నా భర్త ఆమె తల్లిగారి నమ్మకమే ఆధారమైనది. పూజలు చేయని గృహంలో అడుగు పెట్టాను. గతంలో మా అమ్మ భీమవరంలో ఉండే రోజుల్లో ఆమె పుట్టినప్పుడు క్రైస్తవ మిషనరీ ఆస్పత్రిలో ఉండగా ఆమెకు నెల్సన్ బేబీ అని నామకరణం చేసారు. నేనైతే పూజలు మాత్రమే చేసేదాన్ని. అత్తగారింట్లోకి వెళ్ళి వారి కాళ్ళకు నమస్కారం చేస్తే అత్తగారు వద్దమ్మాయి అలవాటు నాకు లేదులే అని వారించింది. ఆమె నమ్మిన క్రీస్తును గూర్చిన బైబిల్ నాకు బహుమతిగా యిచ్చింది. నాకైతే చాలా కోపం వచ్చింది క్రొత్త కోడలికిచ్చేది యిదేనా! ఆ తరువాత క్రీస్తును నమ్మిన అనుభవంలో ఆ బైబిలులోని సారాంశాన్ని రుచి చూసి తెలుసుకొని ఎంతో ధన్యురాలినయ్యాను

నా భర్త, నా మామగారు నాతో పూజలు చేయించలేదు క్రీస్తును గూర్చి నా భర్త వివరించారు. ఆ తరువాత 3 నెలలు గడిచాయి. నేను మా అత్తగారింట్లో కాపురములో స్థిరపడిన తరువాత మా తోటికోడలు క్రీస్తును నమ్ముట గమనిచాను. ఆమె చాలా విశ్వాసముగల స్రీగా గుర్పించాను. క్రీస్తును గూర్చి ఆమెద్వారా సవివరంగా తెలిసికోగలిగాను. ఆమె జీవితము పత్రికలో చదవగలిగాను. ప్రతి అనుభవంలో విలువైన పాఠాలను నేర్చుకోగలను, ఆమె ఉత్తమ యిల్లాలు దేవుడు గొప్ప దేవుడనియు, పరిశు ద్ధడనియు, ఉన్నత సింహాసనాన్ని వదలి మన కొరకు జీవితం త్యాగము చేసారని మరణించి తిరిగి లేచారు. కావున గొప్ప దేవుడని చాలా స్పష్టంగా చెప్పారు.

iSkysoft

నా కుమారుడు నా కంటి వ్యాధి సోకిన క్షణం నుండి కంటికి రెప్పవలె కాపాడాడు. నా కళ్ల వైద్యంతో ఆపరేషన్ చేసి దానిలో ద్రవాన్ని తీసి ఆ కంటిలో క్యాన్సర్ కణాలున్నాయని తెలిపారు. ఆ తరువాత క్యాన్సర్ ఆస్పత్రికి వెళ్ళవలసి వచ్చింది. డాక్టర్లు నా బాబుతో సంప్రదించి "మీ అమ్మకు క్యాన్సర్ కణాలు శరీరంలో వ్యాపించినందున ఎక్కువ కాలము బ్రతికే అవకాశాలు లేవు కొన్ని నెలలు మాత్రమే జీవిస్తుంది" అని తెలిపారు. నా బాబు చాలా దు:ఖపడి స్థానిక పాష్టరుగారిని కలిసి ప్రార్థించమని వేడుకున్నాడు, "బాబు దేవుని వాక్యంలో వాగ్దానాలను నమ్మండి దేవుడు అద్భుతము చేస్తాడు" అని తెలిపారు. మెదడులో కాన్సర్ కణాలు ఏమీలేవు గానీ చంకలో రొమ్ములో కణాలు వ్యాపించాయని తెలిపారు. హైదరాబదులో ఉజ్జీవంలో ప్రార్థించే దైవ జనుడైన సామ్యూల్ పట్టాగారితో ప్రార్థన చేయించితే క్యాన్సర్ రోగం బాగావుతుందని తెలుసుకొని వారి చెంతకు చేరాము. సామ్యూల్స్ పట్టాగారు భార్యతో కలసి ప్రార్థించి వాక్యము వాగ్ధానంగా యిచ్చారు.

కీర్తన 118:17 “నేను చావను, సజీవుడనై ఆయన క్రియలు ప్రకటించెదను”

Remove Watermark Now

యీ వాక్యాన్ని ధ్యానించాలని తెలిపారు. మెర్లిన్ పట్టాగారు నాతో చెప్పిన మాటలు నాకు కొండంత ధైర్యం కలిగించాయి. “నీకు క్యాన్సర్ ఉందనే రిపోర్టు వచ్చిందా అది తప్పు రిపోర్టు నీకు తలనొప్పి తగ్గించిన దేవుడు నీకు క్యాన్సర్ తగ్గించలేడా? నీవు చావనే చావవు మా చర్చిలో సాక్ష్యము చెప్పాలి” అని సభలో తెలిపారు. నాకెందుకో బాధగానీ, భయంగానీ రాలేదు. గతంలో బాబు జన్మింలో నాకు కలిగిన భయాల్లో దేవుడు నా పట్ల చేసిన అద్భుతాన్ని జ్ఞాపకం చేసారు.

**గతంలో బాబు జన్మించుట:**

నాకు ముగ్గురు ఆడ పిల్లల తరువాత బాబు పుట్టగలడన్న వాగ్దానము పొందాక ఆపరేషన్ చేయించుట మానుకొని బాబు కోసం కనిపెట్టాలని నా భర్త కూడా తెలిపారు. అద్భుతంగా గర్భవతినయ్యాను. 5 నెలల గర్భవతిగా ఉండగా కడుపులో కణితితో ఉండగా దానిలోకి పాము వెళ్ళుట చూసాను. బాబు కూడా కడుపులో ఉన్నట్లు దర్శనంలో చేసాను. నాకు తప్పక బాబు పుడతాడని అందరితో సాక్ష్యము చెప్పేసాను, దేవుని వాగ్దానాన్ని పూర్తిగా నమ్మి కనిపెట్టసాగాను.

iSkysoft

**ప్రసూతి సమయంలో పుట్టింటికి వచ్చాను**

“దుష్టుడు తరుముకుంటూ పారిపోతారు, నీతిమంతులు సింహమువలె పరిపోతారనే వాగ్దానాన్ని జ్ఞాపకము చేసారు. ఆ రోజుల్లో ఒక సంచి జారి పడినట్లు పడిపోగా ప్రమాదం తప్పింది తరువాత బాబును గర్భంలో ఉంచినట్లు దర్శనము చేసాను. మరలా ప్రభువుని ప్రార్థించాను “ప్రభువా, బాబు పుడ్తారని అందరితో సాక్షము చెప్పాను సాక్ష్యమునకు భంగము కాకుండా నీకు మహిమ కలుగునట్లు నాకు బాబును ఇవ్వండని” అని ప్రార్థించాను ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు “నీ గర్భఫలాన్ని దీవిస్తాను నీకు తప్పక బాబునిస్తాను” ఆ వాగ్దానము పొందిన వెంటనే గర్భవతినయ్యానుగానీ, రక్తపోటు అధికమయ్యింది. రక్తపోటుతీవ్రతను బట్టి బిడ్డ బ్రతుకుట క్లిష్టమగును గనుక గర్భస్రావము చేస్తామని డాక్టర్లు తెలిపారు. నేను సమ్మతించలేదు. డాక్టరు నాతో చెప్పిందేమనగా మా దేవుళ్ళు కూడా 8 ఆడ పిల్లల తరువాత మగ పిల్లవాడినిస్తానని తెలిపాడు అని ఏదో రీతిగా నన్ను విశ్వాసం నుండి తొలగించాలని ప్రయత్నించిననూ నేను తొణకలేదు. వాగ్దానము నెరవేర్చుచు మంచి మగ బిడ్డను ఇచ్చి సమూయేలు అని పేరును పెట్టు ధన్యత ఇచ్చాను. నా పేరు హన్నా, నా భర్త దానియేలు, నా బిడ్డ సమూయేలుగా దేవుని

Remove Watermark Now

ప్రేమతో వర్ధిల్లి యింత గొప్పగా దీవించిన ప్రభువు నన్ను కాన్సరు వ్యాధినుండి రక్షింపను సమర్థుడని నమ్మాను. మరొకసారి ప్రభువు వాక్యము ద్వారా వాగ్దానమిచ్చారు. నిరీక్షణతో ఓర్పుతో కనిపెట్టాను.

యాషయా: 35:10

"దు:ఖము నిట్టూర్పు ఎగిరిపోవును వారి తలలపై నిత్యానందముండును "యీ వాగ్దానము డాక్టరు రిపోర్టు అందకముందే నమ్మాను. చివరిగా డాక్టర్లు చూపిన రిపోర్టు చూచి గొప్పగా దేవుని స్తుతించాను. డాక్టర్లు రిపోర్టు చాలా బాగుంది క్యాన్సర్ కణాలు లేవు, కిమో లేకుండానే, ఆపరేషన్ చేయకుండనే ఇంత మంచి రిపోర్టు పొందుట మాకే వింతగా వుందని ఆశ్చర్య పడ్డారు. నేను నమ్మిన దేవునికి అద్భుత కరుడు అని ఆయనకు పేరుంది. డాక్దరుగారిని నా అనుభవసాక్ష్యాన్ని తెలియజేసాను.

నేను ఆస్పత్రిలో ఉన్న రోజుల్లో క్యాన్సర్ చికిత్సకై వచ్చిన వారికి నా స్వీయానుభవాన్ని తెలియజేసాను. "హన్నాగారు, మీకు కిమో చికిత్స యివ్వలేదా? ఆపరేషన్ చేయలేదా?" అని అడిగి ఆశ్చర్యపడింది. నా సాక్ష్యం ద్వారా కొందరు క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. "నా సాక్ష్యములో నా రొమ్ము ఆపరేషన్ చేయించు కోమన్నప్పుడు నేను నమ్మిన నా దేవుడు నాకు సహాయకుడు నాకు అద్భుతము చేసి చూపిస్తారని నమ్మాను. ఆయన పాదాల దగ్గర చోటిమ్మని అడిగాను. అంతేకాదు. నన్ను మంచము చేర నీయకు ప్రభూ అని ప్రార్థించాను ప్రభువే నాకు అద్భుతంగా స్వస్థతనిచ్చి నా విశ్వాసాన్ని బలపర్చారు "అని అందరికీ చెప్పుకొన్నాను. అంతేకాదు కాన్సర్ పరీక్షకు వెళ్లకమందు బైబిలు చదువుచుండగా ఒక వాక్యం సూటిగా నాకు చూపించారు.

ద్వితియో: 30:20

"నీ ప్రాణమునకు దీర్ఘాయుష్షునకు యేహోవాయే మూలము చిన్న క్యాన్సర్ మాత్ర మానకుండా వాడాలని తెలిపారు. ఆ రోజుల్లో నాకు ఆర్థికంగా చాలా యిబ్బందులుండేవి. క్రొత్తగా అపార్ట్‌మెంట్ వాడాలని తెలిపారు. ఆ రోజుల్లో నాకు ఆర్థికంగా చాలా యిబ్బందులుండేవి. క్రొత్తగా అపార్ట్‌మెంట్ కొనుక్కొన్నాము. నా కుమారుడు ప్రార్థన ద్వారా, లోన్లు ద్వారా నా అవసరాలు చూసుకొనేవాడు. నా భర్తతో ప్రభువు ఒకసారి మాట్లాడారట "భార్య దొరికిన వారికి మేలు దొరికింది" ఆ మాట నెరవేరిందని తెలిపారు. ఆయన తల్లికి ఒక జంతువు తరుము చుండగా నీటిలో మునుగుచు తేలుచు

Remove Watermark Now

గట్టు దాటి ఒడ్డుకు చేరారట అక్కడ అందరూ తెల్లని బట్టలు వేసుకొని ఉండగా అక్కడ నేను కూడా వున్నానట. సరిగ్గా 3 సం॥ల క్రితం నా భర్త క్రీస్తును నమ్మారు, 3 సార్లు బైబిలు చదివి పూర్తి చేసారు. నేనైతే 37 సార్లు బైబిలు పూర్తి చేసాను. నా ప్రాణమును యేసు కొరకే అని నా భర్తతో చెప్పగా, హన్నా, నీవెంతో సంతోషంగా ఉంటున్నావు. ధైర్యంగా వుంటున్నావు. నా భర్త నన్ను తాకి ఎంతో ఆప్యాయత కనబరచినా భక్తిని అభినందించుట నాకెంతో ఆనందాన్నిచ్చింది. అందుకై దేవుని మనసారా స్తుతించాను. నాకు ఎంతో ఆరోగ్యాన్ని, బిడ్డలు భవిష్యత్తును బట్టి ఎంతో ఆనందాన్ని ఆశీర్వాదాన్ని యిచ్చిన దేవునుని గూర్చి సాక్ష్యాన్ని వ్రాసే అవకాశాన్ని బట్టి దేవుని ఘనపరుస్తున్నాను. 2013 జనవరిలో చిపరిపాట బన్నీ తన భర్త మా అన్నయ్యగారి అబ్బాయిని వివాహమాడి ఆనందంగా అమెరికాలో స్థిరపడి యిద్దరమ్మాయిలతో ఆనందంగా ఉంది.

యెషయా 8:1: యీ వాగ్ధానాలిచ్చి స్థిరపరిచారు.
యెషయా 61:9: వాక్యంలో మాట్లాడారు.
యెషయా: 51:14 నా భర్తకు వాగ్దానమిచ్చారు మా అమ్మ, అన్న, వదిన, బంధువర్గంలో చాలా మంది ప్రభువుని నమ్మారు.

క్రీస్తు నన్ను వెదికి రక్షించి క్రీస్తులో ఆనందం యిచ్చారు. ఈ లోకంలో తన శాంతిని ప్రసాదించారు. రెండవ పాప స్విర్జర్లాండులో స్థిరపడింది నేను నా భర్త ఆ విమాన ప్రయాణంలో టిక్కెట్లు పోయాయి. ఒక తెల్లని వస్త్రాలు ధరించిన వ్యక్తి టికెట్టు యిచ్చి అందించి రమ్మన్నారు. అద్భుతాలు చేసింది మేము నమ్మిన యేసయ్యే జీవితాలకు గ్యారంటీ లేని రోజుల్లో అందరకూ అనిత్యా జీవానికి టికెట్టులనిచ్చు ఆహ్వానించే ప్రభువు కొరకు వేచి యున్నాము.

iSkysoft

చదవరులంతా ఆందన్యత పొందాలని నా దీన ప్రార్థన యహెూవా దేవుడుగా గల జనులందరమూ ధన్యులమే దేవుని కృప అందరిలో ఉండుగాక

ఆమెన్.....

"నడిపించు నా నావ, నడిసంద్రమున దేవా" నవ జీవన మార్గమున నా జన్మ తరియింపు"

Remove Watermark Now

# 11. ప్రేమించినన్ను వెదకి రక్షించి స్వస్థతనిచ్చి కాపాడిన క్రీస్తు నా ప్రభువు

**డా|| సుదర్శి కుంచె**, హైదరాబాదు

కీర్తనలు 91:14



ప్రభువునకు స్తుతి మహిమ సదాకల్లుగాక. నేను సనాతన అన్య సాంప్రదాయాలు పాటించే కుటుంబంలో 1973 సెప్టెంబరు 26వ తేదీ కాకినాడలో జన్మించాను. పూజలు ఆచారాలన్నీ క్రమంగా శ్రద్ధగా పాటించేవారము నాకిద్దరు సోదరీలుండగా నా యవ్వనంలో పెద్దక్క మరణించింది. చాల నిరాశలలో నలిగిపోయి నను దేవుని కృపవల్ల డాక్టరు కోర్సు పూర్తి చేయగల్గాను. కాకినాడలో నున్న రంగరాయ మెడికలీ కాలేజీలో నా వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తి చేసాను నా చెల్లి ఇంజనీరు కోర్సుపూర్తి చేసికొని కుటుంబముతో అమెరికాలో నివసిస్తుంది. నాకు ఎ.మ్.కె.వి. మహేష్ బాబుగారితో వివాహమయింది. నా భర్త ప్రవేటు కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

iSkysoft

చాల ప్రేమ ఆప్యాయతలు గల దయ గల వ్యక్తిని దేవుడే నాకు తోడుగా నిచ్చారు. మాకొక బాబు జన్మించాడు. కాలం సవ్యంగా గడుస్తుండగా క్రీస్తు ప్రభువునా జీవితంపట్ల ఆసక్తి కల్గి శ్రమ ద్వారా ఆయనకు చేరువై ఆయన కట్టడలు నేర్చుకొనుటకు నాకు భయంకర వ్యాధి ఎదురయింది అవిరామంగా రక్తస్రావము కల్గుటచే మరణానికి చేరువయ్యాను సి.యం.సి. వెల్లూరులో క్రైస్తవ వాతావరణములో భక్తిప్రేమలు గల వ్యక్తుల పరిచయాలు క్రీస్తును ప్రార్థించేను. నా మేనత్త క్రీస్తు విశ్వాసి. నా మేనత్త కుమారుని ద్వారా క్రీస్తును ప్రార్ధించు అవకాశం నాకు కల్గింది.

క్రీస్తు నాకవసరమని నమ్మి పాపాలు ఒపుకొని హృదయ పూర్తిగా క్రీస్తును నమ్ముట ఆరంభించాను. క్రీస్తుచెప్పిన రీతిగా కనుపాపగా కాపాడుచు, నిన్ను విడువను ఎడబాయనన్న వాగ్దానాన్ని స్థిరపరిచారు. నన్ను వెన్నంటి కాపాడారు. గొప్ప భక్తుల ప్రార్ధన, ప్రేమ ఆదరణ అనుభవించాను. నేను ప్రార్థించిన ఏ ప్రార్ధననూ త్రోసిపెట్టక జవాబిస్తూ నన్ను కాపాడు చునెవున్నారు.

Remove Watermark Now

నా అనారోగ్య సమయాల్లో నా భర్త నన్ను ఎంతో ఆదరణ ప్రేమతో కనిపెట్టి సంరక్షించారు. నాకు క్రీస్తు పట్ల ప్రేమను గూర్చి వ్యతిరేకించలేదు. నావిశ్వాసాన్ని గౌరవించి నన్ను ధైర్యపరిచేవారు. అట్టి మంచి వ్యక్తిని పొందుట దేవుడు దయ అని నేడు ఎంతగానో దేవునికి కృతజ్ఞత కల్గిఉంటాను. నాకుమారుడు నేటికి 2015 మార్చి నాటికి 10వ తరగతి పరీక్షలు వ్రాసాడు. వాడి భవిష్యత్తుకై ప్రార్ధిస్తున్నాను. నా ఆరోగ్యరీత్యా వైద్య పరీక్షల ఫలితంగా నేను చేయబోవు వైద్య వృత్తి ఆధార పడి వుంటుంది. గనుక నేడు నేను నా రక్తం రిపోర్టులకై ప్రార్ధనా పూర్వకంగా వేచియున్నాను. నా ఆత్మీయ జీవితం అంచలంచెలుగా అభివృద్ధిని సంతరించుకొనుచూ అచంచల విశ్వాసంలో సాగిపోతున్నాను.

2014లో డిసెంబరు 31వ తేదీనేను నీటి బాప్తీస్తుము పొంది, మరింత దీక్షలో ప్రభువును వెంబడిస్తున్నాను. నా శ్రమాను భవాలన్నీ నాక్లుప్త సాక్షము ద్వారా మీలో పంచుకోనల వున్నతికై నాదేవుకి స్తుతిస్తున్నాను.

## ప్రభువు మాత్రమే సజీవుడైన దేవుడని నమ్ముటకు నా వ్యాధిబాధ నాకు నేర్పిన సత్యాలే ఆధారము

iSkysoft

నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను. -కీర్త 119:71

ఉస్మానియా మెడికల్ కాలేజిలో డాక్టరుగానున్నాను. ఉస్మానియా మెడికల్ కాలేజిలో ఎమ్.డి. పి.జి చదివాను. నేడు నన్ను హైదరాబాదు మెడికల్ కాలేజీలో రీసెర్చి అసిస్టెంటుగా పనిచేస్తున్నాను. ప్రభువు దయవల్లనా విద్యాబాస్యము చాల సవ్యంగా కొనసాగింది. ఉ స్మానియా మెడికల్ కాలేజిలో డాక్టరుగా నా జనరల్ మెడిసిన్‌లో పి.జి. కోర్సు చేసి అదే శాఖలో అసిస్టెంటు ప్రొఫెసర్‌గా పనిలో చేరాను నావివాహము కె.వి.జి. మహేష్‌బాబు అనే ఇంజనీరుతో జరిగింది. ప్రభువు కృపవల్ల ఒక కుమారుడు కల్గాడు. అతని పేరు సాయి నేడు హైస్కూల్లో ఉన్నాడు.

నా జీవితంలో 2011 అక్టోబరు నుండి గణనీయమైన మలుపులో కొన్ని మార్పులు చేరాయి. నా అరోగ్యం క్రమంగా క్షీణించింది. నా శరీరంలో రక్తస్రావం ఆరంభమై క్రమంగా 5 రోజులు అవిరామంగా నన్ను బాధించింది. బాగుపడగలనని ఆశించిన నాకు నిరాశ ఎదురైంది. నాకేమీ నెమ్మది లేనందున సంపూర్ణ రక్త పరీక్షచేయించదలచాను. రక్తపరీక్షలు జరిగిన తర్వాత ప్రయోగశాలలో పరీక్షించిన వ్యక్తి అందించిన రిపోర్టులలో రక్తంలో ఉండవలసిన ప్లేట్‌లెట్స్ ఒకలక్ష ఏభైవేలుండవలసినవి కేవలము పదివేలకంటె

Remove Watermark Now

తక్కువ వున్నాయి. అని తెల్పారు. చాలా భయంలో తోటి డాక్టర్లను [illegible] సంప్రతించాను. వెను వెంటనె పెద్ద ఆస్పత్రిలో నా భర్త నన్ను చేర్పించారు. అది మలక్ పేటలోనున్న యశోదా ఆస్పత్రికి వెళ్ళగా మరలా ఆడాక్టర్లు చాల పరీక్షలు చేసారు. నాకు కొదుగానున్న ప్లేట్‌లెట్స్ రక్తంలోఎక్కించారు. రక్తం కౌంటు పెరిగి 12 గ్రాములకు చేరింది. లక్షకు పైగా ప్లేట్‌లెట్స్ చేరుకొని 3000కు వచ్చింది. డంగ్యూఫీవరు వల్ల జరిగిన పర్యవసానమని తలంచి ఎముకలలో బోన్‌మేరో పరీక్ష చేయిస్తే మంచిదని నిర్ణయించారు. కానీ ఆ పరీక్ష చేయించుకొనుటకు మనస్కరించక ఆస్పత్రి నుండి డిస్చార్జిచేయించుకుని యిల్లు చేరాను.

డాక్టర్లు సలహామేరకు రెండు రోజుల కొకసారి రక్తపరీక్షలు అవసరమన్నారు. నాకయితే నాలో భయం ఆందోళన వల్ల శాంతి లేదు. అన్ని దేవుళ్ళకు మ్రొక్కుకొనేదాన్ని విభూతి వ్రాసుకొనేదాన్ని, ప్రతి పరీక్షలలో తగినంత మార్పురాలేదు. డాక్టరు స్టెరాయిడ్స్ తీసికొమన్నారు అదితీసికొన్ననూ నేను కోరిన మార్పురాలేదు. ఏమీ తినాలనిపించేదికాదు. చాల భయంలో దిగులుతో కాలము గడిపేదాన్ని. గతంలో రామానంతపూర్ ఆస్పత్రిలో నుండగా నామేనత్తనన్ను పరామర్శించుటకు వచ్చింది. ఆమె క్రీస్తునునమ్మిన విశ్వాసి. డాక్టర్లు జ్యోతి గారితో సహవాస ప్రార్ధనలు చేసికొనేవారు. డాక్టరు జ్యోతి నాకు యేసును గూర్చి చెప్పారు.

iSkysoft

యేసు స్వస్థత కల్గించే ప్రభువని ప్రార్ధన చేస్తానని చేసిన ప్రార్ధన నాకెంతో ఆదరణ అభయాన్ని కల్గించాయి. బాధగా నున్నపుడు ఆమెకు ఫోనుచేసి ఫోనులోనే యేసుకు ప్రార్ధించమని కోరేదాన్ని. డాక్టరు జ్యోతి బైబీలు వాక్యాలు క్రమంగా ధ్యానంచే విశ్వాసి గనుక నాకొరకొక వాగ్దానం చెప్పింది “నీవు మరణానికి అప్పగింపబడలేదు” నేను ప్రార్ధిన చేసి నీకొరకు దైవవాక్యాన్ని కోరినపుడు దేవుడిచ్చిన అభయముగా యీ వాగ్దానాన్న నమ్మాలని ప్రేమతో తెల్పారు. డాక్టరు జ్యోతి ధైర్యం చెప్పి దేవుడు నన్ను తప్పక స్వస్థతనిస్తారని నమ్మి ప్రశాంతగా ఉండాలని హెచ్చరించారు. పెద్ద ఆస్పత్రి నిమ్స్‌లో రక్తంపై రీసర్చి చేసిన డాక్టర్లును సంప్రదించాము. బోన్‌మేరో బైయాప్సీ పరీక్షలన్నీ చేసారు. రక్తలోపం వల్ల యిలా సంభవించిందని నిర్ధారణ జరిగాక నారిపోర్టులన్నీ సరిగా రావాలని ప్రార్ధించుకొనేదాన్ని ఎన్నో దేవుళ్ళకు కూడా మ్రొక్కాను. మనశాంతి కరువయింది. కనీసము గాలి పీల్చుటకు కూడా భయపడేదాన్ని. మా మేనత్త క్రీస్తును నమ్మినందున క్రైస్తవ దైవ జనులు నిర్వహించే స్వస్థతారాధనలకు నా భర్త నన్ను తీసికొని వెళ్ళేవారు. జె.సి.ఎన్.ఎమ్.

గుహవాస ప్రార్థనలకు వెళ్ళాను. నాలో నెమ్మది లేదు. రక్తస్రా[illegible] Remove Watermark Now నీరుడులో కూడా రక్తస్రావము ఆరంభమైంది. యిల్లు మారితే మంచిదని తోచింది. వెంటనే యిల్లు మారాము. రక్తము పరీక్షించే డాక్టర్లు నరేందరుగారు క్రొత్త వైద్యం ఆరభించాలన్నారు. పలువిధాలుగా పరీక్షలలో సంప్రతింపులలో నలిగిపోయాను. రక్తము మార్పిడి చేయించాను, చివరకు సి.యం.సి.వెల్లూరు వెళ్ళమని స్నేహితురాలు సలహాయిచ్చింది.

స్థానికంగా వున్న ఆస్పత్రి వారికి నచ్చజెప్పి వెంటనె ఆరాత్రి ఆఉదయాన్నే విమానంలో మద్రాసు చేరి, వెల్లూరు ఆస్పత్రిలో చేరిపోయాను. ప్రభువు చిత్తంలో నాకు అక్కడ నాకు సుపరిచితమైన డాక్టరు రేవతి వెల్లూరులో పనిచేయుటవల్ల నా కొరకు ముందుగా సిద్ధపర్చిన పద్ధతిలో నేను మరలా అన్ని విభిన్న పరీక్షలు జరిపించాలని నిశ్చయించి, ఆరంభించారు. ఎన్నో పరీక్షలు చేసారు. డబ్బు నీళ్ళల్లా ఖర్చుకాసాగింది. నాకు జ్వరం కూడా చేరింది. ముస్లిం ఆంటీ ప్రార్థనలు చేసేది. నేను నా దేవుళ్ళందరినీ వేడుకొనేదాన్ని. డగ్స్ రియేక్షన్ వచ్చి యిబ్బంది పడ్డాను. మందులు మార్చారు. కామెర్ల రోగం ఆవరించింది. ఎమర్జన్సీకి ఐ.సి.యు (I.C.U.)కి మార్చుట వల్ల ఊపిరి అందని స్థితి దాటింది వెంటనే ఎర్లు అమర్చాలి, పరిస్థితి చేయిదాటి పోతుంది. మీ బంధువు లందరినీ పిలువ నంపించమని డాక్టర్లు నా భర్తకు తెల్పారు. జీవితంలో ఆఖరి దినాలు చూచానని భావించాను.

iskysoft

**క్రీస్తును నమ్మిప్రార్థించిన అనుభవాలు**

మా అత్త క్రీస్తును నమ్మిన విశ్వాసి గనుక మా బాబులో "బాబూ పసిపిల్లల ప్రార్థన ప్రభువు తప్పక ఆలకిస్తారు గనుక దగ్గరగా నున్న చర్చిలో క్రీస్తు నామంలో ప్రార్థిద్దామని" తీసికొని వెళ్ళింది. ఆ తర్వాత ఉదయాన్నే మా బాబు "అమ్మా, నేను జీసెస్‌కు ప్రార్థన చేసాను నీకు తప్పక నయమవుతుంది" అన్నాడు నేను నా మనస్సులో ప్రార్థించాను "జీసెస్, నాబిడ్డకు 12 సంవత్సరాలున్నాయి. మరొక 15 సంవత్సరాలు నా జీవితాన్ని పొడిగించండని దీనంగా మొఱ్ఱపెట్టాను. నాకు స్వస్థత లభిస్తే నేను గతంలో ఆరాధించిన విగ్రహారాధనంతా మానుకుంటాననియు, నాకుమారుడు తన కాళ్ళ మీద నిలిచి జీవించేవరకు నాకు జీవమవ్వాలని ప్రార్థించాను. క్రీస్తు మార్గంలోనె నడవాలని నిర్ణయించుకొన్న తర్వాత, నా పడక మార్చారు. ఎటు చూచినా వెంటిలేటర్లు పైనున్న రోగులు కనిపించేవారు. క్రీస్తు నేనమ్మి ప్రార్థించుట ఆరంభించాను. మీరు డాక్టరు కద,

మీ ఊపిరితిత్తులలో ఏమీ దోషము లేదు. నీరు చేరిందని పరీక్ష చేసిన వ్యక్తి తెల్పారు.

Remove Watermark Now

వెంటనె క్రీస్తు నా ప్రార్ధన ఆలకిస్తున్నారనే నమ్మకం కల్గింది. అంతేకాదు, గతంలో జ్యోతి డాక్టరు చెప్పిన మాటలు జ్ఞాపకం వచ్చాయి. "ప్రభువైన యేసు రక్తంలో జీవముంది. పరిపూర్ణ స్వస్థత లభిస్తుందన్న మాట నాకు గొప్ప ఊరటను, ధైర్యాన్ని కల్గించాయి. ప్రతి క్షణము యేసురక్తం అనే పదాన్ని ఉచ్చరించి మనశ్శాంతిని ధైర్యాన్ని పొందుట ఆరంభిచాను. మరలా పరీక్షలన్నీ చేయాలని డాక్టర్లు తెల్పినపుడు నేనే స్వయంగా నాకష్టసమయంల్లో "ప్రభువా, నాకు ఏబోన్‌మేరో అవసరత లేదు గాని నీ బోన్‌మేరో మీరే నాకివ్వండి. అది నీటి బుగ్గనా ఊరి సజీవమై సదాకాలము సమృద్ధిగా వుంటుంది. అదేనమ్మకాన్నిన నేటివరకు నిలుపుకుంటున్నాను. నాలో అశుద్ధరక్తానికి బదులుగా తన పవిత్రరక్తన్ని అందించి నా ప్రార్ధనను ఆలకించాడు. నేను ప్రార్థించినప్పటి నుండి నాలో క్రొత్తరక్తం చేరిన భావనలో ఆయన సదానాతోడుగా నున్న భావంలో నేటికి జీవిస్తునెవున్నాను. అనేక మంది ప్రార్ధనలు పరిచర్యల ద్వారా నాలో అద్భుతాలు చేస్తున్న ప్రభువు స్తుతిపాత్రుడు వెల్లూరులో నున్న రోజుల్లో ఆప్యాయత చూపిన ప్రత్యేక వ్యక్తులు ప్రేమా మేడమ్ జార్జిగారు నన్ను చాల ఆదరించి ధైర్యపర్చారు. గుడ్‌షెపర్డ్ స్కూలు అధినేతయిగా నుండిగా జ్యోతి ప్రకాష్ అంకులు కూడా పరిచయమయ్యారు.

iSkysoft

వారు క్రీస్తును వివరించుట మాత్రమేకాదు దేవుని ప్రేమను క్రియాత్మకంగా చూపి బైబిలు ఎలా పఠించాలో నేర్పారు. క్రైస్తవ జీవితములో మెళుకులను నేర్పారు. విశ్వాసాన్ని అభివృద్ధి పర్చారు విలువైన పుస్తకాలను పరిచయము చేసారు. ఆ తర్వాత 2012 జూలైలో వెల్లూరు నుండి తిరిగి మాప్రాంతానికి చేరాము. చాల మందుల ప్రభావంతో వారికి రక్తస్రావము ఆరంభమయింది. మూడు నెలలు ఆ బాధతో బాధపడ్డాను. పడక నుండి లేవాలంటే విపరీతమైన భయముకల్గెది. యీపరిస్థితుల్లో ప్రతి 10 రోజులకు రక్తము ఎక్కించుకోవలసివచ్చేది. ఎన్ని ప్రయత్నాలు చేసినా నావ్యాధికి నివారణ కనిపించనందున యశోదా ఆస్పత్రిలో గర్భసంచిని తీసివేయు ఆపరేషన్ నిర్ణయంచారు. ఆరోజుల్లో వెల్లూరులో ప్రార్థించి ధైర్యం చెప్పిన జ్యోతి ప్రకాష్ అంకులుగారు ఫోన్ ద్వారా 12 సంవత్సరాలుగా రక్తస్రావలోని స్వస్థత గూర్చి పదేపదే తెల్పేవారు.

సికింద్రాబాద్ నుండి నేను భారంతో ప్రార్థించాను "ప్రభువా ఆపరేషన్ లేకుండా నాకు స్వస్థత నీయండి" అదే రోజుల్లో వెల్లూరు నుండి జయప్రకాష్ అంకుల్, ఆయన సతీమణి ఉపవాసంతో ప్రార్ధన ఆరంభించారు. స్వస్థత ప్రార్ధనలు చెవిలో ప్రసారముయినపుడు

Remove Watermark Now

జె.సి.ఎన్.ఎమ్. పరిచర్యలలో దైవజనుడు ప్రార్థిసూ "మీ వ్యాధి కల్గిన స్థలంలో మీ చేతి నుంచి విశ్వాసంలో ప్రార్థించండని తెల్పారు. నేను అతి భారంతో కన్నిటితో అప్రార్థనలో ఏకీభవించాను. "ప్రభువా, నా భర్త ఉద్యోగము మాని వేసి నా పరిచర్యలో లీనమయ్యారు. ఆర్థికంగా స్థిరత లేదు. నాకు ఆపరేషన్ చేయించుకొనే పరిస్థితి దయతో తప్పించినన్ను సంరక్షించండి. చాలకాలంలో బాధలో నలిగి వున్నాను. నీ అద్భుత హస్తంనాపైనుంచి, నీ అమూల్య రక్తం నాలోకి ప్రవహింపజేయుడి" అని ఏడ్చి ప్రార్థించాను. ప్రభువు అద్భుతంగా నా ప్రార్థన ఆలకించారు. నీతి మంతుల ప్రార్థన బలముకలదిగా నుండి రోనిని స్వస్థతపర్చును గనుక అనేకుల ప్రార్థనా ఫలితంగా అద్భుతంగా నారక్త స్రావము ఆగిపోయింది. నేను నమ్మిన విగ్రహాలుగా నున్న దేవుళ్ళు నన్ను రక్షించలేదుగాని సజీవుడైన యేసు నన్ను ముట్టి పూర్తి స్వస్థత నిచ్చి నన్ను రక్షించారు.

నేను పూర్తి స్వస్థత పొందగా మంచి విశ్వాసుల పరిచయు ద్వారా మలక్ పేటలో నున్న రాక్‌చర్చికి 2013 జూలై నుండి వెళ్ళి ఉజ్జీవంలో నడిపించబడు దైవారాధనలో పాల్గొని ఆత్మీయుగా మేలులు పొందుచున్నాము. బైబిలు వాక్యము ధ్యానము పార్థన సహవాసంలో ఆధ్యాత్మికంగా బలము పొందుచూ, దైవ సేవకుడు చెప్పు ప్రసంగాలన్నీ అర్థము చేసికోగల్గుచున్నాను.

iSkysoft

ఒకసారి 2014 జూలై నెలలో 3వ ఆది వారము జాన్‌సామ్యుల్‌గారి ప్రసంశము యెహెజ్కేలు 37:4,5,6 వచనాలలో ఎండిన ఎముకలలో జీవము కల్గు వాక్యభాగాన్ని వివరించారు. ప్రవక్త ప్రవచన ప్రబావంతో ఆత్మ శక్తితో ఎముకలు అతుకబడి జీవాన్ని అద్భుతంగా పొందిన వైనం నాలో ఆత్మీయ చైతన్యం కల్గించగా నా కొరకు ప్రార్థించుకొనల్గాను. నా రక్తంలో పరీక్షా ఫలితాలు సవ్యంగా నున్నను, ప్లేటోలెట్స్ లక్షకు చేరట లేదు కనీసం లక్షన్నర ఉండాలి. భారంతో కన్నీటితో ప్రార్థిస్తూ పాస్టరుగారితో ప్రార్థన చేయించుకున్నాను.

ఆ తరువాత వైద్య పరీక్షలు చేయించుకున్నాను. ఆశ్చర్య కరుడైన ప్రభువునన్ను సంపూర్ణ ఆరోగ్య వంతునిగా లక్షన్నర ప్లేటోలెర్స్‌లో డ్ల.బి.సిఎస్000 రక్తము 12:3 గ్రాములుగా రిపోర్టు వచ్చింది. నాదీన ప్రార్థన ఆలకించి అ సాధ్యమైన పరిస్థితిని సుసాధ్యం చేసి క్రీస్తుకు నేనేమిచ్చి కృతజ్ఞత తెల్ప గలను విరిగినలిగన హృదయంలో స్తుతించి సదా సాక్షిగా జీవించాలని నిశ్చయించుకున్నాను. భయంకర చీకటిగల జీవితాన్ని వెలుగులోనికి నడిపించి శాశ్వత ప్రేమ చూపారు.

Remove Watermark Now

వాగ్దానము లన్నియు నెరవార్చువాడయనే. అసహాయులకు [illegible] కన్నీటి బాష్టాలన్ని తుడిచేవాడు క్రీస్త్ క్రీస్తు సజీవుడు. ప్రేమమయుడు నిన్ను ఎన్నడూ వీడువను, ఎడబాయనని వాగ్దాన మిచ్చి తన కుడి చేయి పట్టుకొని నడిపించుచు నేను నా కుటుంబము యేసును సేవించుట కిష్టపడ్డాము. ఆకోరులోయను నిరీక్షణ ద్వారాగా చేయువాడు బాకా లోయలో నడిచినపుడు జలమయ చేయగల సదుర్డుడు. నేను గాఢాందకార లోయలోగుండా ప్రయాణం చేయగా మరణపు అంచుల్ని తాకిన రీతిగా ప్రార్థనలకు జవాబిచ్చి నిలిపాడు. ఆయనకే మహిమ ఘనత చెందుగాక ఆమెన్.

ఎంతో గొప్పరక్షణనిచ్చి వింతైన జనముగా, నన్ను చేసెను. హల్లెలూయా హల్లెలూయా"

## 12. సత్యాన్వేషణలో క్రీస్తు నాకు దర్శనమిచ్చిన రక్షకుడను నేనేనన్నారు

– శంకర్ అమెరికా

iSkysoft

యెషయా 45:23

"నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు,
ప్రతి నాలుకయు నా తోడని
ప్రమాణము చేయుననియు
నేను నా పేరిట ప్రమాణము చేసి యున్నాను"



**పరిచయము:–** అన్యాచారాలు గల కుటుంబములో పుట్టాను, ఆంధ్రప్రదేశ్‌లో పూజారుల వంశంలో జీవిస్తూ నా కోరికలన్నీ తీర్చాలని నిజదేవుని కనుగోవాలన్న తపనతోనే జీవించాను. బాల్యంలో 7వ తరగతిలో నా స్నేహితుడు క్రిస్మస్ కాలంలో పండుగ వేడుకలకు ఆహ్వానించారు. అ పండుగలో పంచే స్వీట్లు తినాలని ఆశించి వెళ్ళేవాడిని క్రొత్త సంవత్సరములో ప్రార్థనా వేడుకల తరువాత సంవత్సరానికి ఆరంభ ప్రార్థన జరుగు సమయంలో వాగ్దానాలనిచ్చి దీవిస్తారు. నా కొరకు ఏ వాక్యం లభిస్తుందోనన్న ఆశతో చర్చి వేడుకలకు వెళ్ళేవాడిని. అందరూ ప్రార్థిస్తున్నప్పుడు నేను కూడా క్షమించమని, దీవించమని ప్రార్థించుకొనే వాడిని.

నా తల్లికి గుండె జబ్బు సంభవించగా గుంటూరు సమీప Remove Watermark Now
క్రీస్తు నామంతో జరిగే ప్రార్థనలకు ప్రతి సోమవారాలు ఏడు సార్లుగా హాజరు కాగలిగితే మేలు జరుగునని నా తల్లి తెలుసుకొని వెళ్ళి ప్రార్థనలలో పాల్గొని వచ్చేది, ఆమెకు సలహాలు యిచ్చే క్రైస్తవ విశ్వాసులు స్నేహితులుగా ఉండేవారు. మా అమ్మతో పాటు నా తమ్ముడు కూడా ఈ విశ్వాంతో ఉండేవారు. ఆ తరువాత 2002వ సం॥లో నాకు వివాహము జరిగిన తరువాత బెల్లంపల్లిలో 4 సం॥లు గడిపాము. నాకొక బాబు పుట్టాక అన్యాచారాలలోనే అన్నప్రాసన జరిగించాము. నా తల్లి క్రీస్తు మంచి దేవుడని నమ్ముకోవాలని సలహాలిచ్చేది. 2006వ సం॥లో నా తల్లి చనిపోయినది. ఆమె మాటలను బట్టి అన్ని దేవుళ్ళను సహితము ఆరాధించాలని నిర్ణయించుకున్నాను. 2010వ సం॥లో నా భార్యతో కలసి మేము అమెరికా చేరాము ఉద్యోగాల్లో స్థిర పడ్డాము. నా భార్య డాక్టరుగా పని చేసేది. ఆమె స్నేహితురాలు నేన్సీ అనే క్రీస్తు విశ్వాసి ప్రభోదం వలన నా భార్య క్రీస్తుని రక్షకునిగా అంగీకరించి ప్రార్థన చేసుకొనేది.

నాకు కూడా క్రైస్తవ స్నేహితులుండేవారు అందరి దేవుళ్ళూ ఒక్కరేనని వాదించేవాడిని. నా భార్య యిష్టతను బట్టి మేము క్రమముగా చర్చికి వెళ్ళేవారము పాస్టరుగారు యేసును గూర్చి ఆయన బోధలు, జీవితాన్ని గూర్చి సవివరంగా తెలిపేవారు. బైబిలు స్టడీకి వెళ్లేవారము నా భార్య వేరే మత గ్రంధాలు చదివేది కాదు, పూజలు చేసేది కాదు నా కొరకు పూజ సామాగ్రి అంతా సమకూర్చేది. 2014లో నా భార్య బాప్తీస్మం తీసుకొన్నది. క్రొత్త ఇల్లు కొనాలని ఆశించాను. నా భార్య పూజలు చేయవలసి వస్తుందని బయపడేది ప్రార్థన ద్వారా గృహ ప్రవేశం చేయాలని కోరేది. నాకయితే దేవుని గూర్చి చాలా ప్రశ్నలుండేవి. చాలా కలవరంగా కూడా ఉండేది. సర్వ సృష్టిని సృజించిన దేవునికి పేద గొప్ప వారని, ఆనందంగా విచారంగా ఉండే తేడాలు మానవులలో ఎందుకుంటుంది? అనే ప్రశ్న తలెత్తేది. నా కుటుంబం, పిల్లలు ఎలప్పుడూ ఆనందంగా ఉండాలి, ఇండియాలో అనేకులు శ్రమ పడుతూ ఉంటారెందుకు? చిన్నపుడు మా ఉపాధ్యాయుడు చెప్పిన జీవిత సత్యమేమనగా దేవుడు మనకందించే జీవితంలో అందరూ సంతోషంగా జీవించి తిరిగి సృష్టికర్తను చేరుకోవాలి అదే జీవిత ధర్మం అనేవారు జీవిత మెన్నడూ తాత్కాలికమేనని తెలిపారు. సరిగ్గా 2వ తరగతిలో నుండగా సకల వేదాల సారాంశాన్ని వివరించేవారు ఎవరైన నిన్ను బాధిస్తే వారిని క్షమించాలనియు, యితరుల పట్ల దయతో ప్రవర్తించాలనియు, అప్పుడే ఆనందంగా ఉండగలమని తెలిపారు. నేను పని చేసే ఆఫీసులో ఒక క్రైస్తవుడుండేవారు భార్య చాలా భక్తి గల విశ్వాసి ఆయన

iskysoft

Remove Watermark Now

నామకార్థ క్రైస్తవునిగా జీవిస్తూ నేనడిగిన ప్రశ్నలకు సరియైన జవాబు[illegible] లేనివాడిగా ఉండేవాడు. చాలాసార్లు కొన్ని ప్రశ్నలకు వాదన జరిగేది. ఒక శుక్రవారం మేమిద్దరము దేవుని పట్ల నమ్మకాన్ని గూర్చి తీవ్రంగా చర్చించుకున్నాము. ప్రతి శనివారం నేను పనికి వెళ్ళేవాడిని గాని ఆ శనివారం వెళ్ళలేదు. వర్షం వచ్చే సూచనలున్నాయని తోటపని చేయాలని తలంచాను. క్రిందటి రోజు మా స్నేహితునితో చర్చించిన విషయంలో ప్రాముఖ్యమైన తలంపు ఏదనగా ఏదైనా అద్భుతమైన సంఘటన ద్వారా దేవుని ఉనికిని గ్రహిస్తే మంచిది ఏదైనా సంభవిస్తే బాగుంటుంది కదా! అని తలంచాము ఆ రోజు శనివారం టిఫిన్ తిన్నాము నాలుగు దోసెలు తిని, తోటలో పని చేసే సమయంలో అకస్మాత్తుగా గుండెల్లో నొప్పి ఆరంభమైనది. ఎక్కువ శ్రమించటం వలన సంభవించిందని తలంచాను. నేను నొప్పితో బాధ పడుట నా కుమారుడు సంజూ చూసి నా భార్యకు చెప్పాడు. నా పై ఏనుగు ఎక్కి త్రొక్కితే కలిగేంత బరువుగా భారంగా తోచింది. నా భార్య 911కు ఫోన్ చేసి మెడికల్ సహాయం అర్థించింది, ఆ క్షణంలో 5 ని॥లో పారా మెడికల్ వ్యాన్ ఇంటి ముందు ఆగింది. గుండె బాగుంది గానీ పల్స్ హీనమగుచున్నదని గ్రహించారు. నా బుగ్గపై కొట్టి నీ పేరు ఏమిటి? నీ ఇంటి పేరు ఏమిటి? అని ప్రశ్నించారు నాకు స్పృహ లేదు వెంటనే నైట్రో గ్రిజరిన్ నాకిచ్చారు. నా కళ్ళంతా చాలా శూన్యముగా ఉండి ఏమీ చూడలేకపోయాను. డాక్టర్లు నేను బ్రతుకుతానన్న ఆశను వదులుకున్నారు. నా భార్య తన స్నేహితులకు ఫోన్ చేయగా సరిగ్గా అదే సమయంలో మా స్నేహితులలో ఒకరికి యాక్సిడెంట్ జరిగినందున వారంతా చాలా ఖంగారులో ఉన్నారని తెలిపారు. ఏదో జరగకూడని ప్రమాదాన్ని ఎదుర్కొవలసి వస్తుందని నా భార్య భావించింది.

ఆ రోజు కుటుంబ సమేతంగా ఒక పికినిక్ స్థలానికి ఒక సరస్సు దర్శించాలని ప్లాన్ వేసికొన్నాము. నా పిల్లలను లైబ్రరీకి తీసుకొని వెళ్ళాలని తలంచాను అంతా తారుమారైంది. నా భార్య పాస్టరు గారికి నా పరిస్థితి ఫోన్ ద్వారా తెలిపింది సంఘస్తులంతా క్రీస్తు నామంతో స్వస్థతకై ప్రార్థించుటకారంభించారు. డాక్టర్లు వైద్య పరీక్షల ద్వారా తెలియజేసిన సమాచార మేమనగా నా గుండె పోటు వచ్చినది ఒక్కసారిగా కాదు గానీ మూడు పర్యాయాలు ఎటాక్ వచ్చినదనియు గుండె పని చేయడం ఆగిపోయి కొంత కాలము గడిచిందని తెలిపారు. జ్ఞాపక శక్తి పూర్తిగా కోల్పోవు అవకాశాలు ఎక్కువగా నున్నాయన్నారు. 35 సం॥లు అనుభవం గల పెద్ద డాక్టర్లు తెలిపిన సందేశం బట్టి మెదడులో కొంత నష్టం తప్పక సంభవించి సామాన్య జీవితాన్ని జీవించలేనని తెలిపారు. సంఘములో చిన్న పిల్లలు సహా నా కోసం ప్రార్థించసాగారు. 30 సార్లు అధిక ఓల్టేజితో

Remove Watermark Now

షాక్ ట్రీట్‌మెంటు ద్వారా గుండె పని చేయించాలని తీవ్ర ప్రయాత్నాలు చేసారు. గుండెపై పొర దేమోజికా గలదని తలంచారు మూడు సార్లుగా గుండె పోటు వచ్చేసింది ఇక బ్రతికే ఛాన్స్ ఉండదన్నారు.

కీర్తనలు:73:28

"నాకింకా దేవుని పొందు ధన్యకరంనీ సర్వ కార్యములను నేను తెలియజేయునట్లు నేను ప్రభువైన యహోవా శరణు జొచ్చి యున్నాను"

ఎన్నోసార్లు నేను దేవునికి విరోధముగా మాట్లాడినందుకు నేను క్షమాపణ కోరుకున్నాను నా భార్య చెప్పిన విషయాలే "నేను 911 నకు ఫోన్ చేసాను నా పిల్లలను సిద్ధపరచి, నా స్నేహితురాలికి తెలిపాను ఎమర్జెన్సీగా నా భర్తను ఆస్పత్రికి తరలించుచున్నానని తెలిపాను. నా భర్త శంకర్ యేసును నమ్మలేదు అది నాకు చాలా వేదన కలిగించినది. గుండెలో నరాలకు ఆంజయో చేయాలంటే 45 ని॥లు కావాలన్నారు. నా భర్త చాలా ధృడంగా ఉంటారు. ఎన్నడూ అనారోగ్యం ఎదుర్కొనలేదు.

నా పాస్టరు గారు ముఖ్య స్నేహితులు నాకు అండగా ఉంటారని రమ్మని కోరాను. గుండెలో 100% బ్లాకులతో పాటు టిష్యూ కూడా పాడయిందన్నారు. ఇక కోమాకు చేరుతారని ధృఢంగా తెలిపారు. కోమాలో 72 గం॥లు నిలిచి మన ధ్యాసలో లేరు.

పాస్టరుగారు అదికాండము 1:2లో వాక్యము తెలిపారు. "భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను చీకటి అగాధజలములపైన కమ్మి యుండెను దేవుని ఆత్మ జలముపైన అల్లాడుచుండెను" శూన్యంలో గొప్ప సృష్టి చేయగలడు నా భర్తకు పరిచర్య చేసిన డాక్టరు ఇండియాలో మద్రాస్ ప్రాంతమునకు చెందినవారు. మేము ఆస్పత్రి చేరేసరికి శవ రూపంగానె నా భర్త వున్నారని చూస్తూ దు:ఖ భారముతో నిండారు. నా భార్య పరిస్థితి నాకు తెలియలేదు. డాక్టరుగారు చెప్పిన మాటల్ని బట్టి దాదాపు చనిపోయిన స్థితిలోనే నీవు ఆస్పత్రిలో చేరావు డాక్టర్ జాన్ హేరింగ్‌లున్‌గారు జఠిల వైద్య సమస్యలు సాధించుటలో దిట్ట. వారు నిన్ను చూసి తగిన చికిత్స చేయు అవకాశము కలుగుట నిజముగా నీ పట్ల దేవుని చిత్తమని నేను నమ్ముతాను. నీ పరిస్థితికి చికిత్స చేయుటకు ఆయన తప్ప వేరెవ్వరూ సమర్థులు కారని నా నమ్మకము నీవు బ్రతికి యుండుట ఒక అద్భుతమని తరువాత తెలిపారు.

Remove Watermark Now

నా నోటి నిండా ట్యూబులెన్నో అమర్చుట చేత కనీసం గుటక వేయలేక పోయేవాడిని 2 లేక 3 రోజుల తరువాత నేను మాట్లాడి, మనుష్యులను గుర్తించే స్థాయికి చేరాను దేవుడే నా ప్రశ్నలన్నింటికి తగిన జవాబునిచ్చి దీవించారు.

## ప్రభువుదర్శించుట

గతంలో నాకు 3 సార్లు గుండె జబ్బు వచ్చి కోమాలోనికి వెళ్ళిన సందర్భంలో నేనొక వింత అనుభవ దర్శనాన్ని చూసాను. నా శరీరము బెడ్ మీద నుండగా నా ఆత్మ సంచారము చేయగలగుతున్నది నా వెనుకగా ఫోకస్‌తో వెలుగు కనిపించింది. ఆ దివ్య కాంతిలో నేను మౌనంగా వెంబడించసాగాను నా చుట్టూ 9 మంది వ్యక్తులు నా శరీరంపై ప్రయోగాలు చేస్తూ ఆపరేషన్ చేస్తున్నట్లు చూడగలుగుచున్నాను. ప్రతి చోట కఠిన చీకటి ఆవరించి ఉంది కాని నేను దేవుని సన్నిధిని వింతగా అనుభవిస్తున్నాను. నా ఆత్మ చూస్తున్నదని స్పష్టంగా గ్రహించగలిగాను. నా శరీరానికి చికిత్స జరుగుచున్న సమయంలో నా ఆత్మ సంచారము చేయుట ద్వారా స్పష్టంగా శరీరము నుండి ఆత్మ వేరైన పరిస్థితి స్పష్టంగా తెలిసికోగలిగాను.

iSkysoft

నా పరిస్థితి కోలుకొనుట ద్వారా 15% మాత్రమే జీవించగల నిరీక్షణ ఫలించి తిరిగి మనిషిగా మాకు మిగిలారని నా భార్య తెలిపింది. ఆమె విశ్వాసం చాలా గొప్పది. ఆమె క్రొత్తగా అమెరికా చేరినప్పుడు మొదటి బాబును ప్రసవించే రోజుల్లో ఒంటరిగా శ్రమ ఎదుర్కొన్నది నా శ్రమలో కూడా ఆమె ధైర్యంగా దేవుని వాగ్దానాలన్నీ నమ్మి విశ్వాసుల ప్రార్థనలను కోరుకొని ధైర్యంగా శ్రమను సహించింది. దేవుని కన్న తల్లిదండ్రులు కూడా గుర్తుకు రాలేదని ఆమె సాక్ష్యమిచ్చింది. నాకు స్పృహ వచ్చి కోలుకున్న తరువాత నా భార్యను మొదటిగా చూసి ఏడ్చాను. నాలుగు రోజులు కోమాలోనే గడిపాను. పాస్టరుగారు ప్రార్థించుట కూడా తెలియలేదు. నాలుగు రోజుల తరువాత దేవుడు నాకేమి నేర్పించారో వివరంగా గ్రహించి యితరులతో చెప్పగలిగాను. నాలుగు రోజుల తరువాత జ్వరం వచ్చినది కొంచెము భోజనము చేసాను. గెండెని షాకులనిచ్చి కొట్టుట ద్వారా టిష్యూలన్నీ బాగా పాడైపోయి ఉంటాయని తలచిన డాక్టర్లు ఆశ్చర్య పడు రీతిగా స్వల్పంగా నయమై నా ఆరోగ్యం స్థిరంగా చిలుచుటను బట్టి చాలా ఆశ్చర్యపడ్డారు. యిది కేవలము దేవుడు చేసిన అద్భుతమేనని నమ్మాము. నాకు ఆపరేషన్ తరువాత కొంచెము నొప్పి మాత్రమే మిగిలింది.

కీర్తన:91:11

Remove Watermark Now

"నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును నేను ప్రభువు సన్నిధి అనుభవిస్తూ నా ఆత్మ దేవుని వెంబడిస్తూ పరలోకాన్ని చేరాను అక్కడ నివసించే వారంతా పరమానంద భరితులై యున్నారు. నేను గమనించగా మరణించిన విశ్వాసిగా నున్న నా తల్లి కనిపించింది. నా తల్లి పట్ల అపార ప్రేమ కలిగి ఉండేవాడిని దేవుని కన్నా అమ్మ పట్ల చాలా ఆప్యాయత కలిగి ఉండేవాడిని ఆమె పట్ల ఆరాధనా భావం ఉండేది. ఆమె నన్ను యేసుతో నడుచుట చూసి నన్ను సమీపించింది "బాబూ, ఎందుకింత తొందరగా నా యీ ప్రాంతానికి వచ్చావు? నీ కుటుంబము గతి ఏమి? నీవు లేకుండా వారెలా ఉంటారు? ఆమె నన్ను తాకలేదు, కౌగిలిలో చేర్చుకోలేదుగానీ అందరము చాలా ఆనందంగా వున్నాము".

నేను మీ నాన్నగారి కోసం వేచి యున్నాను. నీవు తిరిగి నీ కుటుంబాన్ని కలుసుకో ఇది నా సమయము కాదు" అని మా అమ్మ చెప్పిన మాటలన్ని అర్థము చేసుకొన గలిగాను. నేను కోమాలోకి వెళ్ళి తిరిగి స్పృహ వచ్చాక మాట్లాడిన మాట ఏమనగా "నేను మరో లోకాన్ని దర్శించాను, నేను దాదాపు మరణించిన స్థితికి చేరాను, నేను నా భార్య బిడ్డలకు దూరమయ్యే స్థితి ఎదుర్కొంటినని దు:ఖ పడ్డాను మెరుపు వంటి వెలుగు నా కన్నులను తాకింది నేను ఆ వెలుగును వెంబడించగా ఒక పెద్ద గేటు కనిపించింది. అందరూ తెల్లని వస్త్రాలు ధరించి వున్నారు. పారదర్శకంగానున్న ఆ ప్రాంతాన్ని చూసి దర్శించిన వ్యక్తులలో గొప్ప ఆనందం కనిపించింది. నేను దర్శనాన్ని చూసి తిరిగి నాకు స్పృహ వచ్చేసరికి జాన్ అంకుల్ అతని భార్య నా కొరకు ప్రార్థించుట చూసాను. నేనేదో మాట్లాడు ప్రయత్నించుచునట్లు గమనించి పెన్ను కాగితము నాకిచ్చారు.

"చేతులు కాళ్ళు చాలా లాగుతున్నాయి" అని వ్రాసాను సిటి స్కాన్ రిపోర్టులు అన్ని మంచిగా ఉన్నాయి వెంటిలేటర్లన్నీ , ట్యూబ్లన్నీ తొలగించారు చాలా నీర్స స్థితిలో ఉన్నాను. నేను తిరిగి మనిషినయ్యానని మరణము అంచులను తాకి తిరిగి బ్రతికానని బాగా తెలిసింది. డాక్టరు నర్సులు, తోటివారు అందరూ ఆశ్చర్య పడు రీతిగా నా పరిస్థితి మెరుగయ్యింది. నేను ఈ భయంకర అనుభవాన్ని ఎదుర్కొన్నది శనివారమయితే, ఒక్క రోజు ముందు నా స్నేహితునితో వాదించి దేవుడేదైనా అద్భుతం చూపితే నేను నమ్ముతానని సవాలు చేసాను. గనుక ప్రభువు నాకు పరలోకం వాస్తవమైనదనియు చనిపోయిన విశ్వాసులు మా అమ్మవలె ఆ స్థలంలో ఆనందింగా యేసుతో జీవిస్తారని స్పష్టంగా

తెలిసుకోగలిగాను. క్రీస్తు పట్ల నా విశ్వాసం మరింత దృడ పడింది క్రీస్తు నన్ను మరణము నుండి అద్భుతంగా స్వస్థత నిచ్చి రక్షించారు మా సంఘంలో నిలబడి సాక్ష్యమిచ్చి నేను నా భార్య దేవుని ఘనపరిచాము. హృదయ పూర్తిగా దేవునికి కృతజ్ఞతలు తెలిపి ఆరాధించాము. మా శ్రమలో తోడుగా నుండి మమ్ములను ప్రార్ధనల ద్వారా ధైర్యమిచ్చిన పాష్టరుగారికి, స్వ విశ్వాసులకీ మా కృతజ్ఞతలు తెలిపాము. నా భార్య తన స్నేహితురాలి ప్రార్దన ద్వారా రక్షణను భావాన్ని పొంది, నన్ను ప్రార్ధన ద్వారా రక్షించుకోగలిగింది గుణవతియైన భార్య దొరుకుట ముత్యం కంటే అమూల్యమైన పెన్నిధి.

నా స్నేహితులకు క్రీస్తు నా స్వస్థత గూర్చి సాక్ష్యమిచ్చుటలో ఆనందిస్తున్నాను. ప్రభువు నాకిచ్చిన మంచి ప్రార్ధనాత్మ గల విశ్వాసుల సంఘమును బట్టి దేవుని స్తుతిస్తున్నాను. నేను బాప్తీస్మమునకై సిద్ధపడ్డాను నా భార్య బాప్తీస్మము ద్వారా సంఘ సభ్యురాలై చురుకుగా దైవ పరిచర్యలు కొనసాగిస్తున్నందువలన నేను కూడా వారందరిలో చేరి ప్రార్ధనా వాక్యము, సహవాసము, రొట్టె విరుచు అనుభవంలో ఎడతెగక సాగుతున్నాము.

ప్రభువు గొప్ప దేవుడు, సజీవుడు ఆయన కృప అందరిలో ఉండుగాక ఆమెన్..

## 13. ఎన్నిక లేనినన్ను గొప్ప స్ధితికి చేర్చిన క్రీస్తు స్తుతిపాత్రుడు

**తిమోతి గోపగాని.**



జకర్యా 4:7

" శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఇది జరుగును".

నా పేరు తిమోతి గోపగాని. నా సాక్ష్యము మీకు వివరించాలని ఆశిస్తున్నాను. నా సాక్ష్య జీవితం ద్వారా మీలో కొన్ని ప్రశ్నలకు జవాబులభిస్తుందని తలస్తున్నాను. క్రీస్తులేని జీవితం చాల విషాదంతో గడిపాను. క్రీస్తు కల్గిన నాటి నుండి చెప్పనశక్యమైన సంతోషము నాలో నిలిచింది.

నేను క్రీస్తును అంగీకరించిన కాలము గత 13 సంవత్సరాలుగా నాలో ఒంటరి



Remove Watermark Now
iSkysoft

తనము దూరమై ఆయన అనంతప్రేమతో నిండిన జీవితం ఆహ్లాదంగా ఉంది. [illegible] శక్తి ద్వారా ఎదుర్కున్న గొప్ప సమస్యల్ని భారాల్ని ఎదురైన మైయిరాళ్ళు ఆశీర్వాదకరంగా మారాయి నేను నడిచిన దారి ఎత్తుపల్లాలుగా కష్టసుఖాల మయమైననూ క్రీస్తువునికి నాలో సదా నిలిచి ఉంది.

Remove Watermark Now

యీ బాధలలో నలిగి పోయిన నేను నా విద్యాభ్యాసాన్ని ఆపివేసాను. ఒక సబ్జక్టులో అపజయాన్ని పొందాను. రెండవ సంవత్సరము ఇంటరు పరీక్షకు ఫీజు కట్టలేకపోయాను. కేవలము 10రూ పాయిలు కూడా నాకు తేకపోవుట వల్ల ఎవరూ సహాయము చేయనందున నా బాధలో నేను మరల నా వాళ్ళకు భారమయ్యాను. మా తల్లి తండ్రులు నా కొరకు సమయము వెచ్చించే వారు కానందున నా ఏకాంతంలో చిల్లర దురలవాట్లకు అలవాటుపడ్డాను. నా పరిస్థితి దాచిపెట్టుటకు అబద్ధాలు చెప్పేవాడిని. త్రాగుడు వ్యసనము కూడానాకు అలవాటుయినందున నా బాధలు తప్పించుకోలేక దుఃఖపడేవాడిని.

మత్తయి 4:16

కీర్తనలు 25:3, లూకా 4:18 వాక్యాలు నా జీవితానికి అర్థము కల్గించాయి అవి క్రీస్తును గ్రహించిన తర్వాత తెలిసికోగల్గాను. మేమున్న యింటికి సమీపంలో క్రైస్తవులు ఆరాధించే చర్చి ఉండేది. మా స్నేహితులు  ఆ చర్చికి వెళ్ళేవారు. వారితో కలసివెళ్ళే సమయంలో నా పరిస్థితిని బట్టి నాలోమార్పు తేవాలని ప్రయత్నించి క్రీస్తు ప్రేమను తెలియజేయగా నన్నువారు క్రీస్తును వెంబడించాలని బలవంత పెడ్తున్నారని తలంచి చాల కోపం వచ్చింది. వారి సలహాలన్నీ తిరస్కరించేవాడిని. క్రీస్తును అంగీకరించే పనిలో వారికి డబ్బులు లభిస్తాయని భ్రమపడేవాడిని ఇండియాలో హిందూమతాన్ని నాశనం చేస్తున్నారని దూషించేవాడిని క్రీస్తును నమ్మిన తర్వాత నేను దురభిప్రాయపడ్డానని పశ్చాత్తాప పడ్డాను.

iSkysoft

ముఖ్యంగా ప్రపంచంలో ఎక్కువ దయ, ప్రేమ, కొన్ని ప్రత్యేక మూఢాభిప్రాయాలు గలవారు వుండేవారు. కాని నా స్నేహితుడు క్రీస్తును గూర్చి అవిరాముగా నాకు సువార్త బోధించేవాడు. ఆతర్వాత నేను ఆలోచనలో పడ్డాను. ఎందుకింత ప్రేమతో పదేపదే క్రీస్తు ప్రేమగూర్చి వివరిస్తున్నాడు? అని తలంచియిల్లు చేరాను. ఆరాత్రి 11 గంటలకు నేను నా తమ్ముడు రాజు యింట్లో నుండగా ఆరాత్రి 5”అడుగుల 7” అంగుళలు ఎత్తులో నున్న నల్లటి ఆకారము నాముందు నిలిచింది. క్రైస్తవులు పాడేపాటలు వారి మాటలు వినుట

Remove Watermark Now

పరిపాటి గనుక ప్రయత్నంలో నానోటితో క్రీస్తును స్మరిస్తూ పలికిన మాటలు నా [illegible] లోచాయి "యేసు రక్తానికే సదా జయము కల్గుగాక ఆయన నామమునకే జయము కల్గుగాక," భయంతో పల్కుచున్న యీ మాటలన్ని నేనే పలికానా? నేను యేసును అసహ్యిచుకుంటున్నను కద! ఆమాటలు నాకు అభయాన్నిచ్చాయి. ఆమాటలన్నీ నానోటిలో ఉచ్ఛరించుటలోనే ఒక అద్భుత సంఘటన మొదటిగా నా జీవితాన్నే తల్లక్రిందులు చేసి ప్రభావితం చేసింది.

ఆక్షణంలో దేవుని రక్తం, నామమునకే విజయమని చెపుచుండగానె పెద్దతెల్లని సిలువ నాముందు నిలుచుట చూచాను. నాపడక ప్రక్కగా 15 అడుగుల ఎత్తుగా ఒక వ్యక్తి నిలిచాడు అంత తెల్లని తెలుపురంగు నేను ఎన్నడూ చూడలేదు. వెలుగును చూచిన నల్లని ఆకారము తక్షణమే తొలగిపోవు మెరుపు వేగంతో మాయమగుట చూచి అత్యంత ఆశ్చర్యంతో నిలిచాను. అది ఆనందాన్ని కల్గించింది. కాస్త కలవరము సంతోషముతో విస్మయమొందిన భావములో నుండగా ఒక దుప్పటి నిండాచిన్న సిలువలున్నట్లుగా పైనుండి వచ్చి మాపై పడింది.

నా తమ్ముడు మూగవాడు కుంటివాడైనందున ఆక్షణంలో నాతో ఏమీ చెప్పలేకపోయాడు. నాతోపాటు అతను కూడా ఆశ్చర్యపడేవుంటాడు. ఆక్షణమే నాలో గొప్ప విశ్వాసము కల్గి హృాదయాన్ని నింపగా సంతోషములో యేసుక్రీస్తును నమ్మాను. తప్పక ఆక్రీస్తు నా పేదరికాన్ని, భయాల్ని, అప్పులను నా అపశృతులు, లోపాలన్నీ సరిచేయగలడనే దృఢ విశ్వాసము కల్గింది.

నాకున్న ఆశయాలు కలలు నెరవేర్చి నన్ను బంధకాల లనుండి విమోచిస్తారని నమ్మాను. ఆనాటి నుండి నేను క్రీస్తే ఏకైక దేవుడని నమ్మి నోటితో ఒప్పుకుని స్వంత రక్షకునిగా స్వీకరించాను. ఆక్షణంనుండి ఉదయకాలము, సాయంత్రము, మరేదైనా విరామ సమయాల్లో క్రీస్తును ప్రార్థించుటకు ఆరంభించాను. ప్రతి పర్యాయము నాకు వచ్చిన మాటలలో క్లుప్తంగా ప్రార్థించేవాడిని. నామనస్సులోనికి వచ్చిన ఏ భావాన్నయినా స్వంత మాటలతో స్నేహితునితో మాట్లాడన రీతిగా చెప్పుకొనేవాడిని. ఒకరోజుయీరీతిగా ప్రార్థించే వేళలో గతంలో నేను చేసిన పాపాలు, పొరపాట్లన్నీ జ్ఞాపకము వచ్చినపుడు కన్నీటిలో క్షమాపణ వేడుకున్నాను. గంటలకొలదీ ఏడుస్తూ పశ్చాత్తాపడ్డాను. ఎవరో నా హృాదయంలో భారమంతా తీసివేసినట్లు చాల నెమ్మదిలో శాంతిలో ఆనందించాను. నా పాప జీవితంనుండి విమోచింపబడ్డాను. యేసు నాపాపాలన్ని క్షమించాడని దృఢంగా నమ్మాను.

iSkysoft

Remove Watermark Now

నా హృదయం చెప్పన శక్యమైన శాంతి, విడుదల సంతో[illegible] ప్పొంగిపోయాను. ఆనందంతో నృత్యం చేయాలనిపించింది. అప్పటి నుండి ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడేవారు ఇక పాపం జోలికి పోలేదు. పాపం చేయను అని దేవుని ఎదుట శపధం చేశాను. –2కొరింధి 5:17

ప్రభువు నాకు లోడై నందున నా అప్పులన్నీ తీరిపోయాయి. నా స్నేహితులు బంధువుల సమక్షంలో నన్ను చాల దీవించారు. మరి ముఖ్యంగా నా పాపాలు తీసివేసారు. బంగారు వీధుల్లో సంచరించి నిత్య జీవాన్ని స్వీకరించు వాగ్దానమిచ్చారు. ఆ ప్రభువును నమ్మినవారు సిగ్గుపర్చబడరిని గ్రహించాను.

**అద్భుతాలు ఆరంభము**

ప్రభువుపై ఆధారపడి ప్రార్ధిస్తున్న నాటి నుండి ఆర్ధికంగా మేలుపొందుట చూచిన స్నేహితులంతా కొట్ల కొలది రూపాయిలున్న వ్యాపారము నీకిచ్చారా అని ప్రశ్నించేవారు. గతంలో పేదరికంలో నున్న రోజుల్లో అప్పుల వారువచ్చి బాధించిన రోజుల్లో ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచన మా నాన్న బయట పెట్టారు. ఆక్షణంలో అప్పు అడుగుటకు వచ్చినవ్యక్తి తన కోపపు స్వరాన్ని తగ్గించి తన వద్దనున్న రెండువేల రూపాయలు చేతికిచ్చి చాల దయతో ఆప్యాయంగా మమ్ములను ఏదైనా వ్యాపారం ఆరంభించమని సలహనిచ్చారు ఆఘటన కేవలము అద్భుతంగా ప్రభువు అతనిలో నుండి మా కొరకు దాచిన అద్భుతమని నమ్మి దేవుని స్తుతించాను.

కృప కనికరం గల దేవుడు ఆయన సంకల్పము చొపున పిలువబడిన వారికి సమస్తము సమకూడి జరుగునని నమ్మాను. ఆవ్యక్తి యిచ్చిన సోమ్మతో రోడ్డు ప్రక్కగా సంచారహోటలును ఆరాభించాము దారిలో ఆహార పదార్ధాలను అమ్ముటను బట్టి దేవుని దీవెన వున్నదని తెలిసికొని కృతజ్ఞత చెల్లించాను. నాలుగు రోడ్డుల కలయిక వద్ద ఆరంభించిన మా వ్యాపారంలో గణనీయమైన మార్పు వచ్చింది. రోజూ అనుదినాహారము లభించే పరిస్థితిని బట్టి మేమంత ఆనందించాము ప్రతి చిన్న అవసరాన్ని బట్టి ప్రార్ధించి కొనసాగించిన వ్యాపారము రోజూ వారీ ఆదాయము 100రూ నుండి 300రు వరకు అధికమయింది. మానాన్న వ్యాపారాన్నీ నాతోబుట్టువు లనందరినీ క్రమంగా ప్రభువు దీవించారు. నేను నమ్మిన దేవుడు అందరినీ దీవించుటకు సమర్ధుడు మనకున్న సమస్తాన్ని దీవించగల సమర్ధుడు అసాధ్యాలన్నీ సుసాధ్యము చేయగలడు.– మత్తయి 19:26

Remove Watermark Now

మా అపులన్నీ తీరుట వల్ల మానివాస స్థలాన్ని మార్చాము పెద్ద గృహాన్ని తీసుకొన గల్గాము. నేను ఆపివేసిన చదువు కొనసాగించాను. ఎంతో అద్భుతంగా నేను నమ్మిన దేవుడు మా పరిస్థితులన్నీ తారుమారు చేసి ఉన్నత స్థానంలో నిలిపిదీవించారు. ఆ దేవుడు మన పట్ల జాలికల్గి, సర్వశక్తిగల ప్రభువు ఓర్పుకల్గి మనలను సహించి కనిపెట్టి ప్రేమించగల రనినమ్మాను. ఆయన నాలో మార్పు కల్గించినంత మాత్రన, నేను సంపూర్ణంగా మారిపోలేదు. కొన్నిసార్లు నాలో పొరపాట్లు జరిగేయి, సంపూర్ణ పరిశుద్ధ నాలో లేదుగాని ఆయన రక్తం ప్రతిపాపం నుండి నన్ను పరిశుద్ధ పరుస్తుంది. బాధలో నున్నపుడు ఆదరణవాక్యంతో ఆదరించేవారు.

యోహాను 14:1

"మీ హృదయన్ని కలువరపడనీయకుడి" అనే మాటలు ధైర్యాన్నిచ్చేవి తల్లిదండ్రులవలె ఆదరించే దేవుడు మనకున్నారు. నా జీవితాన్ని పాపము అనే బంధకాల నుండి, పేదరికము, వ్యాధి శ్రమలు, అస్థిరత, ఆర్ధిక పరిస్థితి భూత వైద్యాల బారినుండి, మారక ద్రవ్యాల బారినుండి, విడాలకుల బాధ నుండి, అసభ్యకరమైన సంబంధాలనుండి, బిడ్డలులేని స్థితి రానీయక, ఒంటరి తనాల నుండి సంపూర్ణంగా సంరక్షించారు. దేవునికి ఏ పరిస్థితినుండయినా తప్పించు సమర్ధత శక్తి సంపూర్ణతవుంది గనుక మన మే మాత్రము నిరాశపడనవసరతలేదు. ఆయనే మన సంరక్షకుడు కాపరి, మేపరి, గొప్ప దేవుడు.

iSkysoft

**ఆత్మాభిషేకము పొందుట**

రక్షణానుభవాన్ని పొందిన తర్వాత ఒక్క రాత్రి కాలంలో ప్రార్ధనా యోధునిగా మారలేను, గాని ప్రతి దినమ నావిశ్వాసాన్ని బలపర్చమని దేవునికి ప్రార్థిస్తూనేఉన్నాను.

నాలో విశ్వాసం పెరిగే కొలది నాలో ప్రేమభావము అధికంకాసాగాయి. ప్రేమ విశ్వాసము విడదీయని బంధాలు. అది దేవుని సన్నిధిని ప్రతి దినము సన్నిహితం చేస్తు ప్రశాంతతను ఆనందాన్ని అందిస్తాయి. ఒక రోజు లూకా 11వ అద్యాయము 13వ వచనములో పరిశుద్ధాత్మను తప్పక యిస్తారనే వాగ్దానము దాగిఉందని గ్రహించగా ఆవాక్యము నన్ను ఆకర్షించింది. పరిశుద్ధాత్మ శక్తిని ఆశ్రయించి ఉపమానాల రూపంలో ఆశక్తిని ఆశ్రయించే జ్ఞానాన్ని పొందవచ్చునని నమ్మి పరిశుద్ధాత్మాభిషేకం పొందాలన్న తపనలో తీవ్రంగా ప్రార్థించసాగాను. గంటల కొలది కనిపెట్టి ప్రార్థించసాగాను. నాలో రహస్యపాపాలు దాగినవన్నీ చూపించమనియు, క్షమించి ఆత్మ నింపుదలనివ్వమని 1సంవత్సరము ప్రార్థించాను.

ప్రతి ఉదయమున లేచి ప్రార్థించుకొని మేము కొనసాగిస్తున్న [illegible] మానాన్నలో కలసి నిర్వహించి తిరిగి ఒంటరిగా ప్రార్థించుటకు ఆరంభించేవాడిని. 3నుండి 6గంటల ఉపవాసప్రార్థన చేసి ఆత్మను పొందాలని కనిపెట్టాను. నా స్నేహితుని యింటిలో కనీసం ఒక సంవత్సరము రహస్య ప్రార్థనలో గడిపాను. ఒక్కొక్కసారి రైలు కట్ట దగ్గర ఏకాంతంగా గడిపేవాడిని.

దారిలో నడుస్తూ ప్రార్థించేవాడిని. క్రీస్తులో ఏకాంతంగా సహవాసంలో ప్రార్థనలో నడుపుట శ్రేష్టమైన సమయంగా భావించేవాడిని. నా ప్రార్థనల ఫలితంగా 2001మే 2వ తేదీ ప్రార్థించు సమయంలో మా సంఘలలో పెద్దలు పాస్టర్లు ఆరాధన జరిగించే సమయాన అకస్మాత్తుగా క్రీస్తు తన దూతలలో ప్రత్యక్ష పర్చుకున్న దర్శనాన్ని చూచాను ఆయన నన్ను సమీపించి నా తలపై కిరీటాన్నుంచారు. ఆయన దీవెనన్ను పరవశుని చేసింది. ఆయన వాగ్దానము చేసినట్లుగా పరిశుద్ధాత్మను పొందాను.

చెప్పనశక్యమైన ఆనందంలో తేలియాడాను. నా నోటినిండా స్తుతులతో నిండిన కొలది కాలాన్ని నడిపేసాను. ఊహించని రీతిగా ఆత్మతో నింపి వాగ్దానాలను నెరవేర్చుగొప్ప దేవుడు మనకున్నాడు. క్రీస్తు ద్వారా పొందిన ప్రేమను యితరులలో పంచుకొనగలము. ఆ పరిశుద్ధాత్మ నడిపింపును బట్టి ప్రతిక్షణము ఆయన సంరక్షణలో ప్రతి చిన్న విషయాలలకు సహితము ఆయన నడిపింపు చిత్తమునకు ఆధారపడి జీవించుట ఆత్మ నింపుదలలో జీవించుట ప్రతిదినము సవాలుగ నుండి గొప్ప శాంతి నందించుచున్నదని నమ్మాను.

**వివాహానుభవం**

మా జీవితంలో పేదరికము నుండి విడుదలను పొందిన తర్వాత, బ్యాంకులో ఉద్యోగిగా చేరాను. నా ఉద్యోగము, దైవ సేవను కొనసాగించి, పాస్టరుగారి వద్ద పని చేసేవాడిని నా సంతోషము రెట్టింపు కాగా క్రీస్తుతో నానడకకు కొనసాగించాను. క్రీస్తును ఎరిగిన భార్యను పొందాలనియు లేనిచో అవివాహితునిగా నిలచిపోవాలని ఆశించాను.

సోలోమోను వాసిన సామెతలు 31:10లో భార్య ముత్యముకంటె అమూల్యమైనదిగా ఉండే భార్య కొరకు భారంతో ప్రార్థించాను. "మంచి బహుమానము దేవుని నుండి పొందగలము. మారని దేవుడు మనకున్నాడు. దేవుడు నాకు యిట్లో బయట ప్రపంచంలో మంచి పేరును స్థిరతను యిచ్చినందున నావివాహామునకై చాల మంచి అమ్మాయిలు



Remove Watermark Now
iSkysoft

తల్లిదండ్రులు వెంటబడ్డారు. కేవలము రక్షణనుభవం గలవారే కావాలని నా తల్లిదండ్రులకు చెప్పాను నా తల్లి కోరిక ప్రకారము అందమైన అమ్మాయి, యింటి పనులు సక్రమంగా చేయగల సమర్ధురాలుగా నుండాలని ఆశించింది నా తండ్రి దృక్పధంలో నా భార్య విద్యావంతురాలై వుండాలి, నా సోదరుల ఆశయంలో కలుపుగోలుగా ప్రేమ మూర్తిగానుండాలి.

నా కయితే భక్తిగల రక్షణానుభవంతో స్త్రీగా ప్రార్ధనాత్మలో నుండాలి. యీలక్షణాలన్నీ సమృద్ధిగా నుండే భార్యకై ప్రార్ధించాను. దేవుడు హృదయవాంఛలను తీర్చు వాడు గనుక ఓర్పుగా కనిపెట్టెసాగాను. త్వరపడవద్దు దేవునుండి మంచి ఈవులను పొందగలననే అభయాన్ని పొందాను.

రోమా 8:28లో

దేవుని ప్రేమించేవారికి సమస్తము సమకూడి జరుగును గనుక ప్రార్ధనా ఫలితంగా పాస్టరుగారు నాకొక సంబంధాన్ని ఫోను ద్వారా తెల్పారు. ముగ్గురు పాస్టర్లు కలసి 25కిమీ ప్రయాణించి ఒక యింటికి వెళ్ళగా ఫోటోలు మాత్రమే చూపారు కొన్నిసార్లు ఫోటోలు మోసకరమగుననినమ్మ అమ్మాయి యిల్లుచేరి చూడాలని ఆశించాను. అదేరీతిగా వెళ్ళి అమ్మాయిని చూచి విశ్వాసి అయినందున మేము మా సాక్ష్యాలు పంచుకొని మాయిష్టతను తెలియజేసాను.

క్రీస్తు పాదాల నాశ్రయించి మంచి స్థిరనిశ్చయత కల్గిన తర్వాత మా తల్లిదండ్రులకు తెలియ జేసాను. వారుకూడా నేను యిష్టపడిన అమ్మయిని వారు అంగీకరించారు. అందరూ ఏకీభవించి యిష్టపడిన సంబంధంలో ప్రార్ధన ద్వారా ప్రభువే స్థిరపర్చారు. అత్తమామలు ప్రేమగలవారు కష్టజీవులు, దయగలవారు. మా బంధువులు కూడా ప్రేమించేవారిలో దేవుడు దీవించారు.

పెండ్లినాటికి నా అర్ధిక పరిస్థితి సరిగాలేదు. నా జీతంలో చాల భాగము దేవుని మంచి కార్యాలకై వినియోనించేసేవాడిని. బ్యాంకులోనుకై ప్రయత్నించాను. మామామగారు కొంతసొమ్ము అందించారు. ఏప్రిల్ 3వ తేదీ పెండ్లనగ 1వ తేదీలో తీసికొన వచ్చునని నాకు బ్యాంకు నుండి సందేశము వచ్చింది. అనుక్షణం సమయోచిత సహాయము ద్వారా ప్రభువు మా అవసరాలన్నీ అద్భుతంగా తీర్చేవారు.

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

వాగ్దానమిచ్చిన రీతిగా బ్యాంకువారు డబ్బు అందచేయనం[illegible] దయు బంగారం షాపువానికి పరిస్థితి తెల్పి నగలు తెచ్చి ఉదయాన్నే పెండ్లికి తయారయ్యాము. భక్తిగల పాస్టర్లు, సేవకులు, విశ్వాసుల సమక్షములో ప్రేమగల బంధువులు విచ్చేయగా మా పెండ్లి చాల ప్రశాంతంగా ఘనంగా జరిగింది. అందరూ దేవుని సన్నిధిని అనుభవించామని సాక్ష్యము తెల్పారు. ప్రతి ఒక్కరి సహకారములో పెండ్లి జరినందు చిన్నచిన్న శోధనలు శ్రమలు వివాహానుభవంలో ఎదుర్కున్నాము. ప్రతి అనుభవంలో దేవుని కృపను పొందాము.

సామెతలు 31లో నున్న దీవెనలన్నీ దాగియున్న సహచారిని దేవుడే ప్రార్ధనా ఫలితంగా అందించి ఆనందింపజేసారు. దేవునికే సదా మహిమ కలుగుగాక.

ఆది 1:28

"దేవుడే వారిని ఆశీర్వదించెను మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిలో పరుచుకొనుడి"

దేవుడే మొదటి దంపతులను దీవించి ఫలించి అశిస్సులు పొందాలన్నారు. వివాహనంతరం మూడు నెలలోనాకొక కలవచ్చింది. ఆ కలలో నా సహోదరునితో కలసి మాట్లాడుతూ, యేసు నాకొక కుమారుని దయ చేయగలడనియు అతనికి ధియొడోర్ అనే పేరు పెట్టనైయున్నానని తెల్పారు. ఆపేరును బట్టి చాల ఆశ్చర్యపడ్డాను. ఎక్కడా కూడా ఆపేరు వినలేదు ఆకల నెరవేరుటకు ఎక్కువ వ్యవధి పట్టలేదు గాని ఒకరోజునా భావాలను నాభార్యకు తెలియజేసాను. అప్పట్లో ఆస్పత్రికి వెళ్ళిన నాభార్య తాను గర్భవతినని తెల్పింది. ఆమెకు 7వ నెలలో గర్భములో నుండగా ఒకరాత్రి ప్రమాదాన్ని ఎదుర్కొని ఉమ్మనీరు గర్భములో ఆరిపోగా డాక్టర్లు ప్రమాదాన్ని గూర్చి తెలియచేయగా నేను భారంతో ప్రార్ధించిన ప్రార్ధనా ఫలితంగా ఆశ్చర్యకరంగా నా బిడ్డబ్రతుకుట అద్భుతముని అనేకులు దేవునిస్తుతించారు. "గర్భఫలము ఆయన యిచ్చు బహుమానము"

కీర్తనలు 127:3

నా కయితే రెండవ పర్యాయము పాపకావాలని కోరి ప్రార్ధించానుగానీ దేవుని చిత్తంలో నాభార్యకు దర్శనంలో మరొక బాబు మంచి బట్టలు ధరించుట చూచింది. దేవుడిచ్చిన దేదయినా విలువైన బహుమతిగా స్వీకరించాము అ బిడ్డకు జూసెఫ్ ధియోడోర్ అని పేరు పెట్టాము. దేవుడు అన్ని విధాలా దీవించారు ఆధ్యాత్మికంగా దేవుడు అభివృద్ధి చేసారు.

యెహోవా యందు నమ్మికయుంచువారు సీయోను కొండవలెనుందురు. నీతిమంతుల పాపము చేయుటకు తమ చేతులు చూపకుండునట్లు భక్తిహీనుల రాజదండము నీతిమంతుల స్వాస్థ్యము మీద ఉండదు. -కీర్తనలు 125:1,3

Remove Watermark Now

**విద్యారంగం తర్వాత ఉద్యోగమ వివరాలు**

మానాన్న ఆరంభించిన వ్యాపారంలో సహకరిస్తూ ఉద్యోగంలో కూడా దేవుని సేవను కొనసాగించాను. బ్యాంకులో ఉద్యోగములో ప్రవేశమునకై నాస్నేహితుని పరిచయం చేయగా గొప్పగా అతనికి ఉద్యోగం లభించుట అద్భుతమే అందుకే దేవుని స్తుతించాను. స్థానికంగా పని చేస్తున్న ఆఫీసులో ఆఫీసరు నాపై ఆకారణంగా అయిష్టత పెంచుకొని నన్ను ఉద్యోగము నుండి తీసివేయదలచినట్లుగా స్నేహితుని ద్వారా తెలిసికొన్నాను. కన్నీటితో ప్రార్థించగా మరొక ఆఫీసులో ఇంటర్వ్యూలు జరుగుట గమనించి వెంటనె దూసుకొనిపోయి అడిగితే జీవితం సరిచేసికోఅన్నారు. ఆ హెచ్చరించిక ప్రభువు ప్రేరణ అని గ్రహించి ఆగిపోయాను. నేను చాల వినయంతో ప్రతి ప్రశ్నకు జవాబిచ్చాను **ప్రతి క్షణం మనస్సులో ప్రార్థించుకున్నాను.**

వెంటనె 6500రూ॥ జీతంలో ఉద్యోగమిచ్చారు. ప్రభువే ఆదీవెన నాకందించారు. నాకు ప్రతి క్షణం మంచి సలహాలందించి ఆత్మీయుగా నా భార్య నాకు తోడుగా నుండగా యిద్దరమూ ప్రార్థన జీవితంలో ముందుకు సాగుట ప్రభువు కృప దేవుని సన్నిధిలో జీవించగల్గాము. విశ్వాస యాత్ర చాల ఆహ్లాదకరమైనది.

iSkysoft

"ఈ ఘడియ తటస్థింపకుండానున్ని తప్పించుమ" -యెహాను 12:27

ప్రభువు కృపతో సాగిపోవుచున్నను లోకాశలు శోధనలు ఆవరించిన ఆత్మీయంగా దిగజారిపోయి ప్రార్థనాత్మను కోల్పాయి ఆశీర్వాదాలకు దూరమయ్యాను చెడు స్నేహితుల ప్రభావం ఆరంభమైంది మనము పాపులమైనప్పటికీ క్రీస్తు ప్రేమ గొప్పది నన్ను వెన్నంటినిలచి నన్ను బలపర్చింది. ఆరోజు చర్చిలో గొప్ప దైవజనుడు పీటరు పెరెరా తెల్పిన వాక్యభావములో వ్యభిచరంతో పట్టుబడిన స్త్రీ జీవితంలో కలవరంలో నుండి మరణ భయంలో కల్గిననూ క్రీస్తు ప్రేమ వల్ల శాంతితో తిరిగి వెళ్ళింది.

చర్చివారంతా మౌనంగానుండగా నేను ఎలుగెత్తి సంతోషంతో అరిచాను. నాలో దాగిన విశ్వాసం పెరిగి పునరుద్ధీకరించబడింది. కన్నీటితో నేను ఆత్మీయగా జారిపోయిన స్థితిని గూర్చి పశ్చాత్తాపడ్డాను. నా భుజాలపై భారమంతా తొలగిపోయింది ఆతర్వాత

యేసు పిలుచుచున్నాడు ప్రవచనాత్మక బోధలను విని సదస్సులో [illegible] Remove Watermark Now స్థిరపడ్డాను. సామ్యూల్ దినకరన్ ద్వారానా భవిష్యత్తులో దేవుని చిత్తాన్ని బయలుపర్చారు. నాకు దర్శనము కల్గింది. నాకు సేవను గూర్చిన పిలుపు స్పష్టమయింది. ఆతర్వాత కొంతకాలానికి ఉద్యోగాన్ని విరమించాను ఆ తర్వాత రెండు వారాల్లో తిరిగి దర్శన మిచ్చి మంచి ఉద్యోగాన్నిస్తానని వాగ్దానం చేసారు.

"తన పనిలో నిపుణత గలవానిని చూచితివా అప్పులైనవారి యెదుటకాదు రాజుల యెదుట నిలుచును" -సామెతలు 22:29

"యెహోవాయే జ్ఞానమిచ్చువాడు" -సామెతలు 2:6

నాకు బెంగుళూరులో వచ్చిన మంచి ఉద్యోగ వరము విన్న స్నేహితులు ఆశ్చర్యపడ్డారు. ఆ ప్రాంతంలోనున్న చర్చిలో నా రక్షనా సాక్షాన్ని తెల్పి క్రొత్త ఉద్యోగాంలో చేరాను. నాజీవితం దేవుని కృపలో సవ్యంగాసాగి పోతుంది. నాతోబుట్టువులంతా ప్రభువని రక్షకునిగా స్వీకరించారు.

గతంలో ఎన్నో ఆర్థిక బాధలలో మానసికంగా అపమస్యాల మద్య నలిగిన నాజీవితాన్ని క్రీస్తు పూర్తిగా మార్చివేసి ఉన్నత స్థానంత నుంచి మంచి విశ్వాసిని భార్యగానిచ్చు, బిడ్డలనిచ్చి క్రీస్తును ఎడతెగక ప్రేమించి ప్రార్థించి ఘనపరిచే సాక్ష్యమచ్చి మహిమ పర్చు మంచి జీవితానిచ్చారు.

iSkysoft

నిన్న నేడు, బిడ్డలనిచ్చి క్రీస్తును ఎడతెగక సజీవుడైన దేవుడు ప్రతివ్యక్తిని మార్చగలడు తనకు సాక్షిగా మార్చుకోగలడు. సంపూర్ణ సమర్పణగల జీవితము మనకు చాల అవసరము క్రీస్తుకేసదాస్తుతి మహిమలు కల్గునుగాక నాక్లుప్త ప్రార్ధన మీకు ఆశీర్వాదాన్ని కల్గించునుగాక.

"ప్రియమైన యేసూ, నీవేమార్గము, సత్యము జీవమునై యున్నావని నిశ్చయముగా నమ్ముచున్నాను. నేను పాపిని నీవు నన్ను క్షమించు దేవుడవని నిన్ను చేరాను. దయతో నా జీవితములోనికి రండి నాలో నున్న ప్రతి పరిస్థితిని నీ ఆధీనములోనికి తీసికొని నాకు అధిపతిగా, కాపరిగా నుండండి. నన్ను నీ స్వరూపము లోనికి మార్చండి ప్రతి పరిస్థితిలో నీ ఆశీర్వాదాన్ని నాకివ్వండి. నాసాక్ష్యము చదివిన ప్రతి బిడ్డను దీవించండి. ప్రతిచోట నీ సాక్షిగా నన్ను నిలుపండి.

యేసు నామములో ప్రార్థిస్తున్నాను ప్రభువా, ఆమెన్, హల్లెలూయ తలుపులు తెరచి ఉండగనె విరిగిన మనస్సులో సాగెదవా కాల మపాయముగా నుండెన్ సమయము సద్వినియోగించు బీడు భూములధికముగా నన్నవి నీవు సాగిరమ్ము యేసును వారికి చూపించు ప్రేమ వార్తను చాటించు.

—※—

## 14. వెదకి నన్ను రక్షించినడిపించిన క్రీస్తు నా ప్రభువు.

**జంపాల సాలమన్ శ్రీనివాస్.**

మత్తయి 7:7



"అడుగుడి మీకియ్యబడును 'వెదకుడి మీకు దొరకును' తట్టుడి మీకు తీయబడును".

### పరిచయం

నా పేరు జంపాల సాలమన్ శ్రీనివాస్. నా బాల్యంలో అన్య దేవతలను శ్రద్ధతో సేవించేవాడిని. మా స్వగ్రామము నల్గొండ జిల్లాలో సిరిపురము. మానాన్న పేరు భిక్షాలు, అమ్మ పేరు కోటమ్మ. నాతో బుట్టువులుగా సోదరుడు సాంబశివరావు, సోదరిగా నాగమణి అంత కలసి అన్యోన్యంగా జీవించేవారము. మా తాతగారు చాల ఆస్థిపరుడు. సంపన్న కుటుంబంలో మానాన్న వ్యసనాలకులోనైనందున ఆస్థి తరిగిపోయింది. వ్యర్థ ఖర్చులతో మా సంపద అంతా హారతి కర్పూరలా కరిగిపోయింది.

చిన్న తనంలో చాల కష్టాలు ఎదుర్కున్నాను. రాత్రి పనులు చేస్తూ చాల శ్రమించి వైద్య వృత్తిని చేపట్టాను. ఆతర్వాత మా అమ్మకు కాన్సర్ వ్యాధి కల్గింది. మా చెల్లి భర్తను కోల్పోయి విధవరాలయింది. ముగ్గురు ఆడపిల్లలో మా యిల్లు చేరింది. మాతమ్ముడు చాల జులాయిగా తిరిగేవాడు. ఆరోజుల్లో యింటి వారంతా చాల కష్టాల పాలయ్యము. తినడానికి తిండి చాలేదికాదు. పొలములో పరిగె ఏరుకోడానికి వెళ్ళిన మా కుటుంబాన్ని మమ్ములను అగీకరించక త్రోసిపుచ్చారు. ఇక శ్రమలను సహించలేక మరణం శరణ్యమని ఎంచి నదిలోనికి దూకి చనిపోవాలని తలంచి వెళ్ళుచుండగా మార్గమధ్యంలో ఒక స్థంభముపై వ్రాసిన దైవవాక్యము నన్ను ఆకర్షించింది.

యెహోను 14:6

“నేనే మార్గమును సత్యమును జీవమును నా ద్వారానె తప్ప ఎవడును తండ్రి యొద్దకురాడు” యీ వాక్యము కనిపించగా జీవితంపై వింతైన ఆశకల్గింది. మరణించడం పాపమని తలంచి వచ్చేసాను. మా అమ్మ కాన్సరు వ్యాధితో బాధపడుట గమనించిన కొందరు క్రైస్తవ విశ్వాసులు జగ్గయ్యపేటలో నున్న బేతస్థ ప్రార్థనా మందిరమునకు ఆహ్వానించారు. క్రీస్తు విశ్వాసుల విశ్వాస ప్రార్థనల ద్వారా అద్భుత స్వస్థతలు లభిస్తున్నాయని తెలిసికొన్న మా అమ్మ క్రీస్తును ఆశ్రయించింది. ఆ ప్రాంతములో గొప్ప ఆదరణ ప్రేమ ఆమెకు లభించింది. ఆమె వారిలో అక్కడినె వుంటూ ప్రార్థన, వాక్యధ్యానము సహవాసంలో ఆనందంతో కాలము గడుపుట మాకు కూడా సంతోషము నెమ్మది కల్గించింది. అద్భుతంగా అమ్మకు స్వస్థత లభించింది. వెంటనె మారుమనస్సు పొందింది. ఆమె రక్షణానందాన్ని స్వస్థతను గుర్తించి మానాన్న కూడా ఆమె నమ్మిన క్రీస్తునె వెంబడించుటకు నిశ్చయించుకున్నారు. వారందరూ సంఘంలో సదావీనంతో జీవిస్తూ దైవ పరిచర్య చేయసాగారు.

నాపరిస్థితి కాస్త మెరుగై విద్యాభ్యాసము కొనసాగించి డాక్టరేటు సంపాదించుకొని వివాహము చేసికున్నాను. అనుకోని రీతిగా నా భార్యకు మెలంజైటీస్ అనే వ్యాధి వచ్చింది. ఆమెకప్పటికి 18సం॥ మాత్రమే. నా వైద్యపరిజ్ఞానంతో ఎందరో వైద్యులను సంప్రదించాను. ఆమెకు పూర్తిగా స్వస్థత లభించదని తెల్పారు. మా అమ్మ మాపరిస్థితి గమనించి ఆమెకు స్వస్థత లభించిన రీతగా క్రైస్తవ విశ్వాసుల ప్రార్థన కోరింది. ఆమె కూడా భారంతో ప్రార్థించింది. కన్నీరు ప్రార్థనకు ఉపవాస ప్రార్థనలకు మంచి జవాబు లభిస్తుంది కావున ఆ తర్వాత డాక్టర్లు నా భార్యను పరీక్షించగా ఆమెకన్నీ నార్మల్ రిపోర్టులు వచ్చాయి. డాక్టర్లంతా ఆమె అద్భుత స్వస్థత గమనించి ఆశ్చర్యపడ్డారు. నా భార్యకు విశ్వాసం అధికమైనది. ఆమెకు ఆత్మీయ హెచ్చరించి ప్రోత్సహించిన సిస్టరు రెబక్కావార్కి సదాకృతజ్ఞులము. ఎన్నో అద్భుతము గమనించిన మాత్రము క్రీస్తును గూర్చి సరియైన అవగాహన రాలేదు. నేను వైద్యుడిని గనుక పేదవారంతా నన్నే దైవంగా భావించి గౌరవించేవారు.

కీర్తనలు 51:5 – “నేను పాపములోనె పుట్టిన వీడను, పాపంలోనె నాతల్లి నన్ను గర్భమున ధరించెను” అనే వాక్యమును నా తల్లి పూర్తిగా వివరించి, నాలోనున్న అహంకారాన్ని గుర్తించే రీతిగా వివరించినా కొరకు ప్రార్థించింది. ఆక్షణం నుంచి సత్యాన్వేషణ ఆరంభమైంది. వింతైన భయము, ఆంధోళన ఆరంభమైంది. మాకుటుంబంలో ఎన్నో



Remove Watermark Now

అసాధ్యమైన విషయములు సాధ్యము కాగల అద్భుతాలను బట్టి నన్ను ఆత్రంగా దైవాన్వేషణలో సత్ఫలితాలనిచ్చాయి.

ప్రతి వ్యక్తికి క్రీస్తు ప్రేమలో కొనసాగాలంటే మంచి విశ్వాసుల సహాయసహకారాలు చాల అవసరము నాలో అధ్యాత్మిక ఆలోచనలు ఆరంభమైన తర్వాత మరియు గూడెంలోనున్న బెరాక ప్రార్థనామందిరాన్ని దర్శించాను. ఆత్మీయ తండ్రి బ్రదర్ అజరయ్యగారి ప్రార్థన వాక్యధ్యానాల ద్వారా నాలో ఆధ్యాత్మికచింతలో గణనీయమైన సంచలముకల్గి, క్రీస్తు నాకెంతో అవసరమని తలంచాను. క్రీస్తు నాకుచాల ఇష్టమైన దైవంగా భావించి ఆయన ప్రేమను సరిగా గుర్తించసాగాను. నా కెన్నో ఆత్మీయ మర్మాలను వివరించి నేర్పించు రక్షణ స్థిరత, రక్షణా నందంలో ఔనత్యాన్ని అను భవించాను. వారి కుటుంబము నాకు చేసిన మేలును బట్టి మీరుకుడా మరణించినందున భార్య సునీతగారు బిడ్డ భవిష్యత్తుకై ప్రార్థించమని మనవి చేస్తున్నాను నాతో బుట్టు లిద్దరు ఆత్మీయగా స్థిరపడ్డారు. అక్క తమ్ముడు క్రీస్తు ప్రేమలో జీవిస్తున్నారు. చివరిలో నన్నెంతో ప్రేమించిన క్రీస్తు నా బిడ్డలను దీవించారు. నాకుమార్తై తేజస్విని, కుమారుడు రవి తేజ యుక్రేన్‌లో వైద్యవిద్యను అభ్యసించుచు క్రీస్తుకు సాక్షులు గనున్నారు. దేవునికే స్తుతి వందనాలు హల్లెలూయ.

## 15. క్రీస్తురాజు



సిలువను గూర్చిన ఉపదేశము కొందరికి వెర్రితనముగా ఉన్నది. రక్షింపబడుతున్న మనకు అది దేవుని శక్తి అయి ఉన్నది. కోరింథీ: 1:18

నేను ఒక హిందూ కుటుంబంలో జన్మించాను. ఒక విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన నేను యేసుప్రభు ద్వారా నా పాపము క్షమింపబడి రక్షణ పొందాను. మా నాన్న, మా తాత మా తరము వారందరు చెక్కలతో బొమ్మల విగ్రహములు చేసేవారు. మా ఇంట్లో ఒక గది ఉండేది. ఆ గదిలో కుల దేవత ఉంది మా నాన్నమ్మ ఆ కుల దేవత పుట్టలో ఉన్న పాముని కుల దేవునిగా మ్రొక్కింది. మా కుల ఆచారం ప్రకారం ఆ పాము ఉన్న చోట దనం ఎప్పుడూ ఉంటుంది

Remove Watermark Now

అనుకొని మా నాన్నమ్మ ఆ గదిలో కుల దేవుడు పాముకు రోజూ [illegible] పాలు, గుడ్లు, పెట్టి రోజూ మ్రొక్కి వచ్చేది. కుల దేవుడు ఉన్న గదిలో చింతపండు, బియ్యం, చక్కెర, కొత్త బట్టలు పెట్టి పూజించేది. వారంలో శుక్రవారం అయితే మా అమ్మ స్నానం చేసుకొని మా యింటి వెనుకలో ఉన్న తులసి చెట్టు పూజ చేసి మ్రొక్కేది. మా ఇంటిలో ఉన్న వేప చెట్టుకు ఆవు పెట్టిన పేడ తీసుకొని బకీటులో నీళ్ళతో కలిపి ఆ చెట్టు చుట్టూ పేడ నీళ్లు చల్లి ముగ్గు వేసి అగరుబత్తి, కర్పూరం, కొబ్బరికాయ కొట్టి మ్రొక్కేది. మా నాన్నమ్మ స్నానం చేసి తడి బట్టలతో రెండు ఆవులకు స్నానం చేయించి కొమ్ములకు, ముఖముకు పసుపు పెట్టి పూజ చేసి వచ్చేది. ఇదంతా తెల్లవారి 5 గం॥కు ఆవు మూత్రం చెంబులో పెట్టి నను నిద్రలో ఉన్నప్పుడు నా ముఖము మీద చెల్లున కొట్టేవారు.

నాకు బాగులేదంటే జ్వరం, దగ్గు, వచ్చినప్పుడు ఆవు మూత్రం నోటిలో పోసేది బాగైపోతాదని, లక్ష్మీ కటాక్షం వస్తుంది నాన్న అని మా అమ్మ చెప్పేది. ఇట్లా అనేక కుల ఆచారంలో నన్ను పెంచారు. మా నాన్నమ్మ ఒకరోజు కుల దేవుడు ఉన్న గదిలోకి పోయినప్పుడు, ఆ కుల దేవుడైన పాము డోరు దగ్గర చల్లగాలికి పడుకున్నప్పుడు మా నాన్నమ్మ  తోక కాలుతో తొక్కింది అప్పుడు ఆ కుల దేవుడైన పాము మా నాన్నమ్మను కరిచింది. మా నాన్నమ్మ ఒక గంటలో చనిపోయినది. మా నాన్నమ్మ పాము కాటుకు చనిపోతే ఇరుగు పొరుగు అను మాటలు పాముకు పాలు పోసి మ్రొక్కితే కూడా దాని పళ్లు ఉన్న విషం పోదు కాదా, అది పురుగు అని తెలిసింది. అది దేవుడైతే కాలు పెట్టినప్పుడు కరవకుండా ఉండొచ్చు కదా!

iskysoft

అన్యాయముగా పెంచిన మా నాన్నమ్మను చంపింది. మా నాన్నమ్మ పాము విషయం చనిపోయిన తరువాత ఆ పామును కాల్చి పుట్టను కూలగొట్టారు. తరువాత మా ఇంటిలో చాలా కష్టాలు వచ్చాయి. వరుసగా ఒక్కొక్కరు చనిపోయారు. ఆస్తి, అంతస్తు, ఆవులు, పొలము అంతా పోయింది. నాకు తోడబుట్టినవారు ఇల్లు వదిలి వేరే ఊరికి పోయారు. మా నాన్నకు ఇద్దరు భార్యలు మొదటి భార్యకు 5 మంది పిల్లలు, రెండవ భార్యకు 3 మంది పిల్లలు, మొత్తం మేము అందరము 10 మందిమి. ఇట్లా ఉండగా కొన్ని రోజులైన తరువాత పెళ్లి చేసుకొని ఆస్తి పంచుకొని వెళ్లిపోయారు. మేము ఏ ఆధారం లేకుండా ఉన్నాము. మా నాన్న మొదటి భార్య తమ్ముడు మేనమామ మా నాన్నకు రూ. 200/- ఇవ్వలేదని మా నాన్నమీద కోర్టులో కేసు వేసాడు. కోర్టులో నోటీసు వచ్చింది. రూ. 200/-లు కోసం నా అల్లుడు, నా బామ్మర్ది కోర్టులో కేసు వేసాడు. కోర్టులో

Remove Watermark Now

4 వాయిదాలు ఇంచుమించు 5,6 నెలలు కేసు నడిచింది. మా నాన్న పేరు మీద ఎప్పుడూ కోర్టు నోటీసు వచ్చేది. అప్పటి నుండి మా నాన్నగారికి రోగం వచ్చింది. మా నాన్న జ్వరంతో కష్టపడ్డాడు. దగ్గు వచ్చిన ఆగదు, ఇంచుమించు 6 నెలలు మా నాన్నకు సరియైన భోజనం లేక చనిపోయాడు. మేము అనాధలుగా అయ్యాము. మా అక్కకు 10 సం॥లు, నాకు 7 సం॥లు, నా తమ్మునికి 5 సం॥లు మాకు ఆకలి అయ్యింది.

మా అమ్మ మేము ఏడటం చూసి మాతో కూడా రాత్రంతా ఏడ్చేది. అమ్మా ఆకలి, ఆకలి అని రాత్రంతా ఏడ్చేవారిమి అమ్మ ముఖం చేతితో పట్టుకొని ఏడ్చేది. నేనేమి చేయాలి, నేను ఆడదాన్ని, మీ నాన్న ఇంత త్వరగా చనిపోయి మిమ్మల్ని అనధగా చేసాడు. అని మా అమ్మ రాత్రంతా ఏడ్చేది. రోజూ సమాధి దగ్గరకు వెళ్లి పొర్లిపొర్లి ఏడ్చేది. నేను ఆకలితో, నా పిన్ని ఇంటికి నా తమ్ముడు పోతే మా బాబాయి కాలితో తన్నాడు. ఇంటి ఎదురుగా మా పెద్దనాన్న ఇల్లు ఉంది అక్కడకు పోయి ఆకలి అని అడిగితే మా మీద దరిద్రం అని నీళ్లు పోసాడు. మీరు మా ఇంటికి వస్తే మీ దరిద్రం మాకు చుట్టుకుంటుంది అని మెడపట్టి బయట రోడ్డు మీద తోసేసాడు. సరేలే అని పెద్ద అన్న ఇంటికి పోయి అక్కడ ఒకరోజు ఆకలి అని వదినను అడిగితే ఇక్కడ ఎవరూ లేరు అని దర్వాజా మూసివేసింది. ఆ దర్వాజాలో నా చేయి పడి గంటసేపు ఏడ్చాను. ఆ కాలంలో విధవరాలు బయటకు రాకూడదు. ఇల్లు వదిలి కనిపించకూడదు. తెల్లవారుజామున ఇల్లు, వాకిలి ఊడ్చినప్పుడు ఎవరూ కనబడకుండా చేయాలి. మా అమ్మ ఒకరోజు సాయంత్రం ఇల్లు ఊడ్చినప్పుడు కావలని మా మీద నీళ్లు పడ్డాయని చెప్పి ఇంటి ముందు ఇద్దరు ఆడవాళ్లు కలిసి చాలా కొట్టారు, కాళ్లతో తన్నారు.

iskysoft

మా అమ్మ ఆ దెబ్బలు తిని ఆ రాత్రంతా ఏడ్చింది. పాత బట్టలన్ని మూట కట్టుకొని తెల్లవారి 5 గం॥కు నన్ను నా తమ్ముడిని ఈ ఊళ్లో వద్దు అని తీసుకువెళ్లింది. మా అమ్మ చాలా అందంగా ఉండేది. ఆమె వెంట్రుకలు చాలా పొడుగుగా ఉండేవి ఆమె ముఖంలో ఎప్పుడూ పసుపు, కుంకుమ, తలనిండా మల్లెపూలు పెట్టుకొని మా నాన్న ఉన్నపుడు ఒక దేవతలా తిరిగేది. మా అమ్మను 4,5 గురు కొట్టటం వలన పిచ్చి పట్టింది. మేము ఆకలి అని ఏడ్చినప్పుడు మునగ ఆకు, ఉప్పువేసి ఉడకబెట్టి ఇదే అన్నం అని వేసేది. లేకపోతే జొన్నలు ఉడకటెట్టి పెట్టేది. అమ్మా అన్నం కావాలి అని ఏడ్చినపుడు పక్కింటికి వెళ్లి బియ్యం తెచ్చి గంజి చేసి పోసేది. ఆ గంజి తాగితే ఆకలి ఎక్కువయ్యేది. ఇంటిలో బియ్యం లేవు, అమ్మ ఏడ్చుకొని మంచినీళ్లు తాగేది. మేము ఆకలి వేసి మంచి

Remove Watermark Now

నీళ్లు తాగితే ఆకలి ఎక్కువయ్యేది తప్ప తక్కువ కాలేదు. నేను చెప్పుతున్న ఈ సాక్షి. చిన్నప్పుడు నేను అనుభవించిన శ్రమ, నా కన్నతల్లిని పట్టుకొని కొట్టినపుడు నా హృదయం ముక్కలైంది. ఈ శ్రమ, ఈ కష్టాలు ఎవరు తీరుస్తారు? ఈ బాధ ఎవరు తీసుకుంటారు? రాయుటకు మనస్సు లేదు మాట లేదు. నా హృదయం రాస్తున్నది మాటతో కాదు. నా హృదయం మాట్లాడుతుంది. నా జీవితంలో జరిగిన సాక్షి ఇది. మా అమ్మ పని చేయుటకు ఇటుక బట్టీలో పనికి పోయింది. ఆ బట్టీలో పని చేసినపుడు మా అమ్మ చేయిపట్టి గుంజాడు. మా అమ్మ ఏడ్చుకుంటూ పని వద్దు, ఏమీ వద్దు అని ఏడ్చింది. ఇంటికి వచ్చి రూముకు తాళం వేసి ఉరి వేసుకొని చనిపోదామనుకున్నది. అప్పుడు ఎదురింటి వారు ఎవరో చూసి ఆమె ఏమి చేసుకుంటుందో ఏమోనని ఇద్దరు వచ్చి కిటికి తెరచి చూస్తే చీర గొంతుకు కట్టుకొని చనిపోదామని తయారు చేసింది. వచ్చినవారు వద్దు నీ పిల్లలు ఉన్నారు, వారిని చూసి నీవు బ్రతకవచ్చు కదా! అని చావకుండా ఆపారు. మా అమ్మ గొంతులో గాయాలు. మా కులం వసతీ కులం, చాలా గౌరవంగా ఉన్నవాళ్లం. ఆ రాత్రంతా మా అమ్మ లేవలేదు. అట్లానే ఉంది.

ఈ బాధ చూసి నా పెద్దమ్మకు పిల్లలు లేరు. నన్ను పెంచుకుంటానని తీసుకుపోయింది. ఒకరోజు అమావాస్య రోజు అందరు ఇంటిలో పూజ చేస్తారు. పూజ రూమ్‌లో మూడు ఆకులలో అన్నం వడ్డించి, ఒక ముద్ద అన్నం ఇంటి వెనక కాకికి పెడతారు. ఆ కాకి అన్నం ఒక ముద్దను పెట్టినపుడు ఆ పెట్టిన అన్నం నేను తీసుకొని నోటిలో పెట్టినపుడు మా అమ్మ పిన్ని చూసింది. మా పిన్ని దరిద్రమైన నువ్వు దేవుడికి పెట్టింది తింటావా అని చీపురుకట్ట తీసుకొని వీపుమీద, కాళ్లమీద కొట్టింది. మా అమ్మ చూసి ఏడ్చింది. ఈ చేతితో ఎంతోమందికి ధానధర్మం చేసిన నా పిల్లలకు ఈ కష్టం వచ్చిందే అని ఏడ్చింది.

iSkysoft

ఎక్కడన్నా నేను పని చేయాలని మట్టి మోసాను ఆ చిన్న వయసులో మా అమ్మ పైసలు ఇవ్వాలని ఆశ పడ్డాను. మట్టి మోస్తే చారాన దొరుకుతుంది. ఆ చారాన తీసుకువచ్చి మా అమ్మ చేతికి ఇచ్చేవాణ్ణి, తోటలో ఊడ్చినపుడు పేడ వేసి నీళ్లు చల్లినపుడు పక్కవాళ్లమీద కొన్ని నీళ్లు పడ్డాయి. పక్కన ఉన్నవారు వచ్చి మా అమ్మను కొట్టారు. ఇక్కడి నుండి వెళ్లిపోమన్నారు. మా అమ్మ మా ఇద్దరిని తీసుకొని ఒక దేవత గుడి ఆశ్రమంకు తీసుకువెళ్లింది. అక్కడ మా అమ్మ కష్టపడి వంట సామాను కడిగేది. ఇల్లు వదిలెను, ఆశ్రమంలో పడుకోవడానికి స్థలం లేదు. ఆశ్రమం పక్క స్థలంలో తుమ్మచెట్టు, వేపచెట్టు

Remove Watermark Now

నీడలో పడుకునేవారము. ఆ శ్రమలో వచ్చిన సన్యాసులు రాత్రి వచ్చి గొడవ చేసేవారు. అక్కడ అమ్మ ఆ కష్టాన్ని చూసి బయలు దేరి చెరువు పక్కకు తీసుకొని వచ్చి ఆ బావి దగ్గర మమ్మల్ని కూర్చోబెట్టింది. ఆ బావి దగ్గర పాత చీరలు రెండు తీసుకొని నన్ను మా అమ్మ వీపు వెనుక కట్టుకుంది, నా తమ్ముడిని కడుపుకు చీరతో కట్టింది. నేను ఏడుస్తున్నాను అమ్మా ఏమి చేస్తున్నావు అని, ఏమి చేయబోతున్నవు , మమ్మల్ని ఈ బావిలో చంపబోతున్నావా? అప్పుడు మా అమ్మ ఏడ్చింది. పెద్దరాళ్ళు కాళ్లకు కట్టుకుంది నేను ఏడుస్తున్నాను, తమ్ముడు ఏడుస్తున్నాడు. మనము ఎలాగైన బ్రతుకుదాము వద్దమ్మా అని ఏడ్చాను. కాదు నాన్న, నేను వదిలిపెట్టినా ఈ లోకంలో చాలా కష్టాలు పడతారు అని తలమీద కొట్టుకొని ఏడ్చింది. ఆకాశమందున్న దేవుడైతే మమ్మల్ని ఈ చావు నుండి కాపాడండి. గాలి దేవుడైతే, గంగ దేవుడైతే, అగ్ని దేవుడైతే, పంచభూతాలు దేవుడైతే మమ్మల్ని ఈ చావు నుండి కాపాడండి.

ముగ్గురి చావు నుంచి కాపాడిన దేవుడు లేడు. కనుదృష్టిలేదు అని చెప్పుకొని ఏడ్చి, కాళ్ల కింద ఉన్న రాళ్లు జరిపి బావి దగ్గరకు వెళ్లి కాళ్లతో రాళ్లను తన్నింది. రాళ్ల బరువుకు లోపల ఈజీగా చనిపోతామని తన్నింది. తన్నినప్పుడు చీర కట్టు లూజు అయ్యి రాళ్లు పడిపోయాయి. మేము పడలేదు. అప్పుడు మా అమ్మ చప్పుడు విని పొలములో ఉన్నవారు. 5గురు వచ్చి నీకు బంధువులు ఎవరూ లేరా అని తిట్టారు. నీకు బుద్ధి లేదు. ఈ పిల్లలను చంపేస్తున్నావా? దేవుడు లేడనుకున్నావా? అక్కడ మీ కష్టాన్ని చూసి కొంత డబ్బులు ఇచ్చి మర్యాదగా ఇంటికి వెళ్లమని చెప్పారు.

అప్పుడు అమ్మ ఇంటికి తీసుకువచ్చింది. సొంత బంధువులు, సహోదరులు, అమ్మతో పుట్టిన అక్కాచెల్లెలు, గోత్రము, కులం, ఒక పూట అన్నం పెట్టి ఆదరించిన వారు ఎవరూ లేరు. సోమవారం ఒక గుడికి వెళ్లి కొబ్బరికాయ కొట్టింది. ప్రసాదం తీసుకొని తింటే ఆకలి తీరలేదు. రోజుకొక గుడి దగ్గర మెట్ల కింద కూర్చొని ఏడ్చేవాళ్లం. ఒకరోజు మా ఊరి బద్వారి మమ్మల్ని చూసి టౌన్‌లో ఒక అనాధ ఆశ్రమంలో మీ పిల్లల్ని చేరిస్తే బాగుంటుంది కదా! ఆ మాట విని మా అమ్మ క్రైస్తవ అనాధ ఆశ్రమంలో చేర్చింది. మాకు దరిద్రంలో, కష్టంలో మాకు యేసు ప్రభు దొరికారు.

Remove Watermark Now

# 16. యేసుతో నా జీవితం

**దివ్యవాణి**



యెహోషువ: 24:5

నేనును నా యింటి వారము యెహోవానే సేవించెదము.

## పరిచయం

నా పేరు దివ్యవాణి నేను క్రీస్తును తెలిసికొన్న విధానాన్ని సాక్ష్యము ద్వారా సి.డి. గా వెలువడింది ముందుగా దినదినంబూ యేసుకు దగ్గరగా చేరితె అనుక్షణంబు యేసునే నా మదిలో కోరుతా.....

మారిపోయే లోకమందు మనుజులెంతో మారినా, మార్పు నా ప్రభు యేసు ప్రేమ, ఆశతోడ చేరినా దేవునికి స్తోత్రము. సినిమాలో సీరియల్‌లో గడిపిన జీవితంలో ఎందరినో సంతోష పెట్టిన నేను యిక్కడన్నానని

iSkysoft

## ఆశ్చర్య పడుచున్నారా?

నేను నమ్మిన క్రీస్తు ఆశ్చర్యకరుడు గంభీరమైనవాడు, చీకటి నిండిన నా జీవితాన్ని వెలుగులోకి తెచ్చాడు. మనిషి జీవితం కేవలము సాక్ష్యముల ద్వారా ఆరంభమవుతుంది.

డాక్టరు బిడ్డ పుట్టగానే ఆడ, లేదా మగ బిడ్డ అని సాక్ష్యం చెబుతారు కొంచెము పెద్దవాడయ్యాక యిరుగు పొరుగువారు, అల్లరివాడు, మంచివాడు లేదా చెడ్డవాడని సాక్ష్యం చెబుతారు. ఏదైనా క్రొత్తవూరు వెళ్ళినపుడు మన మెట్టివారమో సాక్ష్యం చెప్పాలి ఈ జీవితంలో పుట్టుక తేదీ, మరణము తేదీ అవసరము కాగలదు. వివాహ సమయంలో పెద్దలు యిద్దరి జీవితాన్ని ఏకం చేస్తారు. వారు ఆస్తులు సంపాదిస్తారు. జీవితం పూలపాన్పు కాదు. ఏ ఎంపిక లేని నన్ను విలువైన సాక్షిగా నిలిపారు. కొర్రపాటి ఆదినారాయణగారు మా నాన్నగారు. అమ్మ పేరు విజయలక్ష్మి ఒక అన్న, ఒక అక్క వున్నారు. మాది తెనాలి, గుంటూరు జిల్లాలో 10వ తరగతి వరకు చదివాను. ఆ తరువాత మా అమ్మ స్నేహితురాలైన శారదగారి ప్రోత్సాహంతో సినిమా ఇండస్ట్రీలో చేరాను. దీనిలో పని చేస్తే మంచి వ్యక్తులు కాలేరని జనాలు భ్రమ పడతారు. నా ఉద్దేశ్యములో రాజకీయల్లో, సాఫ్ట్‌వేర్ రంగాలలో

Remove Watermark Now

కూడా పాపం దాగి ఉంటుంది. మన అంత రంగము సరిగ్గా ఉంటేనే పాపం తొలగుతుందని నా నమ్మిక నాకు ఇంజనీరుగారితో వివాహము జరిగినది. నాకు యిద్దరు సంతానము కాగా కిరణ్‌కాంత్, తారుణ్యలు పుట్టుకలో ఆనందంగా గడిపే రోజుల్లో అసూయ పరులైన బంధువులు చేసిన చేతబడి ప్రభావము వలన నా బాబు అనారోగ్యానికి గురయ్యాడు.

బాల్యంలో నేను ముద్దుగా వుండేదాన్నని దిష్టి తీసి ముద్దు చేసేది ప్రేమతో పెరిగిన నాకు బాబు అనారోగ్యం కృంగదీసింది. నా బాబు కోసం నేను మ్రొక్కని దేవుడు లేదు బాబుకు ఏ వ్యాధి కలిగిందో తెలియలేదు. మాంత్రికుల నాశ్రయించగా మేకను మెడ నరికి ఆ రక్తాన్ని మంత్రించుట, తాయేత్తులు కట్టి నిమ్మకాయలతో పూజలు చేసేదాన్ని. చాబా బాగుండాలనే ఆశతో అన్నీ చేసి చాలా ఖర్చు అయినా సహించాను. నాలో కూడా ఆకారంలో భయంకరమైన రూపము ఏర్పడింది. బాపుబొమ్మ అని సినీరంగంలో పేరు తెచ్చుకున్న నాకు నా రూపమే మారింది.

## 1. ప్రభువుతో నా మొదటి మెట్టు:

యేసు ఎవరు? సిలువ యాగం అర్థం ఏమి? యీ దేవునిలో ప్రత్యేకత ఉ ఒడునేమో నన్న నమ్మకంతో అందరి దేవుళ్ళతో పాటు క్రీస్తు పటాన్ని పెట్టి పూజలు చేసేదాన్ని దేవుడు బాహ్యారూపంకాదుగానీ అంతరంగాన్ని చూస్తాడు గనుక నాలో దేవుని చేరాలన్న తపనను గ్రహించి, మా బాబు చదివే విద్యాలయంలో ప్రిన్సిపల్‌గారైన నిర్మల ఆంటీ ఒక క్రైస్తవ ప్రార్థనా సమావేశానికి ఆహ్వానించారు. సరిగ్గా అందలి యాత్రికుల దగ్గరకు ఏదైనా మేలు జరుగుకపోవునా అనే ఆశతో వాళ్ళను చేరాను. పాస్టరుగారు మళయాళంలో వాక్యం బోధించారు. కొన్ని పరిస్థితులలో ఎదురైన కష్టాలు దాచి సంతోషాన్ని సహించగలము. అంతరంగం కదిలితే ఏడవగలము నేను తిరుపతిలో తలనీలాలనిచ్చి గుండు చేయించుకొనుటకు సిగ్గు పడలేదు. ఏనాడూ కనీరు రాలేదు హృదయాలను పగులగొట్టే శక్తిమంతుడు యేసేనని ఆ ప్రత్యేకత ఏమి? అని ఆలోచించసాగాను.

బాబు ఆరోగ్యంలో కొంచెము మార్పు చూడగలిగాను. బైబిలు వాక్యము చదువుకోవాలని ప్రిన్సిపాల్‌గారు సలహాయిచ్చారు. అప్పట్లో ఎవరో ఒక పాత బైబిలు యిచ్చినందున దానిని చదువుటకారంభించాను బైబిలు తెరచి చూడగా.

బైబిలు మూసి మరలా ప్రార్థించాను అదే వాక్యం వచ్చింది మరొకసారి తెరిచాను మరలా అదే వాక్యం కనిపించింది. యిదే నా అనుభవంలో మొదటి సూచిక క్రియ. నీతో

iSkysoft

ఉంటాని చెప్పిన దేవుడు నాకు అభయమిచ్చాడు నా రెండవ మెట్టు విశ్వాస జీవితం ఆరంభమైంది. రక్షణ అనగా ఏమి? ఆలోచించాను 24 గంటలూ ప్రార్థించే యేసు పిలుచుచున్నాడు ప్రార్థనా గోపురానికి వెళ్ళాను బాబును యంగ్ పార్టనర్స్‌లో చేర్పించాను. ఒకప్రక్క పూజలు చేస్తూ ఒక సంవత్సరము కాలము గడిచింది.

## ప్రార్థన, విశ్వాసంలో మూడవమెట్టు:

2006వ సం॥లో సునామి వచ్చిన అనుభవాన్ని ఎవరూ మర్చిపోలేరు స్కూళ్ళన్నీ సెలవులిచ్చారు టి.వి.లో యన్. జయపాల్‌గారి కల్వరి ప్రేమధార పరిచర్యల భాగంగా టి.వి. ప్రోగ్రాము చూసాను. దేవుడు మనతో విభిన్న రీతుల్లో మాట్లాడగలరని గ్రహించాను. కలలు, సేవకుల బోధలు టి.వి. పరిచర్య వీటి ద్వారా నాలో ఉన్న సమస్యలన్నీ పరిశు ద్ధాత్మ ద్వారా దేవుడు బయలు పరిచారు.నా మనస్సులో ఏ మాట ఉన్నదో అదే ఆ దైవ జనుడు పలుకుట నన్ను ఆశ్చర్య పరిచింది. అరటిపండు ఒలిచి నోటిలో పెట్టిన రీతిగా వాక్యాన్ని బోధించగా నా మనస్సు చాలా ప్రశాంతతతో నిండిపోయింది. వినుట ద్వారా నా విశ్వాసము అభివృద్ధి చెందింది. క్రీస్తు అడుగు జాడలలో నడుచుట నేర్చుకున్నాను.

ఆయనను ప్రేమిస్తే మన పాపముల గూర్చి పశ్చాత్తాప పడినపుడు తూర్పు పడమరలంత దూరంగా ఎడము చేస్తానని వాగ్దానమిచ్చారు. నా మనస్సు కొక మంచి సమాధానము దొరికింది బాప్తీస్మ మనగా నేమి? పూజల్లో స్వస్థత లభిస్తుందా? ప్రార్దనలకు, పూజలకు వ్యత్యాసమేమి? బాల్యం, కౌమరం, వృద్ధాప్యం తరువాత జీవితంలో ఆత్మ పరలోకంలో పరమాత్ముని చేరుతుంది. లోకానికి చనిపోయి తిరిగి జీవించుటయే బాప్తీస్మ అనుభవమని జయపాల్‌గారు వివరించారు.

నమ్ముట నీ వలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యమగుననే మాట నమ్మాను. పిల్లలు చాక్లెట్లు ఆశించినట్లుగా క్రమం తప్పకుండా ఆరాధనలకు వెళ్తూ 6 నెలలుగా దైవ జనుడిని అడిగాను. 2007 జనవరి నా మరో జన్మ అనగా పాప క్షమాపణ పొంది మారు మనస్సు స్థిరత పొందాను. తిరిగి జన్మించిన నేను నీటి బాప్తీస్మం స్వీకరించాను.

కిర్తన: 40:211 – వాగ్దానమునకు అర్థము తెలియలేదు ప్రతి శుక్ర, శనివారలు మందిరానికి వెళ్ళి కల్వరి ప్రేమధార సహవాసంలో సభ్యురాలిగా ఆతీమయంగా బలపడ్డాను.

నా బంధువులంతా నాకున్న మంచి స్వరాన్ని బట్టి సినిమాలో డబ్బింగు చేసి జీవించవచ్చునని సలహా నిచ్చారు. నా గొంతు మగవారి గొంతుగా మారింది. ప్రభువా,



Remove Watermark Now
iskysoft

నా మొదటి స్వరాన్ని నాకివ్వండి అది నీ కోరకే వాడాలని 3 స[illegible] థైరాయిడ్ సమస్య వలన నా ఆరోగ్యం ఆకారంలో గణనీయమైన మార్పు కలిగింది 105 కేజీల బరువెక్కాను కానీ ప్రార్ధన ద్వారా నాకన్నీ నార్మల్ రిపోర్టులు వచ్చాయి.

నిర్గ: 15:20 – దేవునికి అసాధ్యమైనదేమైనా కలదా! స్వస్థతనిచ్చే దేవుడే అని అనుభవం ద్వారా తెలిసికొని దేవుని స్తుతించాను. నాకు డయాబిటీస్ కూడా ఆవరించింది జీవితం వడ్డించిన విస్తరికాదు కత్తిమీద సాము వంటిది నా పూర్తి పేరు చంద్రబాబు నన్ను చాలా ఆప్యాయతతో ప్రేమించువాడు నా పేరు దివ్యవాణిగా చెలామణి అయింది.

అపొ: 1:8

క్రీస్తు కొరకు సాక్షిగా ఉండాలని కోరాను నా అందము, తలాంతులు గతంలో లోకం కోసమే వాడాను నీవే నాకీ పరిస్థితి అనుమతించి విలువైన దేవుని వెదికే ధన్యత లభించిందని స్తుతిస్తాను. నాకు ఆపరేషన్ చేసారు 8–10 లక్షలు ఖర్చు చేసాను. కన్నీటితో ప్రార్థించాను. నాకు బ్యాంకులో సొమ్ము లేదు. అద్భుత స్వస్థత ప్రార్దన మరియు ఆపరేషన్ ద్వారా లభించింది. నాకు గతంలో సినిమా ఛాన్సు యిచ్చినవారే మరాలా యిస్తామని ఆఫర్లు వచ్చాయి. తామర పూవు మలినము అంటదు చేపకు నీటి ఉప్పు అంటదు అని భావించి సినిమాలు చేయసాగాను.

నాకు కావలసిన ఆత్మీయ ఆహారము ఏనాటికానాడు మందిరములో లభించేది ఏ పాట నాకవసరమో అది లభించాలి ఏ మాట కావాలో అది దొరికేవి నా పోరాటాలలో దేవుని చిత్తము ప్రార్ధన ద్వారా సమసిపోయే ధన్యత లభించేది. నా జీవితంలో సినిమాలు చేయనా వద్దా అని ప్రార్ధిస్తూ మందిరానికి వెళ్ళాను జయపాల్ గారికి పన్ను ఆపరేషన్ వలన నోరు సరిగ్గా లేక మాట్లాడలేని స్థితిలో నుండి కూడా ఒకే ఒక మాట చెప్పారు. అంకుశము వలె నా హృదయాన్ని సూటిగా తాకింది.

“అతిశయించువాడు కేవలము సిలువను బట్టి మాత్రమే అతిశయించాలి. ఆ రోజు వినయంతో మోకరించి నన్ను నేను సమర్పణ చేసికున్నాను. ఎన్నో శోదనలని ఎదుర్కొన్నాను. నేను వెళ్ళు మార్గము యేసయ్యకు తెలుసు అని గ్రహించి అంచెలంచలుగా ప్రభువు ప్రేమలో విశ్వాసంతో స్థిరపడ్డాను. అనేక ప్రార్దనా సమావేశాల్లో రూ. 10,000/–లు చందా కడితే స్వస్తత లభిస్తుందనియు వివాహము జరుగుతుందని తెలుపుట వ్యర్ధము. కట్టలేని వారి పరిస్థితి ఏమి? క్రైస్తవులకే దేవుడు పరిమితము కాదు సమీపస్తులకే దేవుడనా,

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

దూరస్తులకు కానా? అని దేవుడే తెలుపుచున్నారు. నిజ దేవుడు క్రీస్తు ఆయన రక్షణము వ్యాధులు రూపు మాపుటలో తృప్తి పడరాదు. ఆత్మీయ స్థితి గ్రహించి పరలోకం చేరు ధన్యత పొందాలి. రుతువుల ప్రకారము ఆశీర్వారాలు దేవుడే యిస్తారు. ఎన్నో శోధనలలో డబ్బు ఎరగా చూపినను క్రీస్తులో అంటుకట్టబడాలి నిలచి ఫలించాలని నిర్ణయించుకున్నాను. పిల్లలు చదువులో బలహీనులైనప్పుడు ట్యూషన్ పెడతాము. వాక్యం ద్వారా ఆత్మకు ఆరోగ్యమ కల్గించే పాస్టర్ల వాక్యము, బైబిలు ధ్యానం నాకు సహకరించాయి.

ఆ రోజుల్లో రాజబాబు అన్నయ్య నన్ను ఆత్మీయంగా బలపరిచారు. నన్ను పాస్టరమ్మ, సినిమా అమ్మాయి అని పిలిచేవారు. జీవితమంతా కాచి వడపోస్తే నాకర్థమైన దేమనగా ప్రేమ, కృప, శత్రువును ప్రేమించుట యివే కావాలి. నా ఇంటర్వ్యూ కరచాలనంలో ఎన్నో ప్రశ్నలు వేస్తే నా జవాబులు ఆనందన్నిచ్చాయన్నారు. క్రైస్తవ మార్గము ఇరుకు మార్గము. అమ్మ నాకు ఎన్నో జీవిత విలువలు, పద్ధతులు నేర్పారు. కుటుంబాన్ని చక్కదిద్దుకొని ప్రేమించాలని నేర్పింది. పరిశుద్ధత పొందాలంటే ఈ యిరుకు మార్గాలు తప్పవు. ఆశతో అడిగిన బిడ్డకు తల్లి లడ్డూ యిచ్చునట్లు అడిగి అన్నీ పొందుకోవాలి. ఈ నమ్మకం వలన చాలా ఒత్తిడులు, విమర్శలు ఎదుర్కొన్నాను. నేనిప్పుడు క్రీస్తుకు నమ్మకమైన దాసురాలిని. నేనే మార్గం, సత్యం, జీవమని చెప్పిన యేసు నా ఆదర్శం, నా గమ్యం ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సర్వలోకానికి వెళ్ళి సువార్త ప్రకటించమన్నారు. నిజ దేవుని తెలుసుకోవాలంటే సృష్టిని, సృష్టికర్తను కనుగొనుట అవసరము.

క్రీస్తు విమోచించినవారే క్రీస్తు మార్గంలో నడుస్తారు. ఆయన ఆకర్షించినపుడే ఆయన రాయబారిగా ఎన్నుకొని నడిపించి ప్రేమిస్తారు. మనలో పరిశుద్ధాత్మ ఉంటే పాపము తాకదు. ఆయన వాక్కు ప్రభావము గలది. సిలువయందే అతిశయించాలని సినిమాలు మానుకున్నాను. ప్రతి వ్యక్తికి శరీరం కాన్నా ఆత్మ చాలా విలువైనది. ప్రశస్థమైన ఆత్మకు చావులేదు. నన్ను ఆత్మలను పట్టు జాలరిగా ఉండాలన్నారు.

నన్ను మతంలోకి దిగారా? పుచ్చుకున్నారా? అని ప్రశ్నించారు

నేనయితే సరియైన నిజము కనుగొన్నాను. క్రీస్తు నిజ దేవుడని తెలిసికొని రుచి చూసి ఎరిగానన్నాను. మతం గూర్చి మీ ఆలోచన ఏమి? అని నన్ను ప్రశ్నించారు. 6 నెలల పిల్లలకు బలవంతంగా పాలు త్రాగించగమా? ఊసేస్తారు కదా! ఎందరో వేదాలలో క్రీస్తును దాచారు. నిజం తెలిసాక తల్లిని నా తల్లి అని చెప్పుకోడానికి మనస్సాక్షి అవసరత లేదు తప్పక ఒప్పుకుంటాము.

Remove Watermark Now

సముద్రాన్ని త్రవ్వగలమా?

ఆయన జ్ఞానాన్ని గ్రహించలేము క్రీస్తు శకం అని అందరమూ అంటున్నాము బుద్ధుని శకము, రాముని శకము అనుట లేదెందుకు? నేను నమ్మిన క్రీస్తు ఏ పాపం లేనివాడు ఒక గొప్ప వ్యక్తిని చూడాలంటే మెడికేటర్ కావాలి. ఆయనే క్రీస్తు నేను చాలా రిజర్వుడగా ఉంటే పొగరు పిల్ల అనేవారు యదార్థవాది లోక విరోధి కదా! కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడే అలవాటు నాది. ప్రతి రంగంలో పాపము ఉంది పాపము అంటకుండా జీవించానని సాక్ష్యమిస్తాను.

నా భర్తగారి పేరు దేవానంద్ మద్రాసులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు చాలా మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి మాకు చాలా ఆనందమైన కుటుంబం ప్రభువిచ్చారు. నా భర్త నా సేవకెట్టి ఆటంకము చేయరు నేను క్రీస్తు సువార్త ప్రకటిస్తూ సాక్షిగా జీవిస్తూ క్రీస్తుతో ఆనందిస్తున్నాను. నా యీ సాక్ష్యము మీకు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తుందని నా ప్రార్థన ప్రభువు కృప సదా మనతో ఉండుగాక ఆమెన్..

"రుచి చూసి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు"

iSkysoft

## 17. సిలువ శ్రమలు ద్వారా కనపరచుకొని నన్ను రక్షించారు

**చిలువూరి రమేష్ –A P S(D.I.G)**



వాగ్దయి 2:23

" నేను నిన్ను ఏర్పరచుకున్నాను కనుక ఆ దినము నేను నిన్ను తీసికొని ముద్ర ఉంగరముగా చేరును",

**పరిచయము :-**

ప్రభుని ప్రతి పరిశుద్ధ నామములో మీకు శుభములు. నా పేరు రమేష్ బాబు. క్రైస్తవ కుటుంబములోనే జన్మించాను. మాది పాత గుంటూరు, ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యాభ్యాసం గడిచింది. మా నాన్న గారు శ్రీ నాగభూషణం గారు, అమ్మ దీనాగ్రేసమ్మ. మధ్య తరగతి కుటుంబంలో జన్మించాను. పది మందిలో నాల్గవ సంతానంగా పెరిగాను. కాలేజీ చదువు అంతా ఆంధ్రా క్రైస్తవ కళాశాలలోనే గడిచింది. యుక్త వయస్సులో

జి. జోసెఫ్ గారి కుమార్తె హేమలతతో వివాహము జరిగింది. Remove Watermark Now ఉద్యోగము లేనందున యిబ్బందుల పాలయ్యాను. నా భార్య ప్రార్ధనా, జీవితము ఆమె ప్రోత్సాహము, నా తల్లి దండ్రుల ప్రార్ధనా ఫలితంగా నేను స్థిరపడ్డాను. వారి అచంచల విశ్వాసము కన్నీటి ప్రార్ధనా ఫలితంగా అద్భుతాలు చూచాను. చివరకు 1977 వ సంవత్సరంలో పోలీస్ డిపార్టుమెంటులో ఉద్యోగం వచ్చింది.

నా జీవితాన్ని మహిమగల జీవాధిపతి యేసయ్య ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడిని ఇచ్చి దీవించారు. డి.ఐ.జి. గా మంచి హెూదానిచ్చారు. హైదరాబాదులో స్థిరపర్చారు. ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలు దర్శిస్తూ వారి విధులను పరామర్శిస్తూ కొన్నిసార్లు తనిఖీ చేయు పనులు నిర్వహించవలసి వచ్చేది.

**2. ప్రమాదమెదుర్కొనుట :**

ఒక రోజు హైదరాబాదు నుండి ఖమ్మంలోనున్న సంస్థను తనిఖీ చేయు విధి నిర్వహణలో పనిపూర్తి చేసికొని తిరిగి వచ్చు సమయంలో నా కారు నడిపే డ్రయివరుకు నిద్ర వస్తుందని గుర్తించాను. వాంతులు కూడ అతనిని బాధించుట గమనించి నేను ఆ కారు డ్రయివ్ చేయుటకు పూనుకున్నాను. సూర్యాపేట వరకు 1 గంట నేను డ్రయివ్ చేసి డ్రయివరుకు విశ్రాంతి నివ్వదలిచాను. నేను స్టీరింగు తీసికొన్న సమయంలో నేను ఏదో మరణ కూపంలోకి పయనిస్తున్న అనుభూతి కల్గింది. అకస్మాత్తుగా కార్లు దొర్లుచూ ఒక పెద్ద చెట్టును ఢీకొన్నదని తెలిపారు. నాకు స్పృహలేదు. కోమాకు చేరాను.

నా వెనుక నలుగురు వ్యక్తులు డ్రయివరుతో సహా 5 మందికి స్వల్ప గాయాలు తగిలాయి. నాకు మేజరు గాయాలు కల్గి రక్తపు మడుగులో మాంసపు ముద్దవలె కోమాలో పడి వున్నాను. గవర్నమెంటు వారి కన్నా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వారు ప్రత్యేక శ్రద్ధ తీసికొనగలరని ఆశించి అక్కడ ప్రధమ చికిత్స చేయించారు. ఆ సమయంలో నేను పూర్తిగా రక్తంలో మునిగి పోయి వున్న సమయంలో నా దేవాది దేవుడు నాతో సన్నిహిత సంబంధము ఏర్పరచుకొనుటకు యిష్టపడి నేను శ్రమనొందుట మేలుగా ఎంచి తన శ్రమలను గుర్తు చేయుటకై రక్తములో మునిగిన నేను రక్తసిక్తమైన శరీరంలో మూడు మేకుల ఆధారంతో సిలువపై వ్రేలాడు క్రీస్తును ఆ సమయములో ఆత్మ ద్వారా దర్శించాను. నా శరీర స్థితి నాకు తెలియలేదు. క్రీస్తు ఆప్యాయతలో జాలిలో దీనంగా చూస్తున్న చూపులో నాకు ఆ శ్రమల భారం తెలిసికోగల్గాను. గతంలో నేను చేసిన ప్రతి పాపము నా ముందు నిలిచింది. నాకు యీ బాహ్య లోకానికి దూరంగా వెళ్ళిపోతున్నట్లు తెలుస్తుంది.

Remove Watermark Now

"ప్రభువా, నేను మరణానికి అతి చేరువగా నున్నాను. నీవు దయతో నన్ను బ్రతికించినచో నేను, నా కుటుంబము సదా నీకు నమ్మకమైన సాక్షులుగా జీవించగలమని నీతో శపథము చేస్తున్నాను. నాపై దయ చూపించు" అని భారంతో ప్రార్థించాను. ఆయన చల్లని సర్వతోనే నాకు స్పృహ వచ్చింది. ఆ తర్వాత నా బాహ్య శరీరానికి ప్రథమ చికిత్స ఆరంభమయింది.

నా ముఖం నిండా గాజు పెంకులు గ్రుచ్చుకొని గాయాలయ్యాయి. నా కేమయింది? నే నెక్కడ వున్నానని ప్రశ్నించాను. తక్షణము ఖమ్మము నుండి ఎస్.పి. గారు పరామర్శించుటకు వచ్చారు. కడుపులో భాగాలు బాగా దెబ్బతిని వుండవచ్చునని డాక్టర్లు తెల్పారు. వెంటనే హైదరాబాదు తరలించాలని తెల్పారు. ఎస్.పి. గారు అంబులెన్స్ అరెంజి చేశారు. ఒక డాక్టరును కూడా తోడుగా నుంచి నన్ను గమనించుకోవాలన్నారు. సిలైను ఎక్కించారు. కడుపు ఉబ్బరం చూసి కాస్త భయపడుట నాకు తెలుస్తూనే ఉంది. సూర్యాపేటలో మెడికల్ షాపులో ఇంజక్షన్లు కొనాలని దిగారు. నాతో పనిచేసే సిబ్బంది అక్కడికి చేరారు. ప్రాణాపాయంలో నున్నానని అందరూ గ్రహించి చాల విచారపడ్డారు. నా ప్రమాద పరిస్థితి తెలిస్తే నా భార్య పిల్లలు చాల ఖంగారు పడి ఏడుస్తారని వారికి తెలుపకండి అని తెల్పిననూ ఆ రోజు టివి వార్తలలో కూడా అందరికీ నా ప్రమాదము గురించి తెలిసిపోయింది. నన్ను పెద్ద ఆస్పత్రికి తరలించగా ఆపరేషన్ చేయాలన్నారు. నా భార్య సంతకము అనుమతిగా కావాలన్నారు. కడుపు తెరచి గమనించి చూచారు. చిన్న ప్రేగులు బాగా దెబ్బతిన్నాయి వాటిలో 2 1/2 అడుగులు చితికి పోయిన భాగాన్ని ఆపరేషన్‌లో తొలగించేసారు. పెద్ద ప్రేగు కూడా 1 1/2 అడుగులు తీసి వేయుట అత్యవసరమన్నారు. నా కడుపు యీ లోపాలను దృష్టిలో వుంచుకొని ఒక అవుట్‌లెట్ సంచి ఎడమ భాగంలో అమర్చాలని తీర్మానించారు.

iSkysoft

ఆ సంచివల్ల పోలీసు ఆఫీసరుగా బెల్టు వుంచుటకు యూనిఫారము ధరించుటకు చాలా యిబ్బందికరమని తలంచి సాధారణ స్థితిలోనే ఆపరేషను కొనసాగించారు. ఒక వేళ మూడు రోజులు గమనించి అవసరమయితే మరలా ఆపరేషన్ చేసి సంచి అమర్చవచ్చునని నిర్ణయించేసారు. ప్రభువు నన్ను దర్శించి, నా దీన ప్రార్థన ఆలకించారు. నా కేమీ అతి ప్రమాదకరమైన స్థితి రానేరదని ఎందుకనో చాలా విశ్వాసంతో ప్రార్థించుకుంటునే ఉన్నాను. నా భార్య నా స్వకీయులు చర్చి వారంతా నిరవధికంగా అవిరామంగా అకుంఠిత దీక్షతో స్వస్థత ప్రార్థనలు చేస్తూనే వున్నారు. సరిగ్గా 3 రోజుల

Remove Watermark Now

తర్వాత గమనిస్తే అంతా సవ్యంగా వుంది. సాధారణంగా ఈ ఆపరేషన్ చేసాక 60% మాత్రమే బ్రతుకుట సాధ్యమని చెప్పిన వారు ఆశ్చర్య పడునట్లుగా నా జీవితంలో గొప్ప అద్భుతాన్ని చేసారు. గతంవలె భోజనము చేయలేనని భయం కల్గించారు. ఎందు వలననగా పెద్ద ప్రేగులు, చిన్న ప్రేగులలో కొన్ని భాగాలు తీసివేసారు అనియు, రక్తము చాలా కోల్పోయాననియు, బలహీనస్థితిలో నుండగలనని భావించారు. దూకుట, పరిగెత్తుట, వ్యాయామము చేయుట మానమన్నారు. కానీ నా దేవుడు నాకు అధిక శక్తి సంపన్నుడు గనుక నన్ను శక్తితో నింపారు.

అచంచల విశ్వాసముతో నా విశ్వాస యాత్ర కొనసాగించాను. నా శరీరంలో లోపలి భాగాలన్నీ బలహీనస్థితిలో నుండగా నన్ను అతి జాగ్రత్తలు తీసికోవాలని తీవ్రంగా హెచ్చరించారు. నాకు ఆ తర్వాత ఏ సమస్యయైనను నా దరి చేరలేదు. ప్రస్తుతము నాకు జరిగిన ప్రమాదము 8 సంవత్సరములు క్రితము గనుక ఈ కాలంలో నేను చాల సామాన్య వ్యక్తివలే మునుపటి ఆరోగ్యముతో ప్రతి పని ఆటంకాలు లేక కొనసాగించాను. కనీసము పోలీసు ఉద్యోగంలో సెలక్షను చేయుటకు పరీక్షగా 5 కిలోమీటర్లయినా పరిగెత్తించి ఎన్నుకుంటారు. 15 నిమిషాల్లో ముగించాలి. నేను అవలీలగా 20 కిలోమీటర్లు పరుగెత్తగలను. నాకు నేటికి 58 సంవత్సరాల వయస్సుంది. 9 మంది మనమ సంతతిని దేవుడిచ్చారు. టెన్నీసు ఆడుట, వ్యాయామము చేయుట ఉద్యోగ ధర్మాన్ని సక్రముగా కొనసాగించు ధన్యత నేను నమ్మిన మహిమగల దేవుడు దయతో నా కిచ్చి ఆశీర్వదించారు. నన్ను ఆయన ప్రేమకు సాక్షిగా నిలిపారు. తిరిగి నా భార్య కుటుంబము మంచి ఉద్యోగాన్ని ప్రసాదించారు.

బ్రహ్మాజీ "మేషక్" అను క్రొత్త పేరు ధరించి తన కుమారుని సువార్త పరిచర్యలలో కూడా సహాయపడేవారు. నతానియేలు గారి విశ్వాసజీవితంలో యోబు భక్తుడు పొందిన, అపొస్తలుడైన పౌలు అనుభవించిన శ్రమలు లాంటి శ్రమలు గుత్తులు గుత్తులుగా వచ్చి గాయపర్చేవి. అయినను నిరుత్సాహపడక, పౌలు భక్తునివలె వాటిని ఛేదించి, అధికమించి తన విశ్వాస ప్రస్థానములో ముందుకు సాగిపోయేవారు. "మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" (రోమా 8:18). సువార్తను గ్రామాలలో ప్రకటించినప్పుడు ఎంతో వ్యతిరేకతను, తిరస్కారాన్ని ఎదుర్కొన్నారు. తరచుగా బొండలో బంధింపబడే శిక్షకు గురైయ్యేవారు (మురమండ, కాలేరు, శుభద్రపురం గ్రామాలలో). ఆస్థితిలో ఆహారమందించుటకు వచ్చిన ప్రియులకు అనుమతుండేది కాదు. ఆ శిక్ష అనుభవిస్తూ కీర్తనలు రచించి పాడేవారు. ఆయన దైవభక్తి,

Remove Watermark Now

సువార్త పరిచర్యపట్ల ఆసక్తి విదేశీ మిషనెరీలనే అబ్బురపరచేవి. ఆయన గొప్ప కీర్తనకారుడు. ఇరువది మూడు భక్తి గీతములు రచించి క్రైస్తవ సాహిత్యాన్ని సుసంపన్నం చేసారు. వాటిలో "దేవుని ప్రేమ యిదిగో జనులారా భావంబున దెలియరే కేవలము నమ్ముకొనిన పరలోక- జీవంబు మనకబ్బును." చాలా ప్రసిద్ధి పొందింది. ఆయన రచించిన మరోకీర్తన "అయ్యా నా యేసిదేమి శిలువగొని - పొయ్యే దేటికి స్వామి-అయ్యో యీ శిలువ నీవు -మొయ్యనీ ప్రేమేగాక- వెయ్యేళ్లుదల పోసిన- ఏమి తోచదు మాకు" చాలా పెద్ద గీతము ఈ కీర్తనలో అరువది ఏడు చరణములు గలవు. ఇదొక కావ్య కీర్తన అని చెప్పాలి. ఇది బైబిలు సారాంశమంతటిని, దేవుడు సంకల్పించిన రక్షణ చరిత్ర నంతటిని పూస గుచ్చినట్టు ప్రకాశవంతంగా ప్రతిబింబిస్తుంది.

నతానియేలుగారి తండ్రి బ్రహ్మోజీ, వ్యవసాయదారుడు నిష్ట కలిగిన రామభక్తుడు. అట్టి రామభక్తుని ప్రథమ భార్యపుత్రుడు నతానియేలుగారు. 1839వ సంవత్సరము మల్లావరములో జన్మించారు. మల్లావరము కోటిపల్లి దగ్గర ఉంది (తూర్పు గోదావరి జిల్లా) నతానియేలు గారు తల్లిదండ్రుల పట్ల వినయ భయభక్తులో మెలిగేవారు. ఆయనకు జ్ఞాపకశక్తి విశేషంగా ఉండేది. (నాలుగు సువార్తలు ఆయనకు కంఠస్థమని చెప్పుకునేవారు). పాఠశాల విద్యాభ్యాసము ప్రాథమిక విద్యతోనే ముగిసిందని చెబుతారు. అయినను, తెలుగు భాష నుడికారములో మంచి పట్టు సాధించి, రక్షణ సువార్తను గూర్చి లోతైన అవగాహన పొంది, ప్రకటనలో సృజనాత్మకతను కనుపరిచారు. పరిశుద్ధాత్మ సహాయముతో ప్రతిభ, ప్రావీణ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారు (నిర్గమ 31:1-6). పన్నెండు సంవత్సరాలు రాగానే ఆయన రామ కీర్తనలు, పాండవ కథలు, గ్రామ దేవతల పాటలు శ్రావ్యంగా పాడేవారు.

ధవళేశ్వరములో ఆనకట్ట నిర్మాణంలో పని చేయుటకు బ్రహ్మోజీ తన కుమారుడైన నతానియేలుతో వెళ్లి అక్కడ కొన్ని సంవత్సరాలు ఆ పనిలో కొనసాగారు. కొందరు మిషనెరీలు ఆనకట్ట కులీలకు సువార్తను బోధించేవారు. ఆక్రమంలో కూలీలలో కొందరు (దేవుడు ఏర్పరచినవారు) నమ్మారు. ఆ సమయంలోనే నతానియేలుగారు కొందరి సువార్త బోధలకు, విశ్వాసుల సాక్ష్యాలకు ప్రభావితుడై క్రీస్తువైపు ఆకర్షింపబడ్డారు. తన తండ్రి చేసిన ఆనకట్ట పని ఆ కుటుంబానికి ఆశీర్వాద గని అయ్యింది. (సువార్తతో పరియం వల్ల) క్రీస్తును ఆరాధించుటకు రాజమండ్రిలో ఉన్న గుడికి క్రమంగా వెళ్లేవారు. అక్కడే ఒక మిషనెరీ యొద్ద ఆరు నెలలు వేద విద్యనభ్యసించి, 1862వ సంవత్సరములో

iSkysoft

Remove Watermark Now

నతానియేలు గారు, ఆయన సతీమణి (ఎలిజబెతమ్మ) లూథరస్ సంఘములో బాప్తిస్మము పొందారు. అప్పటినుండి మడమ తిప్పని యోధుడిలా అకుంఠిత సంకల్పముతో 'మనుష్యులను పట్టుజాలరు"గా పయనమై సువార్త సేవలో ముందుకు సాగారు. సుమారు యాభై సంవత్సరాలు సువార్త పరిచర్యలో శ్రమించి, క్రీస్తుకు గొప్ప సాక్షిగా నిలిచారు. ఎందరో అన్యులను ప్రభావితం చేసారు.

నతానియేలుగారి సువార్త వ్యూహాలు సృజనాత్మకంగా ఉండేవి. ఆయన ఒక ప్రయాణికునివలె ఎప్పుడు కాలినడక మీదనే సువార్త సంచారము చేసేవారు. హైందవులు నిర్వహించే తీర్థాలకు పోటెత్తిన ప్రభువు వాక్యము ప్రకటించాలని, ప్రతీ తీర్థానికి హాజరౌతూ అక్కడున్న అన్యులకు సువార్తను పాటల ద్వారా, ప్రసంగాల ద్వారా తెలియచేసేవారు. ఎంత వ్యతిరేకత, హేళనలు ఎదుర్కొన్నా వెనుతిరిగేవారు కారు. కొన్నిసార్లు సువార్త ప్రయాణం మీద వెళ్లి ఒకటి, రెండు నెలలవరకు ఇంటికి తిరిగి వచ్చేవారు కారు. అంత వరకు తనకు కావలసిన సామాగ్రి తనతో కూడా తీసుకొని పోయేవారు. కావడి మోసే మనిషి యీ ప్రయాణాలలో తనతో కూడా ఉండేవాడు.

iSkysoft

దేవుని పనుల నిమిత్తము నతానియేలు గారి సిద్ధపాటు ఎంత గొప్పది! రెండు మూడు దినాలకు ముందే తీర్థం జరుగు చోటికి పోయి, పందిళ్ళు వేయించి సువార్తకులందరికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేవారు. కోటి పల్లి, వానపల్లి, వాడపల్లి, అంతర్వేది మొదలైనవి నతానియేలుగారు ఎంచుకున్న సువార్త దండయాత్ర స్థలాలు. కఠిన ప్రశ్నలు వేసే అన్యులకు చాకచక్యంగా జవాబులిచ్చేవారు. ఎలాటి చిక్క ప్రశ్నలనైనా, జ్ఞానయుక్తమైన ఉపమానాలతో బైబిలు, భగవద్గీత, భాగవతము మొదలైన గ్రంథాల వివరణలతో ధీటైన సమాధానాలిచ్చేవారు (1రాజులు 10:3). అటువంటి నైపుణ్యము నేటి సువార్తికులు ప్రదర్శిస్తే ఫలితాలు పుష్కలం, ఆత్మల సంపాదన అగణితం కదా!

క్రైస్తవుడుగా మారిన తరువాత తన తల్లిదండ్రుల యింటికి వెళ్ళడం తగ్గించి, కాలేరు గ్రామంలో నివాసముంటున్న తన అక్కగారైన అచ్చమ్మవారి ఇంటికి వెళ్లడానికే యిష్టపడేవారు. అక్కడ ఆయన సువార్త పరిచర్యవలన ఆమెకు కూడా శ్రమలు తప్పలేదు. "క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రతుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు" (2 తిమోతి 3:12). కాలేరు గ్రామానికి దగ్గరలో వున్న శుభద్రపురం అనే గ్రామములో స్థిరపడి తన యింటి వద్దనే ఒక సంఘాన్ని నిర్వహించి, కాపరిగా సేవలందించారు. ప్రతిరోజు కుటుంబ ప్రార్థన విధిగా నిర్వహించేవారు.

Remove Watermark Now

చదువుకొన్న ప్రతి కుటుంబ ప్రార్ధన విధిగా నిర్వహించేవారు. చదువుకొన్న ప్రతి కుటుంబ సభ్యుని చేతిలో బైబిలు ఉండేది. కుటుంబ ప్రార్ధనలు కుటుంబానంతటిని రక్షణ వెలుగులో ఎదగడానికి దోహదపడ్డాయి. సంపన్న స్థితి మరియు ఆర్థికలేమి కూడా ఆ కుటుంబం అనుభవించింది. కలిమిలో గొప్ప దాతృత్వము చూపించారు, లేమిలో కూడా దాక్షిణ్యము తగ్గలేదు. వృద్ధాప్యములోనూ, వయసు పడమట వైపు వాలుతున్నా, ఏళ్లు ముదిరినా కీళ్లు కదలినా, చుట్టు ప్రక్కల గ్రామాలలో సువార్త సేవ చేయడానికి క్రమం వెళ్లేవారు. సువార్తను ప్రకటించాలనే ఆకాంక్ష ఆరిపోలేదు. (1కొరింథీ 9:16) కులతత్వము, కుల వివక్ష సమాజములో కిక్కిరిసి ఉన్న ఆరోజులలో ఆయన వావటి కతీతంగా జీవించారు. ప్రభువును నమ్ముకొన్న ఒక బలహీన వర్గ సభ్యుడగు (మోషే) తన యంటిలో ఉంచుకొని ఆదరించారు. నతానియేలు గారి కుమారుని పెండ్లి విందుకు రావడానికి ఆయన బంధుమిత్రులు మోషేను బైటకు తోలివేయాలని షరతు పెట్టారు. అయితే ఆ షరతుకు ససేమిరా ఒప్పుకొనక మోషేను త్రోసివేయలేదు.

ఆ శుభసందర్భంలో వారి తిరస్కారము వలన కలిగిన నష్టాన్ని భరించడానికే ఇష్టపడ్డారు. నేటి క్రైస్తవ సంఘాలలో కులతత్వం, ఇంకా బలంగా ఉంది. నిమ్నజాతి క్రైస్తవులని, ఉన్నతజాతి క్రైస్తవులని సంఘాలలో విభేదాలు గూడు కట్టుకుంటున్నాయి, చాలా శోచనీయం ఈవిషయంలో నతానిఏలు గారు ప్రదర్శించిన క్రీస్తు మనస్సు సంఘాలకు కనువిప్పు కలగాలి. యీ భక్తుని జీవితశైలి నుండి విశ్వాసులు అనేక ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకొనగలరు దేవుని కార్యాల కొరకు సంపూర్ణ సిద్ధపాటు, క్రియాశీలకంగా జీవించుట, తలాంతులను దేవుని మహిమార్ధమై ఉపయోగించుట, వ్యూహాత్మకంగా సువార్త సేవ చేయుట, తోబుట్టువులు బంధువుల రక్షణ కొరకు ప్రయాసపడుట, దైవజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొనుట మొదలగునవి.

వీరి జీవితం నేటి తరానికి మార్గదర్శకం కావాని ప్రార్థిన. ఆమెన్.

**గొల్లపల్లి శ్యామ్ ప్రసాద్**

iSkysoft

Remove Watermark Now

# 25. కోత విస్తారమేగాని పనివారు కొద్దిగాయున్నారు.

సుశీలా రఘు నాతన్

**పరిచయము :**

మన రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తునామములో మీకు శుభములు. ఆయన నామము అత్యధికమైన ఘనతకు అర్హత గలది. ఈ సాక్ష్యము ద్వారా దేవుని నామాన్ని మహిమపర్చు అవకాశమిచ్చినందుకు ఆదేవుని కృతజ్ఞతతో స్తుతిస్తున్నాను.

నా పేరు సుశీల. నా భర్త పేరు రఘునాధన్. నేను ముగ్గురు బిడ్డల తల్లిగానున్నాను. నందిత (10సం॥), వినేష్ (9సం॥) మరియు నిషిత 6సం॥గా విద్యాభ్యాసము కంప్యూటరు కోర్సులో డిప్లమోపొంది పోస్టుగ్రాడ్యుయేషన్ చదివాను. సివిల్ సర్వీసులో చేరి ఐ.ఎ.ఎస్ పదవి చేరాలనే ఆకాంక్షలో ఉండే దాన్ని కాని క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తర్వాత క్రీస్తు కొరకు రాయబారిగా నుండుట శ్రేష్టమని నిశ్చయిచుకొన్నాను.

మేము స్వంతంగా కంప్యూటర్లలో వ్యాపారాన్ని ఆరంభించాము. అది 10 సంవత్సరాలుగా సవ్యంగాసాగింది. ఆసమయంలో దేవుని పిలుపునందుకొని 2004 సంవత్సరంలో సంపూర్ణసేవార్థము మా జీవితాలను అంకితము చేసికొన్నాము. మరింత స్పష్టంగా దేవుని పరిచర్య ప్రతేకరీతిగా చేయాలని దేవుని చిత్తము గ్రహించాలని ఉపవాసంలో కనిపెట్టిదేవుని స్పష్టమైన నడిపింపు తెలియజేయగా 2008వ సంవత్సరములో సేవార్థము క్రైస్తవ బ్రాహ్మణ సేవా సమితి అనే సంస్థను ఆరంభించాము యీా సంస్థ ఆదర్శ మేమనగా బ్రాహ్మణ సమాజంలో నుండి క్రీస్తును స్వీకరించిన వారు వింతైన బాధలు ఎదుర్కొను అవకాశ మున్నందున వారిని చేరదీసి క్రీస్తులో వారి స్థానమును గుర్తింపజేసి, దేవుని వాక్యము ద్వారా ఆత్మీయ బలాన్నందించి సువార్త బోధించి వారికి ఆధ్యాత్మికంగా స్థైర్యాన్ని కల్గించే సంస్థగా నిలిచింది.

రోమా 10:1

“రక్షణ పొంద వలెనని నాహృదయాభిలాష. వారి విషయమై నేను దేవునికి చేయు ప్రార్థనయై యున్నది.” ఈ వాక్యము మా సంస్థ పరంగా నెరవేర్చాము. పౌలు అన్యజనుల రక్షణార్థము పడిన తపన ప్రయాస మాకు స్ఫూర్తిని ప్రోత్సహాన్నిచ్చింది అది అతని హృదయ ఘోషగా మారింది అందుకు తన వారికి సువార్త అందించాలనే వాంఛలో మేము శ్రద్ధగా కృషి చేయుట కారంభించాము.

iSkysoft

Remove Watermark Now

## నా రక్షణానుభవము

నా బాల్యమంతా కేరళలో నంబూద్రి కుటుంబంలో అన్యునిగా గడిపాను. నేను మా తల్లి దండ్రులకు రెండవ బిడ్డగా జన్మించాను.

మా అగ్రజాతి (కులా చారాలను) బట్టి చాల నిష్టగా విగ్రహారాధనలు చేసేవారంమేము. ఐదుమంది తోబుట్టులము గనుక చాల అప్యాయతలతో పెరిగాము నేను పుట్టిన రోజుల్లో మా యింట్లో చాల కలవరము కల్గింది. ఎందువల ననగా నేను పుట్టిన వెంటనే మానాన్నకు మరణము సంభవిస్తుందని జ్యోతిష్కము ద్వారా పండితులు తెలియ జేసారు. దీనికి పర్యవసానంగా మానాన్న విదేశాలకు వెళ్ళినపుడు మా నాన్న బ్రతికే అవకాముందని కూడా తెల్పారు.

ఆ శాస్త్రాల ఫలితంగా మానాన్న ఆఫీసుకు సెలవుపెట్టి వెళ్ళి కొంతకాలమైన తర్వాత యిల్లు చేరారు. దురదృష్టము వెంటాడిన ఫలితంగా ఆఫీసులో తొందరలు సృష్టించి లాభాలు రాని కారణంగా అనుమానాస్పదస్థితి ఉద్యోగములో కల్గించు శ్రమకు గురి చేసారు. చెడు దినాలనెదుర్కున్నము యీ పరిస్థితులకు నా జన్మమే కారణమని తేల్చారు. బాల్యములో నాపై మోపబడిన అకారణనింద వల్ల నేను చాల కృంగి పోయాను అసలే అతి సున్నితమైన మనస్సున్న నాకు అశాంతి కల్గింది. ప్రతి సంఘటన వెనుక నా జన్మ విధము ఆశీర్వాదకరంగా తక శాపాలు తెచ్చి పెడ్తుందనేవారు. శాపని వృత్తి కొరకు మరి ఎక్కవ పూజలు చేసేవారు. మా నాన్న తన ఉద్యోగ పరిస్థితిలో నిలిపివేసిన కారణమును బట్టి హైకోర్టునకు అప్పీలు చేసారు. దుఃఖకరమైన పరిస్థితిలో నాలో ఆశాజ్యోతిగా నేను చదివే విద్యాలయము ఒక క్రైస్తవ పాఠాశాల ఆదుకొన్నది.

**నేను చదివిన స్కూలు ఆవరణములో బైబీలు వాక్యము గోడపై వ్రాయబడింది**

మత్తయి 11:28

ఈ వాక్యము నా హృదయానికి చాలినంత ఊరట, ఆదరణ కల్గించి, నేనెదుర్కుంటున్న ప్రతి అపసృతిగల సంఘటనలపై విజయాన్ని చేకూర్చేది. మా స్కూలు ఆవరణములో నున్న చర్చిలో ప్రవేశించి ఆప్రశాంతతగల వాతావరణములో నాకు తెలిసిన మంత్రాలు వల్లించుకొనేదానను నాకు సరిగ్గ 9 సంవత్సరాల వయస్సున్నపుడు మాయింటికి బంధువైన ఆంటీ వచ్చింది. మా అమ్మ నన్ను ఆమెకు చూపించి, ఈ బిడ్డ పుట్టినపుడు మా శ్రమలు ఆరంభమయ్యాయని దుఃఖంతో తెల్పింది.

Remove Watermark Now

నాలో తీవ్రమైన ఆవేదన నుండి బాధకలుగగా స్కూల్లో చర్చికి వెళ్ళి నా దుఃఖ భారమంతా యేసుక్రీస్తు సిలువ చెంత చేరి తనివితీరా కన్నీరు కార్చాను. ఆ సిలువ పై వ్రాయబడిన వాక్యం నాకు అత్యంత ఆకర్మణీయంగాను ఆశ్చర్యాన్ని కల్గించింది. "నేను నీ కొరకు మరణించాను" "యేసయ్య నీవు నిజముగా నాకొరకు మరణించావా? నన్ను ఈ ప్రపంచములో ప్రేమించే వారెవరైనా ఉన్నారా? అని కన్నీటితో ప్రార్థిస్తూ ప్రశ్నిస్తున్న ఆక్షణంలో ఒక వింత అను భవాన్ని ఎదుర్కున్నాను.

నా భుజంపై ఆప్యాయతగా తాకిన అనుభూతిని పొందాను. వెంటనే వెనక్కు తిరిగి చూడగా, ఎవరూ కనిపించలేదు. ఆ తర్వాత మెల్లని మధురమైన స్వరంలో "నేను నీ కొరకు ఉన్నాను" అనే మాట వినిపించింది. అద్భుతమైన ఆ అనుభవం నా జీవితంలో అపురూపమైనవి మరపురానిదిగా నిలిచింది. చెప్పనశక్యమైన దివ్యశాంతి నాలో నెలకొన్నది నా హృదయం ఆనందంలో గంతులు వేసింది. నాలో నేను తలంచాను "ఈ క్రైస్తవులు ఆరాధించే దేవుడు గొప్పవాడు" ఈ ఆలోచన ఆనందాన్నిచ్చింది.

నేను పూజించే దేవతల విగ్రహాలన్నిటిలో పాటుగా యేసు పటము సంపాదించి పూజించుటకు నిర్ణయించుకున్నాను గిడియన్లు అనే ప్రత్యేక సంస్థలో విశ్వాసులు స్కూళ్ళులో, ఆస్పత్రిలో అనాధశరణా లయాలలో క్రీస్తు గూర్చి వివరించి బైబిళ్ళను పంచుట పరిపాటి మా స్కూలుకి విచ్చేసిన గిడియన్ బృందమువారు మా తరగతిలో అందరికీ బైబిళ్ళను పంచారు నా చేతికి వచ్చిన బైబిలును వెంటనె కవరు వేసి స్కూలు పేరువుంచి, క్లాసులో చదివే పుస్తకముగా నా యింటిలో నమ్ముతారని రహస్యంగా దాచివుంచాను. స్కూలులో విద్యార్థులంతా పరలోక ప్రార్థన వల్లించుట క్రమమైనందున ఆరోజు వారి చేయు పూజా సమయంలో మంత్రాలతోపాటు పరలోకప్రార్థన వల్లించేవాన్ని చాటుగా బైబిలులో కీర్తనలు చదివినపుడు దావీదు పొందిన ఆదరణ ఆ ప్రార్థన ఆభావాలు నా కొరకేనని నమ్మి నెమ్మదిపొందేదాన్ని. నా బాధలో ఆ వాక్యాలు నాకు నెమ్మది శాంతిని కల్గించాయి. ఆరోజుల్లో మా యింటికి సమీపంలో ఒక పేద క్రైస్తవ బాలుడు నివసించేవాడు. వారియింట్లో లైట్లు లేనందున వీధి దీపాలను చేరి చదువుకొనేవాడు. నాకు జాలి కల్గేది మా నాన్నగారు ఆ కుఱ్ఱవానిని పిలిచి దయతో మాట్లాడి మా యిట్లో అందరిలో చదువు కొమ్మని అనుమతించారు. నేను 9వ తరగతిలో నుండే దాన్ని నాలో క్రీస్తుపట్ల ప్రత్యేక ప్రేమ, ఆసక్తి వున్నట్లు గ్రహించిన ఆ పేద కుఱ్ఱవాడు, అతని పేరు వెస్లీ ఎల్లపుడు ఆనందంగా వుండేవాడు.

iSkysoft

Remove Watermark Now

నేను క్రైస్తవులను గమనించినపుడు వారిపట్ల కాస్త అసూయపడ్డారు. [illegible] ననగా పిలిప్పీ 4:4 వారంతా ఎల్లపుడు ఆనందిచుడి మరలా చెప్పెదను ఆనందించుడి అని పౌలు చెప్పిన విధంగా జీవించనల్గుచూ ప్రేమలో అందరిలో మాట్లాడగలరు.

మా యింట్లో చదువుకొనే అబ్బాయి వెస్లీ నాతో ఒకసారి మాట్లాడుచూ, “నీవు క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించావా” అని ప్రశ్నించగా నాకు ఏమీ అర్ధంకాలేదు. ఎలా అంగీకరించాలి? అని ప్రశ్నించి రక్షణ స్థిరతకై క్రీస్తును ప్రార్ధించుట ఎట్లో, పశ్చాత్తపంతో దేవుని చేరి ఆయన క్షమపొంది, మారుమనస్సు పొందు విధానాలన్నీ తెల్పాడు. నేను వెస్లీ చెపినట్లు అనుసరించగానే అన్య భాషలలో మాట్లాడుట కారంభించాను. గలతి 1:12”.

దైవ వాక్యాధారంగా నాకు రక్షణ ప్రభువిచ్చారనియు, ఆయన యే ఆత్మభిషేకంతో అన్య భాషల వరిమిచ్చి తన బిడ్డగా చేర్చుకున్నరని చెప్పిన వెస్లీ మాటలు చాల సంతోషాన్నిచ్చాయి. గతంలో నాశాప భరితమైన జీవితంలో దేవుడు జ్ఞాపకాలను తొలగించారు. పరిశుద్ధాత్మ నింపుదల ఫలితంగా నాకొక క్రొత్త జీవితముతో పాటుగా, క్రొత్తగా దేవుడు బిడ్డలను ప్రేమించే విశ్వాసులలో ఒకరిగా నిలిచాను. నాకే ఎన్నో దురదృష్ట కరమైన అనుభవాన్నీ ఎదురయ్యాయి ఎందు అని వేదనతో దేవుని ప్రార్ధించాను.

2కొరింథి 7:10– దైవచిత్తాను సారమైన దుఃఖము మారు మనస్సుకు నడిపిస్తుంది. అదే రోజుల్లో మానాన్న 13 సంవత్సరాల తర్వాత కోర్టుకేసులో ఓడిపోయారు. మానాన్న హైకోర్టునుండి సుప్రీము కోర్టుకు వెళ్ళి చాల పోరాటాలు, బాధలు ఎదుర్కున్నారు. మరలా వీటికన్నిటికీ ప్రధమకారణము నీపుట్టుక కేవలము శాపగ్రస్తమైనదని నన్ను మరలా నిందించసాగారు. నాకెందుకో దుఃఖము రాలేదు.గానీ చాల నిబ్బరమైన మనస్సులో దేవుని వాక్య వెలుగులో ఆత్మీయంగా బలపడి చాల ప్రశాంతంగా దేవుని తలస్తూ గడిపేదాన్ని. మా నాన్న ఉద్యోగములో స్థిరత కొరకు భారంతో యేసు నామంలో ప్రార్ధించాను.

నేను ప్రార్ధించిన రీతి ఏదనగా మానాన్న కోల్పోయిన జీతం వడ్డీతో సహా అందుకోవాలి. ఉద్యోగంలో స్థిరతకావాలి యిదేనా పట్టుదలగా యాకోబు వలె ప్రార్ధించాను. సరిగా ఒక సంవత్సరము తర్వాత సుప్రీము కోర్టులో మానాన్న కేసు గెలిచారు. నా ప్రార్ధన ప్రభువు ఆలకించి, నన్ను సిగ్గుపర్చలేదు. నేను కోరినరీతిగా పూర్తి జీతంతోపాటు ఉద్యోగంలో హోదా పెంచేప్రమోషన్ యిచ్చి సంతోషపర్చారు.

Remove Watermark Now

నేను ప్రార్థించినట్లుగా జవాబు పొందుటకు క్రీస్తు ప్రభువేకారణమని నాకు మాత్రమే తెలుసు. ఎవరికీ నాప్రార్థనా జీవితం గూర్చిన అవగాహ లేదు. ఇక నేను నెమ్మదిగా నాతోబుట్టువుకు క్రీస్తు గూర్చి చెపుటికారంభించాను. నాలో విశ్వాసము బాగా అభివృద్ధయింది.

వెంటనే శ్రమ శోధన ఆరంభమయింది ఒకరోజు అనుదిన ధ్యానం చేసే సమయంలో డెయిలీ బ్రెడ్ అనే చిన్నపుస్తకాన్ని నేను చదువుట చూచిన మానాన్నగారు ఉగ్రుడయ్యాడు. నన్ను కొట్టి బాధించుటలో పాటుగా నా పుస్తకాన్ని చింపికాల్చేసారు. క్రైస్తవుల సాహిత్యాన్ని ధైర్యంగా యింటికి తెచ్చి మా కుటుంబ మర్యాద మంట కలిపేస్తున్నావా అని బెదిరించారు. నా విశ్వాసము సడలలేదు, ఆతర్వాత 1995 ఆగస్టు 14వ తేదీనా చిన్న చెల్లిలో కలిగి లిటిల్‌మౌంట్ చెన్నాయిలో నాకాలేజీ విద్యాభ్యాసంలో రెండవ సంవత్సరంలో నీటి బాప్తీస్మమును స్వీకరించాను. నేను సువార్త ప్రకటించుటకు అధైర్యపడక తోటి వారితో క్రీస్తు నాపట్ల చూపుచున్న ఆశ్చర్యకార్యాలను ప్రకటించుట ఆరంభించాను ప్రతి సమస్యలకు క్రీస్తే జవాబని వినేవారిలో చెప్పేదాన్ని.

iskysoft

ఆత్మల భారం నాలో అధికము కాసాగింది నన్ను కలిసికొన్న ప్రతి వారికి క్రీస్తును పరిచయ చేయసాగాను. దైవ రాజ్యములో చేరుటకు ఆసక్తి గలవారు నాపరిచర్య ద్వారా ఎందరో నావలె క్రీస్తు విశ్వాసులుగా మారారు. బైబీలు సత్యాలననుసరించుటవల్ల అవిశ్వాసులతో విజ్జోడుగా నుండరాదన్న సత్యాన్ని అవలంబిస్తూ నావలె రహస్య క్రైస్తవుడు నాకు భర్తగా లభించాలని ప్రార్థించాను. రాత్రి ప్రార్థనను శ్రద్ధగా ఆలకించు దేవుడు నాకు జవాబిచ్చారు.

మత్తయి 9:37

నా భర్తతో నేను కలసి దేవుని కొరకు జత పనివారిగా నుండుటకు నేను కోరిన భర్తతో భక్తిగల విశ్వాసిని భర్తగా అందించి సంతోషపెట్టారు. ఆ తర్వాత క్రమేణా మాతో బుట్టువులు ఒక్కక్కరు క్రీస్తును నమ్మారు వారి పేర్లు శశి, సుజాత, రవి మరియు ప్రియ. వీరు రక్షింపబడుటకు నాకు 15సంవత్సరాల అవిరాంమంగా, అకుంఠిత దీక్షలో చేసిన ప్రార్థన అవసరమయింది. నా శ్రమ ఫలించింది. క్రీస్తు వాగ్దానాలను పట్టుకొని ప్రార్థించి జవాబులు పొందసాగాను.

అపో 16:31–"దేవుని యందు విశ్వాసముంచిన వాడై తన యింటి వారందరితో కూడా ఆనందించెను"

Remove Watermark Now

యిదేనా కుటుంబీకుల రక్షణకై ఆధారపడిన గొప్ప వాగ్దానము. నా తల్లి [illegible] ఏట ప్రభువు నందునిద్రించింది. ఆమె పేరు విజయలక్ష్మి. ఆమె చనిపోవుటకు ముందు నా ప్రభువును స్వంత రక్షకునిగా స్వీకరించింది. నా తండ్రి రక్షకుని నమ్మి ఆయన ముదిమి వయస్సు 70 సంవత్సరముపైగా దాటిననూ దేవుని ప్రేమలో కొనసాగుట నాకత్యంత ఆనందం కల్గిస్తుంది.

నా సోదరులిద్దరూ మెడిల్ యిస్ట్ ప్రాంతంలో ఉద్యోగాలు చేస్తూ దేవుని పరిచర్య కొనసాగిస్తున్నారు ప్రపథమంగా క్రైస్తవ బ్రాహ్మణ సేవా సమితి 52కుటుంబాలతో ఆరంభమయింది. కేవలము 3సంవత్సరాలలో 425కుటుంబాలకు నిలయమయింది.

మా సంస్కృతికి దూరంకాకుండా ప్రార్థించే ఆలయాన్ని నిర్మించాము. గతంలో ఒకసారి నేను ఉన్నత విద్యాభ్యాసంలో నుండగా ఒక సంఘటన సంభవించింది. ఒక పెద్ద వయస్సున్న స్త్రీ మా పొరిగింట్లో నివసిస్తూ ఉండేది ఆమె నన్ను చూచి సూటిగా ప్రశ్నించింది. “అమ్మా నీవు చర్చికి వెళ్తున్నావా? “మాయింట్లో తల్లి దండ్రులకు తెలిసినచో నన్ను బాధించగలరనే భయంతో నెమ్మదిగా తల ఊపి ఒప్పుకున్నాను అమ్మా, నీటి బాప్తీస్మం తీసికున్నావా? అని చెప్పగా ఉప్పొంగిపోయి, నన్ను తన కౌగిలిలోకి చేర్చుకొని ఊపేసింది. నడిరోడ్డులో యి ఉత్సాహం చూచి నేను ఆశ్చర్యపడ్డాను. “ఆమె చెప్పిన దేమనగా అమ్మా, మీ యింటి వారంతా క్రీస్తును నమ్మాలని కొన్ని సంవత్సరాలుగా ప్రార్థిస్తున్నాను. నా ప్రార్థనలకు జవాబు లభించింది. హల్లెలూయా అని తెలిపింది.

కీర్తనలు 126:6

“కన్నీటిలో విత్తువారు సంతోషంలో పంట కోస్తారు” ఒక స్త్రీ మా కుటుంబం కోసం ప్రార్థించగా రక్షణ లభించింది. నాన్న బట్టి ప్రతి ఒక్కరము ప్రార్థన ద్వారా విత్తనాన్ని మెలకెత్తినపుడు కన్నీటిలో కనిపెట్టి వాగ్దానాలపై ఆధారపడినపుడు దేవుడు ప్రార్థనలన్నింటికి జవాబునిచ్చి ఆశీర్వాద కరమైన జవాబులందించి తృప్తి పర్చు దేవుడు మనకున్నాడు మన జీవితా ద్వారా పూర్తిగా ఆయనకే మాహిమ, ఘనత స్తుతి ఆరాధనా సదా చెందును గాక ఆమెన్.

వెదకినను రక్షించివి, వెంబడించగ పిలిచితివి, రోత బ్రతుకును మార్చితివి, నీదు సుతునిగా చేసితివి, నా ప్రాణ నాథుండా, నాకై ప్రాణమిచ్చితివి నేను నీవాడనో యేసు..... ఆమేన్.

Remove Watermark Now

# 26. యేసే మార్గము సత్యముజీవముని నమ్మాను

ఎస్. ముత్తు సామ్రాజ్

యోహాను 14:

నేనే మార్గము సత్యముజీవమునై యున్నాను.

నా పేరు ముత్తు సామ్రాజ్ విగ్రహాలు నమ్మిన కుటుంబములో జన్మించాను. నమ్మిన మతాన్ని ఆశ్రయించి భక్తిలో అన్యుల ఆచారాలన్నీ పాటించాను. మాతాతగారు అమ్మ కూడా ఆ మతాచారాలన్నీ నేర్పించారు.

నేను గమనించిన క్రైస్తవుల జీవితాల్లో క్రీస్తును దేవుడని ప్రార్థిస్తారు. సృష్టికర్తగా నమ్ముతారు. క్రిస్తు సజీవుడనియు మొదటిరాకడలో ఈలోకంలో జీవించి మరణించి తిరిగి లెచాడనియు తిరిగి రెండవరాకడలో వచ్చి తీర్పుతీర్చనైయున్నాడని బోధించుట విన్నాను. నాకయితే క్రైస్తవులంటే అయిష్టతలేదు. క్రైస్తవులను ఎగతాళి చేయుట నాకిష్టముగా ఉండేది. నాతోటివారి సహకారంతో వారిని హింసించేవాడిని. బెదిరించి వారిని హిందూ మతం స్వీకరించమని వొత్తిడిచేసి ప్రయత్నించాను. చివరకు పాస్టరుగారిని చంపాలని నిర్ణయించుకున్నాను. పాపమునకు జీతము మరణమని తర్వాత తెలిసికోగల్గాను. నేను తీసుకున్న నిర్ణయము సరియైనది కానందున, దైవజనులను చంపజూచిన నాకు అకస్మాత్తుగా బలహీనత ఆవరించి చావ సిద్ధమయ్యాను అది నాపాప ఫలితమేనని గ్రహించాను. అందరి దేవుళ్ళకు అరచి ప్రాధేయపడి రక్షింపమని ప్రార్థించాను.

iSkysoft

1984వ సంవత్సరము ప్రపథముగా మద్రాసులలో క్రైస్తవ దేవాలయాన్ని దర్శించాను. వారు ఆరాధన సమయంలో అర్ధవంతమైన పాడిన పాటలు , స్తుతి, నన్ను ఆకర్షించాయి. బైబిలు సంపాదించి దానిలో సారాంశాన్ని క్రైస్తవుల విశ్వాసుల ద్వారా తెలిసికోగల్గాను. క్రీస్తును గూర్చి తెలిసికొని క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను బాప్తీస్మ అనుభవాన్ని పొందాను నా స్వగ్రామంలో నా ప్రక్క గ్రామాలలో నా స్వీయసాక్ష్యాన్ని తెల్పక్రీస్తే నిజమైన దేవుడని ప్రకటించాను

1కొరింథి 12:10 లో తెల్పిన కృపావరాలలను పరిశుద్ధత్మద్వారా పొందుకొని బలమైన క్రీస్తు సాక్షిగా మారాను. చీకటి శక్తుల ప్రభావాన్ని విగ్రహారాదన పాప శాపాలను దూర పర్చుకుని సంపూర్ణ సేవ చేయుటకు నిర్ణయించుకున్నాను

Remove Watermark Now

1989 అక్టోబరు 14తేదీ ఒక సంఘకాపరిగా క్రీస్తు సేవ చేయుటను ప్రారంభించి కొనసాగిస్తున్నాను. క్రీస్తుసేవలో గొప్ప శాంతి వుందని చెప్పగలను చివరిగా క్రీస్తే మాట్లాడు దేవుడు అందరూ క్రీస్తును నమ్మాలనే నా ప్రార్ధన. "ఎల్లపుడు, ఎల్లపుడు సంతోషమే యేసు నాలో కూడా ఉన్నందున." నరుల వలన రక్షణ లేదని గ్రహించాను. సర్వమూ సృష్టించిన దేవుడే నన్ను రక్షించగలడని ఈ అద్భుత సృష్టికి కర్తగా నున్న దేవుడిని మనస్సులోనే తలంచుకొని ప్రార్థించాను.

"ఏ దేవుడు నిజమైనవాడు కాడు సర్వము సృష్టించిన దైవమా, నన్ను రక్షించు అని ప్రార్థించాను. క్రీస్తు సజీవుడైనందున మెల్లని మధుర స్వరంలో నాకు జవాబిచ్చి ఆశ్చర్య పర్చారు. "నేనే యేసును" నేనే వెంటనె నేను హింసించిన క్రైస్తవులు నమ్మిన క్రీస్తును వెంటనె విశ్వసించాను. నాహృదయము పశ్చాత్తపంతోనిండింది. తప్పుచేసానని యేసుతో చెపుకొని క్షమించమని ప్రార్థించాను. నా స్నేహితులద్వారా క్రైస్తవులు ఆరాధించే చర్చిని చేరాను. - మత్తయి 9 :37

# 27. దేవుని వాక్యము నన్ను రక్షించి మంచి క్రైస్తవునిగా మార్చింది

**సౌదప్పన్**

"నీ ధర్మ శాస్త్రము నాకు సంతోషమవ్వని యెడల నా శ్రమయందు నేను నశించియుందును" - కీర్తనలు 119:72

**బాల్యము, పరిచయము :**

నా పేరు సౌదప్పన్ నిష్టగల అన్యుల కుటుంబంలో జన్మించాను. నా బాల్యమంతా నేతపని చేసే పనివానిగా నున్న తండ్రి పని చేసి కుటుంబం పోషించేవాడు. తమిళనాడులో నున్న మారుమూల గ్రామంలో కోయంబత్తూరు పట్టణము సమీపాన తల్లి తండ్రిలో బుట్టువుల ప్రేమతో పెరిగాను. మా నాన్న వృద్ధుడైనందున నేను నేతపని చేస్తూ యింటి భారము భరించేవాడిని. అకస్మాత్తుగా నా తండ్రికి ముక్కులో కేన్సరు వ్యాధి సోకింది.

మంచి ఆస్పత్రిలో చికిత్స పొందాలంటే చాల సొమ్ము అవసరమయినందున మేము చాల చింతలో కృంగిపోయాము ఆరోజుల్లో 2008 జనవరి 28వ తేదీ కొందరు క్రైస్తవ

Remove Watermark Now

విశ్వాసులు, గిడియన్లు, బైబిలు, కరపత్రాలు వీధిల్లో యిళ్ళల్లో పంచేవారు. మేము పేదవారమైనందున సమీపంలో నున్న గవర్నమెంటు ఆస్పత్రిలో మానాన్న కొరకు వైద్యం చేయించుటకు బయట నిలచి మందులు తీసికొనే సమయంలో బైబిలు కరపత్రాలు మాకందరికీ పంచిపెట్టారు. కేవలము యిచ్చి వెళ్ళిపోలేదు గాని క్రీస్తు ఎవరు? ఆయన చేసిన పరిచర్య, ఆయన మరణము పునరుద్ధానం గూర్చి తెల్పి, స్వస్థపర్చే దేవుడు క్రీస్తే, అంతేకాదు సకల వ్యాధులను స్వస్థపర్చువాడు ఆయనే అన్నారు.

ఎంతో ఆదరణ ప్రోత్సాహము నిచ్చిన అపరిచితుల ప్రేమ మమ్ములను ఆకర్షించింది. అసహాయ స్థితిలో నున్న సమయంలో తుఫాను ప్రవాహంలో గడ్డి పూచదొరికితే ఎంత ధైర్యం వస్తుందో ఆరీతిగా ఈ దేవుడు సర్వ శక్తిమంతుడైతే మా వ్యాధి బాగు చేయగలడని ఆశించి మేము క్రీస్తు ప్రేమను స్వీకరించాము. వారు బైబిలు నిచ్చి, మేము ఆర్థికంగా పేదవారని గ్రహించి మాకు బస్సు చార్జీలు కూడా యిచ్చారు. క్రైస్తవులలో క్రీస్తు ప్రేమను అనుభవం ద్వారా చూడగల్గాము.

అనాధలను ప్రేమించే ప్రేమ, కష్టాల్లో ఆదుకొనే ప్రేమ. క్రీస్తు సందేశాలను నమ్మాలని నేర్పింది. యిల్లు చేరగానే వారిచ్చిన కరపత్రాలు, బైబిలు సారాంశమే మైయుంటుందోనని చదువుట ఆరంభించాము క్రీస్తు సందేశాలు మా హృదయాలను సూటిగా తాకాయి. ఎంతో యిష్టత కల్గి ఆసక్తితో చదువుట వల్ల మా జీవితాల్లో నూతన శక్తి ఆవరించింది. క్రీస్తు ఎంత ప్రేమగలవాడోనని కుష్ఠువారిని తాకుట, వ్యభిచారం చేసిన స్త్రీని క్షమించి, శ్రమనుండి తప్పించుట, లాజరును బ్రతికించుట ఆకలితో నున్నవారిని అద్భుతంగా పోషించుట యీ అనుభవాలన్నీ క్రీస్తును అంగీకరించుటకు సహకరించాయి. క్రీస్తు నేర్పిన ప్రార్ధనను నమ్మి, స్వంత భావాలలో స్వంత మాటలలో క్రీస్తును ఆశ్రయించి ప్రార్థించుట కారంబించాము నమ్మిప్రార్థించగా రక్షణ లభిస్తుందని అనుభవంతో వారు కనిపెట్టగా మానాన్నకు అద్భుత స్వస్థత లభించింది. నమ్ముట మీవలనైతే సమస్తము సాధ్యమేకద!

iskysoft

మా నాన్న అద్భుత స్వస్థత గమనించిన మా యింటి వారంతా క్రీస్త్ శక్తి గల దేవుడని విగ్రహాలన్నీ వదలి క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాము. క్రమంగా బైబీలు ధ్యానంలో, ప్రార్థనలో ఎడతెగకసాగిపోయాము. అనుకోని రీతిగా గతంలో బైబీలు నందించి క్రీస్తును పరిచము చేసిన నిడియన్ల బృందము కనిపించారు. వారంతా వీధి ప్రసంగలకై బృందంగా పాటలుపాడుచు దేవుని స్తుతించుట  వారు చూచాము.

Remove Watermark Now

ఆరాధించు చుండగా వారిని దర్శించి చాల అనందంతో మీ పట్ల చూపిన దయను గూర్చి వివరించి సంతోషించాము క్రీస్తు ఏరీతిగా వారికి రక్షించు, అద్భుత స్వస్థతనిచ్చారో తెల్పాము అందరి ముందుగా బహిరంగ సాక్ష్యాన్ని అందించాము. స్థానికంగా మంచి వాక్యపరిచర్య ఆరాధన నందించే మెట్టుపాలాయములో నున్న క్రైస్తవ దేవాలయంలో బాప్తీస్మము ద్వారా సంఘ సభ్యులమై ప్రత్యేక సాక్ష్యానుభవంలో విశ్వాసులుగా సాగిపోతున్నాము. ఎన్నికలేని మమ్ములను దీన దరిద్రులను ఆదరించే క్రీస్తు గొప్ప దేవుడు మాకు ఆరాధ్య దైవము.

ముగింపులో మాపాటయిదే ఆ........ సదాస్తుతించు యేసు రక్షకా యేసురక్షకా, నిన్నే స్తుతింతు రక్షక, నిన్నే స్తుతించు రక్షకా....ఆ..... ఆమెన్.

## 28. నిజదేవుడు క్రీస్తు స్వస్తపర్చువాడని తెలిసికున్నాను.

కపిల్ వేది

యాకోబు 5:15

విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును.

నా పేరు కపిల్‌వేది. నేను పంజాబీ కుటుంములో జన్మించాను. నా మనస్సు నిండా వింత ఆలోచనలు చెలరేగేవి. నేనెందుకీ భూమిలో జన్మించాను? గృహ కలహాల రిత్యా నా కెన్నడూ మనస్సుకు శాంతి లభించేదికాదు. నాకు రాత్రి వేళ నిద్ర పట్టేదికాదు. నా విద్యాభ్యాసాన్ని సరిగ్గా కొనసాగించి చదవలేకపోయే వాడిని, మాయింటి ఆరుబయట నిలిచి నిద్రించేవాడిని, నా తాత అమ్మమ్మ గార్లతో ముచ్చటిస్తూ, ఈ భూమిపై నా ఉనికికి అర్థమేమి? నేనిక్కడ నుండి వచ్చాను? నేనీ బాధలన్నీ భరించుటకు సహకారాని యివ్వమని చర్చించేవాడిని. కనబడని దేవునితో చెప్పుకొని బాధపడేవాడిని. మా నానమ్మ చెప్పినదేమనగా "నీవు దేవుడిచ్చిన బహుమానమే గనుక దిగులుపడకు" అని ధైర్యం చెప్పేవారు.

విద్యాభ్యాస సమయంలో ఒక క్రైస్తవ స్నేహితుడు నా ఆలోచనలన్నీ గుర్తించి యేసుక్రీస్తు మార్గము సత్యము జీవమైయున్నడని తెల్పాడు. ఎలా ప్రార్థించాలో నేర్పించాడు. నేను వినయంతో ప్రార్థించుట ఆరంభించాను. నాకు ప్రార్థించుట సరిగా తెలియదు. గాని, దేవుడీ అవగాహనలో నా దీన మొఱ్ఱను ఆలకించాడు. అప్పట్లో నేను సరిగ్గా 3వ

తరగతిలో నున్నాను. కృంగి విరిగి నలిగిన హృదయాన్ని దేవుడెన్నడూ అలక్ష్యము చేయడు గనుక నన్ను దృష్టించి నాకు తన జవాబు నందించి సంతోషపర్చారు. నేను నా గృహ కలహాలన్నీ సమసిపోవాలని చేసిన ప్రార్ధనలన్నీ దేవుడు ఆలకించి యింటిలో వింతైన అద్భుత శాంతిని ప్రసాదించారు. మానవుని నైజస్వభావమెల్లపుడు మరచి పోవుట గనుక మెల్లగా క్రీస్తును ప్రార్ధించుటకు జాప్యము చేసాను.

నేను మరచినను దేవుడెన్నడు తనను సృష్టించును వారిని మరవువక ప్రేమించువాడు గనుక నన్ను ప్రేమించుట మానలేదు. ఆరోజుల్లో నా తల్లి కిడ్నీ సమస్యలో 8సంవత్సరాలుగా నొప్పితో బాధపడుచూ ఉండేది. నేను యవ్వనములో నున్న కాలమంతా ఆస్పత్రిలో నా తల్లికి పరిచర్య చేస్తూ గడిపేవాడను. ఆరోజుల్లోనే మాయింటి స్నానాలగదిలో నీరు కారుచూ యిబ్బంది కల్గించగా 5సార్లు మరమత్తు చేయించినను సమస్య తీరలేదు. పంపులు బాగుచేయుటకు వచ్చిన వ్యక్తి మా పరిస్థితి గుర్తించి మాయింట్లో పంపులు కారుస్థితి, నా తల్లి అనారోగ్యమునకు ముగింపు రానందున మంచి ఉచిత సలహానిచ్చారు.

సజీవుడైన గొప్ప ప్రభావము గల దేవుడు  యేసుక్రీస్తును ప్రార్ధించినచో మీ కష్టాలన్నీ సమసిపోవును, మీరు ప్రార్ధించండని సలహాయిచ్చాడు. చర్చికి వెళ్ళి క్రైస్తవ విశ్వాసుల సహవాసంతో ప్రార్ధించాలి అని చెప్పిన సలహా విని అందరము ఆ గృహంలో ఆవిశ్వాసిని నిందించి ఆయన సలహాను తృణీకరించాము. యింటి నుండి తరిమి వేసాము. ఆ తర్వాత నా తల్లిని ఆమె బాధను పట్టించుకొనక యిల్లు విడిచి దూరంగా వెళ్ళిపోయాను. నా జీవితం మరింత కష్టాలపాలయ్యింది చీకటిపాట్లకు గురై త్రాగుడు ధూమపానము, గొడవలు దగ్గరయ్యాయి.

వింతైన రీతిగా మానాన్న కాలిపైగాయమునకు స్వస్థత లభించగా నేను ఆఫీసు నుండి యిల్లుచేరినపుడు ఆరోగ్యము ఆనందంగా మానాన్న ప్రేమతో నన్ను పలుకరించి క్రీస్తు తనను స్వస్థపరచినరీతిని వివరించారు. గత 2న్నర సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడిన మా నాన్న 10 రోజుల్లో స్వస్థత పొందిన రీతిని బట్టి నేను కూడా మానాన్న గారు నమ్మిన క్రీస్తును వెంబండిచాలని తలంచి వారు వెళ్ళిన చర్చికి వెళ్ళుట ఆరంభించాను. నా భార్యకు ధయరాయిడ్ వ్యాధి నుండి స్వస్థత లభించింది. నాకు అమ్మాయిని ప్రభువిచ్చారు. ప్రతి ఒక్కరము క్రీస్తును రక్షకునిగా అంగీకరించి ప్రభుని మహిమ పర్చి స్తుతించుచు ఆరాధించుచు వాక్యంలో ప్రార్ధనలో సహవాసంలో సదానిలచి జీవిస్తూ ఆనందిస్తున్నాము. పొరుగువంటి నన్ను దేవుడు చాల ప్రేమించేవారు.

Remove Watermark Now
iskysoft

ఆయన ప్రేమను వర్ణించుటకు నాకు మాటలు చాలవు దే[illegible] కూడా క్రీస్తును ప్రేమించాలని నా కోరిక. అందరినీ ప్రభువు దీవించునుగాక. అమెన్.

Remove Watermark Now

"యేసు స్నేహమే మధురమే, మధురమే మధురమే, నా ఆత్మకు కాపరివి నీవే, నన్నెంతో ప్రేమించి కాచితివే, శోధనలో బాధలలో ఆదరించి బ్రోచితివి. వందనాలు."

## 29. వ్యాధిగ్రస్తులను బాగుచేసి రక్షించు క్రీస్తు నా తల్లి ద్వారా శిక్షానుభవం పొందాను

**ఎలిషా సామ వేదం, శ్రీకాకుళం.**



iSkysoft

ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడుగల తండ్రి సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడెను. – యషయా 9:6

**రక్షణ:**

నా యేసుని నామములో మీకు శుభములు తెలుపుకుంటున్నాను. మాది శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లాలో వుంటుంది నాన్న పని చేసేవారు. నాన్న కో-ఆపరేటివ్ ఆఫీసులో ఉద్యోగి మా అమ్మ క్రాఫ్ట టీచర్‌గా ఒక స్కూలులో పని చేసేది నాన్న పేరు శివరామమూర్తి, తాతగారి పేరు సాంబశివరావుగారు నాకు 18 సంవత్సరాలుగా క్రీస్తు ఎవరో తెలియనివానిగా గడిపాను. క్రీస్తు అనుచరులంటే అస్సలు యిష్టం లేక ద్వేషించేవాడిని క్రైస్తవులు మంచివారు కాదు, వారి దేవుడు కూడా అంతేనని భావించేవాడిని. మాకు ముక్కోటి దేవతలున్నారు. కదా విదేశీయుల మతమైన క్రీస్తును ఆరాధించువారితో ఎందుకు ఏకీభవించాలి? అని వ్యతిరేఖ భావంతో జీవించాను, క్రైస్తవులను హేళన చేస్తూ వారిని బాధ పెట్టేవాడిని. 1990 సం॥లో సంక్రాంతి సమయంలో నాన్న మరణము మమ్ములను ఒంటరివాళ్ళను చేసింది అంత బాధలో నుండు సమయంలో మా అమ్మకు బోదకాలు వ్యాధి సోకింది. దానిని ఏనుగుకాలు అంటారు. చాలా బాధ కల్గించి నడుచుటకు చాలా యిబ్బంది పడేవారు విపరీతమైన వాతవ వలన చాలా బాధ పడేవారు. మేము సంపూర్ణంగా విగ్రహారాధికులమైనందున అసహాయ స్థితిలో మరింత తీవ్రంగా భక్తితో పూజలు చేసేవారము వెంకటేశ్వర్లు, బెజవాడ కనకదుర్గ, నాగ దేవత

Remove Watermark Now

పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేసిననూ మాకెట్టి ఆదరణ లభించలేదు, చివరకు ముస్లిముల దర్గా కూడా దర్శించాము. సూది మంత్రాలు వేయమనగా అది కూడా ఆచరించాము ఎటులైననూ వ్యాధి నివారణ లభించాలని విశ్వప్రయాత్నాలు చేశాము. మా అమ్మ ఉద్యోగంలో తోటి టీచరుగారు అమ్మ పరిస్థితి చూసి బాధపడేది.

ఆమె గతంలో అమ్మ దగ్గర చదువుకున్న విద్యార్థి కావున కాస్త చనువు తీసుకొని "టీచర్‌గారు అన్ని విధాలుగా ప్రయత్నించి అలసిపోయారు, క్రీస్తు మేము నమ్మిన దైవం, సర్వ శక్తి గలవాడు, వ్యాధిగ్రస్తులను స్వస్థ పర్చువాడు కావున మీరు నమ్మితే గొప్ప రక్షణను పొందగలరనే నిరీక్షణ నాలో ఉంది అని ధైర్యంగా తెల్పింది, క్రైస్తువులన్నా, వారి దేవుడన్నా చిన్న చూపుండే మా అమ్మకు చాలా కోపం వచ్చింది తనకు నెమ్మది లభించదనే నిరాశతో ఆత్మహత్యా ప్రయత్నం చేసి విరమించింది.

క్రైస్తువులు ఆరాధించే చర్చి ఆమె పని చేస్తున్న స్కూలునకు ఎదురుగా ఉండేది, అన్ని ప్రయత్నాలు చేసిననూ ఏమీ ఫలితము లేనందున చివరిలో క్రీస్తును నమ్మి ప్రార్థించి ప్రయత్నించిచితే మంచిదన్న మంచి ఆలోచన కలిగింది. బైబీలులో రోగాలు క్రీస్తుద్వారా స్వస్థత పొందిన సంఘటనలన్న తెలిసికోగల్గింది అప్పటికే ఆమె క్రాఫ్ట టీచరుగా ఉద్యోగం చేసేవారు ఎందరో వైద్యులను సంప్రదించిననూ ఏ మాత్రము నెమ్మది పొందలేకపోయారు. మా ప్రాంతములోనున్న విశాఖపట్నం కింగ్ జార్జి అసుపత్రిలో చికిత్సకై వెళ్ళినప్పుడు, 40 సం॥ల క్రితం ఏ మాత్రమూ నివారణ లేదని ఖచ్చితంగా తేల్చారు, శాశ్వతంగా ఆ వ్యాధి నివారణా పద్ధతులు లేవని తెలిసికొనిననూ, పై పై వాపును ఆపరేషన్ ద్వారా తొలగించాలని ఆశపడ్డారు, జీవించుటకు 50% అవకాశాలు మాత్రమే వుంటాయని స్పష్టంగా సూటిగా తెల్చారు ఇంటి యజమానిగా నాన్న లేనందున అమ్మ మాకు సర్వమూ చూసుకొని అండగా ఉండేది.

ఎవరైనా చూస్తే సనాతన హిందూ సమాజములో అగ్రజాతి కులస్తులమైననూ క్రైస్తవమత స్వీకారము చాతా తృణీకరించు పరిస్థితులను ఎదుర్కొన గలననే బాధతో చాలా భయపడింది. అయిననూ ఆమెను బాధించుచున్న వ్యాధి బాధకరమైనందున తెగించి, ఎవరూ లేని సమయాన్ని గమనించి చూసి నా కాలు నయమవుతుందని నమ్మకంగా చెప్పిన క్రైస్తవ విశ్వాసి మాటలను నమ్మి చర్చిలోపలకు ప్రవేశించింది, మా అమ్మను చూసి కాలు పరిస్థితి గ్రహించి బైబీలులో స్వస్థతలున్నాయని చూపి క్రీస్తును గూర్చి వివరించి తెలిపి ఎంతో ఆసక్తితో విజ్ఞాపన ప్రార్థన చేసిన పాష్టరుగారి ప్రార్థన ఆమెను

చాలా ఆకర్షించింది. “అమ్మా నీవు కూడా క్రీస్తును నమ్మి ప్రార్థించుము” అని తెల్పింది.

Remove Watermark Now

**అమ్మ క్రీస్తును నమ్ముట**

ఎంతో దిగులుతో మేమంతా కాలాన్ని గడిపేవారం, ఆ నా తల్లి క్రీస్తుని ఆశ్రయించి ప్రార్థించాలని నిర్ణయించుకొని చర్చిలోపలనున్న పాస్టరుగారితో ప్రార్థన చేసుకోమనగా నీవు కూడా నీవు కూడా చేయాలి అమ్మా, ఒక మనిషి ఎదురుగా నున్నారని తలంచి, ముఖముఖిన ఎలా నాతో మాట్లాడగల్గుచున్నావో, అట్లే చేసుకోవాలని సలహా యిచ్చారు. నీకు ఆకలిగా ఉంటే నేను తినలేను నీవే తినాలి, ఆకలి తీర్చుకోవాలి, నీవు ప్రార్థించు, పాపిని క్షమించు అని చెప్పాలి అని పాష్టరుగారు చెప్పగా, నాకు శోకాలు మాత్రమే తెలుసు అంతేకాదు నేను పాపం చేయలేదు మా దేవుళ్ళకు నిష్టతో చేసేవారము, ద్వేషాలేమీ లేవు పాపినని ఎలా చెప్పాలి, ఖర్మ పాపాలు, జన్మ పాపాలు లేని వారు ఉండరు అని అన్నారు.

మా అమ్మ చివరకు ప్రార్థించుటకు లోబడి ఎవరూ చూడని సమయంలో చర్చికి క్రమముగా వెళ్ళి ప్రార్థించుట అలవాటు చేసుకొన్నది. కొంత ప్రశాంతత కలిగి ఆనందంగా గడుపుట గమనించినాము ప్రతిరోజు మా అమ్మతో కలసి ఒక గంట ఆ రోజు గడిపిన విధముల గూర్చి చర్చించుకునే సమయంలో దాపరికము లేక మేమంతా భోజనములు చేయువేళలో క్రైస్తవులు ఆరాధించే చర్చికి వెళ్తున్నానని తెల్పింది. మా అందరికీ చాలా కోపము వచ్చింది అమ్మ నోరెత్తలేదు ఈ రీతిగా అమ్మ క్రమంలో చేస్తున్న ప్రార్థనల ఫలితంగా 15 రోజులలో పరిస్థితులన్ని మారిపోసాగాయి. మద్యరాత్రి వేళ ఒంటరిగా ఆమె యేసుతో మాట్లాడే విధములు ఆమెకు మాత్రమే తెలుసు అద్భుతంగా ఆశ్చర్య కార్యాన్ని మేము గ్రహించాము. అమ్మ కాలు చూడగా సరిగ్గా 15 రోజుల్లో బోదకాలులో చాలా మార్పు కలిగింది. బెలూనులో గాలి పోయినట్ల కాళ్ళలో అధికాంగా చేరిన వాపు పూర్తిగా పోయి చప్పబడిన మామూలు కాలుగా మారిపోయింది, మేమీ స్థితిని నమ్మలేని నిజమంటే ఇదేనా? అని ప్రశ్నించుకున్నాము ఆమె ఏ వైద్యాన్ని ఆశ్రయించలేదుగానీ, యింత గొప్ప అద్భుతము కేవలము ప్రార్థన ద్వారా సాధ్యము కాగలదని గ్రహించి, అమ్మ నమ్మిన క్రీస్తే నిజదేవుడు కావాచ్చు, విశ్వాసములు ఆరంభమైనవి ఎన్నో సంవత్సరాలుగా అనేకమంది దేవతలను పూజ చేసే వాడిని ఎవరూ నా మొఱ ఆలకించలేదు చివరకు విదేశీయులు అప్పగించిన దేవుడే మాకు దిక్కు అయ్యాడా అని తలంచాను.

iSkysoft

Remove Watermark Now

మేము కూడా అమ్మ మాటలను వ్యతిరేకించలేదు. అమ్మను గమనించిన బంధువులు అమ్మలోగల మార్పును గమనించి క్రైస్తవ దేవుడి పట్ల నమ్మకము కల్గి యుండుటను బట్టి విమర్శించుటయే గాక, చాలా చిన్న చూపు చూడసాగారు.

## నా నమ్మకంలో స్థిరత

విప్లవాత్మకంగా వ్యతిరేకించిననూ అమ్మ కాలును, స్వస్తతను చూచిన తరువాత చాలా సిగ్గు పడి మౌనం వహించారు అమ్మ ఆ తరువాత ధైర్యం తెచ్చుకొని బహిరంగాంగా చర్చికి వెళ్లసాగింది. మమ్ములను కూడా చర్చికి రమ్మని ప్రోత్సహించిననూ, మాకు పూర్తిగా మనస్సు రాలేదు. అమ్మకు తోడుగా వెళ్ళిన నేను ఆ చర్చిలో పాడుచున్న పాటలు ఆకర్షించగా అంత శ్రావ్యంలో పాడురీతి నన్ను చాలా ఆనందింపజేసేది. ఈ క్రైస్తవుల దేవునికి ప్రార్ధించగానే అద్భుత స్వస్థత లభించుచుండగా ఆస్పత్రుల ఉనికి ఎందుకు? యిక రోగులెందుకుకుంటారు? అని భావించేవాడిని అమ్మకు క్రీస్తును పరిచయము చేసిన టీచరుతో పాటు పాస్టరుగారు కూడా నాతో మాట్లాడాలని ప్రయత్నం చేసేవారు. నేను చాలా వాదించేవాడిని వారంతా చాలా ఓర్పుగా జవాబు చెప్పేవారు.

ఈ క్రీస్తు శరీరక స్వస్థతనిచ్చుట మాత్రమే కాదుగాని ఆత్మీయ స్వస్థతనిచ్చు పరలోక వారసులను చేస్తారని వారు తేల్చేవారు. ప్రతివ్యక్తికి ఆత్మశబ్ధ పరివర్తన ద్వారా మారు మనస్సు పొందగా లభించినప్పుడు నిజమైన శాంతి ఆనందముంటుందని తేల్చేవారు. ఆత్మ తాను దయ చేసిన వాని దగ్గరకే పరలోకము చేరాలి ప్రతివ్యక్తి రాబోవు లోకం గూర్చి ఆలోచించాలి లేదా నరకము నుండి తప్పించుకొని పరలోకానికి చేరాలి. ప్రత్యేక మార్గము రక్షణ పాప విముక్తి, పొందాలి అది కావాలంటే పాప విముక్తి పొందాలి. యేసు ఒక్కరే మానవకోటి కోసం త్యాగం చేసారు అని వివరించగ నాలో హృదయ స్పందన కల్గింది నమ్మకము కల్గినందున ప్రశాంతత పొంది చర్చికి వెళ్లాను నమ్మి బాప్తీస్మము పొందాలని తెలిసికొని నీటి బాప్తీస్మము ద్వారా అమ్మతోపాటు సంఘ సభ్యుడనయ్యాను. నా స్నేహితులంతా మతం పుచ్చుకున్నాడు అని విమర్శించారు, పట్టించుకోలేదు.

iSkysoft

చివరకు ప్రభువు నన్ను సంపూర్ణ సేవకు సమర్పించుకొని అంకిత భావంతో సేవ చేయాలని నన్ను ప్రేమతో పిలిచిన దేవుని పిలుపుకు లోబడి అంగీకరించాను. సంపూర్ణ సేవకు అంకితమయ్యాను 1989 నుండి నా సాక్ష్యములు ద్వారా, అనేకులను రక్షించుట ద్వారా ఆత్మల జాలారిగా నేటికి ప్రభుని పరిచర్యలో కొనసాగుచున్నాను. నా పరిచర్య హైదరాబాదులో కొనసాగించాను, నా భార్య ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రభువు

Remove Watermark Now

ప్రేమను బట్టి పదవీ విరమణ చేసి నాతో సహకరిస్తుంది. పస్తుత[illegible] ప్రభువుపై ఆధారపడి సవ్యంగా బ్రతుకుచున్నాము. మా సంఘాన్ని ప్రభువు విస్తరింపే జేసాడు. 3 విభాగాలు చేసాము 500 మంది సభ్యులతో దేవుని ఆరాదిస్తున్నాము అనాథ పిల్లలకు ప్రత్యేక ఆశ్రమములు ఆరంభించాము ఆద్భుతంగా 53 మంది సభ్యులతో శరణాలయం నిర్వహణలో అద్భుతంగా ప్రభువే పోషిస్తున్నారు.

నా తల్లి ఆద్భుత రక్షణ నా జీవితాన్ని మార్చుకొని నేను, నా కుటుంబం యేసునే సేవిస్తున్నాము. ప్రతి మానవుని పాపరహితుడైన క్రీస్తు క్షమించాలి, అప్పుడే పరలోకానికి ఏకైక మార్గము మన సమాజంలో దేవుడేర్పరచిన రక్షణ ప్రణాళికలో చేరి పరలోక వారసులు కావాలి. బాగా ఆలోచించి సత్యాన్ని గ్రహించి క్రీస్తుని స్వీకరించండి.

చివరిగా యేసును స్వకరించు, క్రీస్తుని స్వీకరించు నీ హృదయపు ద్వారము తెరువుము త్వరితము తానే ప్రవేశించును. ఆమెన్ హల్లెలూయ

దేవుని మహిమ.....

# 30. నా తండ్రి ప్రార్థన నన్ను రక్షించింది.

iskysoft

**జోయ్ లిక్కీ మెరుషలేము**

కీర్తనలు 69:36

“ఆయన నామమును ప్రేమించు వారు అందులో నివశించెదరు”.

నా పేరు జోయ్ రిక్కీ. నాబాల్యమంతా ఇశ్రాయేలుతో గడిపాను. మానాన్న పేరు ఆదాము. నాజీలు. జర్మనీలో విజృంభించినపుడు అతని కుటుంబములో అందరూ చాలా భయంకరంగా చంపబడ్డారు. యూదులను చంపేరీతి అతిదారుణమైన అనుభవం గనుక చూస్తూ కూడా ఏమీ చేయలేని అసహాయ స్థితిలో చేదు జ్ఞాపకాలతో జీవించాడు.

ఈ పరిస్థితుల్లో పుస్తకాలు చదివి తన కుమారుడు హిందూ దేశంలో మతము ద్వారా శాంతి లభిస్తుందని తెలిసికొని ఇండియా వెళ్ళి హిందూ మతాన్ని స్వీకరించాలని కోరాడు. ఆదాముగారిచాలాదుఃఖపడ్డారు. అందరూ అన్ని మతాలు వద్ద క్రీస్తును వెంబడిస్తున్నారు. తన కుమారుడు క్రైస్తవ్యాన్ని తృణీకరించుట బాధకల్గించింది.

గుండెగాయమై దు:ఖించాడు. రిక్కీ యిండియా చేరి ఒక గురువును ఆశ్రయించాడు. జీవిత మంటే ఏమీ? ఎందుకు పుట్టాము ఈ జీవిత అంతం ఏమయివుంటుంది? ఎలా జీవిస్తే శాంతి లభిస్తుంది? యీ ప్రశ్నలకు జవాబులు తెలిసి కోవాలని ఆశించాడు. అక్కడ ఎన్నో ఆశ్రమాలు కన్పించాయి. తనవలెమనశ్శాంతి కోరి వచ్చిన శారా అనే అమ్మాయిని ఒక ఆశ్రమములో కలిసాడు. ఆమెకూడా యూదుమతస్తురాలే. యిద్దరూ 6 గురు సంవత్సరాలుగా ఒక గురువు వద్ద శిష్యులై హిందూ మతాన్ని స్వీకరించదలిచారు.

నాన్న మరణానికి అసలు కారణం నేనే నేనే పరోక్షంగా ఆయనను చంపేసాను అని అవిరామంగా కన్నీరు కార్చాడు. 'రిక్కీ, బాధపడకు, మీనాన్న వృద్ధాప్యంవల్ల చనిపోయారని తలంచి ప్రశాంతంగా వుండు ఆయన కోరినట్లు జీవిస్తే ఆయన ఆత్మకు శాంతి లభిస్తుంది అన్నాడు. శారా కూడా రిక్కీని అదే భావలు వ్యక్తపర్చి చాలా ఓదార్చింది. 'శారా, మా నాన్నను కలిసి పశ్చాత్తాపంతో క్షమాపణ అడగాలని ఆశించాను. ఆయనను సంతక పెట్టలేకపోయాను. సమాధాన పడనందున నాకు చాలా దు:ఖము, అశాంతి కల్గుచున్నాయని ఏ రీతిగా, నా బాధకు ఉపశమునము కల్గుతుందో తెలిసి కోతకు పోతున్నాను. హిందూ శాస్త్రాలు నాకేమీటని చేయుట లేదు కదా! అన్నాడు.

ఒక రోజు రిక్కీ బొంబాయిలో ఒక వీధిలో నడిచి వెళ్ళ చుండగా ఒక స్నేహితుడు సామీ కన్పించాడు. స్నేహితులిద్దరూ ఒకరినొకరు కౌగిలించుకున్నారు. సామీ రిక్కీని చూచి మీ నాన్న చనిపోయాడు కదా? నీ విక్కడవున్నావు ఏమిటి? అని ఆశ్చర్యంగా ప్రశ్నించాడు. 'అయ్యో, చనిపోయాడా? నేను ఎవరికీ తెలియకుండా మనస్సు శాంతిలేక దేశాలు పట్టి తిరుగుతున్నాను కదా! నా అడ్రస్, ఫోను ఎవ్వరికీ చెప్పలేదు. కొడుకునై యుండి నాన్న మరణవార్త తెలిసి కోలేని దురదృష్ట వంతుడనయ్యానా మా నాన్న మరణించిన కారణము కేవము గుండెపోటు కానేరాదు. గుండె పగిలిపోయి వుంటుంది. నేను క్రైస్తవుడిగా జీవించక పరమతాన్ని స్వీకరించుటకు చాలాబాధపడ్డారు. అయ్యో ఎంత ఘోరం జరిగింది అని ఏడ్చాడు. రిక్కీ బాగా ఆలోచించాడు.

అతని నాన్న ఆచారక్రమాలు, ఆయన జ్ఞాపకాలు,ఆయన ఆశయాలు గూర్చి తరచి ఆలోచించిన తర్వాత హిందూ ఆచారాలు అతనికి నచ్చలేదు. చాలా కాలము వృధా చేసినట్లుగా భావించాడు. 'శారా నేను తిరిగి మనదేశం వెళ్ళదలచాను. అక్కడయినా నేను కోరిక మనస్సుకు శాంతి లభించగలదేమో. దూరపు కొండలు నునుపు అని వచ్చి మరింత అశాంతి బాధలో తిరిగి వెళ్తున్నాన్నాడు. శారా వెంటనే మన ప్రాంతంలో ఉన్న

Remove Watermark Now
iSkysoft

పురాతన యెరుషలేము గోడను దర్శించు. మీ నాన్న కోరినట్లు జీవించు. అని తెల్పింది. అవును శారా, అదే ఆలోచనలో నున్నాను ఆయేడ్పుల గోడను దర్శించి ఆ గోడ సందులలో నేను వ్రాసిన కాగితాన్ని ఉంచి ప్రార్థించాలని చాలా ఆశలో నున్నానని తేల్పాడు. శారా మొదట ఆశ్చర్యపడింది. గతంలో ఆగోడ దగ్గర ఏడ్చేదారిని చూచి హేళన చేసేవాడివి నీవీ మనస్సులో వెళ్ళు టకు చాలా వింతగానున్నదని తేల్చగా అవును శారా, నాన్న మరణం నన్ను మార్చింది. మా నాన్న అంటే నాకు చాలాచాలా యిష్టము. ఆయన లేదు ఆయనను నేనే చంపాను.

Remove Watermark Now

మనస్సు బాధ పెట్టాను నాకు శాంతి కావాలి అని చాలా బాధతో తెల్పాడు. సరే శారా బై అని చెప్పగానే శారాకాస్త బాధపడింది. యిద్దరము కలిసి ఉందామని ఆశించాము ఇప్పుడు. రెండు దారులలో ప్రయాణం చేస్తున్నాము. మన అభిప్రాయాలు ఇప్పుడు తేడాగా వున్నాయి. నేను హిందువుగా మారాలని నిర్ణయించానని శారా తెల్పింది. నీ యిష్టంనీవే అన్నాడు. భారభరితమైన హృదయంలో తిరిగి రిక్కీ తన నాన్న తని దేశానికి వెళ్ళాడు. రిక్కీ చివరకు నాన్న లేకున్నను యెరుషలేము తిరిగి వచ్చాడు. ఏడ్పులగోడ చేరగా అనేక మంది ప్రార్థించుట గమనించాడు. రిక్కీకి వాళ్ళ నాన్న బాగా జ్ఞాపకం వచ్చినందున చాలా దు:ఖించసాగాడు. 'నాన్న, నిన్ను చాలా బాధ పెట్టాను. క్షమించు. నీవంటే చాలా ప్రేమ గానీ శాంతి దొరకనందున అది వెదుకుచు నిన్ను వదిలి చాలా దూరం వెళ్ళాను.

iSkysoft

ఎండమావులు వలె ఏమీ లభించక తిరిగి నిన్ను చేరాలని ఆశించాను గాని, నీ మరణవార్త నాకు తీరని దు:ఖం కల్గించగా నా గుండె బరువయింది. నీ కొరకు నేనేమీ చేయగలను? ' యీరీతిగా ఆక్రందన చేస్తూ అక్కడ నిలిచినవారు చిన్న కాగితాలలో ఏదో ఉత్తరం వ్రాసి గోడ పగుళ్ళ సందులో పెట్టు చుండగా చూచాడు. అక్కడ వున్న యూదులు రబ్బీని ప్రశ్నించాడు. రబ్బీ వీరంతా కాగితాన్ని రాళ్ళను దూర్చుచున్నా రెండు కని? అది అడిగాడు. యివి ప్రార్థనా విజ్ఞాపము. యూదులు దీనిని చాలా పవిత్రంగా భావిస్తారు. విజ్ఞాపన వ్రాసి రాళ్ళ మధ్యన దూరిస్తే దేవుడు వారి కోరికలన్నీ తీర్చగలడని భావిస్తారు. విశ్వాసిస్తారు. అయ్యా! నేను కూడా చేయవచ్చునా? అని అడిగాడు.

తప్పకుండా చేయవచ్చు కాని నీకు ఖాళీ దొరకదేమో! శతాబ్దముల తరబడి యూదులు ఇక్కడికి వచ్చి అనేక ప్రార్థనా విజ్ఞాపనులు వ్రాస్తూ ఈ సందులో దూర్చడం వల్ల ఖాళీ దొరకక పోవచ్చునన్నాడు. రిక్కీ ప్రయత్నించ దలచి ఒక చిన్న కాగితాన్ని

Remove Watermark Now

తీసుకొని తండ్రీ నన్ను క్షమించు నిన్ను చాలా దు:ఖపెట్టాను అని కాగితమును వ్రాసి ఆ కాగితాన్ని చిన్నదిగా మడిచి, గోడలో సందుకోసం చాలా వెదికాడు. రబ్బీ చెప్పినట్లు ఎక్కడా ఖాళీ లేదు. రిక్కీ 20 నిమిషాలు వెదికి ఒక ఖాళీ సందు కనుగొని తాను వ్రాసిన చీటిని అక్కడ దూర్చాడు. ఆ సమయంలో చటాలున మరొక కాగితము ఎవరో గతంలో దూర్చినదే అకస్మాత్తుగా క్రిందపడి పోయింది.

'అయ్యో, ఎవరో ఎంతో విశ్వాసంతో వ్రాసిన ప్రార్ధనా విజ్ఞాపన కాగితం పడిపోయిందే" అని తలంచి ఆ కాగితమును చేతిలో పట్టుకుని దానిని దూర్చుటకు స్థలం కోసము వెదుకుట కారంభించాడు. 5 నిమిషాలు గడిచాయి. ఆ చీటిలో ఏముందో చదవాలని కుతూహలం అతనికి కల్గింది. అనుకోని రీతిగా అతడు ఆ చీటి తెరిచాడు. తక్షణం ఆశ్చర్యంతో నిలిచిపోయాడు. ఆ దస్తూరి సరిగ్గా వాళ్ళ నాన్నగారిదే ఆ కాగితంలో వ్రాసిన ప్రార్ధన విజ్ఞాపన చూడగానే కన్నీరు ప్రవహించింది. 'దేవా, నా కుమారుడైన రిక్కీ ఎప్పటికయినా నిజ దేవుని తెలిసికోవాలి. నేను ఎప్పటికైనా నా కుమారుని క్షమించి ప్రేమిస్తేనే వుంటాను' నిశ్చేష్టుడై నిలిచిపోయాడు.

ధు:ఖ భారంతో గోడకు తల ఆన్చి నిల్చాడు. దు:ఖభారంతో కూలబడిన రిక్కీని చూచి రబ్బీ దగ్గరగా వచ్చాడు. అతని భుజంపై ఆప్యాయంగా చేతిని వుంచి ' ఏమయింది బాబూ అని ప్రశ్నించాడు. జరిగిన అనుభవాలన్నీ తెల్పాడు యాదృచ్ఛికంగా తన తండ్రి వ్రాసిన చీటి చూచి చలించిపోగా మనస్సు పూర్తిగా మార్చుకోగల్గాడు. క్రీస్తు బోధలు వినుట కారంభించాడు. క్రైస్తవుడయ్యాడు. యీరీతిగా ఒంటరిగా 3 సంవత్సరాలు గడిపాడు. అంతలో ఆత్మీయంగా నడిపించిన పాస్టరుగారు రిక్కీని ప్రేమతో పిలిచి 'బాబూ ఒంటరిగా ఎంత కాలము జీవిస్తావు? ఒక ఇంటి వాడివయితే మంచి తోడు లభిస్తుంది కదా! ఇద్దరూ దేవుని వెంబడించి ఆనందంగా జీవించవచ్చును కదా! అన్నాడు, ఈ మధ్య నాకు ఒకమ్మాయి కనిపించింది. యూదురాలే.

క్రీస్తును నమ్మిన విశ్వాసి నీకు తను జోడు కాగలదని తెల్పాడు. ఆమెను మా ఇంటికి ఆహ్వానిస్తాను. నీవు కూడావస్తే పరిచయం చేస్తానన్నారు. పాస్టరుగారి ప్రణాళిక ననుసరించగా ఆయన గృహంలో చూచిన అమ్మాయిని చూచి చాలా ఆశ్చర్యపడ్డాడు. ఆ అమ్మాయి ఎవరోకాదు గతంలో పరిచయమయిన శారా. ఆమెను చూడగానే ' ఇండియాను నీ బాధ్యతల్ని వదలి ఇస్రాయేలు దేశము ఎప్పుడు వచ్చావు? నాకెందుకో క్రీస్తు పుట్టి సంచరించి మరణించిన స్థలాలు తిరిగి సమాధి నుండి లేచిన స్థలాలు

చూడాలని ఆశ కల్గింది. అందుకే వచ్చానని తెల్పింది. ఎRemove Watermark Now మాట్లాడుకుంటున్న వారిని చూచి గతంలో ఒకరిలోఒకరు పరిచయం ఉన్నదా? అని పాస్టరు గారు అడిగారు. దేవుడు తన అనాదికాల సంకల్పం చొప్పున అసంకల్పితంగా శారా, రిక్కీ స్నేహము పునరుద్దీకరించ బడగా ఆనందంలో వారి వివాహము వివాహం ఘనంగా పెద్దల దీవెనలలో అంతా జరిగింది. ఆనందించారు.

దేవుడు తనను ప్రేమించేవారికి దాచిన మేము గొప్పది. కంటికి కనబడవు. మనుష్య హృదయానికి గోచారం కాదు. రిక్కీ తండ్రికి క్రీస్తు పట్ల ప్రేమ ఉంది. కుమారునికోసం విజ్ఞాపనా ప్రార్థనా ఫలితంగా మంచి విశ్వాసిని పొందుకొని మరణించిన తండ్రి ఆశహయాలు గరవించి సంఘ పరిచర్యలో ముందడుగు వేస్తూ అనేకులకు సహకారిగా ఆత్మీయ ఫలాలను అందించేవాడయ్యాను.

వెదికి నను రక్షించితివి, వెంబడించగా పిలిచితివి, రోత బ్రతుకును మార్చితివి, నీదుసుతునిగా చేసితివి ఆమెన్.

## 31.సత్యాన్వేషణలో క్రీస్తును తెలిసికొని సాక్షినయ్యాను

iSkysoft

శ్రీ తిమోతి, ఖమ్మం (కృష్ణారెడ్డి) మదనపల్లి



యెహాను: 14.6 నేనే మార్గము, సత్యము, జీవము నై యున్నాను.

నాపేరు కృష్ణారెడ్డి. మాది మదనపల్లి. చిన్నతనంలో ప్రతి తరగతి రెండుసార్లు చదివే వాడిని. నాకు మావాళ్ళంతా పద్మశ్రీ బిరుదిచ్చి నవ్వుకొనేవారు. చివరకు ఎస్ఎస్ఎల్సి పూర్తి చేసి కాలేజీకి వెళ్ళేసరికి నా క్లాసుమేటు నాకు లెక్చరరుగా ప్రత్యక్షమయ్యాడు. నేను ఎస్ఎస్ఎల్సి చదివే రోజులో బాగా చదివే పిల్లలతో స్నేహం చేసి వారు పట్టుదలగా చదివే పరిస్థితి అనుకరించి పాసయ్యాను.

మా నాన్న అమ్మ మార్కులు వచ్చే వరకు నమ్మలేదు. విద్య ముగించి వ్యాపారం ఆరంభించాను. నేను దురలవాట్లు అలవరచుకొని దుర్మార్గంగా ప్రవర్తించసాగాను. ఏపని చేసినా దానిలో సంతోషము లేదు. సరియైన గుర్తింపు లేదు. ఏ దేవుడూ నన్ను కనికరించుట

Remove Watermark Now

లేదని తలంచి దేశ దిమ్మరిగా చాలావూర్లు తిరిగేవాడిని. కన్యాకుమారి ప్రాంతం వరకు పిచ్చి వాడిగా పూజలు చేస్తూ మనస్సు శాంతికై పుణ్యక్షేత్రాలు దర్శించేవాడిని. పెద్దదేవుళ్ళతో పాటు చిన్న దేవుళ్ళను కూడా కోరి ప్రార్థించేవాడిని. హెూటలులో సామాను పెట్టి హైదరాబాదు చేరి ప్రతిపార్కులు వీధులు, గుళ్ళు తిరిగేవాడిని. నిరాశతో గమ్యము తెలియక మనశ్శాంతి లేక మరణించాలని ఆశించాను.

నీటిలో పడి చనిపోవాలని మెట్లు దిగి ప్రయత్నించి విఫలరమై పోనీ రైలు కిందపడాలని ఎంచుకున్నాను. మరణం రాకపోతే అంగ విహీనత ప్రాప్తిస్తుందని ఎంచి ఆ క్షణములో దుముకు, మరణించు అనే స్వరం స్పష్టంగావిన్నాను. నీవు చనిపోతే సాధించేదేమిటి అనే తలంపు వచ్చింది. ఆ తర్వాత గోడపైనున్న సినిమా పత్రికలతో పాటు క్రీస్తు నటించిన వాక్యాలు అతికించి వుండుట చూచాను. ఒక్కొక్క సారి సన్యాసిగా మారితే ఖర్చులుండవని తలంచి గురిలేని జీవితాన్ని జీవించసాగాను. నేను చదివిన చిన్న బైబిలు వాక్యము నన్ను ఆకర్షించింది. నా జీవితంపై ప్రభావితం చేసింది. నన్ను లోతుగా ఆలోచింపజేసింది. దేవుని వాక్యము రెండంచుల ఖడ్గము జీవము గలది గనుక నిర్జీవమైన నాలో సంచలనము కల్గించింది.

iSkysoft

రోమా 6:23: 'పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము లయితే దేవుని కృపా వరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవిము. క్రీస్తు యేసు వాక్యము నందు గురి కల్గింది. ఆదివారము మరింత తెలిసి కోవాలన్న ఆశతో సమీపంగా నున్న హెబ్రోను మందిరానికి రోజు వెళ్ళాను. ఎంతో శ్రావ్యంగా అర్ధవంతమైన పాటలు విన్నాను. నన్ను గమనించి ముందుకు వచ్చి కూర్చునుటకు ఆహ్వానించారు. ఆరాధనా క్రమమును పరీక్షించగా ప్రతి సంగతి నా హృదయాన్ని తాకుతుంది.

మరింత శ్రద్ధగా పాటలు వినాలన్న ఆశ కల్గింది. బల్లా రాధన ముందుగా వాక్యము చెప్పారు. రొట్టి పళ్ళెము సమీపించగా తీసి కొని కళ్ళకద్దుకొని తిన్నాను. ద్రాక్షారసము అందించారు. ఆశ్చర్యంతో తీసికొన్నాను. దైవసేవకుడు మోకరించి ఎవరెవరో పేర్లు చెపుచూ వారందరి క్షేమము కొరకు అతిశ్రద్ధతో ప్రార్ధించి విజ్ఞాపన చేయుట చాలా ఆశ్చర్యం కల్గించింది. వచ్చిన జనాలందరినీ పలకరించి చూచిన దైవజనుడు ప్రార్ధించిన ప్రార్ధనా విధానము నా హృదయమును చలింప చేసింది. నీవు అన్యునిగానున్నా మహమ్మద్దీయుడతువైననూ నీ పాపాలు క్షమించ బడినవా? నీవు చనిపోతే నీ గతిఏమి? నీవు ఎటువెళ్ళగలవో ఆలోచించావా? నీవు అబద్దీకుడవైతే దొంగవైతే పాపివైతే నీవు

నీ జీవితాన్ని పరీక్షించుకో అని సంబోధిస్తూ కొనసాగిన ప్రసంగంలో నా హృదయంలో దాగిన పాపాన్ని గుర్తించింది.

Remove Watermark Now

నాకోసమేనన్ను హెచ్చరిస్తున్న రీతి లోకం అని మాట్లాడిన మాటలో కులం మతం లేదు రోజుకు ఎన్ని అబద్దాలు చెప్తూ బ్రతికేస్తాను. అది గుర్తించి ప్రార్ధించుకో అని దైవజనుడు దేవుని బలముతో, సిలువలో కూడ నన్నుఉద్దేశించి ప్రతిమాట చెప్తున్న అనుభూతి కల్గింది. నాలోనున్న పశ్చాత్తాపభావాల్ని గమనించి నన్ను సమీపించి ఎలా ప్రార్ధించాలో కల్పించారు. నేను పాపిననియు,నరకానికి పాత్రుడనని ఒప్పుకుంటూ ప్రార్ధించి క్షమించు ప్రభువా అన్ని స్వేచ్ఛగా అడిగాను. క్రీస్తు మరణించి లేచాడు. ఖాళీ సమాధి ఋజువుగా నేటికి వుంది.

1964 ఏప్రిల్ 24 ఆయన నన్ను పూర్తిగా తన బిడ్డగా మార్చారు. ఆయన సన్నిధి స్పష్టంగా అనుభవించాను. నేను నా లాడ్జికి వెళ్ళి ముందు క్రొత్త బైబిలు కొనుకున్నాను. తలుపులు గడియ పెట్టి సంతోషంతో ఏడ్చాను. అన్ని క్షేత్రాలలో నాకు లాభించిన అనుభవాన్ని గూర్చి సాక్ష్యము చెప్పి ఆనందంలోఊగిపోతున్న నన్ను పిచ్చి పట్టిందని పిచ్చి ఆస్పత్రికి నాస్వకీయులు తరలించారు. 3రోజులు హాయిగా వున్నాను. మారు మనస్సుకు తగిన ఫలాలు ఫలించి జీవించాలన్న వ్యాఖ్యానాలు మారుమ్రోగింది. నా తండ్రి వాడి బ్రతుకు వాడే చూచుకుంటాడు. పర్యవసానము కేవము వాడి బాధ్యత అని తేల్చారు.

iSkysoft

ఆ తర్వాత హెబ్రోను మందిరములో 300 మందిసమక్షంలో సాక్ష్యాన్ని పంచుకున్నాను. నన్ను నీటిలో నుంచి తప్పిన బ్రహ్మాన్నం ఇచ్చారు. నా అసలు పేరు కృష్ణమూర్తితో పిలువ బడుట నాక్రిష్టత కలుగలేదు. దయతో నా పేరు మార్చమని తెల్పాను. రాధాకృష్ణని బాల్యంలో చెప్తే అమ్మ వద్దన్న మాట గుర్తుకు వచ్చింది. నాకు తిమోతి అని పేరు మార్చారు. పాత కృష్ణమూర్తి తన జీవితంలో చనిపోయి ఆత్మీయ స్థితిలో తిరిగి జన్మ తిమోతిగా పిలిచాడు. తిమోతిగా బ్రతుకుతాడు. దైవజనుడు నా కోరకు నా ఆత్మీయ జీవిత భవిష్యత్తుకై ప్రార్ధించారు. తియోతీ, నిన్ను దేవుడు కోరుకుంటున్నాడు. నీ సమయాన్ని, నీ సంపదను కోరుటలేదు. కేవలము నిన్నే కోరుకుంటున్నాడని స్పష్టంగా తెలిపారు. నా మనస్సులో ఏది కోరుకుంటున్నానో అదే దైవజనుడి ద్వారా దేవుడు నాతో మాట్లాడించారని పూర్తిగా నమ్మాను. 1964వ సంవత్సరంలో దైవసేవ చేయుటకు నాతో పాటు 11 మంది సంసిద్ధ మయ్యారు. నన్ను తిరగి మాయింటికి పంపారు. ఆ తర్వాత స్వకీయులతో 5 నెలలుగా చాలా సమస్యలతో

యిరుక్కు పోయాను. మా వాళ్ళంతా వ్యాపారము చేసేవారు మా [illegible] Remove Watermark Now
"బైబిలు పట్టుకుంటావా? లేదా మాలో ఉంటావా? అని తేల్చుకోమన్నారు. నీవు బైబీలు పట్టుకొని బ్రతకలేవు. మా ఆస్తినీకు ఏమీరాదు. రెండు రోజుల్లో తేల్చుకో" అని తేల్చి చెప్పేసారు. మౌనంగా గదిలోనికి వెళ్ళి మోకరించి కన్నీటితో ప్రార్థించాను. 'ప్రభువా నీ చిత్తాన్ని స్పష్టంగా నాకు తెలుపు అని ప్రార్థించాను. దేవుని స్వరం అతి గంభీరంగా మృదువుగా మాట్లాడారు. దావీదు సమస్తము సంపాదించుకున్నాడు.

"David recoved all" అది బైబీలులో నున్నదని నాకు తెలుసు. దావీదు పొందిన సమస్తమును బట్టి దేవుని స్తుతించాడని తెలుసు. యీ విషయాలన్నీ ఒక మీటింగులో ప్రసంగంలో చెప్పారు. ప్రభువు ఆ మాటల్ని జ్ఞాపకము చేసారు. నాకెంతో ఆనందము కల్గింది. మా నాన్నగారు ఆస్తి విషయం కావాలా వద్దా బైబీలు కావాలా అన్ని సమస్యను రెండు రోజులు సమయమిచ్చారు. గానీ కేవము 15 నిమిషాలలో తేల్చుకో గల్గాను. 'నాన్నా, నీ ఆస్తి వద్దు బైబిలు సిద్ధాంతాలలో నాకు రెట్టింపు సంపద ఆనందం లభిస్తాయని నా విశ్వాసము అని స్పష్టంగా చెప్పేసాను. 'సరే కృష్ణమూర్తి నీ యిష్టము. నాయింటి తలుపులన్నీ నీకు తెరిచి ఉంటాయి అని 100రూ. నా జేబులో పెట్టి మౌనంగా సాగనంపారు. అన్నీ ప్రభువు కొరకు వదులుకొని దేవునిని వెంబడించుట, ఆయన రాజ్యాన్ని నీతిని వెదికితే సమస్తము యిస్తారన్న నమ్మకంతో ధైర్యంగా క్రొత్త విశ్వాస జీవితంలో అడుగుపెట్టాను. ఆ తర్వాత వివాహము చేసుకున్నాను. భక్తిగల విశ్వాసిలో విశ్వాస జీవితాన్ని కొనసాగించాను.

iSkysoft

నాకు ముగ్గురు బిడ్డలనిచ్చారు. వివిధ ప్రాంతాల్లో సేవనిచ్చారు. కొంతకాలము గుంటకల్లు, విజయవాడ, కడప ప్రాంతాలలో సేవను కొనసాగించాను. నా చేయి పట్టుకుని ప్రభువేనడిపిస్తున్నారు. ఆయన వాగ్దానాలను నమ్ముకొని కొనసాగిపోతున్నాము. ఆయన నన్ను ఎన్నికలేని స్థితిలో అయోమయంలో గురిలేక సంచారము చేస్తున్న నాకు యిదే మంచి మార్గము. నేనే మార్గమని సూటిగా మందిరానికి నడిపించి గొప్ప దైవజనునితో సహానాన్నిచ్చి దీవించారు. నేనును నా యింటి వారును యెహోవానే సేవిస్తామని 40 సంవత్సరాలుగా భక్తిగల విశ్వాసినై దైవ సేవకునిగా ప్రభువు దాసుడనై వినయంతో నమ్మకంలో సంతోషంతో శాంతితో సేవచేస్తున్న నాకు దేవునిని సదా స్తుతించి ఘనపరిచే భాగ్యమిచ్చారు. ప్రభువుకే మహిమ. ఆమెన్. నీ పాద సన్నిధికి, కృపామయా యేసయ్యా.నీ ప్రేమ కనుగొనుచూ దేవా నేవచ్చితిని"

# 32. "నిత్య జీవమునకు మార్గము" (దారి)

Remove Watermark Now

**సూదిరెడ్డి వంశవర్ధనరావు.**

**నాగురించి :**

నాపేరు సూదిరెడ్డి వంశవర్ధనరావు. నేను అన్యుల సాంప్రదాయమునకు చెందినవాడను. నా యొక్క స్వగ్రామము గుంటూరుపల్లి, తిమ్మపురం గ్రామ పంచాయితి, ఎలుకతుర్తి, మండలము, కరీంనగర్ జిల్లా, నివాసియైన నేను ప్రస్తుతము కొన్ని సంవత్సరముల నుండి హన్మకొండలో ఉంటూ పాల వ్యాపారము చేసుకుంటూ జీవిస్తున్నాను.

**నా పూర్వపు స్థితి :**

పుట్టుకతో నేను ఆస్తిపరుడను. మా తల్లి మరణానంతరము నా ఆస్తి యింతయు తరిగిపోయినది. నాకు నలుగురు సహోదరీలు, నా కన్న తల్లిదండ్రులు సూదిరెడ్డి కృష్ణయ్య, తల్లి అనుమాయమ్మ. నేను చాలా బీద స్థితిలో మా పెద్దనాన్న గారైన సూదిరెడ్డి శ్రీధర్‌రావు గారింట్లో పెరిగి పెద్దవాడనైనాను. తర్వాత నా జీవితములో కష్టపడి రెండు ప్లాట్లు సంపాదించి మంచి స్థితిలో ఉంటిని. అయితే ఈ లోక సంబంధమైన శరీరాశలు, లోకాశలు నేను కూడా అందరిలాగానే కలిగియుండి జీవించాను. ఆ సమయంలో అనేక మంది స్నేహితులు, బంధువులు నాతో కలిసి ఉండేవారు. వారిని నమ్మి నేను డబ్బు అప్పు ఇప్పించి మోసపోయాను.

iSkysoft

అంతేకాక వారు అనేకనిందలు మరియు అరోపణలు చేసి మాటలతో క్రియలతో నన్ను హింసించి, బాధించినారు. నేను అప్పు ఇప్పించిన స్నేహితులు, బంధువులు కట్టని కారణముగా నాకున్న ప్లాట్లు అమ్మి నేను వారి డబ్బు చెల్లించినాను. ఫలితం నాకున్న ఆస్తి అంతా పోవడమే కాక అప్పులపాలయ్యాను. ఈఅప్పుల బాధలు, సమస్యలు, ఇబ్బందులు, మానసికవేదనలతో కృంగి దేవుడు కాపాడతాడని నమ్మకముతో భక్తితో అయ్యగార్లు చెప్పిన సలహాలతో అనేక పూజలు చేసియుంటిని, అనుమాండ్ల పూజలు 41 రోజులు. అంజనేయ గుడిలో దీపము పెట్టి ప్రదక్షిణలు చేసి పూజించినప్పటికి ఇంట్లో కూడా నాకు నెమ్మది దొరకలేదు.

తర్వాత 1999 సం॥ములో అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వామి మాల, పడిపూజ చేయించి మా గురుస్వామి అయిన కన్నెబోయిన నాగరాజు (హన్మకొండలో

అందరూ రాజుస్వామి అని పిలుస్తారు) అతని ఆధ్వర్యములో నేను Remove Watermark Now తీర్ధయాత్రలు చేస్తూ ఎరిమేలు నుండి అడవిలో శబరిమలైకి 80 కిలోమీటర్లు కాలినడకను నడిచి శబరిమలై వెళ్ళి జ్యోతిని దర్శించినాను. అంతేకాక–పోవునప్పుడు, వచ్చునప్పుడూ వచ్చు మార్గములో ఉన్నటువంటి వేములవాడ, కాళేశ్వరము, యాదగిరిగుట్ట, శ్రీశైలము, కన్యాకుమారి, భవాని, బెజవాడ కనకదుర్గ, మదురై (మధుర మీనాక్షి కంచికామాక్షి) మొదలగు అనేక పుణ్యక్షేత్రాలు దర్శించి చివరికి తిరుపతిలో తలనీలాలు అర్పించుకొని ఇంటికి వచ్చి అయ్యప్ప మాల తీసివేయించాను. ఇన్ని విధములుగా పూజలు చేసినాను.

గోదావరి పుష్కర స్నానాలు, కృష్ణ పుష్కరసాన్నలు ఆచరించెడివాడిని. అయినప్పటికినీ నాకు నెమ్మదిలేక మనశ్శాంతిగాని, సమస్యల పరిష్కారంగాని దొరకలేదు. చివరకు బాధలెక్కువై 29–7–1999 సంవత్సరములో ఒక ఏ దేవుడూ లేడని నా హృదయములో మరణించుదామని నిర్ణయించుకున్నాను. నా చేతిలో ఒక్క రూపాయి కూడా లేక నా అక్క అయిన జయక్క టీచరు వద్ద రూ.200/– బదులు తీసుకొని పురుగల మందు డబ్బాకొనుక్కొని మాంసము (మటన్) కొనుక్కొని కొన్ని అరటి పండ్లు తీసుకొని, వరంగల్ నుండి హంటర్‌రోడ్డున వస్తూ దేవుడు ఇంకా, వచ్చి బల్లమీద పండుకొని నేను తెచ్చిన మాంసము (మటను) ఆ రోజు నా భార్యతో వండించి చివరిసారిగా మా అబ్బాయి అయిన ప్రశాంత్‌ను స్కూలు నుండి రాగానే ఒక్కసారి చూసి చనిపోవడానికి నిశ్చయించుకొని యుంటిని. అప్పుడు పడుకొని నా పరిస్థితినంతా గుర్తు తెచ్చుకొని ఏడ్చుచుంటిని. ఆ సమయంలో నా భార్య అడిగినప్పటికీ ఏమీ జవాబు ఇవ్వలేదు.

అప్పుడు నా భార్య నన్ను అనుమానించి జయక్కను (టీచర్) సూదిరెడ్డి వీరయ్య (టీచర్) శివరాజం (టీచర్ లను పిలిచింది వారితో అడిగించింది. వారికి కూడా నేను ఏమీ చెప్పలేదు. అయితే వారు నా మోటరు సైకిల్‌లో దాచుకున్న పురుగుల మందు డబ్బాను కనుగొన్నారు. దానిని తీసుకొనివచ్చి నన్ను ఓదార్చి నాతో జయక్క ఒట్టు వేయించినది. అటుతరువాత కూడా నాలో నెమ్మది లేక మళ్ళీ నవగ్రహ పూలు హనుమంత పూజలు, సాయిబాబా పూజలు, తాయత్తులు, భద్రకాళీ పూజలు చేస్తూ ఉన్నటువంటి సమయములో మా పెద్దనాన్నగారి కుమారులు (మా అన్నలైన) సూదిరెడ్డి బిక్షపతి, సూదిరెడ్డి (రూ॥ 1116/–) కానుక వేస్తానని ఒక రూపాయి బిళ్ల పసుపు గుడ్డలో ముడుపు కట్టి మొక్కుకున్నాను. ఆ మొక్కును తీర్చలేదు. ఒక రోజు మా స్వగ్రామమైన గుంటూరు పల్లికి వెళ్లియుంటిని.

Remove Watermark Now

**నా ఆలోచనలో మార్పులు :**

మా రెండో అక్కగారైన శ్రీమతి యెడ్లపల్లి వెంకాయమ్మ నాబాధలు చూడలేక నాతో "కరుణాపురం" వెళ్లమని చెప్పింది. అక్కడ యేసు ప్రభు అద్భుతకార్యములు చేయుచున్నాడని తెలిపినది. యేసు ప్రభుని నమ్ముకున్నచో ఇక ఏ ఇతర పూజలు చేయకూడదని చెప్పినది. ఇక నీ ఇష్టం అని తెలియచేసినది. దానికి నేను దేవతలు, దేవుళ్ళు ఒక్కటే అవతారాలు వేరు అని, దేవుడు మాత్రం ఒక్కడే అని నేను అంజనేయ, వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లి అయ్యగారితో అర్చన చేయించుకొని కొబ్బరకాయలు కొట్టి ఇంట్లోకూడా పూజ చేసుకొని కరుణాపురం వెళ్లితిని. అంతకుముందు (అంటే 1999 సం॥నికి ఐదు సంవత్సరాల ముందు) మా వదిన గారైన శ్రీమతి సూదిరెడ్డి సామ్రాజ్యము ఆమె పుట్టింటి గ్రామమైన గుంటూరు జిల్లా అమరావతి రూటులో ఉన్న ఉంగుటూరు గ్రామనివాసిని. పెదకూరపాడు గ్రామము ఆమె అత్తగారి ఊరు. గుంటూరు జిల్లా నుండి మా అన్న, వదిన చుట్టపుచూపుగా వచ్చినారు. మా వదిన అయిన సామ్రాజ్యము మా ఇంటిపైన ఉన్న క్రైస్తవ గృహమైన శేషమాంబ గారింటికి వెళ్లి ప్రార్థన చేసుకొని వచ్చినది. అది తెలిసి మా వదినను నేను చాలా కోపపడి దూషించి యేసుప్రభు తక్కువ కులస్తులకే దేవుడని యేసు ప్రభువును ఎందుకు ప్రార్థించినావని ఆమెను, యేసు ప్రభును కూడా దూషించినాను. ఇది నా జీవితములో ఒకసారి జరిగిన సంఘటన.

iSkysoft

అటు తరువాత, కరుణాపురం వెళ్ళేటప్పుడు యేసు ప్రభు కూడా అన్ని దేవుళ్ళలో ఒక్క అవతారమని అనుకొంటిని, అటువంటి ఆలోచనలతో కరుణాపురమునకు వెళ్లితిని. అక్కడ నేను గుర్తించి, నేర్చుకున్న సత్యాలు బట్టి నా ఆలోచనలను మార్చికున్నాను.. కరుణాపురములో అందరు పాటలు పాడుచూ రోదిస్తున్నారు. పాల్సన్ బ్రదర్‌గారు దైవ వాక్యధాన్యం చేస్తు ఒక వాక్యాన్ని బలంగా చెప్పినాడు. అదేదనగా నీదేవుడైన యెహోవాను నేనే, నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు. పైన ఆకాశమందే గాని క్రింద భూమియందే గానీ, భూమి క్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునైనను, విగ్రహమునైననూ నీవు చేసికొనకూడదు. వాటిని పూజింపకూడదు. (నిర్గమ 20:1-4).

పై వాక్యము నా హృదయాన్ని కదిలించేసింది. నేను చాలా ఆలోచించి బైబిల్ చదివినాను. దేవుని సేవకుల ద్వారా బైబిల్‌లోని వాక్యము, మర్మాలను తెలుసుకున్నాను. దేవతా దేవుళ్ళ విగ్రహాలన్నీ కూడా మనుష్యుల చేతి పనులని, వాటిలో దేవుడు లేడని దేవుడు ఆత్మయై యున్నాడని, దేవుడొక్కడేనని గ్రహించి తెలుసుకున్నాను. అంతే కాకుండా

Remove Watermark Now

చివరికి ఏసుప్రభువు విగ్రహమునైనను, పటములైనను, సిలువనైనను పూజింపకూడదు. వాటికి క్రొవ్వత్తులు, అగరువత్తులు ఇవ్వకూడదు. వాటికి ప్రార్ధన చేయకూడదు. మనుష్యుల ద్వారా నిర్మింపబడిన ఏ రూపమునైనను, విగ్రహమునైనను పూజించినా, సాగిలపడినా అది పాపము, అని నేను తెలుసుకున్నాను. ఎలాంటి క్రొవ్వత్తులు కూడా పెట్టకూడదు.

అలా చేసే క్రైస్తవులు కూడా దేవుని వాక్యానికి లోబడిన వారు కారు. ఈ చేయకూడని కార్యములను చేసి (పాటించి) క్రైస్తవులు కొందరు దేవుని ఆజ్ఞలకు అవిధేయులని, దేవుని వాక్యానుసారముగా జీవించే క్రైస్తవులు కారని, వారు నామకార్ధ క్రైస్తవులని నేను గ్రహించితిని. అట్టి వారి క్రియలను చూసి మోసపోకూడదు. దేవుడు వెక్కిరించబడదు. యేసు ప్రభువు నిజమైన దేవుడు. అని నేను మనవి చేయుచున్నాను.

**యేసు ప్రభువు గురించి పరిచయము :**

1. ఆదియందు (యుగాయుగములకు) వాక్కు యేసుక్రీస్తు యుండెను., వాక్కు క్రీస్తు దేవుడై యుండెను. ఆయన (వాక్కు క్రీస్తు) అది యందు దేవుని యొద్ద యుండెను. కలిగి ఉన్నది ఏదియు (విశ్వమంతయు) ఆయన అనగా యేసు క్రీస్తు లేకుండా కలుగలేదు. ఆయనలో (యేసుక్రీస్తులో) జీవము ఉండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. ఆ వెలుగు (క్రీస్తు మహిమ) చీకటిలో ప్రకాశించుచున్నది గాని, చీకటి (పాపములో ఉన్న విశ్వమంతయు) దాన్ని గ్రహింపకుండెను.

యెహాను-సువార్త, 1:1-5.

యేసు ప్రభువు ఈ లోకానికి వచ్చి 2015 సంవత్సరమందు నరుని సృజించెను. (అది ముందు సృష్టికర్తయైన యెహోవాకు పరిశుద్ధుడని పేరు. దేవుని పరిశుద్ధ గ్రంథం బైబిల్ అని పిలువబడుచున్నది. అంతేగాక ఆయనకు సైన్యములకు అధిపతియగు యెహోవా అని మరొక పేరు.

## యేసు ప్రభువు గురించి నేను తెలుసుకున్న సత్యములు ఎన్నో ఉన్నాయి.

మానవుడు జన్మతా, కర్మేణ పాపిగనుక తండ్రియైన దేవుడు మానవుని ప్రేమించి పాపముల నుండి రక్షించుటకు తానే కృపాసత్య సంపూర్ణుడుగా, కరుణామయునిగా, శరీరధారియై యేసు అను పేరుతో ఈ లోకములో జన్మించినాడు. మానవులందరు నశింపకుండునట్లు ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట నీకు ఉపయుక్తమని మీరు ఆలోచించుకొనరు అని వారితో చెప్పెను. తనంతటే తానే ఇలాగు చెప్పలేదు గాని ఆ

సంవత్సరము ప్రధాన యాజకుడై యుండెను. గనుక ఆ జనము కొరకును, ఆ జనము కొరకు మాత్రమే గాక, చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనైయున్నాడని ప్రవచించెను. (యెహాను 11:50-52వ)

Remove Watermark Now

దీని ప్రకారము "సర్వపాపపరిహారో రక్త ప్రోక్షణ మవశ్యకం తద్రక్తం పరమాత్మేన పుణ్యదాన బలియాగం" (తాండీయ మహా బ్రాహ్మణము సామవేదము, భగవద్గీత 4:30) అనగా సమస్త మానవాళిని తమ తమ పాపాల నుండి విమోచించుటకు రక్తం అవసరము. ఆరక్తము పరమాత్ముడు తానే పుణ్యానికి బలిగా అర్పించుట వలనైనది. ఆ రక్తము పవిత్రత మరియు నిష్కళంకము కల్గినదై యుండాలి. ఇటువంటి రక్తము చిందించుట ద్వారానే తప్ప, మరి ఏ ఇతర బలుల వలన గాని, పుణ్యనదుల స్నానాల వలన గాని, ఇతర క్రియల వల్లగాని మనిషికి పాప విమోచన లేదు. (సామవేద మండలి తాండియ మహా బ్రాహ్మణము బంగాళపత్రము 4:10, ఆధ్యా 7 ఖాండము 2 దేవుడే యజ్ఞము) అని గ్రంథాలు ఘోశిస్తున్నాయని నేను తెలుసుకున్నాను. యేసుక్రీస్తు సజీవుడుగా తండ్రి కుడిపార్శ్వమున కూర్చొని యున్నాడు. తండ్రియైన దేవునికి మానవులమైన మనకు మధ్యవర్తిత్వము వహించి యున్నాడు. ఈరక్షణ మార్గము తన శిష్యులకు సర్వ సృష్టికి రక్షణ సువార్తను ప్రకటించమని ఆజ్ఞాపించెను. నమ్మినవారు రక్షించబడుదురని, వారికి బాధ్యతలు అప్పగించి తిరిగి పరలోకానికి ఆరోహణుడైనాడు. యేసుప్రభు శిష్యుడైన తోమా క్రీ.శ. 56సం॥ న భారతదేశానికి రక్షణ సువార్తను ప్రకటించకముందు క్రైస్తవులనే వారు-ఎవరునూ లేరు. మతము, కులాలు, మనుష్యులు ఏర్పాటు చేసుకున్నవని అవి దేవుడు పెట్టినవి కావని నేను తెలుసుకున్నాను. నాకు ఏకులము, మతముతో పనిలేదు. ఒక వేళ దేవుని పెట్టినవి కావని నేను తెలుసుకున్నాను. నాకు ఏ కులము, మతముతో పని లేదు.

iskysoft

ఒక వేళ దేవుని దృష్టికి కులము అని పిలువబడాలి అంటే మానవ కులమని పిలవబడాలని, అని నేను స్పష్టము చేయుచున్నాను. ఈ లోకములో మనుష్యులు ఏర్పాటు చేసుకున్న ఏ కులము వారికి గాని ఏమతము వారికి గాని నేను వ్యతిరేకిని కానని తెలియపరచుచున్నాను. సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. (మార్కు 16:15వ) ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శిష్యుడైన తోమా భారతదేశానికి వచ్చి యేసయ్య రక్షణ సువార్తను ప్రకటించుచున్న సమయంలో అనేక ప్రజలు తమ పాపములను ఒప్పుకొని పశ్చాత్తాపపడి యేసయ్య రక్తముతో కడగబడి ప్రభువై యేసును రక్షకుడని హృదయములో ఒప్పుకొని

Remove Watermark Now

యేసు ప్రభువని విశ్వసించి రక్షించబడినారు. రక్షించబడినవారు క్రైస్తవులని పిలువబడుచున్నారు. క్రైస్తవ్యమనేది ఒక మతం కాదు. అది దేవుని దగ్గరకు నడిపించే మార్గము. యేసు ప్రభువు భూమి మీదను మానవులందరికి తండ్రియైన దేవుడని నేను రూఢీగా నమ్ముచున్నాను.

తన్ను ఎందరు అంగీకరించిరో వారి కందరికీ అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను (యెహాను 1:12వ) అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనముపాపము లేనివారమని చెప్పుకొనినయెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యము ఉండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడునూ గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము. మరియు ఆయన వాక్యము మనలో నుండదు. (1 యోహాను 1:7-10వ.)

iSkysoft

యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు. యేలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. ఆయనయందు విశ్వాసముంచువాడెవడునూ సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది (రోమా 10:9-13వ).

**ప్రభువైన యేసు ఇలా చెప్పుచున్నాడు :**

“నేను మార్గమును, నేనే సత్యమును, నేనే జీవమునై యున్నాను.” నా ద్వారానే తప్ప యెవ్వడునూ తండ్రి యొద్దకు చేరడు. (యెహాను 14:6వ).

యూదుడని గ్రీసు దేశస్తుడని బేధము లేదు. ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి తనకు ప్రార్థన చేయువారందరియెడల కృపచూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు. ఎందుకనగా యేసుక్రీస్తు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. (రోమా 10:9-13వ) భారము మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతి కల్గింతును. మీ భారము నాకివ్వండి నేనుమోస్తాని ప్రభువైన యేసు ప్రతి

Remove Watermark Now

ఒక్కరిని ప్రేమతో తన చేతులు చాపి పిలుచుచున్నాడు, ఎన్నో విషయాలు బైబిలోని లేఖనాల ద్వారా తెలియపరుచుచున్నాడు. ప్రతిమలకు పూజ చేయడం పాపం. పాపం వలన వచ్చు జీతం మరణం. ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థించువాడెవడో వాడే రక్షించబడును.

సహోదరుడా, సహోదరీ త్రేతాయుగము, ద్వాపర యుగము, కలియుగము అని యుగాలు, ఒక్కొక్క యుగానికి దాదాపు ఐదు వేల సంవత్సరములు యుండి ఉండవచ్చును. ఒక్కొక్కయుగానికి యుగ పురుషులుగా చక్రవర్తి పరిపాలనా అనగా రాజ్య పరిపాలనా చేసి దుష్ట సంహారణ చేసియున్నారు. వారు చేసినది మంచి పనియే, రాజు అనగా చక్రవర్తి, చక్రవర్తి దుష్టులను, పాపులను హతమార్చి దుష్టసంహారము చేసినారు. ఒక్కొక్క యుగానికి చక్రవర్తి పరిపాలన చేసియున్నారు. వారెవరెవరో మీకు తెలియును. వీరందరూ దేవతలు, దేవుళ్ళుకారని నా మట్టుకు నేను గ్రహించియున్నాను. పాపులను, దుర్మార్గులను వారు రక్షించుటకు రాలేదు అని నేను తెలుసుకొని స్పష్టము చేయుచున్నాను. ప్రభువైన యేసు నీతిమంతులకొరకు రాలేదు. నీతిమంతుడు ఒక్కడునూ లేడు. నేనే పాపులను పిలువవచ్చితినని యేసు ప్రభు లేఖనాల ద్వారా బైబిల్‌లో తెలియ పరచుచున్నాడు. ఈ యుగాలన్నిటికంటె ముందు ఆదియందు వాక్కు (క్రీస్తు) యుండెను. వాక్కు దేవుని యొద్ద ఉండెను. వాక్కు దేవుడైయుండెను. (యోహాను 1:1-5వ)

ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. కలిగియున్నదేదియూ ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని, చీకటి దాని గ్రహింపకుండెను. నేను చేసినది కేవలము యేసు ప్రభువును నా ప్రభువని నా నోటితో నా హృదయములో ఒప్పుకొని ఆయనను మృతులలో నుండి లేపెనని హృదయమందు విశ్వసించినాను. నేను పాపినని గ్రహించి ఒప్పుకొంటిని. ప్రభువైన యేసు రక్తముతో కడుగుబడితిని. ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థన చేసితిని. నా ప్రవర్తనను సరిచేసుకొని కరుణాపురము పాల్సన్ బ్రదర్ ద్వారా మారుమనస్సు రక్షణ పొందితిని. నా తండ్రియైన దేవుడు యేసయ్య. నాపక్షముగా దైవజనుడు కరునాపురం బ్రదర్ పాల్సన్ రాజు. నేను కరుణాపురం వెళ్ళిన సమయంలో నా పరిస్థితి అంతా తెలిసిన దేవుడు నా పేరు పెట్టి పిలిచి నాతో మాట్లాడినాడు. నీవు భయపడవద్దు నా కుమారుడా నేను నీకు తోడైయున్నాను. నిన్ను మరణమునుండి తప్పించి జీవములోనికి రప్పించిన వాడను నేను. నీ తల్లి గర్భమున

నీవు పిండమువై ఉన్నపుడు నిన్ను ఏర్పరచుకొంటిని. ప్రభువైన యేసు నాతో మాట్లాడినాడు. Remove Watermark Now ఆరోజు కరుణాపురంలో పట్టపగలు 1.30, 2.00 గంటల సమయంలో దేవుని శక్తిని కన్నులారా రెండుసార్లు చూసి అనుభవించినాను. ఒక సందర్భములో శత్రువు బాధలతో మాంత్రిక క్రియలతో ఉన్నపుడు నా ఇంటిలో బాధతో మోకరించి ఆకాశము తట్టు చేతులెత్తి కన్నీటి ప్రార్థన చేసితిని. తరువాత దేవుడు ఆ రాత్రి కలలో నా చుట్టూ అగ్ని ప్రాకారము వేసి యుండుట చూసితిని. నన్ను కాపాడుతున్న దేవునికి నిద్ర నుండి లేచి మోకరించి ఆకాశము తట్టు చేతులెత్తి కృతజ్ఞతాస్తుతులు వందనాలు తెలుపుతూ ప్రార్థించినాను.

**యేసుక్రీస్తు శిష్యునిగా నా జీవితములో కలిగిన మేలులు :**

దేవుడైన యేసు ప్రభువుని నమ్మిన తరువాత

1. నా అప్పుల బాధలన్నింటి నుండి ఒక సంవత్సరములో విడిపించినాడు.
2. నా కుటుంబాన్ని శాంతి సమాధానముతో పోషిస్తున్నాడు.
3. గత 4 సం॥ల కాలములో ఎన్నో ఆక్సిడెంట్ల నుండి కాపాడినాడు.
4. శత్రువుల నుండి, మంత్రగాళ్ళ నుండి, సాతాను శక్తుల నుండి నన్ను కాపాడినాడు.
5. ఒకసారి గుంటూరు వెళ్ళి వస్తున్న సమయంలో కృష్ణానది ఆనకట్ట (కరకట్ట) నుండి ప్రయాణము చేస్తున్నప్పుడు ఎంతో ఎత్తైన ఆ కృష్ణానది ఆనకట్ట నుండి నా హీరో హోండా మోటర్ సైకిల్‌తో సహా పడిపోయినాను. ఇక నాపని అయిపోయిందని దేవున్ని స్తుతించినాను. ఏ ప్రమాదము జరుగకుండా నన్ను, నా హీరో హోండా మోటర్ సైకిల్‌ను ప్రభువైన యేసు తన హస్తము చాపి నన్ను కాపాడినాడు. నాకు ఏ ప్రమాదము కలుగలేదు.
6. నా పగవారు, నా శత్రువులు భయంకరమైన మంత్రగాళ్ళను ఆశ్రయించి మంత్రకట్లు క్రియలన్నీ చేయించి పంపినారు. నా ప్రభువునకు నేను ప్రార్థన చేసితిని ఆ క్రియలన్నింటిని యేసు ప్రభువు అగ్నిలో కాల్చి వేసినాడు.
7. నా చుట్టూ అగ్ని కంచె వేసి నన్ను కాపాడుచున్నాడు.
8. నా జీవితములో చెడు అలవాట్లు అన్నింటి నుండి విడిపించినాడు, జీవనోపాదికై నేను చేయుచున్న పాలవ్యాపారము లాభదాయకంగా, సంతోషకరంగా చేసినాడు.
9. నా కుటుంబములో ఆరోగ్య సుఖశాంతులు ఇచ్చినాడు, గడిచిన 4సం॥ల కాలములో అనేక యాక్సిడెంట్ల నుండి నన్ను తప్పించి సంరక్షించెను

10. గడిచిన ఫిబ్రవరి 2004లో నా పాల వ్యాపారాభివృద్ధికై అసూ[illegible] Remove Watermark Now భావముతో నాపై జరిపిన దుండగుల హత్యాప్రయత్నం, నిందారోపణల నుండి నన్ను దేవుడు విడిపించి సంరక్షించినాడు. నాకు కలిగిన శరీర గాయములను స్వస్థపరిచియున్నాడు. ఆ దుండగులకు యేసు ప్రభువు నిజమైన దేవుడు, సత్యదేవుడని నేను తెలుసుకున్నానని వారికి తెలియపరిచితిని. (దేవునికి ఆ దుండగుల మధ్యలో ఇక నాపని అయిపోయినదని యేసయ్య నీకు స్తోత్రం అని మూడు నాలుగు సార్లు దేవునికి స్తోత్రము చెల్లించినాను). నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవ వానిని విడిపించును. ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును. వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు" కీర్తన 34:19,20. గడిచిన సం॥లన్నింటిలో నాపై విరోధులు ప్రయోగించిన మాంత్రిక శక్తులన్నింటి నుండి, చేతబడి క్రియల నుండి, సాతాను శక్తులన్నింటి నుండి యేసుక్రీస్తు ప్రభువు తప్పించి నన్ను సంరక్షించినాడు. దేవునికి మహిమ కలుగును గాక. ఈ మేలులు అన్నింటిని బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు అర్పించుచున్నాను.

**క్రీస్తు ద్వారా కలిగిన నా ఆత్మీయాభివృద్ధికై నా సహాయకులు :**

iSkysoft

నాకు తెలిసిన సహోదరుడు శ్రీ కె. పున్నయ్యగారు వీరు ఆర్మీలో చేసివచ్చిన మాజీ సైనికుడు. ప్రస్తుతము ఆంధ్రాబ్యాంకు లో పనిచేస్తున్నారు. అతను గత కాలములో చాల త్రాగుబోతుగా యుండెను. అతని త్రాగుడు నుండి ప్రభువైన యేసే పిలిచి రక్షించినాడు. అతను నాకు కరుణాపురంలో అనుకోని విధముగా కలిసివాడు. అతనికి నా పరిస్థితి అంతటినీ చెప్పుకొనియుంటిని. శ్రీకె. పున్నయ్యగారు దేవుని సువార్త సేవలో వాడబడుచున్న ఒక దైవ బిడ్డ దగ్గరకు నన్ను తీసుకొని వెళ్ళినాడు. ఆమె ద్వారా ప్రవచన రీతిగా నాతో ప్రభువు మాట్లాడి నన్ను బలపరచినాడు. అటు తరువాత పున్నయ్యగారు పాస్టర్ కె. కురియన్ గారి వద్దకు నన్ను తీసుకొని వెళ్ళి పరిచయం కలిగించి రివైవల్ క్రిస్టియన్ సెంటర్ దేవుని సహవాసమునకు నడిపించిరి. పాస్టర్ కె.కురియన్ గారు యేసు ప్రభువు నామంలో నన్ను ఆదరించి వాక్య జ్ఞానముతో నా కొరకు ప్రార్థన చేసి ఆదరించి బలపరిచినాడు. నా కొరకు ప్రార్థించిరి. దైవజనుడైన ఎ.జె. మాథ్యూస్‌గారు ప్రవచించిరి. నా కొరకు ప్రార్థన చేసిరి. అపుడు మలయాళ బాషలో వారు ప్రార్థించగా పాస్టర్ గ్రేస్ కురియన్ గారు తెలుగు లోనికి అనువదించిరి. అనంతరము వారు పరిశుద్ధాత్మ ద్వారా నా గురించి ప్రవచించిరి. ఆ ప్రవచన సారాంశము ఏమనగా ఒక పచ్చని చెట్టును

గొడ్డలితో నరికివేస్తే ఏవిధముగా మొండెమై యుంటుందో – ఒకప్పుడు పచ్చని చెట్టులా Remove Watermark Now
ఉన్న నా జీవితాన్ని నరికి వేయబడిన చెట్టులా ఉన్న నా జీవితమును అనగా సమస్తమును కోల్పోయినావని, అనగా కృంగిపోయిన స్థితిలో ఉన్నావని, నిస్పహాయుడవై యున్నావని దేవుడు నాతో మాట్లాడినాడు. నా శత్రువులు ఇంకా వీడు ఎందుకు బ్రతికియున్నాడని కుట్రలతో వెంటాడాలని, పగ, ద్వేషాలతో నన్ను తరమడానికి సిద్ధంగా యున్నారని దేవుడు నాతో మాట్లాడి యున్నాడు. నా పరిస్థితి అంతయూ అలాగే యున్నది. అయితే దేవుడు నీవు భయపడకుము నాకుమారుడా నిన్ను నేను ఏర్పరచుకున్నాను, నీ శత్రువులను నీకు మిత్రులుగా చేయుదును. నీవు నీ తల్లి గర్భములో పిండమునై యుండగా నా కన్నులు నిన్ను చూచెను. నీవు నా ప్రణాళికలో ఉన్నావు. నేను నీకు తోడై యున్నాను. అని చెప్పి నమ్మి, నన్ను వెంబడించు అని ప్రభువైన యేసు నాతో మాట్లాడినాడు. నన్ను బలపరచినాడు.

1. నీవు ఏదైతే పోగొట్టుకున్నావో, నీవు పోగుట్టుకున్న ఆస్తిని తిరిగి రెండంతలిస్తానని దేవుడు నాతో వాగ్దానము చేసియున్నాడు.
2. నిన్ను తలగా ఉంచుతాను గాని తోకగా చేయను.
3. నీ శత్రువులను నిన్ను మోసగించిన వారిని నాకు అప్పగించుము. వారిని నీదగ్గర చేయి చాపునట్లు నేను చేయుదునని చెప్పెను.
4. నీవు అప్పుచేయవు ఒకరికి ఇచ్చే స్థితిలో నిన్ను ఉంచుతానని దేవుడు నాకు వాగ్దానము చేసి నన్ను బలపరిచినాడు. పై ఇద్దరి దైవ బిడ్డలు దేవుని సేవకుడైన ఎ.జె. మాథ్యూస్ గారి ప్రవచన సారాంశము ఒక్కటే అని నేను తెలియపరచు చున్నాను. నాకు బాప్తిస్మము యిచ్చిన దైవజనులు పాస్టర్ కె.కురియన్ గారు. ఇప్పుడు నన్ను ఆత్మలో బలపరిచిన వీరందరికి యేసుక్రీస్తు నామమున నా యొక్క హృదయపూర్వక వందనములు ఇపుడు నేను సహవాసములోనున్న దేవుని సంఘమురివైవల్ క్రిస్టియన్ సెంటర్, ఆర్.ఇ.సి. పోస్టు దర్గారోడ్, హన్మకొండ.

iSkysoft

**చివరిగా నా మనవి :**

యావద్భూమి మీద ఉన్న మానవులమైన మనమందరము మన యిష్టాను సారముగా జీవించకుండా, దేవుని చిత్తమేదో తెలుసుకొని, దేవుని చిత్తానుసారముగా జీవించవలెను. దేవుడు (యేసు ప్రభువు) పరిశుద్ధుడు, కావున మానవులమైన మనలను పరిశుద్ధత కలిగి ఉండవలెనని కోరుచున్నాడు. ఏదైనను మార్కెట్లో డబ్బుతో కొనవచ్చునుగాని, రక్షణ అనునది

కోట్లాది రూపాయలు (వెచ్చించినను) ఖర్చు చేసినను కొనలేము. కేవలము దేవుని యొక్క ఉచితమైన కృప ద్వారా యేసు ప్రభువును మాత్రమే తన స్వంత రక్షకునిగా అంగీకరించిన వారికి ఆయన తన రక్షణను అనుగ్రహించును. యేసు ప్రభువును హృదయముతో అంగీకరించిన యెడల, వారికి ఈ లోకములో నిత్య సంతోషము, పరలోకమందు నిత్యజీవము కలుగును.

Remove Watermark Now

**ముగింపు ముఖ్యమైన సలహా :**

సహోదరీ, సహోదరుడా, నేను ప్రభువును నమ్మిన తరువాత ఒక్క రూపాయి కూడా కొబ్బరికాయలకు గాని, ఊదిబత్తులకు గాని క్యాండిల్స్‌కు గాని ఖర్చుపెట్టలేదు. కేవలము నా దేవునికి నా హృదయము అంతటితో నమ్మి వెంబడించి ప్రార్థించినాను. సహోదరి సహోదరుడా నా యొక్క ఈ సత్యాన్వేషణ సాక్ష్యమును, మరియు యేసయ్య రక్షణ సువార్తను గ్రహించి, సత్యము గ్రహించి నావలె నీవు కూడా యేసు ప్రభువును తెలుసుకొని విశ్వసించి, పాప క్షమాపణ, స్వస్థత, శాంతి సమాధానములు, మారు మనస్సు రక్షణ పొంది దేవుని వెంబడించమని నేను మనవి చేయుచున్నాను. ఇదే నా ఆశ. దేవుడు మిమ్ములను దీవించును గాక.

iSkysoft

ప్రభువైన యేసయ్యకు మహిమ కలుగును గాక.
దేవునికి స్తోత్రములు వందనాలు హల్లెలూయ.

సాక్ష్యము యొక్క ప్రతుల కొరకు సంప్రదించు నా చిరునామా:
యస్. వంశీ అబ్రహం (సూదిరెడ్డి వంశవర్ధన్ రావు)
ఇ.నెం. ఎల్.ఐ.జి. 31/3, హౌజింగ్‌బోర్డ్ క్వార్టర్స్,
సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్, నక్కల గుట్ట
హన్మకొండ - 506001. ఫోన్ : 9949568589

Remove Watermark Now

# 33. చావుగోతినుండి నన్ను లేవనెత్తి దయను కృపను ప్రభువు చూపించారు

**జాలా దాస్ నెల్సన్, అమెరికా**

కీర్తనలు: 118:17



"నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను"

నేను నామ కార్థ క్రైస్తవ కుటుంబములో జన్మించాను. నా తండ్రి ఎ.యి.ఎల్.సి.సంస్థలో బోధకునిగా పని చేసేవారు. నా తల్లి ఉపాధ్యాయ వృత్తిలో ఉండేది. నా తల్లిదండ్రులుకు పుట్టిన వారిలో చివరి కుమారుడిగా జన్నించాను. క్రైస్తవ క్రమంలో పెరిగాను. పల్లెటూరిలో జీవించుట వలన పరిసరాల ప్రభావం వలన దురలవాట్లు చేరాయి. ఆ పల్లెటూరిలోని 7వ తరగతి వరకు విద్యనభ్యసించాను. నేను 4వ తరగతిలో ఉండగనే సిగరెట్లు అలవాటు చేసుకున్నాను. దీనివలన చిల్లర దొంగతనాలు చేసేవాడిని నాకు యిద్దరన్నయ్యలుండేవారు. అన్నయ్యలు, పెద్దక్క ప్రభువు సన్నిధికి చేరారు. మా పెద్దక్క జె.సి.గ్రేస్‌గారు విజయవాడలో ఉద్యోగిగా వుండేది. నేను అక్క ప్రక్క స్టేషన్ కృష్ణా కెనాల్‌లో విడిపోయాము. రైలు వెళ్లిపోయింది. నా దగ్గర అక్క పెట్టిన గుడ్డ సంచి రైలులోనే ఉండిపోయింది.

ఇల్లు చేరగానే "నెల్సన్, సంచి ఏది? అని అక్క అడిగింది వెంటనే నా చిన్న వయస్సులో గులక రాళ్ల గుట్టపై మోకరించి ప్రార్థించాను. ఆ తరువాత స్టేషన్ మాస్టారితో చెప్పాను. ఆ స్టేషన్ మాస్టరు ఎదురుగా వచ్చే మరొక రైలు గార్డుకు చెప్పి బ్యాగ్ తీసుకొని నాకిచ్చారు. నా ప్రార్దన ఆలకించాడని నమ్మాను. నా చిన్నక్క బ్లాండినగారు టీచర్‌గా పని చేసేవారు. ఆమె నేను నేటికి సజీవంగా ఉన్నాము.

నేను ఎస్.ఎస్.ఎల్.సి. చదువు మద్రాసులో పూర్తి చేసుకొని ఎ.సి. కాలేజీ గుంటూరులో ఇంటర్, బి.ఎ. ముగించాను. ఎమ్.ఎ. చదువుటకునా యింటిలో ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. మద్య తరగతి కన్నా దిగువ స్థాయిలో ఉండేవాళ్లం. నా కోసం మా అక్క తన బంగారము తాకట్టు పెట్టి నా చదువు కొరకు ఆ రోజుల్లో రూ. 300/-లు సహాయము చేసింది. ఆ తరువాత ప్రభుత్వ స్కాలర్ షిప్ సహాయంతో చదువుకోగలిగాను.

Remove Watermark Now

ప్రభువు కృపలో 1966 నుండి డిగ్రీ కాలేజీలో ఎస్.ఎస్.ఆర్. & సి.వి.ఆర్. విజయవాడలో ఉద్యోగం లభించింది. నా స్వంత జ్ఞానంపై సంపాదించానన్న భావములో నుండి, దేవుని ఉచిత కృపవలన ఉన్నత స్థాయికి చేరానన్న గ్రహింపు లేక క్రొత్త అలవాట్లకు బానిసయ్యాను. మద్యం, జూదం, కీళ్ళీలు, వాడేవాడిని. 1966లో మంచి జ్ఞాన వివేకములు గల ఉత్తమ యిల్లాలైన రోజ్ విజయ సంతోషముతో నా వివాహము జరిగినది. దేవుని వలన గొప్ప భాగ్యము లభించినదని నేను చెప్పగలను. అందరూ ఆడ పిల్లలే కలిగారు. చాలా బాగా చదువుకొనేవారు. బందుమిత్రులందరూ నాకు ఆడపిల్లలే కలిగారని చాలా జాలి పడేవారు. అందరూ ఆశ్చర్య పడే రీతిగా నా భార్య తెలివి తేటలు, వివేకంతో జ్ఞానముగల స్త్రీ తన యిల్లు కట్టుకుంటుంది. సామెతలు 31లో నున్న స్త్రీ వలె బిడ్డలను చాలా శ్రద్ధగా చదివించింది. మంచి కుటుంబములో విద్యావంతులు, బుద్ధిమంతులైన అల్లుళ్ళు పొందగల్గు దన్యత పొందాము. అందరూ నేడు ప్రశంసించే స్థాయిలో ప్రభువు దీవించారు. ఉద్యోగంలో కొన్ని మార్పులు ఎదుర్కొన్నాను. తరువాత 1990లో మరొకసారి గుండె పోటు ఎదుర్కొన్నాను. అదే సంవత్సరము పెద్ద కుమార్తె కరుణ వివాహము జరిపించాము. ఒకసారి నన్ను ప్రేమించిన దైవ జనుడు నన్ను గూర్చి చెప్పిన మాటలేమనగా "నీవు మరణించుట దేవునికిష్టము లేదు గనుక మరికొంత కాలము ఈ లోకములో నుండమని" ప్రభువే సెలవిస్తున్నారు యీ మాటలు శ్రీ డాక్టరు పీతల శ్రీనివాసరావుగారు చెప్పినది అక్షరాల నిజమైంది.

iSkysoft

**మొదటి అద్భుతము :**

అది 1990వ సంవత్సరము నాకు పాటిబండ్ల శివ ప్రసాద్‌గారు నేడు ఎన్.టి.ఆర్. మెడికల్ కాలేజీ ఆఫీసులో పని చేస్తున్న వ్యక్తి గతంలో నా పూర్వ విద్యార్థి గనుక నన్ను ప్రభుత్వం ఆస్పత్రిలో చేర్పించినారు. నాకు ఆ రోజుల్లో గుండె పరంగా సమస్య ఏర్పడిననూ దేవుడు స్వస్థ పరచి ఒక వారంలో యింటికి పంపారు. నాకు క్రొత్త జీవితమిచ్చారు.

**రెండవ అద్భుతము :**

మా ఇంటిలో పని చేస్తున్న పని మనిషి మా ఇంటిలో ఉన్న బంగారాన్ని దొంగిలించింది. అద్భుతంగా ఆ నగలు నాలుగు రోజులలో మాకు అందేటట్లు దేవుడే సహాయం చేసారు.

Remove Watermark Now

## మూడవ అద్భుతము

అది 1998వ సంవత్సరము నా నాలుగవ కుమార్తె సునీత అమెరికా నుండి వస్తున్నప్పుడు విమానాశ్రయంలో ఆమెను కలిసి విజయవాడ తీసుకొని రావాలని తలంచాను. నా స్నేహితుడైన ఎ.ఎమ్.రాధాకృష్ణమూర్తిగారు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో జాయింట్ డైరెక్టర్‌గారు కారు నాకిచ్చి వాడుకోమనగా బయలుదేరాను. అది మే నెల 29వ తేదీ మధ్యరాత్రి వేళలో ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్తూ నేను డ్రైవర్ కారుతో పాటు దేనికో గ్రుద్దుకొని 20,30 అడుగుల లోతులో ఉన్న హుస్సేను సాగర్‌లో పడిపోయాము. కారు నుజ్జయి నామరూపాలు లేకుండా పోయింది. నేను డ్రైవర్ అద్భుత రీతిగా ప్రాణాలతో స్వల్ప గాయాలతో బయట పడ్డాము.

కీర్తనలు: 91:11 " నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు  ఆజ్ఞాపించును ఈ బైబిలు వాగ్దానము నా పట్ల నెరవేరింది.

క్రీస్తు అద్భుత హస్తాలు, గాయపడిన విలువైన చేతులే మమ్ము బ్రతికించాయి వెంటనే నా సన్నిహిత స్నేహితులైన రాధాకృష్ణమూర్తిగారు, సుజాతారావుగారు, నా దగ్గరకు వచ్చారు. నేను ఎ.సి. కాలేజీలో చదువుకున్న రోజుల్లో స్నేహితుడైన ఆల్ఫ్రడ్‌గారికి నా పరిస్థితి తెలిపారు. "నీ వింకా బ్రతికి ఉన్నవా? బ్రదర్! అని ఆశ్చర్యంగా ప్రశ్నించారు. దేవుడు చేసిన అద్భుతాన్ని గుర్తించడానికి ఆ రోజుల్లో నా ఆత్మీయ నేత్రాలు తెరువలేని పామరుడిగానే వున్నాను. నా కుటుంబ పరంగా దేవుడు ఎన్నో దీవెనలనిచ్చారు. 5 సం॥ల కాలంలో 4గురు కుమార్తెల వివాహము జరిపించాను. ఎవరి దగ్గర ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకోలేదు. నా జీవిత కాలములో 75% కాలమంతా దేవుడు చేసిన మేళ్లను గుర్తించుకొనే గడిపాను ఉద్యోగము విరమించే వయసు వరకు సరియైన భక్తి జీవితం లేదు. మేము స్థానికంగా క్రమంగా వెళ్ళే లూథరన్ చర్చిలో సంఘ పెద్దగా 10 సం॥లు చైర్‌మెన్‌గా పదవిలో నుంచి చాలా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఉజ్జీవ ప్రార్థన సమావేశాలు నిర్వహించి మంచి పేరు పొందాను. సెయింట్ లూథరన్ చర్చీ ఈస్టు పారిష్ బాబాజీపేటలో నుండేది.

## నాల్గవ అద్భుతము:

అది 2014వ సం॥ నాకు సన్నిహితంగా ఉండే స్నేహితులు సుజాతారావుగారు మూర్తిగారు నాతో మాట్లాడే సందర్భంలో నా మాటల్లో అపస్మృతిని గమనించారు. మానసికంగా స్థిరత లేని స్థితిని స్పష్టంగా గమనించి న్యూరో డాక్టర్‌ను సంప్రదించే

అవకాశమిచ్చారు. స్కానింగ్ పరీక్షలు జరిపారు ఊపిరితిత్తులలో దోషమేర్పడిన తెల్పారు. ఇల్లు చేరిన తరువాత ఒక రోజులో అపస్మారక స్థితికి చేరాను. మా సంఘ పెద్దయైన డాక్టరు ప్రశాంత్‌గారు, విజయ్‌కుమార్‌గారు. తక్షణము వ్యానులో అమెరికన్ ఆస్పత్రికి తరలించారు. కొన్ని రోజులునా జ్ఞాపకశక్తి పూర్తిగా కోల్పోయాను. అసహాయ స్థితిలో నిర్వీర్యుడనయ్యాను. నా కొరకు అనేక సంఘాలలో ప్రార్థనా మందిరాలలో ప్రార్థనలు జరిగించారు.

అమెరికాలో ఉన్న ప్రార్థనా పరులైన అల్లుళ్ళు కుమార్తెలు ప్రార్థించారు. ఎడతెగక చేసిన ప్రార్థనా ఫలితంగా నేను సంపూర్ణ ఆరోగ్యంతో స్థిర పడ్డాను. వారందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నా అనారోగ్యం కేవలం క్షయ వలన అని ట్రీట్‌మెంట్ ఇచ్చారు.

నా శరీరము శుష్కించి క్షీణించింది నా బరువు 45 కేజీలకు చేరింది. నిలబడలేని స్థితిలో యింటివద్ద నా భార్య అవిరామంగా చేసిన ప్రార్థన, పరిచర్య ద్వారా కోలుకోగలిగాను. నా పెద్ద కుమార్తె అమెరికా నుండి వచ్చి ఒక నెల మాతో గడిపింది. మూడవ కుమార్తె మాతోనే వుంటూ మా బాధ పంచుకొన్నది. కొంత ఆరోగ్యంతో ఉండగా అమెరికాలో నా కుమార్తెలు అల్లుళ్ళు మమ్ములను ఆహ్వానించారు. ఒకసారి వారిని కూడా చూచి నా జీవితం ముగించవచ్చునని నా స్వంత ఆలోచనలతో గడిపాను. దేవుని చిత్తము గ్రహించుట మనుష్య హృదయానికి గోచరము కాదు గనుక నా పట్ల దేవుని ప్రణాళిక అద్భుతంగా నెరవేర్చుటకు సంసిద్ధమయ్యారు.

## అమెరికాలో ఎదుర్కొన్న గొప్ప అద్భుత అనుభవం

అది 2014వ సం॥ మే నెలలో అమెరికా చేరేసరి అలసిపోయాను. ముందుగా బంధువులు, స్నేహితులు సుదీర్ఘ ప్రయాణము మంచిది కాదని నిరుత్సాహపరిచారు. అయినను మా ముగ్గురు కుమార్తెల వద్ద చాలా ఆనందంగా కాలము గడిపాము తిరిగి సెప్టెంబరు 29వ తేదీన విజయవాడ చేరాలని ప్రయత్నించే రోజుల్లో ముందు చివరి అమ్మాయికెనెటికట్ వద్ద కొన్ని రోజులు గడప దలచాము నా శరీరంలో విపరీతమైన నీరసం ఆవరించి లేచి నడువలేని స్థితి కలిగినది. మా అల్లుడు సాల్మన్‌రాజు ఆ ప్రాంతంలోనున్న సెయింట్ ఫ్రాన్సిస్ ఆస్పత్రికి తీసుకొని వెళ్ళి చూపించారు. ఆ ఆస్పత్రి 13 సం॥గా వైద్య సేవలందించే సంస్థ. వైద్య పరీక్షలన్నీ జరిపిన తరువాత నేను ఊహించని భయంకర చేదు నిజాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. సి.సి.ఎల్. వ్యాధి ఉన్నదని నిర్ధారణ



Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

చేసారు. క్రానిక్ లింఫ్టిక్ లుకేమియా అనగా రక్తములో క్యాన్సర్ఉన్నదని తెలిపారు. నా భార్య దు:ఖమునకు అంతము లేదు. పిడుగు పడిన అనుభవంతో నా బిడ్డలు మేము చాలా బాధతో అన్యప్రాంతములో కృంగిపోయాము. ఆ తరువాత చికాగోలో సునీత పేరుగల కుమార్తె వద్ద అల్లుడు మాయ్య సహకారంతో వైద్యం చేయించాలని నిర్ణయించారు. పెద్ద కుమార్తె అల్లుడు  డెట్రాయిట్ నుండి వెంటనే మమ్ములను చేరి ఆదరించారు. అంతా కలసి సంప్రదింపులతో వైద్యం ఆరంభం జరిగించి పోయి ఇండియా వెళ్లి వైద్యం చేయించుకోవాలని ఆలోచించాము గానీ అమెరికా డాక్టర్ల చికిత్స, వారి ఆప్యాయత కేసు గూర్చి వివరించిన తీరు నన్ను అతిగా ఆకర్షించి ముగ్దుడిని చేసింది. ఆర్థిక సహాయం చికిత్స విధానం గూర్చి వివరించిన డాక్టర్లు వీలు పడదని తెలిపారు. ఆ రోజు భారంతో ప్రార్థించాము. మరుసటి రోజు వీలుపడదని చెప్పిన డాక్టరు రాలేదు. వారి స్థానంలో వచ్చిన మరొక డాక్టరు ఎంతో ఆశావాదంతో మాతో సంప్రదించి సంతోషంగా మాకు ఆర్థికంగా సహాయం చేయగలమన్నారు.

నా వైద్యనికి వాడిన సొమ్ము రెండు కోట్లు రెండు లక్షలు కలలో కూడా ఊహించని రీతిగా 5 నెలలు క్రమంగా కిమోథెరపీ అందించారు. సైడ్ఎఫెక్ట్స్ వస్తాయని చాలా భయపడ్డాను. ప్రతి దినము నూతన వాత్సల్యముతో ప్రభువు మమ్ము ఎరిగిన వారెందరో కన్నీటితో ప్రార్థించిన  ఫలితంగా పూర్తిగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతుడనయ్యాను. దేవుని చిత్తంలో మేము అమెరికా ప్రవేశమునకు కారణం దేవుడే అద్భుతాన్ని జరిగించి నాలో మానసిక మార్పు, దేవుడిపై ప్రగాఢ విశ్వాసము నెలకోల్పుటకేనని నా నమ్మిక.

iSkysoft

నా కై ఆస్పత్రివారు వాడిన మందులు 2014 మార్చిలో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఇండియాలో ఆ మందులేదు డాక్టరు రాబర్టుగారు నాతో చెప్పిన దేమనగా గతంలో ఇండియాలో చేసిన చికిత్స చాలా తప్పుగా జరిగిందనియు, ఆరంభమైనది ఇండియాలోనే గాని దానికి గుర్తించగలిగింది అమెరికా దేశములోనెనని తెలిపారు.

ఇది దేవున ఉచిత ప్రేమ, దయ, ఆయన ప్రత్యేక ప్రణాళిక అని నమ్మాను నా శేష జీవితమంతా ప్రభువు నా పట్ల చేసిన మేలులన్ని తలంచి నిండు కృతజ్ఞతతో ఆయన సన్నిధి చేరి ఆరాధించి ఆయనను సేవించాలని నిర్ణయించుకున్నాను.

ప్రభువు నా కిచ్చిన వాగ్దానము చాలా గొప్పది.

Remove Watermark Now

కీర్తనలు: 86:13

"ప్రభువా, నా దేవా, నా యెడల నీవు చూపిన కృప అధికమైనది పాతాళము అగాధము నుండి నా ప్రాణమును తప్పించి యున్నావు. మరొక వచనము కూడా నా కొరకేయని నమ్మాను.

కీర్తన 118:18

యెహెూవా నన్ను కఠినముగా శిక్షించెనుగాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు.

ప్రభువు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లించగలను? రక్షణ పాత్రను చేబూని నిత్యము ఆయననె వెంబడిస్తాను.

ప్రభువు నీకే సదా మహిమ కలుగుగాక ఆమెన్............................

నా కొరకై ప్రార్థించి, నా పట్ల ప్రేమ చూపిన ప్రతి వ్యక్తికి నా నిండు కృతజ్ఞతలు

ఎన్నిక లేని నా పట్ల దేవుడు చేసిన మేలులకై సాక్ష్యము వ్రాయుట ప్రభువు కృప

iSkysoft

హల్లేలూయ.......

దేవుని కృపతో బాల్యము నుండి నన్ను సంరక్షించి గొప్ప కృపలను చూపించి, నేటి వరకు ఆశ్చర్యరీతిగా సజీవముగా నన్ను నిలిపి భద్రపరచిన నా ప్రబువుకు నా వందనాలు చెల్లిస్తున్నాను. జగత్తు పునాది వేయ బడకముందే దేవుడు నన్ను ఎన్నుకున్నారు. ఆయనలోనే జీవించాలని నిర్ణయించారు. ఆయన నా పట్ల ఉన్న సంకల్పము గూర్చి నేనెన్నడూ ఆలోచింకలేకపోయాను. దేవుని కృప అపారమైనందున ఆరోగ్యముతో నుండి భార్య బిడ్డలతో ఆయన యందు ఆనందిస్తున్నా ఉన్నాను.

Remove Watermark Now

Remove Watermark Now

# 1. అంధత్వానికి అందమైన నిర్వచనాన్ని ప్రపంచానికి అందించిన-హెలెన్ కెల్లర్

**హెలెన్ కెల్లర్**



"సాధారణ మనుష్యులు కలలో కూడా ఊహింపశక్యంగాని దౌర్భాగ్యమైన జీవితాన్ని గడిపి, చివరకు ప్రపంచ మేధావుల నీరాజనాలందుకొన్న హెలెన్ కెల్లెర్ జీవితం మనందరకు ముఖ్యంగా తమకున్న కష్టాలను భూతద్దంలో చూచుకొని బెంబేలెత్తిపోయి ఎందుకూ పనికిరాని వైరాగ్యాన్ని మాట్లాడుతూ తమ కష్టాలకు సమాప్తి ఈ లోకంలో లేదు అని నిర్ధారణకొచ్చే నేటి యువతరానికి ఆమె జీవితం కనువిప్పు కాగలదు." అని ఎన్నో సమయాలల్లో ఎందరో ప్రముఖులు ఉద్ఘాటించడం కెల్లెర్ తన జీవితంలో అనుభవించిన నరకయాతనకు నిదర్శనం. దీని ద్వారా స్ఫూర్తి పొంది కొందరైనా తమ "మనసాక్షికి" పని పెడతారని ప్రచురిస్తున్నాము.

iSkysoft

"మీరెప్పుడైనా దట్టమైన మంచులో సముద్రాన్ని చూసారా? ఒక 'తెల్లటి చీకటి మీ చుట్టూ కప్పేసినట్లు వుంటుంది. అలాంటి అస్పష్టమైన అయోమయం లోంచి ఒక ఓడ, ఒడ్డుకి రావటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. అటువంటి ఓడ తెచ్చే కబురు కోసం తీరాన నిలబడి ఎదురు చూస్తున్నదానిలా, నా చదువు ప్రారంభానికి ముందు వేచి వున్నాను." 1880 పుట్టిన హెలెన్ కెల్లెర్ పద్దెనిమిది నెలల వరకూ అందరూ పిల్లల్లాగే వుండేది. నడవటం, మాట్లాడటం, ఆసక్తి వగైరా అంతా మామూలే. కానీ ఆ అందమైన బాల్యం తాలూకు కల క్రమక్రమంగా అస్పష్టమైంది. ఒక సంతోషం, శూన్యంలోకి ప్రయాణం చేసింది. "ఒక వర్షఋతువులోని చినుకు – అందమంతా కలసి – గ్రీష్మకాలపు వేసవికి, మాడిపోయినట్లు, ఒక పర్జన్య ఘోష నా చెవుల్నీ ఒక సుడిగాలి దుమ్ము నా కళ్ళనీ కమ్మేసింది. క్రమక్రమంగా నా కనుల ముందు నుండి వెలుగూ, నా చెవుల నుంచి శబ్దమూ దూరమైపోయాయి." ఏడాదిన్నర వయసులో వచ్చిన విషజ్వరం ఆపాప చూపునీ, వినికిడినీ దూరం చేసింది. ఆమె ఆ రోజుల్ని తిరిగి గుర్తు చేసుకుంటూ వుంటుంది. "ఒక అర్ధరాత్రి మెలకువ వచ్చింది. కనుల ముందు దృశ్యాలు అస్పష్టంగా కనపడసాగాయి. నాకేమీ అర్థం కాలేదు.

Remove Watermark Now

రోజులు గడుస్తున్న కొద్దీ... చీకటితో స్నేహం పెరిగేకొద్దీ... నాకు స్పష్టంగా అర్థమవసాగింది. నేను చెవిటిదాన్ని, మూగదాన్ని, గ్రుడ్డిదానను అయిపోయానని..” నిజానికి, చెవుడు, మూగ అన్న రెండు పదాలు వుంటాయని ఆ చిన్న వయసులో ఆమెకి తెలీదు. ఆ విధంగా అయిదు సంవత్సరాలు గడిచాయి. సంజ్ఞలతోనే జీవితం గడచిపోతుంది. తన చుట్టూ వున్నవారు దాహం వేసినా, ఆకలేసినా తనలా చేతి వేళ్ళు ఉపయోగించరనీ, నోటినీ, శబ్దాన్నీ ఉపయోగిస్తారనీ, వాటిని మాటలంటారనీ ఆమెకి క్రమంగా అర్థమైంది. మనుష్యులు ‘శబ్దం’ చేయవచ్చని తెలుసుకుంది. అయితే ‘శబ్దం’ అంటే మాత్రం ఏమిటో తెలీదు. “సంభాషిస్తోన్న ఇద్దరు మనుష్యుల మధ్య నిలబడి వారి పెదవుల్ని వేళ్ళతో స్పర్శించినప్పుడు, అవి కదలటాన్ని గ్రహించాను. నా చాలా చాలా చిన్నప్పటి గతం మసక మసగ్గా గుర్తొచ్చింది. కానీ వారి పెదాలు ఏ శబ్దాన్ని బహిర్గతం చేస్తున్నాయో తెలియలేదు. నేను కూడా అదే విధంగా శబ్దాన్ని (?) సృష్టించటానికి ప్రయత్నం చేసాను. ఫెయిల్ అయ్యాను. నా ఓటముల విస్ఫోటటనాలు నాకు చాలా వేదన కలిగించేవి. ఒక అదృశ్య శక్తి నన్ను తన రెండు కబంధ హస్తాల మధ్య నలిపివేస్తున్నట్లు, అందులోంచి స్వేచ్ఛ పొందటానికి నేను గింజు కుంటున్నట్లు అనుభూతి కలిగేది.”

iSkysoft

హెలెన్ కెల్లర్ ఆరో ఏట, ఆమె తల్లిదండ్రులు హెన్నె సల్లివాన్ అనే ఆమెని తమ కూతురుకి సంరక్షకురాలిగా నియమించారు. రెండ్రోజులు తరువాత ఆమె, కెల్లర్ చేతిలో ఒక బొమ్మ వుంచి, చేతి వేళ్ళని డి-ఓ-ఎల్-ఎల్ గా అమర్చి ఆ చిన్న పాపతో సంభాషించటానికి ప్రయత్నించింది. ఆ విధంగా మొట్టమొదటిసారి ఆ పాపకీ ప్రపంచానికీ మధ్య ఒక చిన్న సంబంధం ఏర్పడటానికి మొదటి విత్తనం చల్లబడింది. ఇదంత చిన్న విషయమేమీ కాదు. ఈ లోకంలో చెవిటి, మూగ వుంటారు. వారు చూడగలరు. లేదా గుడ్డి వారుంటారు. వారు వినగలరు. కానీ గుడ్డి, చెవుడు వున్నవారు ప్రపంచంతో ఏ విధంగా సంబంధం ఏర్పరచుకోగలరు? చెవి, కన్ను లేకపోతే అసలు కమ్యూనికేషన్‌క దారి ఎక్కడుంది? జ్ఞానం ప్రవేశించాలంటే ఒక మార్గం వుండాలి కదా! నోరు, ముక్కు జ్ఞానాన్ని గ్రహించలేవు. పంచ జ్ఞానేంద్రియాల్లో మిగిలింది ఒక్కటే చర్మం.

**అవును చర్మం! దానితో ఎందుకు ప్రయత్నించకూడదు?**

ఆ విధంగా, తన చేతిలో వున్న మెత్తటి పదార్థాన్ని స్పృశిస్తూ, నాలుగుసార్లు వేళ్ళు తిప్పటం ద్వారా బొమ్మని డి-ఓ-ఎల్ -ఎల్ అని మనుష్యులు ‘పిలుస్తారని’ (?) ఆ పాప తొలిసారి గ్రహించింది. చర్మం ద్వారా ప్రపంచాన్ని చూడటానికి ఒక అరేళ్ళ పాప

చేస్తున్న అద్భుత ప్రయోగానికి తొలి ప్రయత్నం అది! ఆ తరువాత కెల్లర్‌ని ఒక నీటిపంపు దగ్గరకు తీసుకు వెళ్ళింది హెన్నె సల్లివాన్ 'ఆమె టీచర్ గైడ్ ఫిలాసఫర్. చేయి చాపమని చెప్పి నీటిని వదలింది. మరో అరచెయ్యి మీద వాటర్ అని వ్రాసింది.

"ఆ క్షణం నా మనసు చుట్టూ వున్న మిస్టరీ విడిపోతున్నట్లు అనిపించింది. ఒక లాంగ్వేజి, ఒక కమ్యూనికేషన్ మిస్టరీ, మనిషికీ మనిషికీ మధ్య వుండే సంబంధాల్నీ బంధుత్వాల్నీ కలిపే వివిధ వస్తువులూ, వాటికి మనుష్యులు పెట్టుకునే పే... ర్లూ... ఎక్కడో పారేసుకున్న ఒక జ్ఞాపకం, స్మృతి పుటల్లోంచి పునర్జీవం పొంది తిరిగి వచ్చిన అనుభూతి కలిగింది. వాటర్ అంటే నా చేతి మీదకి చల్లగా జారుతున్న అద్భుతమైన 'ఏదో'..."

కెల్లర్ ఆ తరువా చేతుల్తో స్పృశించి, పరిమళాన్ని గ్రహించి ప్రపంచాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించింది. అడవుల మధ్య చెట్లు, మట్టి వాసన, ప్రతి వస్తువుకీ ఒక అస్థిత్వం, ప్రతి వస్తువుకీ ఒక పేరూ వుంటాయని గ్రహించింది. చేతివేళ్ళ భంగిమలు మార్చటం ద్వారా, ఒక్కొక్క నామవాచకానికీ ఒక్కోపేరు ఆపాదించటంలో అమితమైన ఆనందాన్ని అస్వాదించసాగింది. అదొక అపురూపమైన అనుభవం. చిన్న పిల్లలు ఎంతో సులభంగా, మామూలుగా చూసీ, వినీ, పెద్దల్నుంచి తెలుసుకొని గ్రహించగలిగే సాధారణ విషయాన్ని కూడా ఎంతో కష్టపడి, అంతర్ చక్షువుతో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించింది. వస్తువుల సంగతి సరే. విభక్తుల సంగతి? విశ్లేషణాల సంగతి? సంధుల సంగతి? సమాసాల సంగతి? బావోద్వేగాలూ, స్పందనలు, అనుస్పందనలు, ప్రకృతి వర్ణనలూ... అంటే కాదు. రెండు వేర్వేరు అర్థాలనిచ్చే పదాల్ని కలిపే లింకులూ... అన్నిటినీ టీచర్ నేర్పింది. ఒక విదేశీయుడు, తర్జుమాదారు సహాయంతో తెలియని దేశంలో తిరుగాడినట్టు, ఈ మానవ ప్రపంచమనే పరాయి దేశాన్ని ఆమె 'తన' భాషలోకి అనువాదం చేసుకుంది. 1887 క్రిస్టమస్ రోజున, అప్పటి వరకూ 'శెలవు దినం' అంటే ఏమిటో తెలియని హెలెన్ కెల్లర్ కుటుంబాన్ని జీవితంలో మొట్టమొదటిసారి 'మెర్రీ క్రిస్టమస్' సంజ్ఞతో నిద్రలేప గలిగినది. అది అపూర్వమైన రోజు.

ఆ తరువాత ఎనిమిదేళ్ళ వయసులో తన మొట్టమొదటి చరిత్ర పాఠాన్ని 'చేతి సంజ్ఞలతో చెవిటి, గుడ్డి అమ్మాయి దవడ, పెదవులు, నాలుక పొజిషన్‌ని స్పృశిస్తూ, తను కూడా అలాంటి శబ్దాన్ని బహిర్గత పర్చటానికి ప్రయత్నించింది. ఒక మంచు శిఖరం మీద నుంచి జారినట్లు ఆమె స్వరం నుండి మొదటిసారిగా బయటకు వచ్చిన వాక్యం –

Remove Watermark Now
iSkysoft

“ఇక్కడ వేడిగా వుంది కదూ” “అదొక అనిర్వచనీయ అనుభవం. నా ప్రపంచాన్ని నేను గెలిచిన అనుభూతి. నాకు నా మాటలు వినపడలేదు. తాము మాట్లాడే మాటలు మనుష్యులకి వినపడతాయో లేదో నాకు తెలీదు. కానీ నా మాటలు అవతలి వారికి వినపడుతున్నాయని, దానికి గుర్తుగా నా భుజాల మీద అభినందన పూర్వక చేతి స్పర్శ తట్టినప్పుడు, నా చేతివేళ్ళ పని తగ్గిపోయిందన్న ఆనందం అపూర్వం.”

Remove Watermark Now

1894లో హెలెన్ కెల్లర్ కల నిజమైంది. కేమ్‌బ్రిడ్జ్ స్కూల్లో చెవిటి వారి కోసం స్థాపించబడిన క్లాసులో చదివి, ఆ తరువాత ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ కాలేజీలో ప్రొఫెసర్ పాఠం చెపుతూ వుండగా, పక్కన కూర్చున్న సల్లివాన్ ‘తమ’ భాషతో ఆ పాఠాన్ని అనువదిస్తూండగా, లెక్కలు, చరిత్ర, ఫిజిక్స్, జర్మన్ నేర్చుకుంది. ఆమె పరీక్ష పేపర్లు దిద్దటానికి (?) కష్టపడే ఎగ్జామినర్లు అభ్యంతరపెట్టారు. తెలియని విమర్శకులు ‘ఇదంతా నాటకం’ అని కొట్టిపడేసారు. అన్ని కష్టాల్నీ అధిగమించి ఆమె చదువు పూర్తి చేసింది. 1902లో ఆమె నవల విడుదల అయింది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కాపీలు అమ్ముడుపోయాయి. ఆమె గుడ్డిదనీ, చెవిటిదనీ సానుభూతితో ఎవరూ పుస్తకాన్ని చదవలేదు. ఒక ప్రపంచాన్ని వేరే దృష్టితో ఎలా చూడవచ్చో, కనులూ, చెవులూ వున్నవారి కన్నా అందంగా ఈ లోకాన్ని ఎలా దర్శించవచ్చో, ఆహ్లాదంగా చిత్రీకరించబడిన పుస్తకం అది. ఆ తరువాత ఆమెకు పెద్ద పెద్ద రచయితల, సైంటిస్టులతో చర్చించే వీలు కలిగింది. అలెగ్జాండర్ గ్రాహమ్ బెల్, కవి జాన్‌గ్రీన్ లీఫ్ లాటి వారితో పరిచయం అయింది.

iSkysoft

“నిద్రకు మెలకువకూ తేడా తెలియని స్థితిలో... నా చుట్టూ ప్రపంచం ఇంకా శయనిస్తోందో... లేచి హడావుడి పడుతోందో గుర్తించలేని అనుభూతి రాహిత్యంతో నేను మేల్కొంటాను. ఒక్కొక్కసారి భరించలేనంత ఒంటరితనం నన్ను వెలుగు నుంచీ, సంగీతం నుంచీ, ఆనందం నుంచీ దూరంగా లాక్కెళ్ళి ఒంటరిదాన్ని చేసి తన రక్కసి కౌగిలిలో బంధిస్తుంది. అప్పుడు నేను, ఇతరుల కళ్ళల్లో కనపడే వెలుగునీ, వారి చెవుల్లో ప్రకృతి వినిపించే సంగీతాన్ని, వారి పెదవులపై కదలాడే చిరునవ్వునీ నా స్వంతం చేసుకుంటాను...”

హెల్లన్‌కెల్లర్ మంచి భక్తిశ్రద్ధలు గల క్రైస్తవురాలు కావటం విశేషం. “ఏవో కొన్ని లోపాలు దేవుడు నాకు పెట్టినా అంతకు పదింతల జ్ఞానాన్ని నాలో కలిగించిన నా యేసయ్యకు నేను ఋణస్తురాలను”.. ఇవి చివరగా ఆమె చనిపోతున్న సమయంలో హెల్లన్ కెల్లర్ తన వ్యక్తి గత డైరీలో వ్రాసుకున్న చివరి మాటలు. అన్నీ అవయవాలుండిన నీవు నేను ప్రభువు కొరకు ఏం చేయగల్గుచున్నాము? ఆలోచించి క్రీస్తుసేవలో సాగిపోదాం!

Remove Watermark Now

# 2. ప్రపంచ ప్రఖ్యాత మాష్టారి అణిముత్యాలు అనుభవాలు

**– డేల్‌కార్న్**



డేల్‌కార్నీ... సత్యం కంప్యూటర్స్ రామలింగరాజు, INFOSYS నారాయణమూర్తి WIPRO ప్రేమ్‌జీ... హేమాహేమీలకు – ప్రపంచ దేశాల ప్రధానులకు ప్రముఖులకు ఈయన అద్భుత రచయితగా సుపరిచితుడు. వీరికే కాదు ప్రపంచ దేశాలలోని వందలాది విశిష్ట రచయితలకు ఈయన మార్గదర్శి. ప్రపంచ వ్యాప్తంగా ఈయన పుస్తకాలు తర్జుమా చేయబడని భాష లేదు (దాదాపుగా).

క్రీస్తు గురించి ఈయన ఇచ్చిన సాక్ష్యం ఎంతటి అవిశ్వాసులనైనా ఆలోచింపచేస్తుంది. అది కొంతవరకు మా పాఠకులకు ఓదార్పును – ఉత్సాహాన్ని ఇవ్వగలదు.

iSkysoft

**స్వీయానుభవాలు :**

“మిస్సోరి పొలంలో ఎక్కువ శాతం నా చిన్ననాటి రోజుల్ని వెళ్లదీశాను. నా తల్లి స్కూలు టీచరు. తండ్రి పొలం పని చేసి రెక్కలు ముక్కలు చేసుకున్న కష్టం ద్వారా నెలకు అతి కష్టం మీద 12 డాలర్లు సంపాదించేవారు. అమ్మ నా బట్టలను తానే స్వయంగా తయారు చేయడంతో పాటు ఆ బట్టలను శుభ్రపరచడానికి కావలసిన సబ్బుల్ని కూడా తానే తయారు చేసేది. సంవత్సరానికి నా స్వంత ఖర్చు 50 సెంట్లు. ఇదే నాకు ఎంతో ఎక్కువగా ఆ రోజులలో మా పరిస్థితుల దృక్పథంలో ఆశ్చర్యం కల్గేది.

మా పాలనీ, గుడ్లను దగ్గరలోని కిరాణా కొట్టులో యిచ్చి అందుకు బదులుగా పంచదార, ఉప్పు, పప్పు ధాన్యాలకు మార్చుకునేవాళ్ళము. క్రిస్టమస్ రోజున ఒకసారి నాన్న నాకు ఖర్చుపెట్టుకోమని 10 సెంట్లు యిచ్చినపుడు, మా ఊరిలోని డబ్బులన్ని నా దగ్గరే వున్నట్టు సంతోషించాను. ఒక్క గది వుండే పాఠశాలకు 2 మైళ్ళు విపరీతమైన చలిలో నడచి వెళ్ళేవాడ్ని. నా కళ్ళకు చెప్పులు లేకపోవడం వలన మంచులో నడచి నడచి అరి కాళ్ళు బొబ్బలు ఎక్కేవి. చెప్పులు ఆ రోజుల్లో నా దృష్టిలో అదృష్టవంతులు వేసుకునే విలాసవస్తువులు. నా తల్లిదండ్రులు రోజుకు 16 గంటలు కష్టపడేవారు.

Remove Watermark Now

అయినా నా చిన్న నాటి రోజులన్నీ అప్పులు – దారిద్ర్యం మధ్య గడిచాయి. సంవత్సరం అంతా ఎంత కష్టపడినా లాభాల సంగతి అటుంచి అప్పులు స్వాగతం పలికేవి.

మా పొలానికి అప్పు యిచ్చిన బ్యాంకు వారు అప్పు తీర్చలేదన్న కారణాన పొలాన్ని జమ కట్టుకున్నారు. నాకిప్పటికి బాగా గుర్తు. ఒక సంవత్సరం నాన్న పండించిన పంటకు పెట్టుబడి పోను 30 డాలర్లు! 10 సంవత్సరాలు నాన్న పొలంలో ఒళ్ళు గుల్ల చేసుకున్నందుకు లక్షల రూపాయల అప్పులు మిగిలాయి. నాన్న ఆరోగ్యం బాగా క్షీణించింది. చివరకు నాన్నకు మందులు కొంటానికి నయాపైసా కూడా లేకుండా పోయింది. సరైన ఆహారం లేక ఒంటి మీద కండలు కరిగిపోయాయి. నాన్న అస్థిపంజరం లాగా తయారయ్యాడు. 6 నెలలో నాన్న చనిపోతాడని గవర్నమెంటు డాక్టరుగారు అమ్మకు చెప్పారు. అనారోగ్యంతో పాటు నాన్న మానసిక పరిస్థితి కూడా క్షీణించింది. చిన్నప్పుడు అమ్మ ఆందోళన నాకు బాగా గుర్తు, నాన్న బైటికి వెళ్ళి టైమ్‌కు తిరిగి రాకపోతే ఆమె కంగారుతో ఎక్కడ నాన్న మృతదేహాన్ని చూడాల్సి వస్తుందో అని ఆయన్ను వెతుక్కుంటూ పోయేది. ఆకలి – అప్పులు – అనారోగ్యం – వ్యాధులు – బాధలు ఇవి నా చిన్ననాటి జ్ఞాపకాలు.

"ఎన్నోసార్లు నేను ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాను. కాని ఏదో బలమైన శక్తి నా ఆలోచనలను ఆటంకపరిచేది. ముందున్న మంచి రోజులు ఎంతో దూరంలో లేవు అని అనిపించేది." అంటూ నాన్న తర్వాత రోజుల్లో నాకు చెప్పారు. నిజమే మొక్కవోని విశ్వాసంతో అమ్మ అనుదినం చేసే ప్రార్థనలు కొన్ని సంవత్సరాలకు ఫలించాయి. "విశ్వాసాన్ని విడిచి పెట్టకుండా క్రీస్తును ప్రార్థిస్తే ప్రస్తుతానికి ఈ కష్టాల మధ్య చికాకుగా అనిపించొచ్చు. కాని తన భక్తులను మర్చిపోయే బాధ్యతా రహితుడు కాడు మన కృపాసంపన్నుడు" అంటూ ఆ రోజుల్లో అమ్మ మాకు హితబోధ చేసేది. ఆ కష్ట కాలాన్ని పరీక్షా సమయంగా వర్ణించేది.

iskysoft

ఆ రోజుల్లో అన్ని కష్టాల మధ్య కూడా బాధ పడేదే తప్ప ఏనాడు కృంగిపోయినట్లు నాకు కనిపించేది కాదు. రోజు తప్పనిసరిగా సన్నిధి చేసేది. మరీ బాధలు విపరీతంగా వుంటే బైబిలు తీసి నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు. లేనియెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరిచన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్ములను తీసుకొని పోవుదును.' (యోహాను 14:2,3) అనే వాక్యాలు పెద్దగా చదివి తనకు తాను ఆదరణ పొందేది. ఆ కఠిన ఆర్థిక బాధల మధ్య సైతం రోజూ ఒక గంట

సేపు ప్రార్థనను రోజువారీ దినచర్యగా చేసింది. జీవ కిరీటం అం[illegible] ఈ కష్టాలే చక్కటి మార్గాలు అని మాకు నూరిపోసింది.

Remove Watermark Now

ఎలాగైతేనేం అమ్మ విశ్వాసం – కన్నీటి ప్రార్థనలు ఫలితాన్ని అందజేశాయి. నెమ్మదిగా పరిస్థితులు సర్దుకున్నాయి. కష్టాలు సద్దుమణిగాయి. డాక్టర్‌లు ఆరు నెలల్లో చనిపోతాడని కితాబిచ్చిన నాన్నగారు పరిస్థితులు మారిపోవడంతో ఆర్థిక సమృద్ధితో తరువాత 42 సంవత్సరాలు సంతోషంతో బ్రతికి 90 ఏళ్ళ ముసలి ప్రాయంలో కన్ను మూశాడు. అవును ఇప్పుడు నేను చెప్పగలను, ఆ మిస్సౌరి పొలంలోని మా చీకటి బ్రతుకులు నాకు జీవితాంతం తీయటి జ్ఞాపకాలు.

విలియం జేమ్స్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఫిలాసఫి ప్రొఫెసర్‌గా ఉంటున్న రోజులలో క్రైస్తవ విశ్వాసమే మనిషి కష్టాలకు సార్వత్రిక ఔషదము అంటూ ఆయన చెప్పే మాటలు అక్షర సత్యాలు. ఈవిషయాన్ని ధ్రుడీపరుచుకోవడానికి మీరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి వెళ్లవలసిన పని లేదు. మిస్సోరి పొలంలో మా అమ్మ దీన్ని నిజం చేసింది. కరువు – ఆకలి – అప్పులు – వ్యాధులు – ఏవీ కూడా ఆమెలోని విశ్వాసాన్ని తొలగించలేక పోయాయి. క్రీస్తులోని తన సమాధానాన్ని సరి చేయలేక పోయయి. ఇప్పటికీ ఆ రోజులలో ఆమె పాడుకొనే క్రైస్తవ కీర్తనలు నాకు అప్పుడప్పుడు గుర్తుకు వస్తుంటాయి. ఏ మనుష్యుడు కూడా సృష్టిలోని మర్మాన్ని వివరింప జాలడు. నీ శరీరం పని చేస్తున్న విధానమే ఒక గొప్ప మర్మం. అదే విధంగా నీ ఇంటిలోకి ప్రవహిస్తున్న విద్యుత్ తరంగాలు – నీపెరడులో విరబూసే గులాబి పువ్వు – కిటికీ గుండా కనిపించే పచ్చటి గడ్డి అన్నీ అంతుబట్టని మర్మాలే.

MOTOR RESEARCH LABORATORIES ను నడిపించే మేధావి చార్లెస్ ANITACH COLLEGE వారికి సంవత్సరానికి 30 వేల డాలర్లు తను సొంతంగ ఇచ్చి గడ్డి ఎందుకు ఆకు పచ్చగా ఉంటుందో – దానికి గల కారణాన్ని కనుక్కొని తనకు వివరించమని వారికి చెప్పాడు. గడ్డి ఏరీతిగా సూర్యకాంతిని, నీటిని $0_2$ ఆక్సిజన్‌ను ఆహారము, పంచదారగా మార్చుకుంటుందో కనుక్కోగలిగితే మన జీవన నాగరికతను తలక్రిందులు చెయ్యవచ్చు అంటారు ఈయన. మీ కారు పనిచేసే విధానం కూడా అంతుబట్టని మర్మమే. జనరల్ మోటార్స్ ఎంతో సమయాన్నీ – కోట్ల రూపాయలను వ్యయపరిచినా కారులోని ప్లగ్ యొక్క స్పార్క్ –కారు ముందుకు ఎలా నడిపించగలదో కనిపెట్టలేకపోయారు. కారు ఎలా ముందుకు నడుస్తుందో అనే దానికి కారణాలు

Remove Watermark Now

తెలియకపోయినా కారు ప్రయాణాన్ని ఆనందిస్తాను. విద్యుత్ తరంగాల ప్రవాహానికి గల కారణాలను కనిపెట్టలేక పోయినా నా గదిలోని చల్లటి గాలిని – చీకటిని తరిమే వెలుగును ఆస్వాదిస్తాను, అనుభవిస్తాను.

అలాగే దైవ ప్రార్ధన లోని హేతువులు – కారణాలు ఈ ఛాందసవాద ప్రపంచానికి నేను వివరించలేకపోవచ్చు కానీ నా ప్రార్ధన లోని ఫలాలను నెరవేర్పులుగా జీవితాంతం అనుభవిస్తూనే ఉంటాను. ఇక ఇంతకు మించిన వివరణ అనవసరం అని నా ఉద్దేశం."

> మెట్ట వేదాంతాన్ని వల్లెవేస్తూ సమయాన్ని వ్యర్ధ పరచడం కంటే..
> అదే సమయాన్ని సద్వినియోగపరచుకొని నీ అభ్యున్నతితో
> క్రీస్తుకు సజీవ సాక్ష్యంగా నిలబడటం ఉత్తమం.. కాదా! ఆలోచించండి!!!

యెహోవా నా అంతము ఎట్లుండునది నా దినముల ప్రయాణము ఎంతైనది నాకు తెలుపుము. నా ఆయువు ఎంత అల్పమైనదో నేను తెలిసికొన గోరుచున్నాను –(కీర్తన 39:4)

"నేనొక్కడినే దుఃఖంగా ఉన్నాను. ప్రపంచమంతా కూడా ఆనందాలలో మునిగి తేలుతుంది." కష్టాలలో ఉన్న ప్రతి మనిషికి ఈ ఆలోచన రావటం సర్వసాధారణం. ఐన్‌స్టీన్, న్యూటన్, ఎడిసన్ వంటి మహామహుల్ని సృజించిన అవే చేతులు నిన్నూ సృష్టించాయి. ఏమాత్రం తేడాలేదు నువ్వు ఎలా ఉండాలనుకుంటున్నావో అలా ఉండేలా చేయటానికి నీ ఆలోచనలు రూపకర్తలు. ఇక్కడ అర్ధర్ గార్డనర్ రాసిన కథని మీకు చెబుతాను. ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు చాలామంది తరచుగా చెప్పే కథలలో ఇది ఒకటి. నా చేతిలో వున్న కాగితం వైపు దిగులుగా చూసుకున్నాను.

iSkysoft

ఈ దిగులు అనేది నన్నీమధ్య వదలటం లేదు. చాలా సాధించానని చెప్పుకోలేను కానీ, కొంతవరకూ ఫర్వాలేదు. కానీ అంతా అసంతృప్తే. అలా అని నా జీవితం పూర్తిగా అయిపోలేదు. సాధించాల్సింది చాలా వుందని నాకు తెలుస్తోంది. కానీ దిగులు. సరీగ్గా ఆసమయంలో నేనొక మనసుకు సంబంధించిన రోగాల్ని నయం చేసే డాక్టర్ని కలుసుకున్నాను. నా బాధ, ఓటమి, ఒంటరితనం, అకారణ దుఃఖం, వగైరా రోగాల లిస్టు ఆయన ముందు పెట్టాను. నా రోగాలన్నీ నయం చేయటానికి ప్రపంచంలోని మందులన్నీ సరిపోవని నాకు తెలుసు. నేను ఆయన వైపు జాలిగా చూసాను. ఆయన నవ్వుతో నావైపు చూసాడు. ఆ తరువాత నాలుగు పొట్లాలు ఇచ్చాడు.

“మీరు జోకుచేస్తున్నారా డాక్టర్ గారూ” అని అడిగాను.

Remove Watermark Now

“నా బిల్ చూసాక నీ అభిప్రాయం మార్చుకుంటావ్” అన్నాడాయన గంభీరంగా. అక్కడికి వెళ్ళటానికి నాకు రెండు రోజులు పట్టింది. ప్రొద్దున్న ఆరింటికి అక్కడికి చేరుకున్నాను. ఆ ప్రదేశమేమీ మారలేదు. నా బాల్యమంతా అక్కడే గడిచింది. కదా! ప్రతిదీ నాకు గుర్తే. చిన్న సెలయేరు. చుట్టూ సరుగుడు చెట్లు. క్యారియర్ విప్పి బ్రేక్‌ఫాస్ట్ చేసాను. తిండి విషయంలో డాక్టరేమీ నిబంధనలు పెట్టలేదు కదా అనుకున్నాను.

సరిగ్గా ఆరింటికి మొదటి పొట్లం విప్పాను. అందులో ఏమీ లేదు. “జాగ్రత్తగావిను” అని మాత్రం వ్రాసుంది. నాకేమీ అర్థంకాలేదు. ఏం వినాలో తెలియటం లేదు. మూడు గంటలపాటు ఏం వినాలి? నిజంగా డాక్టర్‌కి పిచ్చెక్కిందనుకున్నాను. అయినా మాట ఇచ్చాను కదా. సాయంత్రం వరకూ వెనక్కి వెళ్ళటానికి వాహనం కూడా లేదు. అందుకని వినటం (?) ప్రారంభించాను. పక్షుల చప్పుళ్ళు, దూరంగా పొలాల్లో కూలీల అరుపులు వినపడ్డాయి. ఏటి అలల చప్పుళ్ళు, గాలి చేసే ధ్వనులు, మధ్యలో నిశ్శబ్దం... చాలా ఓర్పుగా వాటిని వినసాగాను. ఏదో స్తబ్ధత, అందులోంచి వచ్చే ప్రశాంతత.

iSkysoft

నా ఒంటరితనం క్రమ క్రమంగా నా ఏకాంతంగా మారుతున్నట్లు అనిపించింది. సరిగ్గా తొమ్మిదింటికి రెండో కాగితం విప్పాను. మళ్ళీ రెండే పదాలు “వెనక్కి వెళ్ళు.” ఎక్కడికి వెళ్ళాలి? నాకు మళ్ళీ అర్థంకాదు. బాల్యంలోని ఆనందప్రదమైన సంఘటనవైపా? మొత్తం వైపా? లేదా – తిరిగి డాక్టర్ దగ్గరికా? నేనా సెలయేటి దగ్గర గడిపిన నా బాల్యం గురించి ఆలోచించసాగాను. అందులో కొన్ని ఆనందప్రదమైన సంఘటనలు కూడా లేకపోలేదు. నా తండ్రి, నన్నూ, నా తల్లినీ కలిపి తిట్టిన సంఘటనలు గుర్తురాలేదు. నా తండ్రి నన్నూ నా తల్లినీ ఎంత కష్టపడి పోషించాడో గుర్తొచ్చింది. అప్పట్లో అతడి చిరాకునీ, (ఇప్పుడు నేనున్నట్టే) జీవితంపట్ల అతడి విసుగునీ గ్రహించగలిగాను. నా బాల్యం ఒక నోటు పుస్తకమైంది. ఏయే లైన్లు అండర్‌లైన్ చేయాలో గుర్తిస్తుంటే మూడు గంటల కాలం గడిచిపోయింది. క్రమ క్రమంగా నేను ద్వేషించే తండ్రితో సహా, అందరూ నాకు అర్థమయ్యారు. మూడో పొట్లం విప్పాను.

“ముందుకెళ్ళు” అని వుందందులో, పై రెండిటి కన్నా విభిన్నమైనది. నా ఆలోచన్లు అంత వేగంగా సాగలేదు. గతం గురించి వెనక్కి వెళ్ళటం సులభం. ముందుకెళ్ళటం అంత సులభం కాదు. ఆర్థిక స్థిరత్వం గురించి, గొప్పవాడిని అవటం గురించి ఆలోచిద్దామనుకున్నాను. బాల్యం గుర్తొచ్చింది. నా గమ్యాల్లో గమ్యాల ఎంపికలో ఏదో

Remove Watermark Now

తప్పునట్టు తోచింది. నాలో శక్తిని గుర్తించకుండా, కేవలం గమ్యం పెట్టుకుంటె ఏం లాభం? గమ్యాలు అందరూ పెట్టుకుంటారు. అది అన్నిటికన్నా సులభం. అన్ని సెలయేళ్ళూ జీవనదులు అవలేవు కదా. అవునంది నా బాల్యపు సెలయరు. అకస్మాత్తుగా నాలో ఏదో వెలిగినట్టు అయింది.

ఇంతకాలం నేను నా విషాదాన్ని 'ఆలోచన' అనుకున్నాను. నా విషాదం, నా మెదడులో స్థిర నివాసం ఏర్పరచుకోవటానికి కావలసినంత చోటు ఇచ్చాను. అనుకోని అతిథిలా అది హాయిగా స్థిరపడిపోయే వీలు కల్పించాను. ఇంకేమీ పనిలేని నా మెదడు, దానితో పాచికోలు కబుర్లు సాగించింది. నా ఆనందం కోసం సినిమా చూసాను. నటుడు నాట్యం చేస్తుంటే ఆ స్థానంలో నన్ను ఊహించుకున్నానే తప్ప, ఆ నటుడిలా అవ్వాలనుకోలేదు. ఆ సౌష్టవం నాకు లేదని సర్ది చెప్పుకున్నాను. నాకు సీటు చూపించిన ఆసినిమా హాలు కుర్రాడు - అర్ధరాత్రి చలిలో ఎంత దూరం ఇంటికి నడిచి వెళ్ళాలో ఆలోచించలేదు. నటుడితో నా దురదృష్టాన్ని పోల్చుకున్నానే కానీ, ఆ కుర్రాడితో నా అదృష్టాన్ని పోల్చుకోలేదు. కోటీశ్వరుడైన ఆ సినిమా దర్శకుడు, హిమాలయాల్లో తెల్లవారుజాము సూర్యోదయాన్ని చిత్రీకరించటానికి ఎంత కష్టపడ్డాడో, ఎందుకు కష్టపడ్డాడో అర్థం చేసుకోలేదు. నేను చూస్తున్న సినిమా హాలు టాయిలెట్ కడిగేవాడు రోజుకి యాభై రూపాయలుకే ఆ పని చేస్తాడని నాకు తెలిసినా, దానికంత ప్రాముఖ్యత ఇవ్వలేదు. వెండితెర నన్ను దాతృత్వంలో ముంచెత్తింది.

ముందు వెళ్ళాలంటే ఏం చెయ్యాలో నాకు అర్థమైంది. ముందు కెళ్ళాలంటే, ఎక్కడున్నామో ముందు తెలుసుకోవాలి. ఎక్కడికి వెళ్ళాలన్నది తెలుసుకోవాలి. వాహనాన్ని, ఇంధనాన్నీ, సమకూర్చుకోవాలి. అన్నిటికన్నా ముఖ్యంగా, అక్కడికి ఎందుకు వెళ్ళాలో కరెక్టు అవగాహన వుండాలి.

నాకు నవ్వొచ్చింది. సెలయేరు కూడా నవ్వింది. పక్షులూ, గాలీ, ప్రకృతి, నా బాల్యం మా నవ్వుతో శృతి కలుపుతుండగా, నాలుగో పొట్లం విప్పాను. "నీ బాధల్ని క్రింద వ్రాయి" అని వుందందులో. వంగి, ఒక ఆల్చిప్పతో ఏటి పక్క ఇసుకలో ఆ రెండు పదాల్నీ వ్రాసి, వెనుదిరిగాను. అచ్చు తప్పుల్ని కూడా చూసుకోలేదు. కొంచెం చీకటి పడగానే సెలయేరు పొంగి ఆ పదాల్ని తనలో కలిపేసుకుని ప్రక్షాళనం చేస్తుందని నాకు తెలుసు. "ఏమీ లేవు" అన్న రెండు పదాలే కదా!

Remove Watermark Now

నేను ఎప్పుడు బలహీనుడనో అప్పుడు బలవంతుడను (2 కొరింథీ 12:10) అనే పౌలు గారి మాటలకు ఒక్కసారి గుర్తుచేసుకోండి. సొంత బలముతో మిడిసి పడితే ఉన్నతస్థాయికి చేరుకోవటం కష్టమే కాని నిన్ను నువ్వు క్రీస్తుకు సమర్పించుకొని “నా జీవితాన్ని అభివృద్ధిపరచు అది సంభూతుడా” అంటూ అంగలారిస్తే ఏదీ కూడా అసాధ్యం కాదు. ఏంటీ ఇంకా నమ్మకం కుదరట్లేదా?

రిచర్డ్స్ బాక్ కేవలం ఒకే ఒక సంవత్సరం కాలేజీలో చదువుకుని అది సరిగా వంటబట్టక విమానం నడిపే పైలెట్ అయ్యాడు. అక్కడ కూడా సరిగ్గా పని చెయ్యలేక ఒక ప్రతికకి ఎడిటర్గా స్థిరపడ్డాడు. దానితోపాటు అతడు కూడా దివాలా తీశాడు. ఆ తరువాత జొనాథన్ లివింగ్స్టన్ సీగల్ అన్న పుస్తకం వ్రాశాడు. కేవలం యాభై పేజీల పుస్తకం అది. దాని ముగింపు ఏం చెయ్యాలో తెలియక ఏడెనిమిది సంవత్సరాలు అలాగే పడేసి ఉంచాడు. దాదాపు పద్దెనిమిది మంది పబ్లిషర్లు దాన్ని తిరగొట్టారు. ఆ తరువాత అది పబ్లిష్ అయ్యింది. డెబ్బై లక్షలకు పైగా కాపీలు అమ్ముడు పోయింది.

ఫ్రెంచి రెవెల్యూషన్ అన్న పుస్తకపు వ్రాతప్రతిని పొరపాట్న నౌఖరు కాల్చేస్తే ఆ పుస్తకాన్ని రచయిత మొత్తమంతా తిరిగి వ్రాసుకున్నాడు.

iSkysoft

ప్రసిద్ధ అమెరికన్ మాజీ అధ్యక్షుడు విన్స్టన్ చర్చిల్కి తెలివితేటలు తక్కువన్న కారణంగా ప్రఖ్యాత యూనివర్సిటీల్లో సీటు దొరకలేదు.

విశ్వవిఖ్యాతి గాంచిన బెథోవెన్కి అతని టీచరు ఫిడేలు నేర్పుతూ ‘నువ్వు జీవితంలో ఫిడేలు వాయించలే’ వని తిడితే అతడు వాద్యాన్ని వాయించటం మానేసి రాగాల్ని సృష్టించడం ప్రారంబించాడు. ఇప్పటికీ అతను పాశ్చాత్య సంగీత సారధ్యంలో విశిష్ఠుడుగానే మిగిలిపోయియున్నాడు.

డిస్నీలాండ్ నిర్మించిన వాల్ట్ డిస్నీ ఒక పత్రికాఫీసు నుంచీ గెంటివేయబడ్డాడు. ఏ సృజనాత్మకతా లేనివాడు పత్రికాఫీసులో పనికిరాదు అన్న కారణంగా అతడు ఉద్యోగం నుంచీ తీసివేయబడ్డాడు. ఆ తరువాత ఎన్నోసార్లు అతడు దివాళాతీసి ఆ తరువాత డిస్నీల్యాండు నిర్మించాడు.

నువ్వెందుకూ పనికిరాని వెధవ్వి అని థామస్ అల్వా ఎడిసన్ని (ఎలక్ట్రికల్ బల్బు సృష్టికర్త) అతని టీచర్లు చిన్నప్పుడు బాగా తిడుతూ ఉండేవారు.

ఐన్‌స్టీన్ నాల్గవ సంవత్సరం వచ్చేవరకూ మాట్లాడలేక పోయాడు. ఏడవయేడు సంవత్సరం వరకూ చదువు అబ్బలేదు. ఏ తెలివి తేటలూ లేని శుద్ధ వాజప్పగా ముద్రవేసి అతనిని మూడు స్కూళ్ళ నుంచి టీ.సి. ఇచ్చి పంపించివేశారు. తరువాత కొంత కాలానికి చరిత్రని మార్చివేసిన సాపేక్ష సిద్ధాంత రూపకర్త అయ్యాడు.

Remove Watermark Now

ప్రసిద్ధ శాస్త్రవేత్త ఐజక్ న్యూటన్ హైస్కూల్ వరకు చదువులో చాలా వెనుకబడి ఉండేవాడు.

మన తాతల్ని తండ్రుల్ని యుక్త వయస్సులో ఉర్రూతలూగించిన జాన్‌క్రేజ్ అన్న రచయిత 753 సార్లు ప్రకాశకుల చేత నిరాకరింపబడ్డాడు. (ఆ తరువాత 564 పుస్తకాలు వ్రాశాడు.)

పైన చెప్పబడిన విజేతలంతా క్రీస్తు మీద ప్రగాఢ నమ్మకంతో ముందుకుసాగి, ఆ పిదప చరిత్రలోని రికార్డులను తిరగవ్రాసినవారే.

## 3. విలియం - కాల్గేటు వాస్తవగాధ

iSkysoft

**నిజమైన ద్రాక్షావల్లి**



"నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము. అపుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును. నీ గానుగులలో నుండి క్రొత్త ద్రాక్షా రసము పైకి పొరలి పారును" – సామెతలు 3:9,10

చాలా కాలం క్రితం విలియం అనే పదహేరేళ్ళ బాలుడు జీవనోపాధి కొరకు ఇల్లు విడిచి బయట ప్రపంచంలో కాలుపెట్టాడు. కారణం తండ్రి అతి పేదరికపు పరిస్థితి. తన ఊరు దాటాలంటే మధ్యలో ఒక నది వుంది. ఆ నదిపైన ఒక పడవ వాడు ప్రజలను అటు ఇటు దాటిస్తూ తన జీవనోపాధిని సంపాదించుకుంటున్నాడు. విలియంను చూస్తూనే "ఎక్కడికి వెళు తున్నావు విలియం?" అన్నాడు. దానికి విలియం "మీకు తెలుసు కదా మా కుటుంబ పరిస్థితి. ఏదైనా చిన్న పని సంపాదించి నాన్నకు అమ్మకు కాస్త సహాయం చేద్దామని."

Remove Watermark Now

ఏం పని వచ్చు నీకు? అన్నాడు నావికుడు. "మా నాన్న సబ్బు తయారీలో సిద్ధహస్తులని మీకు తెలుసు. నేను నాన్న దగ్గర నేర్చుకున్న అనుభవంతో నా స్వంత సబ్బును తయారు చేస్తాను" అన్నాడు విలియం.

తప్పకుండా ప్రయత్నించి మీ నాన్నకు సహాయం చేయి. అయితే పెద్దవాడిగా నీకు రెండు బంగారు సూచనలిస్తున్నాను. రోజు దేవుడికి ఆయన చిత్తం కొరకు ప్రార్థించు, రెండు, నువ్వు ఎంత సంపాదించినా దానిలో దశమభాగం దేవుడికి ఇవ్వడం మర్చిపోకు. దేవుడు నిన్ను దీవిస్తాడు. అన్నాడు ఆ నావికుడు.

విలియం తనకున్న చిన్న అనుభవంతో ఒక సబ్బు తయారుచేసే ఫ్యాక్టరీలలో చేరాడు. చేరిన రోజు నుండే నావికుడు ఇచ్చిన సూచనలు తూ.చా. తప్పకుండా పాటించసాగాడు. తనకు ఎంత వస్తే అందులో దశమ భాగం దేవుని కివ్వసాగాడు. మిగిలిన డబ్బును కుటుంబానికి పంపేవాడు.

అతి త్వరలోనే ఒక్కొక్క మెట్టు అధిగమిస్తూ కంపెనీ మేనేజర్ అయ్యాడు విలియం విలయం ఇచ్చే అతి విలువైన సలహాలు, సూచనలతో త్వరలోనే ఆ సబ్బుల కంపెనీ ఆ దేశంలోనే అత్యంత పేరుగాంచిన కంపెనీలలో ఒకటయి పోయింది. లాభాలతో పొంగి పొరలసాగింది. ఆ కంపెనీ యజమాని విలియంను తన వాటాదారునిగా నియమించాడు.

విలియం ఇప్పుడు తన రాబడిలో యాభై వంతులు దేవునికివ్వసాగాడు. ఫలితంగా దేవుని ధనాగారం నుండి ధనవర్షం విలియంపై కురియసాగింది. కొంత కాలానికి ఆ ఫ్యాక్టరీ యజమాని చనిపోతు విలియంను తన వ్యాపారానికి వారసునిగా నియమించాడు.

విలియం ఆ కంపెనీ యజమానుడు కాగానే దేవుడు విలియంను ఆ దేశంలోనే అతి పెద్ద ధనవంతునిగా దీవించాడు. విలియం కంపెనీవారు తయారు చేసే సబ్బులు, టూత్‌పేస్టులు ఎరుగనివారు ప్రపంచలోనే లేరు. విజయం యొక్క చివరిమెట్టు దాకా దేవుడు విలియంను ఎక్కించాడు. ఇప్పుడు విలియం తన రాబడి అంతటిలో తొంభైతొమ్మిది వంతులు దేవునికిచ్చి తనకు ఒక వంతు మాత్రం వాడుకుంటున్నాడు. దేవుడు ఇంతగా దీవించిన ఆ వ్యక్తి పూర్తి పేరు విననివారు ప్రపంచంలో ఉండరేమో! అతనే విలియం కొల్‌గేట్. మీరు రోజు ఉదయాన్నే బ్రేష్ చేయటానికి ఉపయోగించే కోల్‌గేట్ టూత్ పేస్ట్ సంస్థకు అధినేత ఇతడే "ద్రాక్షావల్లిని నేను, తీగలు మీరు, ఎవరు నాయందు నిలిచియుండునో నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును" – యోహాను 15:5

జీవితం = (కష్టాలు + కన్నీళ్ళు) – (సుఖాలు + సంతోషాలు)

Remove Watermark Now

ప్రతి రోజు ప్రపంచవ్యాప్తంగా 25,000 మంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారు. వీరిలో 2000 మంది బ్రతకగల్గుతున్నారు. మిగతా 23000 మంది మరణిస్తున్నారు.. కృపతో క్రీస్తు ఇచ్చిన జీవితంపై అవగాహనా లేమి కారణంగానే ఇలా జరుగుతుంది. నిరుత్సాహం, ఓటమి, అప్పుల బాధ, అభద్రతాభావం, విసుగు, కోపం, దిగులు, ఒంటరితనం... ఇవి మనిషిని నిర్వీర్యం చేసే అష్టకష్టాలు. అన్నీ వెరశి ఇక చాలు ఆత్మహత్య మినహా నాకు వేరే మార్గం లేదు. అని నిర్ధారణకొచ్చేస్తారు. జీవితంలో ఒక్కసారైనా ఏదోవొక సందర్భంలో ప్రతి మనిషి 'ఆత్మహత్యను గురించి ఆలోచిస్తాడు. ఇలాంటి ఆలోచనలను తార్కిక జ్ఞానంతో జయించండి. ఈ అంశంపై బైబిల్ ఏమని చెబుతుందో ఒకసారి చూద్దాం.

". . . భూమియొక్క అగాధస్థలములలో విచిత్రముగా నిర్మింపబడిననాడు నాకు కలిగిన యెముకలును నీకు మరుగైయుండలేదు. నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను. నియమింపబడిన దినములలో ఒక్కటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను." (కీర్తన 139:15,16).

iSkysoft

వద్దు ఆ ఆలోచన్ని మీ మనసులోనుండి తుడిచివేయండి. ప్రార్థన ద్వారా దేవుని శరణుకోరండి. ప్రతి మనిషికి విపత్కర పరిస్థితులు సర్వసాధారణం. నువ్వొక పనిమీద పంపబడ్డావు. నీ నుండి దేవుడు ఏదో ఆశిస్తున్నాడు లేక నీతో నిన్ను సృజించిన సృష్టికర్తకి ఏదో పని వుంది కాబట్టే ఈ లోకంలో నీకొక స్థానాన్ని దేవుడు కల్పించాడు. ఎంతో కృపతో ఇవ్వబడిన ఆ స్థానాన్ని చేతులారా నాశనం చేసుకోవడం ఘోరం. నీ అవసరత, నీ అక్కర లేక నీ లేమి ఏంటో ఆ కృపామయునికి విన్నవించు. ఆయన వాటిని అనుగ్రమించి ముందున్న మంచి రోజుల్లోకి నిన్ను ప్రవేశ పెడతాడు. నీ చిత్తాన్ని కొట్టివేసి ఆయన చిత్తాన్ని సిద్ధించమని ప్రార్థించు. ఈ లోక యాత్రను నువ్వు ఎప్పుడు ముగించాలో నిర్ణయించాల్సింది నిన్ను సృజించినవాడు. నువ్వు కాదు. ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్న వారిలో లేక నేనెందుకు ఇంకా మరణించలేదు అని తలపోసిన వారిలో నువ్వు ప్రథముడవు కాదు.

1రాజులు 19:1,9లో ఏలీయా, యోబు 3:1,26లో యోబు, యోనా 4:5,10లో యోనా మొదలైన భక్తులు కూడా వారి కష్ట సమయాల్లో నీలాగే ఆలోచించారు.

ఒక్కసారి బైబిల్ మన కష్టాల గురించి ఏమని చెబుతుందో చూడండి.

Remove Watermark Now

| | | | |
|---|---|---|---|
| 1పేతురు | 5:7 | 2కొరింథీ | 1:3,4 |
| 1పేతురు | 1:7 | యోహాను | 10:10 |
| యెషయా | 25:4,8,9 | నెహెమ్యా | 4:14 |
| రోమా | 8:31,32 | నహూము | 1:7 |

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలా వ్రాసుకుంటూ పోతే బైబిల్లో కొన్ని వేల అభయవచనాలు, వాగ్దానాలు వున్నాయి. శత్రువులు లేనివారంటూ ఈ ప్రపంచంలో ఎవరూ వుండరు. ముందే చెప్పినట్టు ఇది కేవలం వ్యక్తులకు సంబంధించిందే కాదు. సమస్య కూడా శత్రువు అనుకుంటే అది లేనివాళ్ళు ఈ ప్రపంచంలో ఎవరూలేరు.

ఏమిటి మీ సమస్య? చదువా? చదువుకునే రోజుల్లో మనందరం పెద్ద వాళ్ళను చూసి, వాళ్ళలాగా అయిపోతే ఎంత బావుణ్ణు. రాత్రిళ్ళు నిద్రమానేసి చదవక్కర్లేదు కదా! అనుకుంటాం. ఈ సమస్యని మరింత ఎత్తునుంచి పరిశీలిద్దాం. ఆటలు, పాటలు మానేసి రాత్రింబవళ్ళు చదువుతున్న మీకు చదువు పూర్తి చేసుకున్న యువకుల్ని చూస్తే ఈర్ష్యగా వుందా? వారు ఉద్యోగం రాక అసంతృప్తితో వున్నారే! మీరు నిరుద్యోగులా? యువకులకి నిరుద్యోగమే సమస్య అయితే – ఈ ప్రపంచంలో తొంభై శాతం ఉద్యోగస్తులు తమ ఉద్యోగాల పట్ల అసంతృప్తితో వున్నారే! మీరు నిరుద్యోగులా? యువకులకి నిరుద్యోగమే సమస్య అయితే – ఈ ప్రపంచంలో తొంభై శాతం ఉద్యోగస్తులు తమ ఉద్యోగాల పట్ల అసంతృప్తులై వున్నారు! అది వారి సమస్య (ఒకళ్ళ కింద పనిచేయడం అనేది నిరంతర సమస్యే. ఈ ఉద్యోగం కన్నా నరకం మేలు అనుకుంటూ వుంటారు.) అలా అని తమ ఉద్యోగంలో అత్యున్నత స్థానాన్ని చేరుకుని తమకి పై అధికారులు ఎవరూ లేనివారు కూడా అసంతృప్తులై వుండటం గమనించవచ్చు? తమ క్రిందివారి సమస్యనెలా పరిష్కరించాలి? వారితో ఎక్కువ పని ఎలాచేయించుకోవాలి? అని వీళ్ళు నిరంతరం ఆలోచిస్తూ వుంటారు. మరి సమస్యకి పరిష్కారం రిటైర్‌మెంటా? అది అన్నిటికన్నా పెద్ద సమస్య. చాలా మంది ఉద్యోగస్తులు రిటైర్ అవ్వగానే అంతులేని డిప్రెషన్‌కి లోనుగావటం మనం చూస్తూనే వుంటాం.

మరెవరు సమస్యలు లేనివాళ్ళు? జీవితంలో గొప్ప విజయాలు సాధించిన వాళ్ళా అదీ తప్పే. అమాటకొస్తే ఎక్కువ విజయాలు సాధించిన వాళ్ళకి ఎక్కువ సమస్యలుంటాయి. ఎందుకంటె ఒక గెలుపు ప్రక్కనే మరొక సమస్య రెడీగా వుంటుంది. అయితే ఆ సమస్యని

Remove Watermark Now

పరిష్కరించటంలోనే గొప్పవాళ్ళు నిరంతరం ఆనందం పొందుతూ వుంటారు. కాబట్టి వాళ్ళకి జీవితం ఎప్పుడూ ఒక చాలెంజ్‌గానే వుంటుంది. సమస్య వయసు నిశ్చయంగా మన వయసు కన్నా చిన్నది. మనది పుట్టగానే ఒక సమస్య పుట్టి, మరణించేవరకూ మనతో పాటు అదే సమస్య వుండదు.

ఈ నిజాన్ని అర్థంచేసుకుంటే మనకి విషాదమే లేదు. మీరు ఏ సమస్యనైనా తీసుకోండి. పరీక్షలు, కోర్టు కేసులు, మన దగ్గరవాళ్ళతో బేధాభిప్రాయాలు, రావలసిన డబ్బు చేతికి రాకపోవడం, అనారోగ్యం, మన దగ్గరి వాళ్ళ మరణం.. ఇవన్నీ సమస్యలనుకుంటే వీటిలో ఏదీ మనతో జీవితాంతం వుండబోవడం లేదు. కెరటం వచ్చినట్లు ఒక సమస్య వస్తుంది. కొంతకాలం ఉధృతంగా వుంటుంది. ఆ తరువాత సమస్యగా తోచకపోవచ్చు. సమస్యకు మొదటి స్టేజి... 'ప్యానిక్' ఆ స్టేజిలో కాళ్ళు, చేతులు ఆడవు. మిన్ను విరగి మీద పడ్డట్టుగా వుంటుంది. ఏం చెయ్యాలో తోచదు.

'ఈ సమస్య నాకే ఎందుకు రావాలి?' అన్న ఆలోచనలకు ముందు స్టేజి ఇది. నేను తప్ప ప్రపంచం అంతా ఆనందంగా వున్నదనిపించేది తరువాత స్టేజి ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎవరైనా సరే బెంబేలు పడతారు. అయితే ఎంత తొందరగా ఆ షాక్‌లోంచి బయటకొచ్చి పరిష్కారం గురించి ఆలోచిస్తారన్నది వారి స్థితప్రజ్ఞత మీద ఆధారపడి వుంటుంది. ఒక సమస్య రాగానే మనిషి రెండు రకాలుగా స్పందిస్తాడు. దుఃఖం ద్వారా, ఏమిటి' అని ఆలోచించటం – వెంటనే రాబోయే ప్రమాదాల్ని ఆపటం. ఒక వ్యక్తికి దెబ్బ తగిలి ముక్కులోంచి రక్తం వస్తోంది. అతడు నీకు చాలా దగ్గిర వ్యక్తి. నువ్వు చాలా కంగారుపడి అతడికి శుశ్రూషచేయడం మొదలు పెట్టావు. వెల్లకిలా పడుకోబెట్టకూడదని ఆ కంగార్లో నీకు తెలియలేదు. నీళ్ళకోసం నువ్వు వెళ్ళొచ్చేలోపులో ముక్కులో రక్తం అడ్డుకొని అతడు మరణించాడు. స్థిత ప్రజ్ఞత అంటే ఒక ప్రమాదం జరిగినప్పుడు నీ ఎమోషన్స్ (భయం/దిగులు/దుఃఖం/కోపం/కసి/ఆవేశం)కి లోనుకాకుండా ఆలోచనకి ప్రాముఖ్యత ఇచ్చి ప్రతిస్పందించటం.

iSkysoft

యుద్ధశూరుడైన గొల్యాతు ముందు నిలబడ్డ బాలుడైన దావీదు అతని గొప్ప ఆకారాన్ని చూసి, ఇశ్రాయేలీయుల సైనికులను వణుకు పుట్టించే అతని గంభీరమైన మాటలను విని క్షణమాత్రం తొణికినా పరిస్థితి మరోలా వుండేది. గొల్యాతును తాను చంపగలనని మనస్ఫూర్తిగా నమ్మాడు. ఆ బలం సైన్యములకు అధిపతియగు యెహోవా దయచేస్తాడని పరిపూర్ణంగా విశ్వసించాడు. విజేయుడిగా నిలిచాడు. కాబట్టి సమస్య

Remove Watermark Now

రాగానే ఈ సమస్యను నేను పరిష్కరింపగలను. దేవుడు నా వెన్నంటి వున్నాడు అనే ప్రగాఢ నమ్మకం మీకుండాలి. అంతేగానీ సమస్య రాగానే బెంబేలెత్తిపోకూడదు. ప్రభువే చెప్పారు కదా "నమ్ముట నీ వలననైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమే" అని. సమస్య పరిష్కారానికి ప్రథమంగా కావల్సింది దానిపట్ల సరైన దృక్పథం, తార్కిక ఆలోచన.

జాన్ కొహే అనే విఖ్యాత రచయిత ఒక బీదకుటుంబంలో జన్మించాడు. ఆర్థిక సమస్యల మధ్య పెరిగాడు. ప్రభువుపై గొప్ప విశ్వాసం కలవాడు రోజూ ఎడతెగక ప్రార్థించేవాడు. అతని ప్రధాన సమస్య డబ్బు. ఆ సమస్య నుండి తాను ఎలా బయట పడ్డాడనే విషయాన్ని రచయిత తన పుస్తకంలో స్వీయానుభవం గురించి వ్రాస్తూ ఈ విధంగా అంటాడు "నేను నా మెదడుని ట్యూన్ చేసుకున్నాను. నాకు డబ్బు లేకపోవచ్చు. కాని డబ్బుపట్ల ఎలాంటి దృక్పథం ఉండాలో అవగాహన ఉండేది. ఒక అడవిలో చిన్న చెక్కల కాబిన్‌లో బ్రతికేవాళ్ళం. అక్కడ కరెంటు లేదు. నీళ్ళు లేవు. ఎండాకాలంలో ఏరు ఎండిపోతుండేది. నేను ఒక చిన్న స్కూల్‌లో టీచర్‌ని. వాళ్ళిచ్చే జీతం ఇంటి అద్దెకే సరిపోదు. అందుకే వూరికి దూరంగా అడవి ప్రాంతంలో వుండేవాళ్ళం.

అర్ధరాత్రి వరకూ మేల్కొని వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదువుతూ నోట్సు వ్రాసుకొనేవాడిని. తెల్లవారుతుండగా మోకరించి కొద్దిసేపు ప్రార్థనలో గడిపి నిద్రకు ఉపక్రమించేవాడిని. రాత్రి పూట విపరీతమైన చలి. దాని బారినుండి కాపాడుకోవటం కోసం అడవిలో చిన్న చిన్న కొమ్మలు ఏరుకొచ్చి మంట వేసుకొనేవాళ్ళం. అప్పుడే నాకు మొట్టమొదటిసారి యీ ప్రపంచంలో అనుభవించబడని ఆస్తి ఎంత వుందో అర్థమైంది. ఎటుచూసినా చెట్లు ఎండిన కొమ్మలు. చెట్లకు కాసే ఎన్నో రకాల పండ్లు నన్ను అబ్బురపరిచేవి. చెట్లు పళ్ళేకాదు. పక్షులు, జంతువులు, అన్నీ గుంపులు గుంపులుగా కోకొల్లలుగా కనబడేవి."

iskysoft

జాన్ కోహే జీవితం కొంతకాలం యిలా గడచిన తరువాత మొట్టమొదటిసారి వ్యక్తిత్వ వికాసం మీద ఉపన్యాసం ఇవ్వడం కోసం ఒక చిన్న పట్టణం వెళ్ళాడు. మీటింగ్ పెద్ద హోటల్‌లో కానీ అతడు మాత్రం థర్డ్‌క్లాస్ హోటల్‌లో దిగవలసి వస్తుంది అది అతని మొట్టమొదటి హోటల్ అనుభవం. అక్కడ సరైన వసతులు వుండవు. కానీ ఉపన్యాసం యివ్వడం కోసం అతడికి యిచ్చిన డబ్బుకి అంతకన్నా మంచి హోటల్‌లో వుండటం అసాధ్యం. ఆరోజు ఒక అనుకోని సంఘటన జరుగుతుంది. అదే మీటింగ్‌లో అతడి ఉప్యాసం విని ప్రేరణ పొందిన ఒక కోటీశ్వరుడు తన హోటల్లో 'లంచ్' ఇస్తాడు.

Remove Watermark Now

ఆ తరువాత అతడు ఆ హోటల్ గది గురించి ఈ విధంగా వ్రాస్తాడు. "సంపద అనేది ఏవిధంగా ఆహ్లాద తరంగాలను సృష్టిస్తుందో మొట్టమొదటిసారి నేను అనుభవించాను. అదొక విశాలమైన హాలు. ప్రక్కనే 2 బెడ్ రూపములు. అక్కడి గాలి తాలూకు పరిమళము, నిశ్శబ్దముగా వినిపిస్తున్న ఎయిర్ కండీషనరు శబ్దము, విశాలమైన మంచాలు, ఫ్లవర్ వాజ్‌లు చూస్తుంటే నాకు అకస్మాత్తుగా నేనుంటున్న ఇల్లు, చుట్టూ వున్న అడవి గుర్తుకొచ్చాయి. అక్కడ అంతులేని సంపద ప్రకృతి. ఇక్కడ అంతులేని సంపద డబ్బు. నా బీదరికం గురించి నేనేమీ బాధపడలేదు. (చాలామంది చేసే తప్పు అది) ఇక్కడ వున్న ఇంత సంపదను చూసి ఆనందం కల్గింది. అప్పుడు నేనొక నిర్ణయానికొచ్చాను.

ఆ తర్వాత సరిగ్గా 3 సంవత్సరాలకి నేను అదే హోటల్ సూట్‌లో వున్నాను. నాకు నెపోలియన్ హిల్ మాటలు గుర్తుకొచ్చాయి. నెపోలియన్ హిల్ అంటే తన వ్యక్తిత్వ వికాసం ద్వారా ఎంతోమందిని ప్రభావితం చేసిన ఒక శాస్త్రవేత్త. అతను ఈ విధంగా అంటాడు "ఒకసారి డబ్బు రావడం మొదలుపెడితే అది ప్రవాహంలాగా, ఉప్పెనలాగా వచ్చేస్తుంది. ఇంత డబ్బు ఈ ప్రపంచంలో యింతకాలం ఎక్కడుందా అని మనము ఆశ్చర్యపడేలాగా మనల్ని వుక్కిరిబిక్కిరి చేస్తుంది."

iSkysoft

అని ఇదేదో ఫాంటసీ కథ కాదు. కొంతమంది జీవితాలలో యిలాంటి అనుభవం నిజంగానే జరగడం మనము గమనిస్తుంటాం. నా జీవితంలో కూడా అలాగే జరిగింది. ఒక సంవత్సరము తిరిగేసరికి నేను Thought dynamics అన్న విషయంపై ఉపన్యసించడంలో నిష్ణాతుడినయ్యాను. ఆ విషయం ప్రపంచం గుర్తించింది. ఆర్థికంగా నిలద్రొక్కుకున్నాను. అదే సంవత్సరం ప్రపంచ పర్యటన చేస్తూ ఆస్ట్రేలియాలో షెరటాన్ హోటల్‌లో ఒకరోజు రాత్రి వుండవలసి వచ్చింది.

ప్రపంచంలో అతి ఖరీదైన హోటల్స్‌లో అది ఒకటి. అక్కడ పై అంతస్తు మీద నిలబడి క్రిందనున్న సిడ్నీ నగరాన్ని చూస్తుంటే మొత్తం నగరమంతా నా కాళ్ళ దగ్గర వున్నట్లనిపించింది. దూరం నుంచి వినిపిస్తున్న మ్యూజిక్, మరోప్రక్క సముద్రపు అలల శబ్దం, హార్బరు, మిణుక్కు మిణుక్కుమంటున్న సిడ్నీ లైట్లు నా మొట్టమొదటి ఫీలింగ్ మరలా పునరావృతమైంది. ఈ ప్రపంచంలో చాలా వున్నాయి. అడవిలో చెట్లు, పూలు, పక్షులు, సముద్రంలో చేపలు, భూమి మీద డబ్బు.... కావాల్సిందల్లా దీన్ని సొంతం చేసుకోవాలనే పట్టుదల మాత్రమే కరెంటు, నీరు లేని స్థితినుంచి డబ్బంటే లెక్కలేని స్థితికి ఎదగడానికి మొట్టమొదటి నుంచి నాకున్న ఏకైక అర్హత

Remove Watermark Now

“డబ్బు పట్ల కాంక్షాపూరితమైన అవగాహన మాత్రమే” అని యిప్పటికీ కూడా నేను గాఢంగా నమ్ముతాను.”

“తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?” (రోమా 8:32).

## 4. ప్రపంచ కుబేరుడు రాక్ ఫెల్లర్ క్లుప్త జీవిత గాథ

**రాక్‌ఫెల్లర్**



“యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – జ్ఞాని తన జ్ఞానమును బట్టియు, శూరుడు తన శౌర్యముఉను బట్టియు అతిశయింపకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు” (యిర్మీయా 9:23).

iSkysoft

“ఐశ్వర్యమా! వచ్చేదాకా వూరిస్తావు. వచ్చాక – ‘అన్నీ ఉన్నా.. ఏమీలేని’ దయనీయస్థితిని మిగులుస్తావు” – వేళ్ళమీద లెక్కించగల ప్రపంచపు అపరకుబేరులలో ఒకరు –

**జాన్.డి. రాక్‌ఫెల్లర్ – (క్లుప్త ఆత్మకథ).**

అప్పట్లో ప్రపంచం ఎప్పుడూ చూడని అతి పెద్దది మరియు గుత్తాధి పత్యాన్ని చెలాయించే స్టాండర్ట్ ఆయిల్ కంపెనీ నిర్మించిన జాన్.డి. రాక్‌ఫెల్లర్ తను 33 సం॥లలో వున్ననాడే తన మొదటి మిలియన్ డాలర్లు సంపాదించాడు. 53 లోకి రాగానే జబ్బునపడ్డాడు. ఆరోగ్యం బాగా చెడిపోయింది. ఎంత క్షీణించిందంటే తన తలమీద జుట్టు ఆఖరుకు కంటిమీది కనురెప్పలు కూడా వూడిపోయాయి.

ఒకానొక సమయంలో మనిషి పాలు త్రాగి మనుగడ సాగించాడు. ఇదంతా ఎలా జరిగింది? ఆందోళన. డబ్బు సంపాదించే ఆందోళనే కాకుండా ఉన్న డబ్బును కాపాడుకోడానికి విపరీతమైన టెన్షన్ అనుభవించాడు. కొంత లాభం సమకూరితే తన టోపిని ప్రక్కన పెట్టేసి చిన్న పిల్లాడిలా డాన్స్ చేసేవాడు. అదే కొంత నష్టం వాటిల్లితే

Remove Watermark Now

దిగులుతో ఆరోగ్యం పాడు చేసుకునేవాడు. ఆటలకు గాని ఆహ్లాదానికి గాని ఏమాత్రం సమయం ఇవ్వకుండా కేవలం డబ్బు సంపాదన మీదే తన మనస్సు కేంద్రీకరించాడు. జబ్బున పడ్డాక తను వారానికి మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నా తన ఆహారానికి వారానికి కేవలం 2 డాలర్లు మాత్రమే ఖర్చయ్యేది, ఏది తినకూడదని డాక్టర్లు నిష్కర్షగా చెప్పారు. ఆరోగ్యం బాగా క్షీణించాక తన డైరీలో ఇలా వ్రాసుకున్నాడు. "ప్రతి రాత్రి నేను నిద్రకు ఉపక్రమించేముందు ఈ నా విజయమంతా తాత్కాలికమేనేమో అనుకుంటునే నా తలను దిండు దగ్గరకు చేర్చేవాడిని."

ఈ ప్రపంచంలో డబ్బు తప్ప ఇంకేమి సంపాదించలేక పోయానని తర్వాత దిగులు పడుతూ తన స్నేహితుడైన క్లోవ్ దగ్గర "నున్నందరూ ప్రేమించాలని కోరుకుంటున్నాని" తన ప్రగాఢ వాంఛను వ్యక్తపరిచాడు. కాని అప్పటికే సమయం మించిపోయింది. ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో పేదవారిపట్ల తను చూపిన నిర్లక్ష్య వైఖరికి తన కంపెనిలోని ఉద్యోగస్థులు, కార్మికులే కాకుండా తన బంధువులు, స్నేహితులు కూడా అసహ్యించుకున్నారు. ఆందోళన, అభద్రతా భావం మొదలైన వాటితో తన ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో తను 54లో వున్నపుడు ఒంటి మీద జుట్టు రాలిపోయి పండు ముసలివాడిగా తయారయ్యాడు. తన ప్రాణాన్ని కాపాడే చివరి ప్రయత్నంగా రంగంలోకి దిగిన వైద్యులు 2 షరతులు విధించారు.

iSkysoft

1. ఆందోళనలు... మీ డబ్బు, లేదా
2. మీ ప్రాణం. పై రెండింటిలో ఏదో ఒక్కదాన్నే కోరుకోవాలని, ఒక దాన్ని కోరుకొన్న పిమ్మట రెండవదాన్ని వదలి వేయాలని నిక్కచ్చిగా చెప్పేసారు. సంశయం లేకుండా 'నాకు నా ప్రాణమే కావాలి' అని జవాబిచ్చాడు. రాక్ ఫెల్లర్. తనను రక్షించే ప్రయత్నంలో తనకు వారు మూడు సలహాలిచ్చారు.

1. దిగులుపడకండి దేని గూర్చియైనా, ఎప్పుడు కూడా, ఎట్టి పరిస్థితుల్లోనైనా "దిగులు పడొద్దు."
2. విశ్రాంతి తీసుకుంటూ ఆహ్లాదమైన వాతావరణంలో చిన్న చిన్న వ్యాయామాలు చేయండి,
3. తిండి విషయంలో కూడా జాగ్రత్త. కొంత ఆకలిని మిగిల్చి భోజనం నుండి లేవండి.

వీటన్నిటిని తూ.చ. తప్పకుండా పాటించడమే కాకుండ ప్రతి ఆదివారం చర్చిలో ఆదివారపు పాఠశాలను నిర్వహించాడు రాక్ ఫెల్లర్. ఆరోగ్యం మెల్లగా పుంజుకోవడం మొదలైంది. తనను పీనాసిగా ముద్రవేసిన ప్రపంచం విస్తుపోయేలా తన కోట్ల ఆస్తిని

Remove Watermark Now

దాన ధర్మాలకు విరివిగా వినియోగించాడు. అప్పట్లో మునిగిపోబోతున్న Lake Michi-gan దగ్గరున్న చిన్న కాలేజికి తన అభయహస్తమిచ్చి కోట్ల రూపాయల డబ్బుతో ఆదుకున్నాడు. అదే నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చికాగో విశ్వవిద్యాలయం. రాక్‌ఫెల్లర్ పేరుతో ఒక సంస్థను స్థాపించి ఎన్నో లక్షల కుటుంబాలను ఆదుకున్నాడు. డబ్బులేని వారికి ఉచిత వైద్య, విద్యలను తన Fundation ద్వారా అందించాడు. ఒకానొక సమయాన తన Stanford Oil కంపెని చరిత్రలో ఎప్పుడు లేనంత ఫైన్ కట్టాల్సి వచ్చింది. తన మార్పు గురించి యింతగా వూహించని తన లాయర్లు విధించబడిన కోర్టు ఫైన్ గురించి చెప్పడానికి సంశయిస్తుంటే (మరలా ఆరోగ్యం క్షీణిస్తుందేమోయని). "కోర్టు ఫైన్ మనస్సులో పెట్టుకొని ఈ రాత్రి ప్రశాంత నిద్రను పోగొట్టుకోలేను అంటూ ప్రశాంతంగా జవాబిచ్చాడు. ఆందోళన, అభద్రతా భావాలతో 53 సం॥ల వయస్సులో చనిపోవాల్సిన రాక్ ఫెల్లర్ తన 98 సం॥ల వయసులో ప్రశాంతంగా ప్రపంచ నీరాజనాలతో కన్నుమూశాడు.

ఆయన డైరీలో నుండి గ్రహించబడిన వాక్యాలను ఆయన మాటల్లోనే వినండి "పనికి – ఆటకీ ఒకేలా ఆనందించే నా జీవితం దినం ఆహ్లాదకర దినం, రోజు ఉదయాన్నే భగవంతుని (Church) కలసుకోవడానికి వెళ్తుంటాను --- నిన్నటి కష్టాల్ని దారిలో వదిలేసి. షుమారు 4 కోట్లు రూపాయలు నేను ఒక చిన్న వ్యాపార ఒప్పందంలో నష్టపోయాను, దాని గురించి కేవలం 5 నిమిషాలు మాత్రమే ఆలోచించి మర్చిపోయాను. కాని బద్ధకము మూలంగా నేను ఒక రోజు చర్చికి వెళ్ళలేకపోయాను.

ఈ విషయమై సం॥ కాలంపాటు తీవ్ర ఆందోళనకు గురైయ్యాను. పిమ్మట పశ్చాత్తాపంతో మా Church లో సండేస్కూలు టీచర్‌గా పని చేసేవాడిని. అనుభవంతో చెప్తున్నాను. డబ్బు సుఖాల్నీ, సంతోషాన్ని సకల సౌకర్యాలను యిస్తుంది. ఒప్పుకుంటాను. కాని తృప్తిని ఏ మాత్రం యివ్వలేదు. మీరే ఆలోచించండి. సగటు మనిషి ఆయుష్షు మహా అయితే 75 సం॥లు. దీంట్లో 25 సం॥ వరకు కొంత ఊహ తెలియని విద్యార్థి దశలో మరో 25 సం॥ల వరకు భార్యా బిడ్డలుతో పాట్లు. అయితే తర్వాత 25సం॥లు వృద్ధాప్యపు అభద్రతాభావం లేక విసుగు, విరక్తి ఆవరిస్తాయి. మహా అయితే మనిషి సగటున 20 సం॥లు కొంత సుఖంగా ఉండొచ్చు. కాని యిక్కడి మజిలి ముగిశాక నిత్యజీవపు మాటేంటి. ఈ రోజు తిని త్రాగి సంతోషిస్తే చాల్లేరేపటి సంగతి ఎవరు చూడొచ్చాడు అనుకునే వాడు నాస్తికుడు అవసాన దశలో తనువు చాలిస్తాడు ఆస్తికుడు. మరణిస్తాడు. నాస్తికుడు.

Remove Watermark Now

మరి మీ సంగతేంటో ఆలోచించుకోండి (Translated from Rockfeller Writings) ("ఆత్మ అమరమైనది కనుక మరణించాక నేను ఏమవుతాను అన్న ఆత్మ పరిశీలనే తృప్తి.")

"నెమ్మది లేకుండ విస్తారమైన ధనముండుట కంటె యెహోవా యందలి భయభక్తులతో కొంచెము కలిగియుండుట మేలు" (సామెతలు 15:16)

## 5. మితిమీరిన మారణహోమం- చెక్కు చెదరని విశ్వాసం



రవి జకర్యాస్.. అమెరికాలో ప్రభువు చేత బలంగా వాడబడుతున్న భారతీయుడు. వేదాంత శాస్త్రాన్ని ఆఖరి వరకు పఠించి మెదడును తకమక పెట్టే కష్టతరమైన బైబిల్ అంశాలను సైతం సామాన్యుడి చేత అరటిపండును ఆహ్లాదంగా ఆరగించేటంత సునాయాసంగా ప్రబోధించగల పండితుడు.. ప్రబుద్ధుడు. ఒక సందర్భంలో ఆయన చెప్పిన స్వీయానుభవాన్ని ఇంటర్‌నెట్ నుండి సేకరించాము. తెలుగులోకి తర్జుమా చేయబడిన ఆ అనుభవాన్ని మాటల్లోనే వినండి.

iSkysoft

1971. . . వియత్నాంలో యుద్ధం జరుగుతున్న రోజులవి. అప్పుడు నా వయస్సు 20సం॥లు. క్రీస్తు సువార్తను ప్రబోధించటానికి నేను వియత్నాం చేరుకున్నాను. ఎటుచూసినా రక్తపాతం... మారణహోమం, జైళ్ళు, ఆసుపత్రులు, ఆఖరికి స్మశానాలకు కూడ వెళ్ళి ప్రభువు సువార్తను చెప్పేవాణ్ణి. అక్కడ ప్రజల మాతృభాష నాకు రాదు. నా సందేశాన్ని తర్జుమా చేసే విషయంలో అక్కడి స్థానిక యువకుడు నాకు ఎంతో సహాయపడ్డాడు. అతడి పేరు హియాన్‌ఫామ్. అతడి వయసు అప్పటికి 17సం॥లు. ఎన్నో నెలలు యీ పనిలో గడిపాం. నాతో పాటు యింకో మాటలో చెప్పాలంటే నాకన్నా ముందు యీ సువార్తపనిలో, ఆ భయంకర యుద్ధ పరిస్థితులలో హియాన్ ఫామ్ ఎంతో ప్రయాసపడ్డాడు. చివరికి నేను నా దేశానికి వెళ్ళిపోవలసిన సమయం ఆసన్నమైంది. విమానాశ్రయంలో కన్నీటితో అతనికి వీడ్కోలు తెలిపాను. 17సం॥లు వరకు అతని గురించి నాకే సమాచారమూ

Remove Watermark Now

అందలేదు. 17సం॥ల అనంతరం నేను ఒక సువార్త సభలో వాక్యాన్ని ప్రకటిస్తుండగా అతని దగ్గరనుంచి ఫోన్ వచ్చింది. అతనిప్పుడు ఎక్కడ వున్నాడు? ఏంచేస్తున్నాడు? అనే విషయాలు తెలుసుకోవాలనే ఆరాటంలో ఉన్న నాకు, హియాన్ చెప్పిన సంగతులు కంటతడి పెట్టించాయి.

బహుశా నా జీవితంలోని అత్యంత విషాదకరమైన అనుభవం యిదేనేమో. మీ ఆత్మీయ జీవితాలకు ఈ హియాన్ వాస్తవ గాథ ఎంతగానో ఉపయోగపడగలదని ఆశిస్తున్నాను. హియాన్‌ఫామ్ మాటల్లోనే ఈ కథ చెపుతాను వినండి.

“రవి సువార్త పనిమీద నువ్వు మా దేశానికి వచ్చినప్పటి రోజులు నాకు తియ్యటి జ్ఞాపకాలు. నువ్వు సువార్త ముగించుకొని మీ దేశం వెళ్ళిపోగానే యిక్కడి పరిస్థితులు వర్ణనాతీతం. రక్తపాతానికి తోడు కరువు, ఆకలి రాజ్యమేలాయి. వియత్నాం ఆక్రమించుకోబడ్డాక మాదేశంలో విషాదఛాయలు అలముకొన్నాయి. క్రైస్తవ మతాన్ని అధికారికంగా నిషేధించారు. నాలాంటి క్రైస్తవ సేవకులకు జైళ్ళలో పెట్టారు. అప్పుడు వారు మాకు పెట్టిన హింసలు దారుణం. తచుకుంటేనే ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

క్రైస్తవ మతం మీద మాకు అసహ్యం కలిగేలా రోజూ మాకు బ్రైన్‌వాష్ చేసేవారు. మార్క్సిజం – కమ్యూనిజం మీద మమకారాన్ని పెంచేలా ప్రవర్తించేవారు. క్రీస్తును వదలిపెట్టకపోతే మేము వుంటున్న జైలే మా జీవితాలకు ఆఖరిమజిలీ, అని తీవ్రంగా హెచ్చరించేవారు. నిజం చెప్తున్నాను రవీ. ఒకానొక సమయంలో వాళ్ళ రాక్షసచర్యలను తట్టుకోలేక ఒకరోజు ఇక క్రీస్తుకు వీడ్కోలు పలకాలని నిశ్చయించుకొన్నాను. ఆరోజు రాత్రి విశ్రమించబోయే ముందు ‘యిక రేపటి నుండి క్రీస్తు ఎవరో నేను ఎవరో” అనే ధృడ సంకల్పానికి వచ్చాను. మరుసటి రోజు ఆ సైనికుల రాక్షస చర్యల మధ్య ఎప్పటిలాగే తెల్లారింది.

iSkysoft

ఆరోజు లెట్రిన్‌లను శుభ్రంగా కడుగు. ఇది నీ యివాల్టిపని!’ అని పురమాయించాడు. ముక్కుపుటలు పగిలి పోయేలా వున్న నీచమైన వాసనల మధ్య వాటిని శుభ్రపరచడం ప్రారంభించాను. యిలా కడుగుతూ వుండగా ఆ లెట్రిన్‌లోని ఒక మూలగా వున్న చిన్న కాగితపు ముక్క నన్ను ఆకర్షించింది. అది ఇంగ్లీష్‌లో వ్రాయబడి ఉండుటయే అందుకు కారణం. ఎన్నో నెలల తర్వాత ఇంగ్లీష్‌ను చూశానేమో వెంటనే ఆ కాగితాన్ని శుభ్రపరచి నా వెనుక జేబులో పెట్టుకొన్నాను. రాత్రికి నా గదిలోని మసక వెలుతురులో చదవసాగాను. రవీ, నమ్ము – నమ్మకపో. క్రీస్తులోని విశ్వాసాన్ని కోల్పోయే దశలో

ఉన్న నేను ఆ కాగితంలోని వాక్యాలను చదివి ఆశ్చర్యచితుణ్ణయ్యాను. నేను అప్పుడున్న Remove Watermark Now
పరిస్థితుల దృష్ట్యా ఆ చిన్న కాగితంలోని మాటలకంటే ఎక్కువ ఆదరణను ప్రపంచంలోని ఏదీ నాకు ఇచ్చి ఉండేదికాదు. రోమా 8వ ఆధ్యాయంలోని మాటలవి.

"దేవుని ప్రేమించు వారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుచున్నవని ఎరుగుదుము." "ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో శ్రేష్ఠుడగునట్లు దేవుడెవరికి ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను."

ఇట్లుండగా ఏమందుము? దేవుడు పక్షమున నుండగా మనకు విరోధియెవడు? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మనందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? దేవునిచేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే. శిక్ష విధించు వాడెవడు? చనిపోయినవాడు క్రీస్తు యేసే, అంతేకాదు, మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడా చేయువాడను ఆయనే, క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను, హింసయైనను, కరువైనను వస్త్రహీనతయైనను, ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడిన దేమనగా...

iSkysoft

నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము. వధకు సిద్ధమైన గొర్రెలమని మేము ఎంచబడిన వారము. అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నింటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవ దూతలైనను ప్రధానులైనను, ఉన్నవియైనను, రాబోవునవియైనను, అధికారులైనను, ఎత్తయినను, లోతైనను, సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు. యేసునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను

(రోమా 8:28-39).

జైలు కమాండరు దగ్గర ఒక బైబిలుందని దాన్ని యిలా లెట్రిన్‌లు, బాత్‌రూమ్‌లు కడిగే వేస్ట్ పేపరుగా ఉపయోగిస్తున్నాడని తెలుసుకున్నాను. ఆమరుసటి రోజు మరలా కమాండరు దగ్గరకు వెళ్ళి రోజూ బాత్‌రూమ్‌లను కడగటానికి అనుమతి తీసుకున్నాను.

జరిగిన యీ సంఘటన క్షీణదశలో వున్న నా విశ్వాసాన్ని తిరిగి నూతన శక్తితో బలపరిచింది. యించుమించు సం॥ తరువాత నేను నాతోటి 51మంది ఖైదీలు జైలునుండి పారిపోవటానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాము. యిక రేపు జైలునుండి పారిపోతామనగా ఈ రోజు సాయంత్రం ఏడుగురు సైనికులు మా ప్రయత్నాలను పసిగట్టారు. యిక్కడినుండి పారిపోయే పనిమీద వున్నావు కదూ? నిజం చెప్పు? అంటూ నన్ను చావబాదారు. జీవితంలో మొట్టమొదటిసారి "అలాంటిదేమీ లేదు" అని అబద్ధమాడాను.

ఐతే నిజం చెప్పలేదన్న నాలోని అంతర్మదనాన్ని తట్టుకోలేక కాసేపటికి నిజాన్ని దాచకుండా అంతా వారికి చెప్పేశాను. అది విని వారు నన్ను కాల్చేస్తారనుకున్నాను. ఆశ్చర్యం... నమ్మలేని నిజం. ఆ సైనికులు పారిపోవటానికి నేను చేసిన సన్నాహాలకు అభినందించి వారు కూడా మాతో రావటానికి సిద్ధమయ్యారు. గ్రేట్ ఎస్కేప్ స్థాయిలో అలా మేము జైలు నుండి బైటపడ్డాం. నడిసముద్రంలో ఉండగా మా పడవ అలలతాకిడిని తట్టుకోలేక మునిగి పోసాగింది. "ప్రభువా ఈ నడి సముద్రంలో చంపటానికా మమ్ములను జైలు నుండి విడిపించావు" అంటూ కన్నీటితో కృపామయుడికి మొర్రపెట్టుకున్నాను. మాతో వస్తున్న ఆ ఏడుగురు సైనికులు పడవను మునగనీయకుండా జాగ్రత్తగా అద్దరికి నడిపించారు. ఆవిధంగా దేవుడు మమ్మల్ని రక్షించాడు."

యింతటి భయానక అనుభవం గుండా ప్రభువు కోసం ప్రయాణించిన హియాన్ఫామ్ ప్రస్తుతానికి అమెరికాలోని ప్రఖ్యాత కాలిఫోర్నియా యూనివర్సిటీలో మేనేజ్మెంట్ స్టడీస్లో ఎం.బి.ఏ. పూర్తి చేసి తన పూర్తి సమయాన్ని క్రీస్తు సేవలో గడుపుతున్నాడు.

— ❧ —

Remove Watermark Now

# 6. ప్రసిద్ధ ప్రపంచ బహుళ జాతి సంస్థ

Remove Watermark Now

## *(Multi National Company)*

### ఆమ్వే Amway ... అధ్యక్షుడి అంతరంగము



"ఐశ్వర్య ఘనతలను స్థిరమైన కలిమియు, నీతియు నా యొద్ద నున్నవి" (సామెతలు 8:18).

ఈయన అంతులేని యావదాస్థిని లెక్కపెట్టడానికి, ఫైనాన్షియల్ ఆడిటింగ్‌లో తలపండిన 12 మంది చీఫ్ ఆడిటర్ల పర్యవేక్షణలో 12 మంది ఆకౌంటెంట్‌లు కంపెనీ నికరమొత్తాన్ని లెక్కించడానికి నెలరోజుల వ్యవధి తీసుకుంటారు..

ఆయన కంపెనీ పుణ్యమా అని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్షంగా ఒక లక్షల కుటుంబాలు జీవనాన్ని సాగిస్తున్నాయి. పరోక్షంగా మరెన్నో లక్షల కుటుంబాలు లాభాలను పొందుతున్నాయి....

iSkysoft

ప్రపంచవ్యాప్తంగా హేమా హేమీలైన 24 వాణిజ్యబ్యాంకులు ఆయన వార్షిక ఆదాయంతో తమ మనుగడ కోసం మూలధనాన్ని సమకూర్చు కుంటున్నాయి. వందల దేశాల్లో ఆయన కంపెనీ లాభాల బాటలో విజయ కేతానాన్ని ఎగురవేస్తుంది. 10 దేశాలలో ఆ దేశాల వార్షిక బడ్జెట్టులను సైతం పరోక్షంగా శాసిస్తుంది..

ఆయన పేర రిచ్ డివోస్. వేలాది కోట్ల రూపాయల వార్షిక ఆదాయాన్ని అందించే ఆమ్వే కార్పోరేషన్‌కు వ్యవస్థాపక అధ్యక్షసారధి. (కో – ఫౌండర్ & ప్రెసిడెంట్) ఆమ్వే కార్పోరేషన్ పై కొన్ని సంవత్సరాల క్రితం వచ్చిన ఆరోపణలు మనకనవసరం. వాటి జోలి మనం వెళ్ళనవసరం లేదు. ఈ వ్యాసానికి మొదట్లో వ్రాయబడ్డ ధనసంపద వివరాలు, పేరు ప్రఖ్యాతుఉ నాణానికి ఒక ప్రక్కమాత్రమే. ఆయనలోని రెండవవైపు ప్రపంచంలోని చాల మందికి తెలియదు. ఈ ఆమ్వే కార్పోరేషన్ యిద్దరు వ్యవస్థాపకులలో ఒకరైన రిచ్ డివోస్, రాబర్ట్ స్కల్లర్ మినిస్ట్రీస్ బోర్డు ఆఫ్ డైరెక్టర్‌లలో ఒక క్రియాశీలక సభ్యుడు. ఆయన తన ఉపన్యాసాలలో ఒక కథను తరచూ చెపుతూ ఉంటారు. అది యిలా ఉంటుంది.

ఒక రైతు తన పొలంలో పనిచేసుకుంటున్నాడు. ఒకరోజు కార్లో ఆ దారిన వస్తున్న ఒకామె ఆ పొలం కళ్ళకు యింపుగా ఉండటాన్ని గమనించి రోడ్డు ప్రక్కన తన కారు పార్క్ చేసి రైతు దగ్గరకు వచ్చి అతనితో, అన్ని ఎకరాలను ఒద్దికగా పెంచటాన్ని చూసి ముచ్చటపడి ప్రశంతా పూర్వకంగా మాట్లాడసాగింది. ఆ రైతుతో "దేవుడు నీకు చక్కటి పొలాన్ని యిచ్చాడు తాతా" అంది. ఆ మాటలకు ముసలి రైతు తను ఎంత ప్రయాసపడి యిప్పుడు అందంగా కనబడుతున్న ఈ పొలంలోకి ఒకనాటి రాళ్ళను, రప్పలను ఎగుడు దిగుడుగా ఉన్న కొండ ప్రాంతాన్నీ, చదునుచేసిన వైనాన్ని గుర్తుచేసుకున్నాడు.

మెల్లగా తనలో తాను నవ్వుకున్నాడు. రాతిలో నుండి శిల్పాన్ని బయటకు తీసిన తర్వాత తృప్తిగా, హాయిగా నవ్వే ఒక శిల్పి నవ్వులా స్వచ్ఛంగా నిర్మలంగా వుందా దరహాసం. "నాదేవుడు నీకు చక్కటి పొలాన్ని యిచ్చాడు తాతా" అందామె నిజాయితీగా "అమ్మా దేవుడు మాత్రమే యీపొలానికి యజమానుడుగా ఉన్నప్పటి ఈ భూమి హొయలను నువ్వు చూడాల్సింది" అన్నాడా రైతు,.

పరిస్థితులను చక్కదిద్దడానికి మనిషి వూహించే దానికంటే అత్యదికంగా ఆశీర్వదించటానికి దేవుడు మనిషిని ఉపయోగించుకొంటాడని యీ కథ ద్వారా చెప్పించాలనేది రిచ్ ప్రయత్నం. ఈ కథలోని భావం సంగతి ఎలా వున్నా ఈ కథ నెరవేర్పు రిచ్ జీవితంలో ప్రస్ఫుటమైంది. తను తన చిన్ననాటి స్కూల్ స్నేహితుడు జాయ్ భాగస్వాములుగా 1949లో యీ ఆమ్వే కార్పోరేషన్‌ను తక్కువ స్థితిలో ప్రారంభించినపుడు వారి ప్రయత్నాల ఫలితం అమెరికాలోని 7వ అతిపెద్ద వాణిజ్య సంస్థగా నిజరూపం మ్రానుగా ఎదిగి లక్షలాది మందికి నీడనిస్తుందని వారు కలలో కూడా ఊహించి వుండరు. ఈ సంస్థ స్థాపకులైన రిచ్-జాయ్ చిన్న నాటి నుండి దేవునిపై అంతులేని విశ్వాసపరులే కాక. స్వాప్నికులు కూడా.

చిన్నప్పటి స్కూల్ రోజుల్లో వీరిద్దరు ఏవేవో ప్రయోగాలు చేయడంలో నిమగ్నమైపోయేవారు. ఆ ప్రయోగాలు విజయాన్ని సాధించయా లేదా అనేది సెంకండరీ (అనవసరం) విజయం కోసం కష్టపడ్డామా లేదా అనేది ప్రైమరీ (అవసరం) ఇది జీవితం పట్ల వీరి దృక్పథం. చిన్ననాట వీరిరువురు సముద్రంలో దూర ప్రాంతాలకు ఓడలో ప్రయాణించేవారు. ప్రయాణాలు వారి చిన్ననాటి కాలక్షేపాలు. ఏదో సాధించాలనే బలమైన కోరిక - తృష్ణ వారికి చిన్ననాటి నుండే అభ్యాసమైంది. 1959వ సం॥లో యీ స్నేహితులు స్థాపించిన ఆమ్వే కార్పొరేషన్ 5 లక్షల డాలర్ల నికర వార్షికలాభాన్ని

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

సాదించినపుడు వారు తమ విజయాన్ని వారే నమ్మలేక ఉబ్బితబ్బిబ్బయ్యారు. మరో 20 సం॥లలో వారి  వార్షికాదాయం 500 మిలియన్ డాలర్లవుతుందని దానికి 5 సం॥ల తర్వాత అది 1 బిలియన్ డాలర్లును అధికమిస్తుందని వారు కలలో కూడా వూహించి వుండరు. ఐతే యీ ఆర్థిక సమృద్ధి మహోన్నతుడైన దేవునిపై వారికున్న విశ్వాసాన్ని ఏమాత్రం చెరపలేక పోయింది. సరికదా, బహిరంగ వేదికల మీద సైతం తమ ఉన్నతికి కారణం ప్రభువైన క్రీస్తు అని చాటించేలా చేసింది.

" ఈ డబ్బు అనేది రావచ్చు పోవచ్చు, వ్యాపారం అన్న తర్వాత 50–50 రిస్క్ సహజం. ఐతే దీనివల్ల మేము పొందుతున్న లాభం ఒకటుంది. మా కీర్తిని పొగుడుతూ ఆకాశానికేత్తే బహిరంగ వేదికల మీద క్రీస్తు యేసును గురించి బాహాటంగా మా యీ ఉన్నతికి కారణం ఆ మహోన్నతుడేనని నిర్మొహమాటంగా సాక్ష్యం పలకటానికి మా యీ అభ్యున్నతి ఎంతగానో తోడ్పడుతుంది." అంటారు వ్యవస్థాపకులలో ఒకరైన రిచ్. దేవుని గొప్పతనాన్ని వివరించటానికి తమ అభివృద్ధి దోహదపడుతున్నందుకు వారు అమితంగా సంతోషిస్తారు. "నేను సంవత్సరానికి యించుమించు 80 దేశాలు వ్యాపారం  నిమిత్తం చుట్టి వస్తూవుంటాను. నేను పర్యటించే వాటిలో క్రీస్తును నమ్మని దేశాలో అధికం. ఆ దేశాల ప్రతినిధులు నన్ను బహిరంగ వేదికల మీద ప్రసంగించమని కోరినపుడు నా ప్రసంగ పాఠంలోని ఎక్కువ భాగం క్రీస్తును గురించే ఉంటుంది.

ఆ వేడుకలలో ఎక్కువమంది ప్రజలు మా సంస్థను పైకి తెస్తున్న అవిశ్వాసులే అధికంగా ఉంటారు. అయినా క్రీస్తును గురించి సాక్ష్యాన్ని చెప్పటానికి నేను వెనుకాడను. మనుష్యుల్ని నమ్మి మేము ఈ సంస్థను నెలకొల్పలేదు. అత్యల్ప స్థాయి నుండి మమ్మల్ని పైకెత్తిన యేసయ్యను మా ప్రాణాలలో జీవమున్నంత వరకు విస్మరించలేము. మాకు యింతటి పేరు ప్రఖ్యాతులను. ఆస్థి అంతస్తులను యిచ్చిన ఆ మహోనీయుణ్ణి గూర్చిన మా అనుభవ సాక్ష్యాన్ని చెప్పకుండా ఆయనను అవమానపరచలేము అంటాడు యీ ఆమ్వే సంస్థకు ప్రెసిడెంట్ అయిన రిచ్ డివోస్.

"నేను స్కూల్ నుండి బయటకు వస్తున్న చివరి రోజున ఫేర్‌వెల్ పార్టీ సందర్భంలో మా స్కూల్ ప్రిన్సిపాల్ గారు నాకు చేసిన ఆటోగ్రాఫ్ నా జీవితకాలంలో ఎన్నటికి మరువలేను. అది ఇలా వుంటుంది. దేవుడు నీకు ఇచ్చిన నాయకత్వ లక్షణాలను – తాత్విక విశ్లేషణను కృపా సంపన్నుడైన క్రీస్తు రాజ్యాన్ని గురించి ప్రకటించే ఒక మంచి సాక్షిగా ఉండటానికి ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను."

Remove Watermark Now

# 7. నమ్మకం విలువ

60లక్షల మంది యూదులు చనిపోవాలని సంకల్పించింది దేవుడు కాదు. ఇందుకు కారకుడు హిట్లర్. ఇంచుమించు 3 కోట్ల మంది చైనీయులను చంపింది దేవుడు కాదు. అది మావో – సే – తుంగ్ పని, 65 వేల మంది ప్రజలను హీరోషిమాలో ఆహుతిచేసి బలిగొన్నది దేవుడు కాదు. అమెరికాలో తయారు చేయబడిన ఆటంబాంబు విశ్వరూపమిది – పై వాటిలో ఏదీకూడా దేవుని చిత్తంకాదు.

ఇలా కావాలని దేవుడు ఎప్పుడూ కూడా కోరుకోడు. ఈ అఘాయిత్యాలకు కారణం మనుషులే. వీటిని దేవుడు అంగీకరించాడు. అంతే తప్ప జరిగించిన వాడు మాత్రం దేవుడు కానేకాదు. సరే యిక అసలు విషయంలోకి వద్దాం.

"ప్రియుడా నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము, నీవు అన్ని విషయములలో వర్ధిల్లుచూ సౌకర్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను" (3యోహాను 1:2). జీవితాంతం పేదరికంతో బాధపడుతూ దాన్ని అధిగమించడానికి ఏమాత్రం కృషి చేయకుండా, బ్రతుకునిచ్చిన దేవుడు బంగ్లా యివ్వకపోతాడా అంటూ మెట్ట వేదాంతాన్ని మాట్లాడటం మూర్ఖత్వం. నువ్వు జీవితంలో అభివృద్ధి చెంది నువ్వు సాధించిన ప్రగతితో దేవునికి సాక్షిగా నిలవటం దేవుని ఆకాంక్ష. "నేను ఎక్కలేనంత ఎత్తైన కొండపైకి నన్ను ఎక్కించు" అని దేవుని దగ్గర గోజాడిన దావీదుని సాటిలేని ఉన్నతుడిగా తీర్చిదిద్దింది ఆ దేవుడే. ఇచ్చిన కృపను కాపాడుకోకుండా వ్యర్థపరచి చిట్టచివరి నిమిషంలో కళ్ళు తెరచిన సంసోనుపై మరణసమయంలో తిరిగి మరోమారు తన కృపాహస్తాన్ని సాచి తన నామాన్ని ఘనపరచుకొన్నదీ ఆ కృపాసంపన్నుడైన దేవుడే, దేన్నయినా దేవుడు మీకు యివ్వటానికి సర్వసన్నద్ధుడే. మనకు కావాల్సింది అడగటం అంగలార్చటమనేది మన చేతుల్లోనే ఉంది. కృషి చేయాల్సింది నువ్వు, కృపతో కరుణించి నీ కృషి ఫలించేలా చేసేది దేవుడు. ఒకసారి ఈ కథ వినండి.

ఒక గ్రామంలో వారం రోజులులగా ఒకటే గాలివాన. ఎన్నో మర్రిచెట్లు వేళ్ళతో సహా కూలిపోయాయి. ఏటిగట్టు తెగింది. ఊళ్ళోకి వరదనీరు వచ్చేస్తూవుంది. ఇకపైన ఊళ్ళో వుంటే వరదలో మునిగి చచ్చిపోవాల్సిందే – అని భయపడి కుటుంబంతో పాటు తమ ఆవుల్నీ మేకల్నీ వెంటబెట్టుకొని వురొదలి పోతున్నారు. జనం. కాని ఒకే ఒక వ్యక్తి మాత్రం "నేను మీ మాదిరి భయపడి పారిపోను, భగవంతుణ్ణి నమ్ముకుంటాను. ఆయన

Remove Watermark Now

నన్ను కాపాడుతాడు." అని ఊరిలోనే వుండిపోయాడు. ఆ రాత్రే గ్రామమంతా వరద నీటితో నిండిపోయింది. మన భక్తుడి ఇంటిలోపలికి కూడ నీళ్ళు వచ్చేసాయి. అతడు ఇంటి పైకప్పు మీది కెక్కి భగవంతుణ్ణి ప్రార్థించసాగాడు. అప్పుడు పొరుగు గ్రామంలోని కొందరు వెల్లువలో కొట్టుకొనిపోకుండా ఒక పడవలో అటుగా వస్తున్నారు. ఇంటి కప్పు మీద కూర్చొని వున్న అతన్ని చూసి "వెంటనే కిందికి దిగి మా పడవలోనికి రా, ప్రాణాలు దక్కించుకో" అని అరచారు. అందుకు మన భక్తుడు "నేను రాను దేవుడు నన్ను రక్షిస్తాడు" అని అక్కడే కదలకుండా కూర్చొన్నాడు.

క్రమంగా వరద ఉధృతం పెరిగింది. ఇప్పుడు నీటిమట్టం అతను కూర్చున్న యింటి కప్పును తాకుతూ వుంది. అప్పుడతను కప్పుమీంచి ప్రక్కనే వున్న చెట్టు కొమ్మ మీదికి గెంతి పైకి ప్రాకి చెట్టు చివర కూర్చుని భగవంతుడు రక్షిస్తాడులే అనే నమ్మకంతో వేచివున్నాడు. అప్పుడు పొరుగూరు నుంచి కొందరి నెక్కించుకొని ఇంకో పడవ ఆదారి గుండా వచ్చింది. చెట్టు మీద దిక్కులు చూస్తూ కూర్చొని వున్న అతన్ని చూసి "త్వరగా చెట్టు దిగి మా పడవలోకి దూకు బతికిపోగలవు" అని పలికారు. "నేను రాను భగవంతుడు నన్ను రక్షించడానికి తప్పక వస్తాడు." అని తిరిగి దేవుని ప్రార్థన చేయసాగాడు విశ్వాసి. మరుసటి రోజు ఏరు మొత్తం గ్రామంలోకి ప్రవేశించింది. నీటిమట్టం ఇంకా పెరిగి చెట్టంతా మునిగిపోయి చివరి కొమ్మ అంచున కూర్చున్న అతని పాదాలను తాకింది, వరద నీరు. అప్పుడు చుట్టప్రక్కల ప్రాంతంలో మిగిలిన ఆఖరి పడవ అతన్ని రక్షించడానికి వచ్చింది. "ఊహూ... నేను రాను దేవుడు నా ప్రాణం రక్షిస్తాడు" అని అప్పుడు కూడా మొండికేసి కూర్చున్నాడు మన విశ్వాసి. చివరి పడవకూడా వెళ్ళిపోయింది. అది వెళ్ళిన రెండు మూడు గంటలకి వరద నీటిమట్టం బాగా పెరిగి, చెట్టు మీద చిటారు కొమ్మని అంటి పెట్టుకున్న విశ్వాసి వెల్లువలో కొట్టుకొని పోయాడు. మరణించిన అతను పరలోకం చేరుకున్నాడు. అక్కడ దేవుణ్ణి కలుసుకున్నాడు.

"దేవుడా! నేను నిన్నే నమ్ముకొని ప్రార్థన చేసుకొన్నాను. ఆరాధించాను. అయినా నన్ను నట్టేట్లో ముంచావుకదా. జీవితమంతా నిన్ను ప్రార్థిస్తూ గడిపాను. అయినా నన్ను అందుకోలేకపోయావు. ఇందు గురించి కూడా నాకు బాధలేదు. కాని దేవుడు లేడు అని వాదించే నాస్తికులకి నా విషయంలో మీరు ప్రవర్తించిన తీరు మరింత బలానిస్తున్నది కదా. అది తలచుకుంటేనే నాకు చాలా విచారంగా వుంది అని దేవుని ముందు వాపోయాడు విశ్వాసి. ఆ విశ్వాసి మాటలు విన్నదేవుడు నర్మగర్భంగా ఒక చిరునవ్వు చిందించాడు. నీ

iskysoft

Remove Watermark Now

భక్తిలో ఎటువంటిలోపము లేదు. అందుచేతనే నీవు ప్రార్థన చేస్తున్నంతనే నేను ఒకటి కాదు, రెండు కాదు, మూడు పడవలను వెంట వెంటనే పంపాను. కాని నువ్వే ఆ మూడు అవకాశాలను కాలదన్నుకున్నావు" అన్నాడట దేవుడు. దీవించటానికి, కాపాడటానికి, రక్షించడానికి దేవుడు సర్వసన్నద్ధుడే. దీవింపబడే అవకాశాన్ని దేవుడు కల్పించినా వినియోగించుకోలేకపోడం... మనిషి మూర్ఖత్వమే. సమస్య నిమిత్తం ప్రార్థించిన తర్వాత దేవుడు ఏ రీతిగా దీవించనై యున్నాడో ఏకాంతస్థలంలో కనిపెట్టడం ఉత్తమం. ఇప్పుడు మిమ్మల్ని స్ఫూర్తిదాయకంగా ఉత్తేజపరచే ఒక వాస్తవ గాధను చెప్పి ముగిస్తాను.

ప్రపంచ మేధావులందరికీ ఈ కథ సుపరిచతమే. ప్రపంచ వ్యాప్తంగా జపాన్ దేశ వస్తువులకు మంచి గిరాకీ ఉంది. జపాన్ ఉత్పత్తులు తమ మార్కెట్లోకి ప్రవేశిస్తాయేమోనని అమెరికా ఐరోపా దేశానికి చెందిన పలు వాణిజ్య సంస్థలు భయపడుతున్నాయి. ఆటోమొబైల్ రంగంలో ముందంజలో ఉన్న హోండా కంపెనీ ఉదాహరణగా తీసుకుందాము.

హోండా చాలా నిరాడంబరుడు, కార్లు బాగా నడిపేందుకు క్రొత్తరకం పిస్టిన్‌ను రూపొందించాలని ప్రయత్నించాడు. తన ప్రయత్నం విజయవంతం అయితే అది ఆటోమొబైల్ రంగంలోనే ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురాగలదని అతడు బలంగా నమ్మాడు. తను రూపొందించిన పిస్టన్ రూపకల్పన మార్పు తీసుకురాగలదని అతడు బలంగా నమ్మాడు. తను రూపొందించిన పిస్టన్ రూపకల్పన వివరాలను టొయోటా కంపెనీ వారికి చూపించాడు. కానీ వివరాలు తెలుసుకోకుండానే ఆ కంపెనీ ఇంజనీర్లు అతని ప్రతిపాదనను త్రోసి పుచ్చారు. అలాగని హోండా నిరాశచెందలేదు. టొయాటా కంపెనీ ఇంజనీర్లను కలవటానికి పదేపదే ప్రయత్నించాడు. చివరికి అతని ప్రయత్నం ఫలించింది. వివరాలన్నీ విపులీకరించి చివరికి వారిని ఒప్పించగలిగాడు. చివరికి, టొయోటా కంపెనీకి పిస్టన్‌లు తయారు చేసి ఇచ్చేందుకు ఆర్డరు సంపాదించగలిగాడు.

iskysoft

తన దగ్గర ఉన్న ఆస్తిని అమ్మి, పిస్టనులు తయారు చేసే ఒక ఫ్యాక్టరీ పెట్టాడు. అంతలో అకస్మాత్తుగా జపాన్‌లో భూకంపంవచ్చి, ఆ ఫ్యాక్టరీ కాస్తా నేలమట్టం అయిపోయింది. అయినా సరే తన సామర్థ్యం మీద నమ్మకం పోలేదు. మళ్ళీ క్రొత్తగా ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఫ్యాక్టరీ నిర్మాణం అయిపోయి, ఉత్పత్తి ప్రారంభించే వారం రోజుల ముందు 2వ ప్రపంచ యుద్ధం వచ్చింది. జపాన్ మీద బాంబుల వర్షం కురిసింది. జపాన్ దేశంతోపాటు, హోండా ఫ్యాక్టరీ కూడ ధ్వంసం అయిపోయింది.

Remove Watermark Now

తన ఫ్యాక్టరీని, ఆస్తిని, సంపదను, స్నేహితుల్ని, అందర్నీ పోగొట్టుకున్నా, అతడు మాత్రం ఆత్మ విశ్వాసం చెదరలేదు. తన ప్రయత్నాలు కొనసాగొంచి మూడోసారి ఫ్యాక్టరీని నిర్మించాడు. ఇవాళ కార్ల తయారీలో టొయోటా వారికంటే హోండా కంపెనీయే ముందజలో వుంది. పట్టుదలకు మారుపేరే కాక, ఆ పేరుకే వన్నెతెచ్చాడు – "హోండా."

చిన్న చిన్న పరాజయాలకే మనము నిరాశచెంది కృంగిపోతాము. సమస్యలు వరుసగా వస్తే, మనం వెన్ను చూపుతాము. విజయవంతమైన వ్యక్తుల గురించి తెలుసుకుందాం రండి. విజయవంతులు ఎప్పుడూ సమస్యలో ఒక భాగంగానే ఉంటారు తప్ప సమస్య బాధితులు మాత్రం కారు. హోండా జీవితంలో ఇది మనకు స్పష్టంగా కన్పిస్తుంది.

అబ్రహాం లింకన్‌కు జీవితంలో లెక్కలేనన్ని అపజయాలు ఎదురయ్యాయి. ఏడవయేట కోర్టు వివాదం వలన అతని కుటుంబం రోడ్డున పడింది. 9వ యేట తల్లి మరణించింది. 22వ యేట గుమస్తా కాస్తాపోయింది. 25వ యేట లెజిస్లేటర్ ఎలక్షన్‌లో ఓడిపోయాడు. 27వ యేట – అతని నాడీ మండలం దెబ్బతింది. 28వ యేట ప్రియురాలిని పోగొట్టుకున్నాడు. ఆ కాలంలోనే తన కొడుకును కూడా పోగొట్టుకున్నాడు. 47వ యేట వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలలో ఓడిపోయాడు. అయినా ఇవి అతని ఆత్మస్థైర్యాన్ని ఎంతమాత్రం కదిలించలేక పోయాయి. 52వ యేట ఆయన అమెరికా అధ్యక్షుడు అయ్యాడు. కాబట్టి గతం మీ ఆత్మ స్థైర్యాన్ని క్రుంగదీయకుండా చూసుకోండి.

iSkysoft

"ఐశ్వర్య ఘనతలను స్థిరమైన కలిమియు అతనియొద్ద నున్నవి" – సామెతలు 8:18.

"కలిమియు సంపదము వాని యింట నుండును వాని నీతి నిత్యము నిలుచును" కీర్తన 112-3.

Remove Watermark Now

# 8. వణుకు పుట్టించిన వృద్ధుడు...

## అయ్యాడు జైలు జీవితాలు క్రీస్తుకు విశిష్ఠుడు (ఫిలిప్పీ 3:7)



1976-77లో పూణే పట్టణం ఘోరమైన దారుణ హత్యాకాండలతో గజగజ వణికింది. ప్రజల గుండెల్లో నిత్యం భయాందోళనలు ప్రకంపనలను సృష్టించాయి. ఎటుచూసినా హత్యలు, రక్తపాతం. ప్రొద్దుగూకే సమయానికి రోడ్లమీద నిశ్శబ్దం నాల్యం చేసేది. దీనికి కారణం చీకట్లో తిరిగే దెయ్యాలో, భూతాలో కాదు. ఇంటింటా చొరబడి ఇల్లంతా దొచుకెళ్తూ అడ్డువచ్చిన ప్రతివారిని నిర్ధాక్షణ్యంగా నరికి పారేస్తున్న కరుడుగట్టిన ఆరుగురు సభ్యుల దొంగల ముఠా. ఒక్కసారిగా పోలీసువర్గాల్లో దుమారం రేగింది. ఎలాగయితేనేం చివరికి ఈ దొంగల ముఠా కథానాయుకుడు రాజేంద్ర జక్కల్ పోలీసులకు చిక్కాడు. నెలరోజుల్లో జైలు నండి తిరిగి వస్తానని పోలీసులకు ప్రతిజ్ఞచేశాడు. అతని ప్రతిజ్ఞ ఆలస్యంగా నైనా నెరవేరింది. 1982 అక్టోబర్‌లో తన లాయర్ బెయిల్ తీసుకొని వచ్చాడు. ఆశ్చర్యం! జక్కల్ దాన్ని నిరాకరించాడు. ఇక తనను బయటకు తెచ్చే అన్ని ప్రత్నాలను మానుకోవాలని తన లాయర్లకు ఖరాకండిగా చెప్పేశాడు. ఈ వింత ప్రవర్తనకు జడ్జిగారు సైతం విస్తుపోయారు.

ఆఖరునకు 1983 అక్టోర్ 25 ఉదయం 5 గంటలకు ఉరితీయబడ్డాడు. తరువాత జక్కల్ జైలు గదిని తనిఖీ చేసిన అధికారులకు ఈ మిస్టరీలోని మర్మం తెలసివచ్చింది. జక్కల్ జైలు గదిలో ఒక ఉత్తరం దొరికింది. అది ఇలా ఉంది. తేది : 23-9-82 నేను జైలులో ఉంటున్నప్పుడు నా సహచర రూమ్‌మేట్ నాకు ఒక బైబిల్ ఇచ్చాడు. ఖాళీగా ఉండటంతో ఏమీ తోచక ఆ బైబిల్ పుస్తకాన్ని పఠించసాగాను. చదువుతున్న కొద్ది కాలక్షేపం ప్రారంభించిన ఈ నా దినచర్య కొన్ని రోజుల్లోనే నా జీవిత పంథాను తలక్రిందులు చేసింది. సత్యాన్ని గ్రహించాను. పశ్చాత్తాపంతో కుమిలిపోయి మారుమనస్సు పొందాను. క్రీస్తులో విశ్వాసం ఉంచి రక్షణ పొందిన నేను ఇప్పుడు నూతన సృష్టి (కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. ఇవిగో కొత్తవాయెను (2 కొరింథీ 5:17). నేను తలచుకుంటే నా దగ్గర ఉన్న దోపిడీ సొమ్ముతో మంచి క్రిమినల్ లాయర్లను పెట్టుకొని ఈ కేసునుండి బయటపడే వాడినే కాని ఈ జీవగ్రంథాన్ని (బైబిల్) చదివాక అలా చేయలేకపోతున్నాను.. ఉంటాను. హితులారా ఇక సెలవు.

Remove Watermark Now

# 9. చరిత్ర పాఠాలు

ముస్తఫా 13 ఏప్రియల్ 1919న పుట్టాడు.

మరణించేనాటికి అతడికి సరిగ్గా ఎనభై ఏళ్ళు. రెండో ప్రపంచ యుద్ధం నాటి నుండి ప్రస్తుతం వరకు జరిగిన భారతదేశ చారిత్రక పరిణామాలన్నిటికి ముస్తఫా జీవితం దర్పణంలాంటిది. అసలతని పుట్టినరోజు (13-4-1919)కే ఒక విశిష్టత వుంది.

ఆరోజుల్లో ముస్తఫా తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేసేవాడు. అయితే మరోవైపు భారత స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొనేవాడు. పదో తారీఖున గాంధీ అరెస్టయ్యాడన్న వార్త తెలియగానే లాహోర్ (ప్రస్తుత పాకిస్తాన్) అట్టుడికినట్టు ఉడికిపోయింది. విద్యార్థులందరూ కాలేజీల్లోంచి నినాదాలు చేసుకుంటూ బయట కొచ్చారు. అప్పుడు ముస్తఫా తండ్రి అమృతసర్ బ్రిటిష్ బెటాలియన్‌లో పనిచేసేవాడు. అతడి భార్య రజియా నిండు గర్భవతి.

అమృతసర్ - జలియన్ వాలాబాగ్‌లో పెద్ద మీటింగ్ జరుగుతుందని తెలిసి సైన్యాధికారి 'జనరల్ డయ్యర్' సైన్యాన్ని తీసుకుని అక్కడికి వెళ్ళాడు. చుట్టూ ద్వారాలన్నీ బంధించి, షూటింగ్‌కి ఆర్డర్ వేసాడు. లోపల వేలాది జనం వున్నారు. ముస్తఫా తండ్రిలాంటి భారత సైనికులు ఏం చెయ్యాలో దిక్కుతోచక విలవిలలాడారు. అప్పటికే కాల్పులు మొదలయ్యాయి. సభలో వున్న వారందరూ చెట్టుకొకరుగా పరుగెత్తసాగారు. కానీ బయటకు దారి లేకపోవటంతో తొక్కిసలాట ప్రారంభమైంది. జనం తుపాకీ గుళ్ళకి నల్లుల్లా మాడిపోసాగారు. అదే స్థలంలో ఒక మూల పెద్ద బావి వుంది. కొందరు అందులో దూకి ప్రాణాలు రక్షించుకునే ప్రయత్నంలో, దూకుతూ ప్రాణాలు కోల్పోయారు. (అటువంటి దారుణమైన - చరిత్ర సిగ్గుపడే హీనాతి హీనమైన సంఘటన మరొకటి ఈ శతాబ్దంలో జరుగలేదు. అంత రాక్షసమైన చర్య అమలు జరిపినందుకు జనరల్ డయ్యర్‌ని శిక్షించకపోగా, ప్రభుత్వం కేవలం అభినందించి ఇంత 'గొప్ప' పని చేసినందుకు, చందాలు వేసుకుని అతడిని సత్కరించారు. లక్షల పర్సు బహూకరించారు.)

... ఆ దృశ్యం హృదయ విదారకంగా వుంది. మరణించినవారు మరణించగా, క్షతగాత్రులైనవారి మూలుగులతో, జలియాన్ వాలాబాగ్ వేదనగా ప్రతిధ్వనిస్తూంది. కారుణ్యం మిగిలివున్న కొందరు సైనికులు, శవాల గుట్టల మధ్యనుంచి, గాయపడిన వారిని 'విడదీసి' పక్కకి పెడుతున్నారు.

Remove Watermark Now

అప్పుడు చూసాడు అతడు తన భార్యని అక్కడ!

నాలుగు బుల్లెట్లు శరీరాన్ని ఛిద్రం చేయగా అర్తనాదాలు చేస్తోంది ఆమె. ప్రాణాలు పోతున్నందువల్ల చేస్తున్న ఆర్తనాదాలు కావవి. ప్రసవం సమీపిస్తున్నందు వలన వస్తున్న కేకలు! గాంధీజి అరెస్ట్‌ని ఖండించటానికి ఏర్పాటయిన సభకు నిండు చూలాలయిన ఒక ముస్లిమ్ యువతి రావటంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఆ రోజుల్లో దేశభక్తి అంతగానే వుండేది. అయితే ఆమె భర్తే బ్రిటీష్ ప్రభుత్వం తరపున కాల్పులు జరపవలసి రావటం విధి ఆడిన వింత నాటకం. జలియన్ వాలాబాగ్‌లో స్వతంత్ర సమరానికి సమిధలయిన ఆ రక్తసిక్త శరీరాల మధ్యే ఆమె మగపిల్లవాడిని కని – భర్త చేతుల్లో ప్రాణాలు వదిలేసింది. ప్రాణం పోయేముందు – భర్తనుంచి వాగ్దానం తీసుకుంది – బ్రిటీష్ సైన్యం నుంచి బయటకొస్తానని!

ఆ కుర్రవాడికి 'ముస్తఫా' అని పేరు పెట్టాడు తండ్రి. భార్య కోరినట్టే బ్రిటీష్ సైన్యం నుంచి యిచ్చినమాట ప్రకారం ఉద్యోగానికి రాజీనామా చేసాడు. ఐతే భార్య హఠాన్మరణం, తన మనస్సును నిర్వీర్యపరచింది. చుట్టు పక్కలవారు 'పిచ్చివాడై పోయాడు. పాపం యిక మనుగడ కష్టం' అనుకోసాగారు. సరిగ్గా అదే సమయంలో ఒక వృద్ధ మిషనరీ సేవకుడు అతనిని అక్కున చేర్చుకున్నాడు. ఐనా తనను కూడా దూషిస్తూ అల్లరిచేసేవాడు. తన ప్రవర్తనకు ఆ మిషనరీ చీదరించుకుంటాడనుకున్నాడు. అతని అంచనా తప్పయింది. నిజమైన క్రైస్తవ ప్రేమను కనబరుస్తూ ఆ మిషనరీ తనకు పిచ్చి నయమయ్యేదాకా కంటికి రెప్పలా సాకాడు. అతని నిస్వార్ధ తత్వం ముస్తాఫా తండ్రిలో క్రైస్తవంలోని నిస్వార్ధ ప్రేమను చూపించింది. బాప్తిస్మం తీసుకొని క్రైస్తవుడయ్యాడు.

ఇక్కడే వుంటే పిచ్చి మరలా పట్టే అవకాశం లేకపోలేదని ఆ మిషనరీ గ్రహించి తనను స్వంత ఖర్చులమీద విశ్రాంతి నిమిత్తం దేశం బయటకి పంపించాడు. ముందు టర్కీవెళ్ళాడు. అక్కడ నుంచి జర్మనీ వెళ్ళాడు. ఆస్ట్రియాలో కొడుకుని వైర్‌లెస్ ఆపరేటర్‌గా చేర్పించాడు. అప్పటికి ముస్తఫాకి కేవలం పంతొమ్మిదేళ్ళే. అంత చిన్న వయసులో ముస్తఫాకి వైర్‌లెస్ ఆపరేటర్లకి చాలా డిమాండ్ వుండేది. ఆ కాలంలో ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ శాంతి సౌభాగ్యాలతో పచ్చగా కళకళ లాడుతూ వుండేవి. ముస్తఫా తండ్రి చిన్నతనం నుంచి యుద్ధంలోనే పెరిగాడు. శత్రు సైన్యంలో పనిచేస్తూ స్వదేశీయులపై కాల్పులు జరిపి తన భార్యని కోల్పోయాడు. అందుకనే కొడుకుని ఈ యుద్ధజ్వాలలకు దూరంగా ఒక ప్రశాంత దేశంలో వుంచాలనుకున్నాడు. కొడుకుని ఆస్ట్రియా పంపి, తను వెళ్ళి

జపాన్‌లో స్థిరపడ్డాడు – సైన్యంలో. ఆ సమయంలోనే జపాన్ – సామ్రాజ్య విస్తరణ కాంక్షతో చైనాతో యుద్ధం ప్రారంభించింది. మంచూరియాని ఆక్రమించుకుంది. రష్యాపై యుద్ధం ప్రకటించింది.

Remove Watermark Now

ఈ ప్రపంచంలో స్వార్థంకన్నా బలమైనది మరేమి లేదు. చైనా, రష్యాలపై దండెత్తిన జపాన్‌ని, అప్పట్లో బలమైన దేశాలుగా పరిగణింపబడే బ్రిటన్ ఫ్రాన్సు, అమెరికాలు ఖండించలేదు. వాళ్ళకి కమ్యూనిజం సమూలంగా నాశనమవటం కావాలి! అందుకే జపాన్ చర్యని చూసీ చూడనట్టు వూరుకున్నాయి.

దాంతో జర్మనీకి కూడా రాజ్య కాంక్ష ప్రారంభమయ్యింది. మొట్టమొదటగా పక్కదేశమైన 'ఆస్ట్రియా'ని ఆక్రమించుకుంది. తరువాత వరుసగా నార్వే, డెన్మార్క్, బెల్జియం...

ఈ విధంగా ఒకవైపు నుంచి జర్మనీ, మరోవైపు నుంచి జపాన్ విస్తరించడం ప్రారంభించాయి! ఈ రెంటికీ ఇటలీ తోడైంది. ప్రపంచ సార్వభౌమత్వం కోసం మూడు దేశాలూ కలిసి పక్కదేశాలమీద అక్రమణ సాగించాయి. యుద్ధం మొదలైంది.

అదే రెండో ప్రపంచ యుద్ధం! తండ్రి జపనీస్ సైన్యంలో, కొడుకు ఆస్ట్రియా సైన్యంలో... తను యుద్ధంలో మాడి మసి అయిపోతూ, కనీసం తన కొడుకు నయినా 'శాంతి'గా బ్రతకనివ్వాలని అస్ట్రియాలో వుంచాడు. ఆ తండ్రి. కానీ జర్మనీ యుద్ధ కాంక్షకి ఆ దేశమే మొట్టమొదట బలి అయింది. చాలా మందిని యుద్ధ ఖయిదీలుగా పట్టుకున్నారు.

iSkysoft

అందులో పంతొమ్మిదేళ్ళ 'ముస్తఫా' ఒకడు.

బెర్లిన్, జర్మనీ

1938, మార్చి

"జర్మనీ ప్రపంచ సార్వభౌమతాన్ని ఎవరయినా ఆపగలరా? ఎవరూ ఆపలేరు. అయిదేళ్ళ కాలంలో– ప్రపంచంలో ఒకే ఒక జెండా వుంటుంది. అదే జర్మన్ జెండా!" అక్కడ చీమ చిటుక్కుమంటే వినపడేంత నిశ్శబ్దంగా వుంది. ఆస్ట్రియా యుద్ధ ఖయిదీల ముందు అడాల్ఫ్ హిట్లర్ పచార్లు చేస్తూ ఉపన్యాసం ఇస్తున్నాడు.

హిట్లర్! జర్మన్ నియంత! మనస్తత్వ వేత్తలకు కూడా అర్థంకాని మనస్తత్వం వున్న వ్యక్తి.

"మీలో ఎవరయినా జర్మన్ సైన్యంలో చేరదలిస్తే చేరవచ్చు. [illegible] చీకటి గుహల్లో మాడి మసి అవదల్చుకుంటే మీ ఇష్టం. నిర్ణయించుకోండి – ఆస్ట్రియాకి ఇక స్వతంత్రం అన్నమాటే లేదు. త్వరలోనే మేము రష్యాని కూడా ఆక్రమించుకుంటాం. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు మాడి మసి అయిపోతాయి. నిలిచేది జర్మనీ ఒక్కటే..."

హిట్లర్ ఖయిదీల ముందు పచార్లు చేస్తూ చెపుతున్నాడు. సరిగ్గా తన ముందుకు హిట్లర్ రాగానే – చిన్న గొంతుతో ముస్తఫా అన్నాడు. "బ్రిటీష్ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ – కొద్దిరోజుల క్రితమే అమెరికా ప్రెసిడెంట్ రూజ్వెల్ట్‌తో రహస్య సంభాషణ జరిపాడు స.... ర్! ఆటంబాంబు గురించి ..." జపాన్, జర్మనీల భవితవ్యం గురించి చెప్పినట్టు అన్నాడు. హిట్లర్ షాక్ తగిలినట్టు అతడివైపు చూసాడు. "ఎవరు నువ్వు"

"వైర్‌లెస్ ఆపరేటర్ని."

"ఎక్కడ?"

"ఆస్ట్రియాలో"

"నువ్వు ఆస్ట్రియా దేశస్తుడిలా కనపడటం లేదే."

"నేను భారతీయుడిని. పేరు ముస్తఫా. అక్కడ నుంచి వలస వచ్చి ఆస్ట్రియాలో స్థిరపడ్డాను. నా తండ్రి – మీ మిత్ర దేశమైన జపాన్ సైన్యంలో పని చేస్తున్నాడు."

హిట్లర్ బిగ్గరగా నవ్వాడు. "జర్మనీకి మిత్రదేశమంటూ ఏదీ లేదు. చివరికి మిగిలేది జర్మనీ ఒక్కటే." ముస్తఫా మాట్లాడలేదు. "నువ్వు నాతో రా."

అక్కడున్న సైనికాధికారులందరూ ఆశ్చర్యపోయారు. అడాల్ఫ్ హిట్లర్ లాంటి వ్యక్తి, ఒక పంతొమ్మిదేళ్ళ యుద్ధ ఖయిదీని తనతోపాటు తీసుకువెళ్ళటం.... అయితే.

హిట్లర్‌లో వున్న గొప్పతనం అదే! ఎవరిలోనైన కాస్త గొప్పతనమున్నా పట్టుకోగల్గటం! తన ఛాంబర్‌లోకి వెళ్ళాక హిట్లర్ అడిగాడు – "ఆ సంభాషణ అమెరికన్ ప్రెసిడెంట్‌కీ, బ్రిటీష్ ప్రధానికీ మధ్య జరిగిందని ఎలా చెప్పగలవు?"

"ఒకసారి వింటే తరువాత ఎన్ని సంవత్సరాలయినా ఆ కంఠాన్ని నేను గుర్తుపట్టగలను."

"వైర్‌లెస్‌లో?" నమ్మశక్యం కానట్టు అడిగాడు హిట్లర్. వైర్‌లెస్‌లో చాలా డిస్టర్బెన్స్ వస్తుంది.

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

"అవును సర్. వైర్‌లెస్‌లో – "

"అసాధ్యం" అంటూ హిట్లర్ అప్పటికప్పుడు నాలుగు క్యాసెట్‌లు వినిపించాడు. "ఇందులో అస్పష్టంగా వున్న కంఠం ఒక ప్రముఖ వ్యక్తిది. ఎవరిదో చెప్పగలవా?"

"రష్యా ప్రెసిడెంట్ స్టాలిన్‌ది"

"గుడ్. వెరీగుడ్" అన్నాడు హిట్లర్ ఆనందంగా. "........ ఈ రోజు నుంచి నువ్వు నా రహస్య గూఢచారి విభాగంలో పనిచెయ్యి. వివిధ దేశాల మధ్య వైర్‌లెస్ సంభాషణలని ట్రాప్‌చేయడమే నీ పని. చేస్తావా?"

"చేస్తాను సర్."

"నిన్ను ఎలా నమ్మటం? నువ్వు నా శత్రుదేశపు యుద్ధఖయిదీవి."

"ఆస్ట్రియా నా దేశం కాదు సర్. కేవలం బ్రతుకుతెరువు కోసం వచ్చానంతే. నాది భారతదేశం. నాకు బ్రిటీష్ వారు శత్రువులు. నా తల్లిని చంపారు. నా తండ్రిని నాకు దూరం చేశారు. నా భారతదేశాన్ని బ్రిటీష్ సంకెళ్ళ నుంచి తప్పించాలి. అదే నా జీవితాశయం..."

"గుడ్ వెరీగుడ్.... నీకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ తెలుసా?"

"తెలుసు."

"అతడొక్కడే జర్మనీని నమ్మాడు. గాంధీ నెహ్రూలకి దూరదృష్టిలేదు. బ్రిటీష్‌కి సేవచేస్తే, ఆ కనికరంతో వాళ్ళు తమకి స్వాతంత్ర్యం ఇస్తారనుకుంటున్నారు. మమ్మల్ని నమ్ముకుంటే ఇండియాకి ఎప్పుడో స్వాతంత్ర్యం వచ్చేది. ఆ తెలివితేటలు కేవలం మీ నేతాజీకి మాత్రమే వున్నాయి. ఇక నువ్వెళ్ళు. నీ పనిమీద వుండు."

ముస్తఫా వెళ్ళిపోయాక హిట్లర్ తన క్రింది ఉద్యోగి వైపు తిరిగి అన్నాడు – "చాలా అద్భుతమైన కళ! మనం ఒకసారి మామూలుగా వింటేనే ఆ తరువాత గుర్తుపట్టలేం. అటువంటిది వైర్‌లెస్‌లో విని... ఎన్నేళ్ళయినా గుర్తు పెట్టుకోవడం... గొప్ప అతీంద్రియశక్తి."

ముస్తఫా అతీంద్రియ శక్తి గురించి అంతగా మెచ్చుకున్న హిట్లర్, అతడు చెప్పిన అణుబాంబు గురించి అంత ప్రాముఖ్యత ఇవ్వలేదు. అప్పట్లో దాని గురించి ఎవరికీ అంతగా తెలీదు. దాని భయంకర పరిణామ ఫలితాల గురించి హిట్లర్

ఊహించలేకపోయాడు. అమెరికా అణుబాంబుని రహస్యంగా తయారు చేసే ప్రయత్నం చేపట్టిందని అతడికి తెలీదు.

Remove Watermark Now

తెలిసివుంటే జర్మనీ చరిత్ర మరోరకంగా వుండేదేమో.......

....... ఆ తరువాత ముస్తఫా ఎనిమిది సంవత్సరాలపాటు సైన్యంలోనే పనిచేస్తాడు. మొదటి ఆరు సంవత్సరాలు హిట్లర్ దగ్గిర, తరువాతి రెండు సంవత్సరాలు – అతడి "శత్రువు" అయిన అమెరికన్ల దగ్గిర.

మొత్తం ఎనిమిది సంవత్సరాల పాటు జరిగిన భీకర సంగ్రామానికి అతడు ఆ విధంగా ప్రత్యక్ష సాక్షి అయ్యాడు. 1936 ప్రాంతంలో ఒకవైపు జర్మనీ, మరొకవైపు ఇటలీ, మూడోవైపు జపాన్ – తమ సామ్రాజ్యాలు విస్తరించుకోడానికి ప్రయత్నించసాగాయి. అదే రెండో ప్రపంచ యుద్ధానికి కారణం అని చరిత్రకారులు చెపుతారు. కానీ మరుగునపడిన వాస్తవాలు చాలా వున్నాయి.

అవి తెలుసుకోవాలంటే మొదటి ప్రపంచయుద్ధం ఎందుకు జరిగిందో తెలుసు కోవాలి. 1910 ప్రాంతాల్లో జర్మనీ చాలా సంపన్నమైన దేశం, బ్రిటన్, అమెరికాల్ని పారిశ్రామికంగా తలదన్నే స్థితిలో వుండేది. జర్మన్ల సంస్కృతి కూడా చాలా గొప్పది. దేశభక్తి, కష్టపడే తత్వం – వారిని ప్రపంచ దేశాల్లోనే అగ్రగాములుగా నిలిపాయి. చాలా దేశాలకి జర్మనీ అభివృద్ధి కన్నుకుట్టేలా చేసింది. జర్మనీ పక్కనే చిన్నదేశం 'ఆస్ట్రియా.' పచ్చటి – ఆహ్లాదకరమైన వాతావరణంతో, స్విట్జర్లాండ్ కన్నా అందంగా వుంటుంది. అటువంటి చిన్న దేశాన్ని సెర్బియా ఆక్రమించుకో జూసినప్పుడు, ఇంటికి పెద్దన్నలాంటి జర్మనీ సహజంగానే అడ్డుపడింది. అయితే రష్యా – సెర్బియాకి అండగా నిలిచింది. జర్మన్ రాయబారి – రష్యా విదేశాంగ మంత్రితో – ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దని కోరాడు. రష్యా వినలేదు. అతడు ఒక చేసేదిలేక యుద్ధ ప్రకటన పత్రాన్ని రష్యా మంత్రికి అందజేఇ, ఉబికివచ్చే కన్నీటిని అపుకుంటూ, అక్కడ నుంచి నిష్క్రమించాడు. ప్రపంచ శాంతికి మొదటి గండిపడింది అక్కడే. బహూశా ఆ విషయం ఊహించే జర్మన్ రాయబారి రోదించాడేమో.

iSkysoft

....... జర్మనీ అభివృద్ధికి ఈర్ష్యపడిన దేశాలన్నీ ఒకటయ్యాయి. బ్రిటన్, ఫ్రాన్స్‌లు రష్యాని సపోర్టు చేసాయి. ఒక న్యాయబద్ధమైన కారణం కోసం నిలబడిన జర్మనీ ఒంటరిదైపోయింది. ఈ పరిణామాన్ని ఊహించని జర్మనీ బిత్తరపోయింది. టర్కీ లాంటి

Remove Watermark Now

చిన్న దేశాలు తప్పు, జర్మనీని ఎవరూ బలపర్చలేదు. ఇందులో నాటకీయమైన పరిణామం ఏదేశం కోసమయితే జర్మనీ యుద్ధం ప్రారంభించిందో, ఆ ఆస్ట్రియా' కూడా – తగిన వనరులు లేవన్న సాకుతో యుద్ధం నుంచి విరమించుకుంది. వెనక్కి అడుగు తీసుకోలేని పరిస్థితుల్లో జర్మనీ యుద్ధంచేసి అయిదు లక్షల సైనికుల ప్రాణాలు కోల్పోయింది. పగతో రగిలిపోయింది. రెండవ ప్రపంచ యుద్ధానికి కారణం అదే!

దాదాపు – ముప్ఫై సంవత్సరాల్లో జర్మనీ – తిరిగి తన శక్తుల్ని కూడగట్టుకుంది. గత యుద్ధంలో జరిగిన నష్టం, కరువు, నిరుద్యోగం – వీటన్నిటి నుంచీ బయటపడాలంటే – విజయమో, వీరస్వర్గమో తేల్చుకోవలసిన పరిస్థితి జర్మన్లకి. అప్పుడే అడాల్ఫ్ హిట్లర్ వారి నాయకుడయ్యాడు.

శత్రువు తన ఒక చెంపమీద కొడితే, మరో చెంప చూపించమనే శాంతి కాముకుడు కాడు హిట్లర్! కత్తితో ఆ శత్రువు చెంప కత్తిరించి, చూస్తుండగానే దాని మాంసంతో సూపు వడించి, అతడిచేత తాగించాలి అనే సిద్ధాంతాల్ని కలిగి వున్నవాడు. అతడి ఆధ్వర్యంలో జర్మనీ ప్రపంచ దండయాత్ర ప్రారంభించింది. ముప్ఫై సంవత్సరాలుగా అవమానభారంతో తమ సర్వస్వం కోల్పోయిన జర్మను ప్రజలు – సర్వ శక్తుల్నీ కూడగట్టుకుని రెండో ప్రపంచ యుద్ధానికి నాంది పలికారు.

iSkysoft

ముప్ఫై ఏళ్ళ క్రితం తనని యుద్ధబరిలోకి తోసిన ఆస్ట్రియాని జర్మనీ మొట్టమొదట ఆక్రమించుకుంది. ముస్తఫా యుద్ధ ఖైదీగా పట్టుబడింది అక్కడే. అదృష్టం బావుండి, హిట్లర్ ప్రాపకం పొంది, అతడి దగ్గిరే ఉద్యోగం సంపాదించుకున్నాడు. అది వేరే సంగతి.

అస్ట్రియాని ఆక్రమించుకున్న హిట్లర్ వరుసగా నార్వే, డెన్మార్క్, బెల్జియంలని గెల్చాడు. హిట్లర్ స్నేహితుడయిన ముసోలినీ, తన వంతు కర్తవ్యంగా గ్రీసునీ, ఆఫ్రికానీ ఆక్రమించుకున్నాడు. మూడోవైపు జపాన్, ఆస్ట్రేలియాని ఆక్రమించుకోవటానికి సంసిద్ధమవసాగింది. స్పెయిన్‌లో అంతర్యుద్ధాన్ని ఆధారం చేసుకుని హిట్లర్ దాన్ని కూడా గెల్చాడు. గెలుపు కొందరికి ఆత్మవిశ్వాసాన్ని పెంచితే, మరొకొందరికి అహంభావాన్ని పెంచుతుంది. తనీ ప్రపంచాన్ని ఏలటానికి పుట్టిన దైవ స్వరూపుడినని హిట్లర్ నమ్మాడు. రష్యన్లు తమకి చేసిన ద్రోహాన్ని అతడు మర్చిపోలేదు. ముప్ఫై సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాలన్నీ కలిసి తమతో బ... ల ... వం ... తం ....గా వ్రాయించిన శాంతిపత్రాల్ని చింపి పారేశాడు. చెకోస్లావేకియాని ఆక్రమించుకున్నాడు. పోలెండ్‌పై

యుద్ధం ప్రకటించాడు. కేవలం మూడంటే మూడు వారాల్లో పోలెండ [illegible] Remove Watermark Now దాంతో .... రష్యా సరిహద్దుల్లో నిలచి యుద్ధభేరి మ్రోగించాడు. బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాలు ఈ తంతునంతా పెద్ద వినోదంగా చూస్తూ వుండిపోయాయి. కష్టం తమది కానప్పుడు – అవతలివారి కష్టంకన్నా పెద్ద వినోదం ఏముంది? మనుషుల్లాగే దేశాలకి కూడా స్వార్థం వుంటుందేమో.

ముప్ఫై సంవత్సరాల క్రితం జర్మనీ అభివృద్ధిని చూసి, దాన్ని అణచడానికి రష్యాకి సాయం చేసాయి. కమ్యూనిజం ఆధారంతో రష్యా తృతీయ ప్రపంచ శక్తిగా పైకొస్తున్న సూచనలు కనిపించగానే, దాన్ని ఎలా అణచాలా అని ఆలోచించాయి. అందుకే జర్మనీ రష్యా పొలిమేరల్లో నిలిచినా, తమకేమీ పట్టనట్టు వుండిపోయాయి.

అప్పుడు రష్యా అధినేత స్టాలిన్! స్టాలిన్ తెలివితక్కువ వాడేమి కాదు. మునిగిపోతున్న వాడికి ఏ ఆధారమూ దొరక్కపోతే సుడిగుండాన్నే బ్రతిమాలుకోవడం మంచిది. కనీసం ఒడ్డుకు విసిరేసే ఛాన్సుంది! అమెరికా, బ్రిటన్‌లు సాయపడని పక్షంలో హిట్లర్‌ని ఆశ్రయించడమే మంచిదనుకుని, అతడితో స్నేహ ఒడంబడిక చేసుకున్నాడు. తనమీదకు దండెత్తకుండా అగ్రిమెంటు వ్రాస్తుకున్నాడు.

iSkysoft

అయితే ఆకలిగొన్న సింహానికి, తనని వదిలెయ్యమని బ్రతిమాలితే సరిపోదు. తనకన్నా రుచికరమైన మరో జంతువుని చూపించాలి. రష్యా అధినేత స్టాలిన్ అదేపని చేసాడు. తూర్పు వైపు హిట్లర్ దృష్టి మళ్ళించాడు. హిట్లర్ సైన్యం అటు తిరిగింది. రుమేనియా, బల్గేరియా, హంగేరి, యుగోస్లేవియాలు అతడి పాదాక్రాంత మయ్యాయి. వేరు రుచి మరిగిన పురుగు, కాండాన్ని కూడా వదిలిపెట్టదు. చెట్టు చచ్చే వరకు తొలుస్తూనే వుంటుంది. హిట్లర్ దృష్టి ఫ్రాన్‌స మీద పడింది. పారిస్ (ఫ్రాన్స్)ని ఆక్రమించుకున్నాడు. మంటల్లో పారిస్ నగరం తగలబడిపోయే సమయం ఆసన్నమైంది. ఇంగ్లీష్ ఛానల్‌కి ఇటువైపు సైన్యం విడిది చేసింది. లండన్ కేవలం రెండొందల మైళ్ళ దూరంలో వుంది.

అప్పుడు కలిగింది బ్రిటన్‌కి భయం! తాను ఒంటరిగా జర్మనీతో తలపడలేనని బ్రిటన్ ప్రధాని విన్స్టన్ చర్చిల్ గ్రహించి, అమెరికాతో సంప్రదింపులు జరిపాడు. సైన్యాన్ని సమాయత్తం చేయడం ప్రారంభించాడు. ఇంగ్లీష్ కాలువలో బసచేసి వున్న తన సైన్యాన్ని ఖాళీ చేయడ మొదలు పెట్టాడు. ఈలోపులో హిట్లర్ విమానాలు బాంబులు కురిపించడం ప్రారంభించాయి. సైన్యంమీద కాదు – బ్రిటీష్ పౌరుల మీద! దాదాపు న...ల... భై వేలమంది మరణించారు!

... ముస్తఫా సంతోషించలేదు. అతడు జర్మన్ సైన్యంలో చేరింది తన మాతృదేశమైన ఇండియాని ఆక్రమించుకున్న బ్రిటీషర్ల మీద ద్వేషంతోనే! కానీ బ్రిటీషర్ల మరణం కూడా అతడికి దుఃఖాన్నే కలిగించింది. జలియన్‌వాలాబాగ్ బ్రిటీషర్ల కాల్పుల్లో తన తల్లి మరణించి వుండవచ్చుగాక! కానీ శత్రువు మరణం అతడికి సంతోషాన్నివ్వలేదు. అంతకన్నా దుఃఖం కలిగించినవి 'కాన్సన్‌ట్రేషన్ క్యాంపులు.' యుద్ధఖైదీల కోసం హిట్లర్ నిర్మించిన జైళ్ళు అవి. కంచె నిర్మించి, అందులో వందలాది మందిని బంధించి వుంచేవారు. అక్కడ జీవితం నరకం, దుర్భరం.

ముస్తఫా ధైర్యంచేసి ఒక రాత్రి హిట్లర్‌ని అడిగాడు. "సర్ మిమ్మలిన్న నేనొక ప్రశ్న అడుగవచ్చునా?" హిట్లర్ ఆశ్చర్యాన్ని అణచుకున్నాడు. అతడితో అంత స్వతంత్రంగా మాట్లాడినవారు ఎవరూ లేరు. "అడుగు" అన్నాడు.

"ఎందుకీ యుద్ధం"

"తెలియక అడుగుతున్నావా? నిలదీస్తున్నావా?"

"తెలియక అడుగుతున్నాను సర్?"

"మొదటి ప్రపంచయుద్ధం ఎందుకు జరిగిందని నువ్వు అనుకుంటున్నావు?" ముస్తఫా మాట్లాడలేదు.

"న్యాయం కోసం నిలబడిన జర్మనీని ప్రపంచ దేశాలన్నీ కలిసి చావుదెబ్బ కొట్టినప్పుడు ఎందుక యుద్ధం? అని ఎవరైన అన్నారా?" ఆవేశంగా అరిచాడు. ముస్తఫా సమాధానం చెప్పలేదు.

"జర్మన్ల సాహిత్యం, సంస్కృతి, ఆర్థిక స్థితి అన్నీ – అన్నీ సర్వనాశనమై పోయాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోయినపుడు దొంగలు వూళ్ళన్ని పంచుకున్నట్టు యుద్ధం వల్ల జరిగిన నష్టపరిహారం క్రింద లక్షా యాభైవేల రైలు పెట్టెలు, అయిదువేల ట్రక్కులు వసూలుచేశారు. మెడలు వంచి జర్మనీచేత యుద్ధ విరమణ ప్రాతిపదిక మీద సంతకం పెట్టించారు. నవంబరు 11వ తారీఖు ఉదయం అయిదు గంటలకు జర్మనీ ఓటమిపై సంతకం పెట్టిందన్న వార్త తెలియగానే లండన్ పురవీధుల్లో ప్రజలు ఇళ్ళలోంచి బయటకొచ్చి ఆనందంతో నృత్యం చేసారు....... ఒకర్నొకరు కౌగిలించుకుని ముద్దు పెట్టుకున్నారు."

Remove Watermark Now
iSkysoft

“అందుకేనా – పాతిక సంవత్సరాల తరువాత ఇప్పుడు ఆ పని మీద మీరు బాంబులు వేసారు?” అలా ప్రశ్నించటమే అతడు చేసిన తప్పు. హిట్లర్ మనస్తత్వం గురించి తెలియక అతడు నోరు జారాడు. నలభై వేలమంది అమాయకుల మీద బాంబులు వేయటానికి ఎప్పుడో పాతిక సంవత్సరాల క్రితం మొదటి ప్రపంచ యుద్ధకాలంలో జరిగిన చిన్న సంఘటన కారణమా? అన్నది అతడి ప్రశ్న. దానికతడు చాలా ఖరీదైన మూల్యం చెల్లించవలసి వచ్చింది. ఆ రాత్రి అతడిని జర్మనీ సైన్యాధికారులు అరెస్ట్ చేశారు.

Remove Watermark Now

ఆ రాత్రే అతడు లాండ్స్‌బర్గ్‌లోని కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపుకి తరలించ బడ్డాడు. కోర్టులు వాదోపవాదాలు – ఏమీలేవు. హిట్లర్‌ని ‘అలాంటి ప్రశ్నవేయటం’ అన్న నేరం చాలు. హిట్లర్ మనస్తత్వం చరిత్రకారులకీ, మానసిక శాస్త్రవేత్తలకీ అంతుపట్టలేదు. తర తరాలనుంచి అన్యాయం జరిగింది – అన్న పగ అతడిలో కరడుగట్టిన సాడిజాన్ని పెంపొందించింది. దేశం తరువాత దేశంపై గెలుపు అహంభావాన్ని పెంచింది. ప్రజల ఆర్తనాదాలు అతడికి అమితమైన సంతోషాన్ని ఇచ్చాయి.

iskysoft

కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులో ముస్తఫా జీవితం దుర్భరంగా గడిచింది. ఆరు బయట జైళ్ళు అవి. కంచెచుట్టూ కుక్కలు, సైనికులు. రోజుకి ఒకపూటే తిండి అదీ చిన్న రొట్టెముక్క! ....... అనారోగ్యం ... చలి ....... దుఃఖం ... కదిలే అస్థిపంజరాల్లాంటి ఖైదీలు ... వారితోనే వెట్టి చాకిరీ చేయించేవారు. ఆ దుర్భర స్థితిని తట్టుకోలేక చాలామంది మానసికంగా వికలాంగులయ్యే వారు. అలా పిచ్చెక్కిన వారిని గదుల్లో వేసి తాళం వేసేవారు. వారికి తిండికూడా దండగని అధికారుల ఉద్దేశ్యం. బయట ఖైదీలు రొట్టె తింటూంటే, కిటికీల్లోంచి ఈ వికలాంగులు చేతులు బయటకు సాచి రోదిస్తూ తమకి కొంచెం పెట్టమని బ్రతిమాలేవారు. తినేవాళ్ళకు దొరికేదే చిన్న రొట్టె. మనిషి స్వార్ధం అత్యంత హీనమైన స్థితికి చేరుకున్న దశ అది.

మరణించిన వారిని తొలగించే మనుష్యులు లేక శవాల గుట్టలు గుట్టలుగా పడి వుండేవి. వాటినుంచి దుర్భరమైన వాసన వచ్చేది. అర్ధరాత్రి ఖైదీల ఆకలి రోదనలతో ఆ ప్రాంతం భయం కొల్పేది. ఆ యుద్ధకాలంలో కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపుల్లో మొత్తం అరవై లక్షల మంది దాకా మరణించి వుంటారని అంచనా. కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులో ముస్తఫా అక్కడి కష్టాలకు క్రుంగిపోకుండా ఎప్పటికప్పుడు తండ్రి తనకు నేర్పిన దైవధ్యానంలో – ప్రార్ధనలో లీనమయ్యేవాడు. తనవంతు కర్తవ్యంగా తోటి ఖైదీలకు క్రీస్తులోని ప్రేమను

Remove Watermark Now

గురించి చెప్పేవాడు. మనం ఈ లోక యాత్రికులమని – ఈ యుద్ధాలు [illegible] ఇక్కడకే పరిమితమని. దేశం మీద ప్రేమ ఉండాలి కాని అంతకంటే క్రీస్తు మీద ప్రేమ అత్యవసరమని ఉద్ఘాటించాడు.

ఎప్పటిలాగే ఒక రోజు తను యిలా వాక్యాన్నీ బోధిస్తుండగా కొందరు అల్లరి తోటి ఖైదీల మూక తనను అటకాయించి ఆట పట్టించసాగారు. అప్పుడు వారికి ముస్తఫా స్పందన ఆ ఖైదీలలో క్రీస్తులోని మానవాతీతా ప్రేమ గురించి ఆలోచించేలా చేసింది. “ఫ్రెండ్స్ మీరు నన్ను గేలచేస్తూ హింసిస్తూ ఇలా ఆట పట్టించడం వలన మీకు మనం అనుభవిస్తున్న ఈ ఘోర కష్టాల మధ్య ఏకాస్త ఊరటను కలిగించినా నన్ను నిరభ్యంతరంగా హింసించండి. నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. ఐతే నాదో విన్నపం. నా యీ ఆనందానికి కారణమైన క్రీస్తు ప్రేమను మీతో చెప్పన్వివండి. ఆతరువాత మీరు వినోదించండి ప్లీజ్ అంటూ తోటి ఖైదీలకు ముస్తఫా చెప్పిన మాటలు ఆ ఖైదీల మనస్సాక్షికి సూటిగా తగిలాయి. పరివర్తన చెంది చాలా మంది క్రీస్తులోకి మారి అమరమైన శాంతికి – పరదైసుకి వారసులు కండి అంటూ ముస్తఫా చెప్పే మాటలకు చాలామంది ప్రభావితులయ్యారు.

iSkysoft

జర్మన్ నాజీల జైలు నుంచి అమెరికాకి చేరుకోవటం నాటకీయంగా జరిగింది. జైలులోని ముస్తఫాకి ఒక సైనికాధికారి పరిచయం అయ్యాడు. గ్రేట్ ఎస్కేప్ స్థాయిలో కొందరు సాహసం చేసి ఆ క్యాంప్ నుంచి తప్పించుకోగలిగారు. వారితోనే అతడు కూడా అమెరికా చేరి, ఆ అధికారుల సాయంతో ఉద్యోగం సంపాదించుకోగలిగాడు. జైలు జీవితం ముస్తఫాని శారీరకంగా చాలా మార్చేసింది. పాతికేళ్ళకే అరవై యేళ్ళ వృద్ధుడిలా తయారయ్యాడు. వైర్‌లెస్‌లో వచ్చిన వార్తల్ని అధికారులకి చేరవేయటయే అతడి పని! ప్రస్తుతం అతడిని బ్రతికిస్తున్నది ఒకటే ఆశ! భారత దేశానికి స్వాతంత్ర్యం రావాలని....

ఇండియాకి స్వాతంత్ర్యం రావాలంటే కేవలం జర్మన్‌ల వల్లే సాధ్యమవుతుందని నమ్మినవాడు నేతాజీ సుభాస్‌చంద్రబోస్. శత్రువుకి మిత్రుడ కాబట్టి, జర్మన్లు భారతీయులకి మిత్రులని అతడు నమ్మాడు. అయితే అతడి పిలుపుకి పెద్దగా ప్రతిస్పందన రాలేదు. ప్రజలు గాంధీవైపే ఎక్కువ మొగ్గుచూపారు. ఆ తరువాత నేతాజీ విమాన ప్రమాదంలో మరణించటంతో ఆ అధ్యాయం సమాప్తమైపోయింది. బ్రిటన్ పై హిట్లర్ దండయాత్ర సంవత్సరంపాటు సాగింది. ఎన్నో ఓడల్ని, విమానాల్ని బ్రిటన కోల్పోయింది. ఈ యుద్ధం Battle of Britan గా ప్రసిద్ధికెక్కింది. బ్రిటన్ ప్రధాని చర్చిల్, అమెరికా ప్రెసిడెంట్

రూజ్వెల్ట్‌కి దగ్గర స్నేహితుడు, ఆ పరిచయం ఉపయోగించుకొని అమెరికాతో స్నేహ ఒడంబడిక చేసుకున్నాడు. అమెరికా బ్రిటన్‌ని జర్మన్ బారి నుండి రక్షించటానికి పూనుకుంది. ఈ వార్త తెలియగానే హిట్లర్ అమెరికా మీద కూడా యుద్ధం ప్రకటించాడు. అది హిట్లర్ చేసిన మొదటి తప్పు! అమెరికా, బ్రిటన్‌లు అంచెలవారీగా ఒక్కొక్క దేశాన్ని గెలవటం ప్రారంభించాయి. మొదటగా ఇటలీ ఆక్రమించుకున్న ఆఫ్రికాని విడుదల చేశాయి. ఆ తరువాత ఇటలీని జయించాయి. ఇటలీ అధినేత 'ముస్సోలినీ' ఇటలీ దేశస్థులే చంపేశారు. మిత్రదేశ సైన్యాలు జూన్ 6, 1944న ఫ్రాన్స్‌లో అడుగుపెట్టాయి. దాన్నే D-Day అంటారు. రెండు నెలల్లో ఫ్రాన్స్ స్వాతంత్ర్యాన్ని పొందింది.

ఫ్రాన్స్ దేశ విముక్తి కోసం అమెరికా బ్రిటన్‌లు యుద్ధం ప్రారంభించిన సమయంలో హిట్లర్ మరో ఘోరమైన తప్పు చేశాడు. గతంలో స్టాలిన్‌తో చేసుకున్న స్నేహ ఒడంబడిక చింపేసి, రష్యాని ఆక్రమించుకోవడానికి సైన్యాన్ని పంపాడు.

జర్మన్ సైన్యాలు దాదాపు మాస్కో పట్టణాన్ని చుట్టుముట్టాయి! అప్పుడే ఒక చారిత్రాత్మకమైన మార్పు సంభవించింది. ప్రకృతి రష్యన్లని కరుణించింది. ఉధృతమైన చలిగాలులు అకస్మాత్తుగా జర్మన్లని చుట్టుముట్టాయి. జర్మన్ సైన్యాలు వెనక్కి వెళ్ళటానికి వీల్లేకుండా అష్ట దిగ్బంధనం చేసాయి. ఆ వాతావరణం జర్మన్లకు కొత్త. సైబీరియా చలిగాలులు వారి పాలిట మారణాయుధాలయ్యాయి. దాదాపు లక్షా యాభై వేలమంది జర్మన్ సైనికులు మరణించారు. చైనా కూడా జత కలిసింది. మనుష్యులకన్నా దేశాలకే లౌక్యం ఎక్కువ! ఏ సంబంధమూ శాశ్వతం కాదు. ఒకప్పుడు రష్యాని జర్మన్లు ఆక్రమించుకుంటే సమస్య తనది కాదని వూరుకున్న బ్రిటన్, ఇప్పుడు రష్యాతో స్నేహం చేసింది. శత్రువుకి శత్రువు మిత్రుడు.

... ఒకవైపు ప్రకృతి వైపరీత్యం, మరొకవైపు మిత్ర రాజ్యాల తాకిడి. దాంతో జర్మన్ సైన్యం చిందరవందర అయిపోయింది. దాన్ని ఆధారంగా తీసుకొని రష్యా ఎదురుదెబ్బ తీయటం ప్రారంభించింది. జర్మనీలోకి దూసుకుపోయింది. రష్యన్ సైన్యాలు జర్మన్ ముఖ్య పట్టణమైన బెర్లిన్‌ని సమీపించాయి. ప్రపంచ విజేత కావాలనుకున్న హిట్లర్ ఆశలు మంటకలిశాయి. మరోవైపు నుంచి అష్ట దిగ్బంధనం చేస్తున్నట్లు మిత్ర రాజ్య సైన్యాలు జర్మనీని సమీపించాయి. మే – రెండవ తారీఖు రష్యా పతాకం జర్మనీ గడ్డపై రెపరెపలాడింది. రష్యా – బ్రిటన్ – అమెరికా సైనికుల జయజయ ధ్వనులతో బెర్లిన్ ప్రతిధ్వనించింది.

Remove Watermark Now
iSkysoft

Remove Watermark Now

ఇది జరగటానికి రెండ్రోజులముందు భూగృహంలో హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇక మిగిలింది జపాన్. దాని పని కూడా అయిపోయిందనీ, కొద్ది రోజుల్లో ఆ దేశం కూడా లొంగిపోతుందని గూఢచారి వర్గాలు తెలిపాయి. కానీ అమెరికా ప్రెసిడెంట్ మరో విధంగా ఆలోచించాడు. ప్రపంచానికి ఒక కొత్త పాఠం చెప్పదల్చుకున్నాడు. జపాన్‌ని లొంగిపోమ్మని పదిరోజుల వ్యవధి ఇచ్చి వాళ్ళ నుంచి ఏ సమాధానమూ రాకపోవటంతో హిరోషిమాపై ఆటంబాంబు వేసాడు. దాంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. ఆవైర్‌లెస్ మెసేజి రిసీవ్ చేసుకున్నది ముస్తఫా! రెండే వాక్యాలు.

"అటంబాంబు ప్రయోగం సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. జపాన్ నాశనమైపోయింది." నిజంగానే ఘోరమైన నాశనం అది. కొన్ని లక్షలమంది మరణించారు. చరిత్ర సిగ్గుపడేటంత హీనాతిహీనమైన నాశనం అది!. ముస్తఫా శరీరం వణికింది. మొహం దాచుకుని, దుఃఖం ఆపుకోలేక విపరీతంగా రోదించాడు. తన తండ్రిని జర్మన్ సైన్యంలో వుండి తను చంపాడు. ఎందుకంటే ప్రస్తుతం జపనీస్ సైన్యంలో అతడి తండ్రి వున్నాడు! తన తల్లిని బ్రిటిష్ సైన్యంలో వుండి తన తండ్రి చంపాడు. ప్రపంచమంతా తల్లులూ, తండ్రులూ, కొడుకులూ, అన్నలే. ఎవరికెవరూ దూరం కారు. అయినా యుద్ధం పేరిట ఒకర్నొకరు చంపుకుంటారు.

iSkysoft

.... అప్పుడే అతడికి మొదటిసారి హార్ట్ అటాక్ వచ్చింది.

'అయ్యా యింకెంతకాలం' కష్టాలను భరించగలనేమో గాని గుండెను తొలచే యీ మానసిక వ్యధను భరించలేక పోతున్నాను. అంటూ ముస్తఫా పరమ ప్రభువుకు అనుదినం చేసే ప్రార్థన అంగీకరించబడింది. ప్రభువులో నిద్రించాడు. పరదైసుకు కొనిపోబడ్డాడు.

క్రీస్తు నందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను (ఫిలిప్పీ 1:30).

— ❦ —

Remove Watermark Now

# 10. కరువును రూపుమాపిన జార్జి వాషింగ్‌టన్ కార్వర్ కథ



అమెరికాలో మిస్సోరిలో 125 సంవత్సరాల క్రితం బానిస కుటుంబంలో పుట్టకతోనే బరువు తక్కువతో ఒక శిశువు జన్మించాడు. అతడే తర్వాతి కాలంలో కార్వర్ జార్జ్‌గా ప్రసిద్ధికెక్కాడు. జార్జి పుట్టిన కొన్నాళ్ళకే తనని, తన తల్లిని దోపిడీ దొంగలు దౌర్జన్యంగా వేరే చోటికి తరలించారు. వారి కుటుంబానికి అప్పుడైన ఒకతను జార్జ్‌ను వెతికి పట్టుకొచ్చి తన యజమానుడైన మోసర్ కోరర్‌కు అప్పగించి, అందుకు ప్రతిఫలంగా ఒక పందెపు గుర్రాన్ని పొందాడు. కొన్నాళ్ళకు జార్జ్‌కు ఈప్రపంచంలో మిగిలిన ఆఖరి బంధువు. తన తమ్ముడు జేమ్స్ స్మాల్ పాక్స్ వ్యాధి సోకి మరణిచాడు. ఇక జార్జ్‌కు తన వారంటూ ఎవరూ లేరు. పైగా నల్లజాతీయులపై అణిచివేత, బానిసత్వం విపరీతంగా ప్రజ్వరిల్లు తున్నరోజులవి. నల్లజాతీయుడిగా రోజులు వెళ్ళదీస్తున్న చిన్న పిల్లాడైన జార్జ్‌కు భవిష్యత్తుపై కించిత్ నిరీక్షణ కూడా కనబడలేదు. జీవితంలో విజయాన్ని పొందుతానని తను ఏనాడు కలలో కూడా ఊహించలేదు. కానీ ఏదో సాధించాలనే ప్రగాఢ వాంఛ తనకు ఎన్నో నిద్రలేని రాత్రులను మిగిల్చింది. ఆరోజుల్లో నల్లజాతీయుడు చదవటం, వ్రాయటం నేర్చుకోలేడు, స్కూల్‌కు హాజరు కాలేడు, గ్రాడ్యుయేట్‌గా కాలేజి నుంచి ఉత్తీర్ణత సాధించలేడు. టీచర్ కాలేడు, జీవితంలో పైకి రాలేడు. ఈ దయనీయ పరిస్థితిని అనుభవిస్తున్న జార్జ్... బాగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాడు. చరిత్రని... ముఖ్యంగా తన జాతి చరిత్రని శిలాక్షరాలతో తిరిగి రాయాలని నిశ్చయించుకున్నాడు. అయితే అదంత సులువుగా జరిగే పనికాదని, ఆరు నూరైనా - నూరు - ఆరైనా నల్లజాతీయుల విజయాన్ని శ్వేత జాతీయులు ఆమోదించరని అతనికి తెలుసు. అయితే కష్టపడితే. నిదానంగానైనా విజయం వరిస్తుందని, తన కృషికి దేవుని కృప తోడైతే సాధించలేనిదంటూ ఏమి వుండదని విశ్వసించాడు.

కఠిన శ్రమలు అనుభవించాడు... అయినా ముందున్న మంచి రోజుల్ని ఊహించుకుని మనసులో మురుసుకుంటూ ముందుకు కదిలాడు. లోవా రాష్ట్ర వ్యవసాయ కళాశాలలో డిగ్రీ సాధించాక ఆల్‌బామాలో, ఉస్కీ కళాశాలలో సంవత్సరానికి 1500

iSkysoft

Remove Watermark Now

డాలర్ల వేతనంతో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాడు. అపాటికి అతను... ప్రఖ్యాత బోటనీ శాస్త్ర ప్రవీణుడిగా ఖ్యాతికెక్కాడు. తన విద్యార్థులకి సమస్యలను పరిష్కరిచడంలో మూస పద్ధతులు కాకుండా వినూత్నంగా పరిష్కారాలను ఆలోచించాలని వారిని ప్రోత్సహించాడు. తను సొంతంగా బైబిల్ స్టడీ క్లాస్‌ను ప్రారంభించి అక్కడ సైన్సును, బైబిల్‌కు అద్ది బైబిల్‌ను ఎందుకు విశ్వసించవచ్చో శాస్త్రీయంగా వివరించి, తన విద్యార్థుల మన్ననలందుకున్నాడు.

ఈ ఉస్కీ కళాశాలలో ప్రారంభించిన ఈ వినూతన్నమైన ప్రయోగశాలకి (లాబోరోటరీ) కార్వర్, “దేవుని యొక్క చిన్న ప్రయోగశాల”గా నామకరణం చేశాడు. ఇంత చేసినా తన మనసులో ఇంకా ఏదో సాధించాలనే బలమైన తృష్ణ అతన్ని వీడలేదు. ‘చిన్న, చిన్న విజయాలతో తృప్తి పడటం కోసం కాదు. నేను – నా చిన్ననాటి ఘోర పరాయజయాలను అధిగమించింది’ అంటూ తనకు తాను ఆత్మప్రబోధం గావించుకున్నాడు.

ఆ రోజుల్లో దక్షిణ అమెరికాలో ఎక్కువ భాగం రైతులు పత్తి సాగుచేసేవారు. సంవత్సరాల తరబడి ఇదే పంటను పండించడంతో ‘వి ఈవెల్’ అనే పురుగు వాతనుబడి పత్తి పంట నాశనమవ్వటం ప్రారంభించింది. ఎన్నో ఏళ్ళ తరబడి పత్తి పంటనే నమ్ముకుంటూ సేద్యం చేస్తున్న రైతులు ఏం చేయాలో పాలుపోక ఆత్మహత్యలకు సైతం సిద్ధపడ్డారు. దీన్నంతా గమనిస్తున్న కార్వర్ జార్జ్ తాను సహజంగానే బోటనీ మేధావి కావడంవల్ల రంగంలోకి దిగాడు. ఈ విపత్తు నుంచి రైతుల్ని తప్పించి ప్రత్యామ్నాయ మార్గం చూపించగలిగితే తాను తన జాతీయులకే కాక యూవత్ దక్షిణ అమెరికా ఆర్థిక వ్యవస్థనే పరోక్షంగా ప్రభావితం ప్రత్యామ్నాయ పంటని సూచించటం, తాను చూపించే పంట వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలను నిరూపించడం.

“వేరుశెనక్కాయలు! కోతుల తిండి?” ప్రశ్నించాడు, ఉస్కీకళాశాల ప్రెసిడెంట్ అయిన బూకర్. వాషింగ్‌టన్. కార్వర్ వేరుశెనక్కాయలే ప్రత్యామ్నాయ పరిష్కారమని, అవి బలమైన మొక్కలని, పెంచటం తేలికని ‘వి ఈవెల్’ లాంటి పురుగులు కూడా ఈ వేరుశెనగ పంట దరిచేరదని ఒప్పించటానికి తన శాయశక్తులా ప్రయత్నించాడు.

ఆరోజుల్లో వేరుశెనక్కాయలను దక్షిణ అమెరికాలో ఏ రైతు కూడా పండించేవాడు కాదు. కానీ కార్వర్ అంత తేలిగ్గా వదిలిపెట్టలేదు. దక్కామక్కీలు తిన్న తన జీవితం విజయం వరించటానికి ముందు పరాజయాలు పొందటం సర్వసాధారణం అనే ప్రాథమిక పాఠాన్ని మరువనీయలేదు. కార్వర్ తన విద్యార్థులకి వేరుశెనక్కాయల్లో క్రాష్ కోర్స్

Remove Watermark Now
iSkysoft

ఏర్పాటు చేసి వారికి వేరుశెనక్కాయలపై అవగాహాన్ని నూరిపోశాడు. చుట్టు ప్రక్క గ్రామాల్లోని రైతుల్ని ఈ పంటపై ప్రాధమిక అవగాహన కోసం తన కళాశాల ప్రయోగశాలకి ఆహ్వానించాడు. ఏ ఒక్కరూ రాలేదు. అసలే కరువుతో అల్లాడుతున్న రైతులు కార్వర్ తన ప్రయత్నాల్ని విరమించు కోలేదు. రైతులు తన ప్రయోగశాలకి రాకపోయినా, ప్రయోగశాలనే ట్రక్‌పై వారి గ్రామాలకి తరలించాడు. తన విద్యార్ధులతో వేరుశెనక్కాయల యొక్క లాభాలను రైతులకి వివరించాడు.

"కాని ప్రొఫెసర్ కార్వర్ సర్ మనం వేరుశెనక్కాయల్ని పండిస్తాం. బానే వుంది కానీ ఈ పండించిన వేరుశెనక్కాయల్ని ఎవరు కొంటారు? వీటిని ఏం చేస్తాం? ఇవి దేనికి పనికొస్తాయి?" అంటూ ఒక రోజు ఎవరో అతన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకి కార్వర్ వద్ద జవాబు లేదు. ప్రత్యామ్నాయ పంటనైతే సూచించాడు కానీ ఆ పంటలోని ఆర్ధిక లాభాలపై తనకే అవగాహన లేదు.

కార్వర్ తిరిగి తన "దేవుని యొక్క చిన్ని ప్రయోగశాలకి" వెళ్ళి కన్నీరు మున్నీరుగా ప్రార్ధించాడు. "ప్రభువా, ఈ వేరుశానక్కాయని ఎందుకు సృష్టించావు. ఇందులోని లాభాలను నాకు తెలియజేసి, తద్వారా అమెరికా ఆర్ధిక సంక్షోభాన్ని తీర్చు మహోన్నతుడా" అంటూ దేవుని సన్నిధిలో విలపించాడు. వేరుశెనక్కాయని తిరిగి అధ్యయనం చేయడం ప్రారంభించాడు. దాన్ని పగలగొట్టాడు, ఉడకబెట్టాడు, పిండిచేశాడు, ఎండబెట్టాడు, పచ్చడి చేశాడు, వండాడు. తను ఈ తతంగాన్నంతా ముగించే సరికి వేరుశనక్కాయతో 300 రకాల పదార్ధాలని తయారు చేయవచ్చని నిరూపించాడు. దీన్ని బహిరంగంగా అందరి రైతుల వారి భార్యల సమక్షంలో చేసి చూపించాడు. అంతా అయ్యాక వారి వైపు చూశాడు. ఒక రైతు శబ్దం చేయటం ప్రారంభించాడు. ఆ తర్వాత ఆ ప్రాంగణమంతా 1/4 గంటపాటు చప్పట్లతో, అభినందనలతో మార్మోగిపోయింది. కార్వర్ ఆకాశం వైపు చూసి "ధన్యవాదాలు దేవుడా" అంటూ ఆనందబాష్పాలను రాల్చాడు.

నిదానంగా అతని పేరు ప్రఖ్యాతులు దేశమంతా పాకిపోయింది. వాషింగ్‌టన్ లోని పార్లమెంట్‌లో కాంగ్రెస్ కమిటీకి తన అద్భుతాలను సృష్టించే వేరుశెనక్కాయ విశిష్టత గురించి వివరించటానికి ఆహ్వానించబడ్డాడు. తను పార్లమెంట్ భవనంలోకి అడుగు పెట్టి కాంగ్రెస్ కమిటీవారి గదిలోకి ప్రవేశిస్తుండగా అతడు నల్లజాతీయుడని ఆ కమిటీ వారు గ్రహించి తను ప్రసంగ సమయాన్ని 10 నిమిషాలకి కుదించారు. 10 నిమిషాలు! అది తాను తెచ్చిన వస్తువులు విప్పటానికే సరిపోదు. అఇయనా కార్వర్ భయపడ లేదు,

Remove Watermark Now

తను మనుషుల మెప్పు కంటే దేవుని అభయహస్తానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు. వేరుశనక్కాయల గురించి, వాటి ఆర్థిక విలువ గురించి చెప్పటం ప్రారంభించాడు. రెండు గంటలు గడిచాయి. అయినా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సమయాన్ని మార్చిపోయి అతని ప్రసంగాన్ని మైమరచి ఆలకిస్తున్నారు. జార్జ్ వాషింగ్‌టన్ కార్వర్ దక్షిణాది ఆర్థిక సంక్షోభాన్ని ఆదుకున్నాడు. ఎన్నో గౌరవ డాక్టరేట్‌లు, చాల అరుదుగా ప్రభుత్వం ఇచ్చే విశిష్ట పదవులు తన ముందు వాలాయి. కానీ వాటన్నిటిని కార్వర్ సున్నితంగా తిరస్కరించాడు. ఉస్కి కళాశాలలోని తన "దేవుని యొక్క చిన్న ప్రయోగశాలలోనే" పని చేయాలని తీర్మానించుకున్నాడు ఎంత ఖ్యాతిని ఆర్జించినా ఆడంబరాలకి ఆస్కారమివ్వలేదు. తన జీవితాంతం కేవలం తన మొదటి వేతనం 1500 డాలర్లకే ఉస్కీకళాశాలలో పనిచేశాడు. అంత కంటే ఎక్కువ ఎప్పుడూ అంగీకరించలేదు. మనుషుల మెప్పు కంటే దేవుని అభయహస్తానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు.

## 11. కాడ్‌బరీస్ కథ! .......

iSkysoft



ఇట్టే నోరూరించే ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు ఈ కాలపు పిల్లల వ్యసనాలే కావచ్చు. కానీ నమ్మండి, నమ్మకపోండి. ప్రపంచ ప్రఖ్యాతి నొందిన కొందరు చాక్లెట్ తయారీదారులు సమాజ జీవన శైలిని సరిదిద్దడానికి యీ వ్యాపారంలోకి అడుగు పెట్టారు.

ఉదా :- పిల్లలకు ఎంతో ప్రీతీపాత్రమైన కాడ్‌బరీస్ వారి కథను కదిలించినా యీ విషయం అర్థమౌతుంది. కాడ్‌బరీస్ వారు వారి చాక్లెట్ల తయారీలో స్వీట్లలోకి క్రైస్తవ ప్రేమ, సమాజ అభివృద్ధి అంశాలను చొప్పించారు.

జాన్ కాడ్‌బరీ యీ సంస్థ వ్యవస్థాపకుడు. రిచర్డ్, జార్జ్ అతని కొడుకులు, ఆ రోజుల్లో కార్మికులు త్రాగుడుకి దుర్వ్యసనములకు లోనై తీవ్రమైన ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమత మయ్యారు. పై సమస్యలతో పాటు వారి మధ్య మనస్పర్థల వలన అరాచకత్వం చెలరేగింది. సాల్వేషన్ ఆర్మీ ఈ దురాచారాలను "తిండి, శుద్ధి రక్షణ" అనే నినాదంతో ఎదుర్కోగా కాడ్‌బరీస్ వారు క్యాకర్స్‌గా పిలువబడే సొసైటీ ఆఫ్ ఫ్రెండ్స్‌కి చెందినవారు.

Remove Watermark Now

చర్చి ఆఫ్ ఇంగ్లాండ్ నుండి ఉద్భవించినవారు కాబట్టి దేశంలోని ఆంగ్లికన్ ఆధ్వర్యపు విశ్వవిద్యాలయాల నుండి బహిష్కరించబడ్డారు.... అందుచేత మిలటరీలో పనిచేసే వీలులేదు. అందుకుని వ్యాపారులయ్యారు... జాన్ 1831లో ఒక దుకాణాన్ని ప్రారంభించి ఘాటు పానీయాలకు ప్రత్యామ్నాయంగా కాఫీ, టీ లు అమ్మడం ప్రారంభించాడు. తొందరలోనే తన ఉత్పత్తు వరుసలోకి కోకోని కలిపాడు. తనే స్వయంగా ఒక ఉలిని, స్తుతిని పట్టుకొని కోకోను చిన్న చిన్న ముక్కులుగా పగల గొట్టేవాడు. 1861లో తాను తప్పుకొని వ్యాపార బాధ్యతలను తన యిద్దరు కొడుకులకూ అప్పగించాడు. 1877 కల్లా వ్యాపారం పెరిగి 200 మంది కార్మికులను పనికి పెట్టుకొనేటంతగా విస్తరించింది. కంపెనీ స్థావరాన్ని వచ్చింది. అన్నదమ్ములు నగర శివార్లలో మరింత స్థలాన్ని కొనుగోలు చేసి కంపెనీని విశాలపరిచారు. వారు నిర్మించతలపెట్టింది. అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొన్న కర్మాగారాన్నే కాదు, నగర కాలుష్యాన్ని తప్పించే ఒక చక్కటి ఆదర్శ గ్రామాన్ని, ఈత కొలనులు, స్కూళ్ళు, దుకాణాలు, పార్కులు, చర్చీలతో ఆ ప్రాంగణమంతా చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ విశాల ప్రాంగణంలో వ్యవస్థాపకులు బద్ధ విరోధియైన మద్యం దుకాణాన్ని మాత్రం దరిచేర నివ్వలేదు. నిస్సారంగా ఉన్న కార్మికుల జీవితాల్లోకి అధినేతలు సరికొత్త స్ఫూర్తిని నింపారు. బీద కార్మికుల మనే భావన వారికి కలుగకుండా సకల సౌకర్యాలను వారికి కల్పించారు. బైబిలు స్టడీతో వారికి రోజు మొదలయ్యేది. ప్రతిరోజూ సాయంత్రాలు విజ్ఞానాన్ని వెలిగించే కార్యక్రమాలు జరిగేవి. "మా క్వార్టర్స్‌లోకి వేడినీరు వస్తుందో లేదో పరీక్షించడానికి Mr. Richard, Mr. George లు క్రింద నేల మీద పాక్కుంటూ వచ్చి మా గదుల్ని తనిఖీచేసే వైనం మేమెప్పటికీ మరచిపోలేని గుర్తుగా మిగిలిపోతుంది. అంటూ ఒక కార్మికుడు పలికే మాటల్లో అసలు విషయం అర్థమౌతుంది. బీద–బిక్కి అనే తారతమ్యం లేకుండా కార్మికులకు కంపెనీ కమిటీ బోర్డులో అవకాశాలు కల్పించారు. ఇంత చేస్తున్నా కూడా కంపెనీ అధినేతలపై విమర్శలు తప్పలేదు. ఆడవారికి పనిచేసే అవకాశం యివ్వరనేది వారి విమర్శ. పూర్తిగా కాకపోయినా యిది కొంతవరకు నిజమే. మహిళా ఉద్యోగినీలు పెండ్లి చేసుకున్న పిమ్మట వారికి ఒక గులాబీ పువ్వు, ఒక బైబిలు, కొంత ద్రవ్యాన్నిచ్చి ఉద్యోగం నుంచి తొలగించేవారు. భార్యలు పనిచేయకూడదన్న సిద్ధాంతం వారిది. ఏదేమైనా కాడ్‌బరీ సంస్థ వేలాది కార్మికుల మన్ననలందుకుంది. మరెందరో వర్తమాన వ్యాపారులకు ఆదర్శ ప్రాయంగా నిలిచింది. కంపెనీ నిర్వాహకులలో ఒకరైన జార్జి 1992లో మరణించినపుడు 16వేల మంది కార్మికులు కన్నీళ్ళతో శ్రద్ధాంజలి ఘటించి మార్పు చెందని మనిషికి వీడ్కోలు పలికారు.

Remove Watermark Now

## 12. రైట్ సోదరులు...



1903లో ఒక శనివారం రోజు రైట్ సోదరులు తాము నిర్మించిన విమానానికి అన్ని విధాలైన మరమ్మత్తులు చేశారు. రైట్ సోదరులు నాలుగేళ్ళ నిర్విరామ కృషికి ఈ విమానం నిదర్శనం. ఆరోజు వాతావరణం కూడా అనువుగానే తోచింది. ఐతే అది ఆదివారం అంటే ప్రభువు దినంకదా! ఐనా వారిరువురు ఆరోజు పనిచేశారు.

1867 ఏప్రియల్ 16న ఇండియానా నగరంలో న్యూకాసిల్ అనే ఊరికి తూర్పుగా వుండే ఒక గ్రామంలో విల్బర్‌రైట్ జన్మించాడు. ఈయన బిషప్ మిల్టన్ రైట్ మూడవ కుమారుడు, బిషప్ మిల్టన్ యునైటెడ్ బ్రదరన్ చర్చిలో సేవ చేస్తుండేవాడు. తర్వాత ఆ కుటుంబం ఓహియో నుండి డేటన్ అనే ప్రదేశానికి మారింది. వారి నాల్గవ కుమారుడు ఓర్‌విల్లి 1871 ఆగస్ట్ 19న పుట్టాడు. ఈ ఇద్దరు పిల్లలకు మెకానిక్ విషయాలన్నా, క్రొత్త పరిశోధనలన్నా ఎంతో మోజు, వారి ఆటవస్తువులేమంటే హెలికాప్టర్, కుట్టుమిషన్, గైరోస్కోప్ లాంటివి. ఇవన్నీ వారు రబ్బర్ బ్యాండ్ సహాయంతో ఎగురవేస్తుండేవారు. ఎంతో కష్టంతో కూడిన వీల్ మిషన్ నమూనా డిజైన్ చేశారు. అలా వారు ఊహ రూపేణా ఎన్నో ఉత్తమమైన యంత్రాలు కనుగొన్నారు.

iSkysoft

ఈ పిల్లలు యంత్రాలను రూపొందించడమే కాదు, క్రొత్త వ్యాపారాలను రూపొందించడం లోనూ దిట్టలే. వాటిలో కొన్ని విఫలమైనా కొన్ని ఫలించాయి. గాలిపటాలు తయారుచేసి అమ్మడం, ఓర్‌విల్లి వాటిని అమ్మేవాడు. చిన్నతనంలోనే వారి ప్రయత్నాలు భవిష్యత్‌లో వారి ప్రగతిని చాటాయి.

విల్బర్, ఓర్‌విల్లీ విమానంలో ఎగరడానికి వారికి ప్రోత్సాహమిచ్చింది. వారి నాన్న, వారి మొదటి వ్యాపకమేమిటో తెల్సా! గాలి పటాలను తయారుచేసి అమ్మడము. 1899లో విమాన యంత్రం గురించి అంటే ఎరోనాటిక్ ఇంజనీరింగ్ చదవాలని ధృడసంకల్పం ఏర్పరచుకొన్నారు. వారికి స్కూలు చదువులే లేవు మరి ఇదెట్లా! వారికి చదువులు లేకపోవచ్చేమో కానీ వారు విధానంలో ఇంజెనీర్లకు సరిసమానమైన వారిగా నిరూపించుకొన్నారు. వారి వ్యక్తిగత అనుభవాలు, అప్పటి పరిస్థితులు వారిలో అవగాహన

Remove Watermark Now

చాకచక్యాన్ని పెంచాయి. వారి విజ్ఞానంలో మొదటిమెట్టు గ్లైడర్ కనుగొనడం, మనుషుల, మరికొన్ని బరువులను మోసే యంత్రాన్ని కనుగోవడం. 1900 సంవత్సరంలో విల్బర్, ఓర్‌విల్లి కనుకొన్న గ్లైడర్ విజయవంతమే కానీ దాన్ని అదుపుచేయడంలో కొంచెం కష్టాలెదురయ్యాయి. దేవుని సృష్టిలో పక్షులు వినీలాకాశంలో ఎంతో బాలన్స్‌గా ఎగిరే విషయం వారికి మేలుకొలుపు కల్గించింది. అందుకనే విల్బర్ పక్షుల వినీల విహారాన్ని వివరంగా తెలిసికోవడం మొదలు పెట్టాడు. బైనాక్యులర్ సహాయంతో పక్షులు రెక్కలు చాచి ఆకాశంలో తేలిగ్గా ఎగురుతూ ఎంతో సుళువుగా తమ గమ్యాలను చేరుకోవటం పరీక్షించాడు. ఆ ప్రకారమే గ్లైడర్ రెక్కలను ఆకాశ పక్షుల రెక్కల వలె మార్పు చేసి ప్రయత్నించారు రైట్ సోదరులు. వారి పరిశోధనలు పురోగమనం సాధించింది 1901వ సంవత్సరంలోనే.

ఐతే రైట్ సోదరులు గ్లైడర్ రెక్కలను విజ్ఞాన శాస్త్రం ప్రకారం అవలంబించి విజయం సాధించాలనుకొన్నారు. ఆశించిన మేరకు వారికి ఫలితాలు కానరాలేదు. విల్బర్ ఏమన్నాడంటే అప్పటి విజ్ఞాన వివరాల ప్రకారం మా పరిశోధనలు వాటికి జతపరచాలనుకున్నాం. వాటినే నమ్మాం. కానీ అదేమిటో, ఆ విజ్ఞానం మాలో అన్నీ సందేహాలే మిగిల్చింది, రెండేళ్ళ తర్వాత దానిని పూర్తిగా మూలలో పడవేశాం. అంతగా విసిగిపోయాం. అయినా మా స్వపరిశోధనలపైన ఆధారపడి ప్రయత్నించాలని నిర్ణయం మార్చుకొన్నాం.

అనుకొన్నవి అనుకొన్నట్టుగా జరుగక, సాంకేతిక లోపాలు ఏర్పడి చిట్టచివరకు 1903 శీతాకాలంలో రైట్ సోదరులు తమ పరిశోధనను ప్రయోగించాలనుకొన్నారు. వారికి పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా వారి సోదరి కేట్‌కు వ్రాసే ఉత్తరాల్లో తమ సంతోషాన్ని వివరించేవారట. ఏది ఏమైనా ఆదివారం మాత్రం పనిచేయకూడదని స్థిర నిర్ణయం తీసుకొన్నారు. వారి పరిశోధన ఫలభరితం కావాలంటే శీతోష్ణస్థితులు కూడా ఆందుకు అనుకరించాలి, దాని కోసం ఆశగా, ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

చిట్టచివరకు 1903 డిశంబర్ 17న విల్బర్, ఓర్‌విల్లి తమ ధ్యేయాన్ని సాధించారు. అదే ఈ ప్రపంచంలో ఎగిరిన మొదటి విమానం. ఓర్‌విల్లి మొదటిగా 37 మీటర్ల దూరాన్ని 120 అడుగులు ఎత్తులో 12 సెకన్లలో ప్రయాణం చేశాడు. ఆరోజే ఆయన సోదరుడు విల్బర్ 260 మీటర్ల దూరాన్ని 852 అడుగుల ఎత్తులో 59 సెకన్లలో ప్రయాణించాడు. ఆ తర్వాత కొద్ది కాలానికే అంటే 1909 సంవత్సరంలో ఓర్‌విల్లి,

iSkysoft

Remove Watermark Now

విల్బర్ అనే రైట్ సోదరులు విమానాలు తయారుచేసి విక్రమం[illegible] శ్రీకారం చుట్టారు. అక్కడితో వారి సమస్యలు సమసిపోయాయనుకునేరు, కాదు. వారికి విరోధంగా కోర్టులో ఎన్నికేసులు దాఖలాలయ్యాయో! రైట్ సోదరులు మొట్టమొదటగా విమానం కనుగొన్నారు. అంటే నమ్మిన వారు చాలామంది వున్నారు. విల్బర్ ఎంతోకాలం బ్రతకలేదు. టైఫాయిడ్ జ్వరంతో చిన్న వయస్సులోనే అంటే 45 ఏళ్ళ వయస్సులో 1912మే 30న చనిపోయాడు. ఓర్విల్ల చాలా కాలం బ్రతికాడు, పెళ్ళిచేసుకున్నాడు. 1948 జనవరి 30న గుండెపోటుతో మరణించాడు.

విల్బర్, ఓర్విల్ల ఇరువురు యౌవనంఓనే యేసుక్రీస్తును తమ స్వరక్షకునిగా అంగీకరించారు. వారు జీవితాంతం ఆదివారం ఏపని చేయకూడదని ధృడంగా నిశ్చయించు కొన్నారు. వారికి త్రాగుడు, జూదం లాంటి చెడ్డ అలవాట్లు లేవు. విల్బర్, ఓర్విల్లి ఇద్దరు సోదరుల మధ్య ఐక్యత విషయం ప్రత్యేకంగా చెప్పుకోవాల్పిందే, వారి పరిశోధన సమయంలోనే కాక ఇంకా ఇతర విషయాలలో చర్చలు జరిగినా అభిప్రాయ బేధాలు చెలరేగినా వారిలో సంఘీభావం ఎంతో ధృడమైంది. వారి శరీరాలలో భయంకరమైన వ్యాధులు వచ్చినా సంతోషంగానే జీవించారు. వారి పరిశోధనలు గుర్తింపు పొంది పేరు, ప్రఖ్యాతి పొందినపుడు వారేమీ గర్వించలేదు. ఎంతో విధేయతగా బ్రతికారు.

iSkysoft

విమానం కనుగొవడానికి కారణం రైట్ తెలివి, అనుభవం, కఠోరశ్రమ అని తప్పక చేప్పాలి. పరిస్థితులు వారి జీవితాలను పరిపాలించడానికి ఎప్పుడూ అనుమతించలేదు. దేవుని సృష్టిలో వున్న పక్షులను వాటి వినీలాకాశ విహంగాన్ని గమనించి తమదైన శైలిలో ఈ ప్రపంచానికి ఒక ప్రత్యేక ఆకాశ మార్గాన్ని చూపెట్టారు. ఆహా! ఎంత గొప్ప విషయం అని రైట్ సోదరులను చూస్తూ ఈ ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈసృష్టిలో ఆకాశ పక్షులతో ఆకాశ మార్గాన్ని సృష్టించిన ఆ దేవుని సృష్టిని ఏమనాలి?... ఎంతగా స్తుతించాలో కదా!

Remove Watermark Now

# 13. యూదుడునై నాకు క్రీస్తు దర్శనము క్రైస్తవునిగా మార్చింది.

**–రాన్ కౌంటర్**

నా పేరు రాన్. టెల్ ఎవివ్ ప్రాంతంలో నాయకునిగా హెబ్రీ మాట్లాడేవారికి సన్నిహితునిగా లీడరుగా నా యాత్ర కొనసాగిస్తున్నాను. విశ్వాస యాత్రలో అందరూ కొనసాగాలనేదిగా ఆశయము. భయం పోగొట్టి ఏడు తాళము చెవులు అనే పుస్తకాన్ని వ్రాసాను. ఏ సమయమునకైనా ఏ స్థితికైనా మమ్ములను ఆత్మీయంగా క్రీస్తు సన్నిధికి నడిపించగలదు. నా విశ్వాస అనుభవాలన్ని నా దర్శనాన్ని మీకు వివరిస్తాను. నాకు తెలిసిన వారంతా నేను తెలిసి కొన్న సత్యాన్ని గ్రహించాలని నా ఆశ. క్రైస్తవులు యూదులు సహితముగా జీవిత విధానాన్ని తెలిసి కోవాలని నేను నా దర్శనాన్ని వివరించ దలచాను.

నా వయస్సు అప్పట్లో కేవము 10 సంవత్సరాలుండగా ఒక కారును చూచినా, ఆకారులో ఒక మాట వ్రాసి ఉంది. నేను కనుగొన్నాను. 'ఐ ఫౌండ్ ఇట్ (I found it)" నేను కారుపై నున్న ఫోను నంబరు వ్రాసికొని తీరిగ్గా ఇంటికి వచ్చాక ఫోనుచేసాను. నేను వర్జీనియా అమెరికాలో నుండగా నేను ఆ కారులోని వ్యక్తి ఏమికనుగొన్నాడో తెలిసికోవాలని చాలా తపనతో కనిపెట్టసాగాను. నేను సజీవుడైన క్రీస్తును కనుగొన్నానని తెల్పాడు. అతను చాలా ఉత్సాహంగా నున్నాడు. అది 1983వ సంవత్సరము. అతని వయస్సు 18 సంవత్సరాలున్న ఫ్రెంచ్ మాట్లాడే యవ్వనస్తుడు. విద్యార్థిగా నున్నాడు. అతను చెప్పిన దేమనగా నేను యూదుడునైయుండి క్రీస్తు అనుచరుడనయ్యాను.

iSkysoft

ఆ తర్వాత ఆలోచించి గమనించగా నాకు తెలిసిన వారిలో చాలా నమ్మకంగా క్రీస్తును వెంబడించే విశ్వాసులున్నారు. వారితో పాటు నామకార్ధ క్రైస్తవులున్నారు. క్రీస్తు జీవితం త్యాగము ఆయన సందేశాలే సారాంశంలో మొదటిగా నేను పాపినని నమ్మాను. నాకునేనుగా రక్షించుకొనేలదు. అంతేకాదు నా పాపఫలితాన్ని శిక్షను క్రీస్తు తొలగించారు. విశ్వాసము ద్వారా నేను నిత్య జీవనాన్ని పొందగలనని నమ్మాను. నేను యూదుడనై యుండి క్రీస్తును నమ్ముట యూదా విశ్వాసాన్ని ఉల్లంఘించినదే కదా ' నా స్వాస్థ్యాన్ని నా సమాజాన్ని దిక్కరించినట్లేకదా! యేసును నమ్మితే యూదుల విశ్వాసాన్ని తృణీకరించినట్లే భావిస్తారు. నేను ఆకర్షితుడైన క్రీస్తును బట్టి క్రీస్తును వ్యతిరేకులైనా యూదాజాతిలో ఒక్కడినే కదా అనే కలవరం నాలో నుండెది

Remove Watermark Now

ఆ రోజులలో యూదులు పడిన హీనాతి హీనమైన హోలోకాస్టులో అన్యాయంగా చంపబడిన వారిలో రక్షించబడిన వారిలో మానాన్న ధవున్నారని మా సమాజానికి స్పష్టంగా తెలుసు. వారంతా నాపైకి తరలివచ్చి నిందించవచ్చుననే తలంపు వుంది. నేనీ అయోమయ స్థితిలో రబ్బీని సంప్రదించాను.

మా నాన్నను బట్టి నా ఆలోచనలను దూరపర్చుకున్నాడు. ప్రభువు చిత్తములో నాకు తారస పడిన వ్యక్తిపేరు ఏరియల్. ఒక రోజు నేను పేపరు చదువుతున్న సమయంలో నేనున్న గదంతా తెల్లగా కాంతివంతంగా మారింది. ఒక రెస్టారెంటు దగ్గర కూర్చునివున్నాను. ఒకమ్మాయి చేతినిండా పచ్చబొట్టు గుర్తులలో నిలిచియుండుట చూచాను. మరొక ఇద్దరు వ్యక్తులు ఏదో వ్యవహారాలు మాట్లాడుకుంటున్నారు. ఒక్కసారిగా ఒక దేవదూత కన్పించగా అతనిని ఆశ్చర్యంలో భయంలో చూడసాగాను. వెంటనే అతను తనకు తాను పరిచయం చేసి కోసాగాడు.

‘ నా పేరు ఏరియల్ సర్వోన్నత స్థలాల్లో నివసించు దేవుని పరిచారకుడను. నేను ఆయన ద్వారా పంపబడ్డాను. ఆరడగుల ఎత్తుగల చిన్న గడ్డములో నల్లని జుట్టుతో నల్లని చర్మసౌందర్యంతో కన్పించాడు. తెల్లని అంగీధరించాడు. నేను చాలా మౌనంగా నిలిచి కనిపెట్టుచుడగా ‘డేవిడ్, దేవుడు నిన్ను చాలా ఘనుడిగా ఎంచుకున్నాను. నేను చెప్పబోవు మాటల్ని జాగ్రత్తగా ఆలకించు. నేను నేర్పించే పాఠాలు శ్రద్దగా నేర్చుకోవాలి. లేచి నిలబడు అని తేల్పాడు. భయంతో వణుకుచూ లేచినిలబడ్డాను. నీవు భయపడకు. నీ మనస్సులో చెలరేగుచున్న అలజడిని గూర్చి నేను గ్రహించాను. నీవు దేవుని దృష్టిలో అనుగ్రహాన్ని పొందిన యవ్వనుడవు. యూదుడవైయున్నట్లు ఎరుగుదును. అదోనాయ్ ప్రసన్నత నీపై నున్నది అన్నాడు. అదొనాయ్ అనగా ప్రభువా అని అర్ధము.

నిజానికి నేను శ్రద్ధగా భక్తిని ఆచరించిన మత పిచ్చిగల వాడిని కాదు. వారంలో 3 సార్లు హెబ్రీ స్కూలుకి వెళ్ళే వాడిని. ఆదూత నాతో మాట్లాడాలని చాలా యిష్టత చూపుచూ, నేను నీ జీవిత ప్రయాణంలో గతం, వాస్తవము, భవిష్యత్తు చూపించదలచాను. కొన్నిసార్లు ఆగమని బ్రతిమలాడతావు. నీవు బాగుగా అర్ధము చేసి కోవాలి. ఎందుకంటే నీవు తెలిసికొన్న సత్యాలను ఇతరులకు తెలుపవలెను. నీవన్నీ అనుభవంలోనికి తెచ్చుకోవాలి. నేను ఆశ్చర్యంలో నుండి తేరుకొనే సరికల్లా నా చేతిలో పట్టుకొనిలాగి పైకి ఎగిరిపోవుటకు ప్రయత్నించాడు. నేను నా అనుభవాన్ని పేపరుపై వ్రాయలేను. అపరిమితమైన పరమానందోత్సాహాలలో పైపైకి ఎగిరిపోతున్నాను. ఈనా అనుభవాలని వ్రాయుటకు

నాకు సరిగ్గా ఒక్క సంవత్సర కాలము పట్టింది. ప్రతి స్థలం చాలా [illegible] Remove Watermark Now విమానం ఆగినట్లుగా మేమిద్దరం ఆగిమరలా ఎగరగల్గు చున్నాము. నామకార్థ క్రైస్తవులు చాలామంది క్రైస్తవ గృహాల్లో నివసిస్తూ, తల్లిదండ్రులు చెప్పిన ఆచారాలను పాటిస్తూ, ఆదివారాలలో చర్చికి వెళ్ళుచు, వారి వ్యక్తిగత జీవితాలలో భక్తిగా నుండి శక్తితో జీవించే స్థితిలో లేరు. మరొక వైపు విశ్వాసాలు భక్తితోశక్తినిండినవారై క్రీస్తుతో అతి సన్నిహిత సంబంధాలు కల్గిన వారై వుంటారు.

నేను క్రీస్తును కనుగొన్న తర్వాత నా సృజనుల నుండి ప్రత్యేకించుకున్నాను. నా మతాచారాలు నా సాంప్రదాయాలకు స్వస్థిచెప్పాను. యూదాచారాలు క్రీస్తు అనుసరించే విధానాలు విభిన్నారు. బాల్యంలో యూదులు మతాచారం ప్రకారం నేను సినగోకుకు వెళ్ళి దేవుని ఆరాధించే వాడిని. 10 మంది కలిసి ఆరాధించే ఒక ఆచారంలో ఒకసారి తొమ్మిది మంది మాత్రమే వున్నారనియు, ప్రార్ధనారాధనకు చివరి వ్యక్తి కావలసి యుండగా చిన్నవాడిగా నున్న నేను 13 సంవత్సరాల వయస్సులో వారిలో కలిసాను. అప్పట్లో ఆ పరిస్థితి నాకు ఆహ్లాదకరంగా తోచింది. నాకయితే సర్వాంతర్యామి అయిన దేవునితో ఏమాత్రం సత్సంబంధాలు లేవు. ఆ తర్వాత వేరే మతాచారాలుగల పుస్తకాలను పఠించగా నాలో క్రొత్త విశ్వాసము ఆరంభమైంది. నేను ఆ క్రీస్తు సందేశాలను స్వీకరించగా ప్రార్ధన చేయాలనే ఆశ కల్గింది. సత్యదేవుని ఉనికి అనుభవిస్తూ నీవు సత్యమైన మార్గము చూపే దేవుడవని స్పష్టంగా కనపరచుకోవాలి.

నా జీవితంద్వారా నీవేమీ కోరుకుంటున్నావో తెలుపండి అని అడిగాము. క్రీస్తు బోధనలలో రక్షణ సందేశము ప్రత్యేకత గలదిగా నన్ను అతిగా ఆకర్షించింది. నిజానికి నేను చదివిన అన్ని పుస్తకాలకన్నా బైబీలు సారాంశమే మిన్న అని తెలిసికోగల్గాను. క్రీస్తుప్రేమ ఔన్నత్యమును పోల్చినప్పుడు నా జీవితము చాలా నిరీక్షణ లేనిదని తలంచాను. వాక్యవెలుగులో నా జీవిత పరిస్థితి గ్రహించుకొనగల్గాను. దేవునికి విరోధముగా జీవించిన నా జీవాతాన్ని ఏరితిగా నేను ఆయనను మెప్పించగలనో నాకు అవగాహన కాలేదు. నాపాపాలకు ప్రతిగానా కోసమే యీలోకానికి వచ్చారని నమ్మాను. గత లోకంలోకి నన్ను తీసుకెళ్ళిగా రెండవ దేవాలయ నిర్మాణ కాలంలోకి నన్ను తీసుకుని వలెళ్ళగా రెండవ దేవాలయ నిర్మాణ కాలములో ఇశ్రాయేలు దేశాన్ని, యెరుషలేము మెడిల్ ఈస్ట్ ప్రాంతాలను దర్శించాను. ఒక సినగోగు గదిపై కప్పు మీదుగా చేరాము. నేటి సినిమాలో సీట్లున్నట్లు కుర్చలు అమర్చి ఉన్నాయి. చీకటి వేళ అయినందున టార్చిలైట్లు

వెలిగింపబడ్డాయి. ప్రతి గది ప్రవేశించే స్థలంలో ఇద్దరు దూతలు నిలిచి ఉన్నారు. ప్రతి ఇద్దరు దూతలు ఉన్నారు. నాకు తోడుగా నున్న దూత వారిని పట్టించుకోలేదు. కాపలా కాయుటకు నిలిచివున్నారని గ్రహించాను. నేనే మయినా ప్రమాద స్థితిలో నున్నానా? అని భయపడ్డాను. ఆయుధాలు ధరించిన సైనికులు విమానాశ్రయంలో నున్నారని చూచాను. ఆ దూతలు దేనికి కాపలా కాస్తున్నారో నాకు తెలియలేదు. నాకెట్టి ప్రమాదం దాగివుంది? అని ఆలోచించాను.

Remove Watermark Now

iSkysoft

# ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక!

Remove Watermark Now

ప్రభువు దివ్యచరణములకు నమస్కరించి నిండు హృదయంతో కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను. అనేక రంగాలలో ప్రభువుకు సాక్షులుగా జీవిస్తున్న సాక్షి సమూహమును 41 పుస్తకములలో పొందుపరచు ధన్యత ఇచ్చిన దేవునికి వందనాలు సమర్పిస్తూన్నాను. క్రీస్తు ప్రేమకు సాక్షులు పుస్తకమును యు.ఇ.సి.ఎఫ్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నాను. ఈ అద్భుత అనుభవ సాక్ష్యాలను చదివి గొప్ప స్ఫూర్తితో ఉజ్జీవింపబడి క్రీస్తుకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష. నా పుస్తక సేకరణకు ముద్రణకు సహాకరించిన ప్రతి వ్యక్తికి నా కృతజ్ఞతలు. 17 సం॥ అమెరికా జీవనంలో కుటుంబ సభ్యుల సహాయం విలువైనది. నా మొదటి మనుమరాలు సొనాలి షీబా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని డాక్టర్ సీట్ పొందుట దేవుని దీవెనగా భావిస్తు స్తుతిస్తున్నాను. మా కుటుంబం నిత్యము దీవించబడాలనేదే నా నిరంతర ప్రార్థన. మా కొరకు, మా కుటుంబ సభ్యుల కొరకు మరియు నా పరి చర్య కొరకు ప్రార్థన చేయాలని మిమ్ములను కోరుకుంటూ...


iSkysoft

2000 సం॥లో మా కుటుంబం

సదా దేవుని సేవలో

సోదరి గ్రేస్ విజయ









డా॥ హేమంత్, బ్యూలా గార్ల కుటుంబంతో



శ్రీమతి కవిత రవి గారి కుటుంబంతో



డా॥ సామ్యేల్, లెస్లీ గార్ల కుటుంబంతో

Remove Watermark Now



నా మాట

క్రీస్తు ప్రభుని పాదాలకు వినయంతో నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేటి యీ తరంలో ఉజ్జీవాన్ని నింపుకోగల సందేశాల సాక్ష్యాల సంపుటి 35వ పుస్తకముగా మీ ముందుంచే గొప్ప భాగ్యాన్ని ప్రభువందించారు. క్రీస్తును ప్రేమించే విశ్వాసుల అనుభవ సాక్ష్యాలు నా జీవితాన్ని ప్రభావితం చేశాయి. వారంతా శ్రమలలో చూపిన సహనము క్రీస్తు కొరకు ప్రయాస పడిన తీరు, ప్రతి వ్యక్తిలో చైతన్యాన్ని కలిగించి, ఉజ్జీవంతో ప్రార్థించుకొను ధన్యత నిస్తాయని నా అనుభవంతో చెప్పగలను. ప్రార్థన యొక్క రహస్యము రహస్యముగా ప్రార్థించుటయే. మోషేలో ఓర్పును ప్రశంసించవచ్చు, యిర్మియా విలాపాన్ని ముల్లులు గూర్చి మూర్చితులు కావచ్చు. విజ్ఞాపన ప్రార్థన చేయలేకపోవచ్చు. ఉపయోగించబడని తుపాకి జంతువును చంపలేనట్లు భారము లేని ప్రార్థన హృదయము కొల్లగొట్టబడిన ఆత్మలను కూర్చుకొనలేదు. ఈ పుస్తకంలో దాగిన విశ్వాసుల జీవిత గాధలు మనకు వారు క్రీస్తు ప్రేమకు సాక్షులుగా మన జీవితాలను ప్రభావితం చేయగలవనే ప్రగాఢ వాంఛతో మీ కందించే చిరు కానుక, మీ అభిమానము నాకు ఎనలేని ప్రోత్సాహాన్నిస్తుంది. 35 పుస్తకాలను www.uecf.net వెబ్‌సైట్ ద్వారా దర్శించి నా హృదయాలోచనలో క్రీస్తు ఉనికిని తాకింది. నేను ప్రశంసలకై ప్రయాస పడుట లేదుగాని నిస్వార్థంతో విమర్శల కతీతంగా, సవినయంతో క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా అందిస్తున్న నా యీ సేకరణ రచనలను ఆదరిస్తారని నా ఆపేక్ష.

ప్రభువు ప్రేమ మనందరితో ఉండునుగాక ఆమెన్.

సదా మీ సేవలో

గ్రేస్ విజయ

iSkysoft